
రాజ్ కొమ్ము

# ది బ్రిటీష్ రెసిడెన్సీ



# ది బ్రిటీష్ రెసిడెన్సీ

రాజ్ కొమ్ము

BlueRose
Publishers

**© Raju Kommu 2018**

**All rights reserved**

All rights reserved by author. No part of this publication may be reproduced, stored in a retrieval system or transmitted in any form or by any means, electronic, mechanical, photocopying, recording or otherwise, without the prior permission of the author.

Although every precaution has been taken to verify the accuracy of the information contained herein, the author and publisher assume no responsibility for any errors or omissions. No liability is assumed for damages that may result from the use of information contained within.

First Published in December 2018

**ISBN:** "978-93-88427-68-5"
**Price:** INR 280/-

BLUE ROSE PUBLISHERS
www.bluerosepublishers.com
info@bluerosepublishers.com
+91 8882 898 898

**Cover Designer:**
Vandana Kanyal

**Typographic Designer:**
Shreya Arora

Distributed by: Blue Rose, Amazon, Flipkart, Shopclues

# రచయిత పరిచయం.

నేను జీవితంలో ఒక రచయితగా మారతానని ఎన్నడూ ఊహించలేదు. కానీ కథల విషయంలో నా హృదయం అమితమైన ఆసక్తిని మరియు ఇష్టాన్ని కలిగిఉంది. నేను పుట్టింది తెలంగాణాలోని జానంపేట (షాద్ నగర్ ) ప్రాంతం. ఈ ప్రాంతం స్వాతంత్రానికి పూర్వం నిజాం ఆధీనంలోని హైదరాబాదు స్టేట్ లో భాగం గా ఉండేది. అదేవిధంగా చెప్పుకోదగిన ఘనమైన చారిత్రిక ప్రాధాన్యం మరియు చరిత్రను కలిగిఉంది. చిన్నతనం నుండి నేను విన్న అనేక కథలు, చదివిన పురాణ ఇతిహాసాలు నన్ను ఒక రచయిత కావడానికి ప్రేరేపించాయి. విద్యార్థి దశనుండి పుస్తకాలు చదవడం నాకు నెమ్మదిగా మొదలై రానూరానూ అది ఒక అలవాటుగా మారి చివరకు వ్యసనంగా మారింది. చరిత్ర, పురాణాలు నాకు బాగా నచ్చిన అంశాలు. చరిత్ర ఎప్పుడూ అన్ని వాస్తవాలను వ్యక్తీకరిస్తుందని చెప్పలేము, చరిత్ర అడుగున మరుగుపడిన వాస్తవాలు ఎన్నో, అలా మరుగుపడిన మహానీయిలు ఎందరో. మనకు తెలియని మన చరిత్ర ఎంతగానో ఉంది అనే నా బలమైన అభిప్రాయం నుండి ఈ కథ పుట్టింది.

భారత స్వాతంత్రసంగ్రామం నాకు అమితమైన స్ఫూర్తిదాయక ఘట్టం. అందులోని కొన్ని అంశాలకు కాల్పానిక వర్ణనలు జోడించి ఈ కథను రాయడం జరిగింది. ఈ పుస్తకం మిమ్మల్ని బ్రిటీష్ ప్రభుత్వం నాటి కాలానికి తీసుకెళ్ళి, అప్పుడు జరిగిన సంఘటనలు అనుభూతులను సజీవంగా అందిస్తుంది. మన ఘనమైన గత చరిత్రను ప్రతి ఒక్కరు తెలుసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. మనకు ఘనమైన గతం ఉంది అని మనం బలంగా విశ్వసిస్తే అది మనల్ని ఉజ్వలమైన భవిష్యత్తు వైపు తీసుకెళ్తుంది. మన స్వాత్రంత్ర పోరాటంలో అనేకమంది వీరులు

బాగస్వాములయ్యారు, కాకపోతే దురదృష్టవశాత్తు వారు ఎటువంటి గుర్తింపుకి నోచుకోలేదు, చరిత్ర పుటలు కొందరిని మాత్రమే గుర్తుంచుకున్నాయి. ప్రాణాలకు తెగించి, ప్రాణాలను ఫణంగా పెట్టి ఈ దేశాన్ని దాస్యవిముక్తం చేయడానికి తమ ధన,మాన, ప్రాణాలను అర్పించి అనామకులుగా చరిత్రపుటలలో మౌనంగా నిదురించే ప్రతిఒక్కరికీ ఈ పుస్తకం అంకితం.

మీ కథలు ఏ చరిత్ర పుటలు రాయకపోవచ్చు,

మీ వీరత్వాన్ని ఏ కవితలు కీర్తించలేకపోవచ్చు,

మీ గాధలు నలువైపులా మారు మ్రోగకపోవచ్చు.

మీ విగ్రహాలు ఎక్కడా కానరాకపోవచ్చు.

అయినప్పటికీ నేడు భారతభూమి విడిచే స్వేచ్ఛవాయువుల నిట్టూర్పులు, మీరు మాత్రుభూమికై చేసిన రక్తతర్పణం. మీ త్యాగాలను చరిత్ర మరచినా అవి ఎప్పటికీ ఈదేశ వాయువులలో సజీవంగా ఉండి జాతికి స్ఫూర్తిని నింపుతాయి.

అదేవిధంగా నన్ను ఈ పుస్తకం రాయడానికి ప్రేపించిన, నాలో ఉన్న రచయితని మేల్కొపిన కొందరికి మనసార కృతజ్ఞతలు. అందరికంటే ముందుగా నన్ను ఒక మంచి కథకుడిగా గుర్తించి నేను ఈ కథను రాయడానికి ఎంతగానో ప్రోత్సహించి, నాకు సహాయ సహకారాలు అందించిన నా సోదరి విద్యకు ఋణపడిఉంటాను. ఈకథ విషయమై మనం చర్చిస్తూ గడిపిన సాయంత్రాలు, మనం ఫోన్లో చర్చించిన సుదీర్ఘ సంబాషణలు నాకు ఇంకా గుర్తే. నన్ను ఎల్లప్పుడూ ప్రోత్సహించే అక్క భావ, రాధిక మరియు సతీష్ గార్లకు, అదేవిధంగా చిన్నప్పటినుండి నేను చెప్పే కథలను శ్రద్దగా విని, నిద్రలోకి జారుకునే నా కజిన్స్ గణేశ్, చరణ్,

అక్షయ్, శివ, నరేష్, మహేష్, నిశా మరియు పూజా మీకు నా కృతజ్ఞతలు. మీకు కథలను ఆకట్టుకునేలా చెప్పాలనే తపన నాలో నిద్రాణంగా ఉన్న రచయితని మెల్కొల్పింది. అదేవిధంగా నా మాతృమూర్తికి పాదాభివందనం, నా జీవనప్రయాణంలో అడుగడుగునా మీ సహకారం, మీ అమృతతుల్యమైన ప్రేమ నన్ను ఈ స్థాయికి చేర్చాయి. అమ్మా నీకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు. నేను జీవితంలో ఉన్నతమైన స్థితికి చేరుకుంటానని నమ్మి, నన్నొక అసాధారణమైన వ్యక్తిగా గుర్తించి విశేషమైన ప్రేరణ కలిగించిన నా మిత్రులకి హృదయపూర్వక ధన్యవాదాలు. చివరగా అనునిత్యం నన్ను అనుగ్రహిస్తూ నాలో శక్తిని, చైతన్యాన్ని కలిగించి, లక్ష్యం వైపుకు చేరుకోవడానికి దారిచూపే నా దైవం శ్రీ అరుణాచలేశ్వరుడికి వేలవేల కృతజ్ఞతలు.

పాఠకులకు.

ప్రియమైన పాఠకులారా ఇది నా మొదటి పుస్తకం. మొదటగా నా పుస్తకాన్ని కొని చదువుతున్నందుకు ధన్యవాదాలు. ఈ పుస్తకంలో వివరించిన అంశాలు, సంఘటనలు మిమ్మల్ని ఎక్కడా కూడా నిరాశపరచవని భావిస్తాను. పుస్తకాన్ని చదివిన తర్వాత మీ అభిప్రాయాన్ని నాకు తెలియజేయగలరు. ఇందులో మీకు నచ్చే అంశాలను మనసారా ఆస్వాదించండి, నచ్చని విషయాలు ఏమైనా ఉంటే నాకు తెలిపితే వాటిని సవరించుకుని భవిష్యత్తులో మళ్ళీ మంచి పుస్తకంతో మీ ముందుకు వస్తాను. మీ ప్రోత్సాహమే నాకుస్ఫూర్తి నింపుతుంది. మీకు హృదయపూర్వక కృతజ్ఞతలు.

నా దృష్టిలో నా దేశం ఎప్పుడూ రత్నగర్భ, యావత్ ప్రపంచానికి జ్ఞానభిక్ష పెట్టే అక్షయపాత్ర. ఈ సందర్భంగా ఒక మహనీయుని మాటలు ఉటంకిస్తాను.

నా దేశం భగవద్గీత

నాదేశం అగ్నిపునీత సీత

నాదేశం కరుణాంతరంగ.

నాదేశం సంస్కార గంగ.

- విజయనగర వీధులలో రత్నాలు, రాసులుగా పోసినోడ్ని తెలుగువాన్ని!
- కృష్ణ, గోదారి, తుంగభద్రలపై ఊయలలూగినోడ్ని తెలుగువాన్ని!
- పాడిపంటలే శ్వాసగా, పాలమూరులో పుట్టినోడ్ని తెలుగువాన్ని!
- కురుపాండవ సమరాన కుత్తుకలు తెగనరికినోడ్ని, తెలుగువాన్ని!
- పంచకట్టులోన ప్రపంచాన మొనగాణ్ణి, పదహారణాల తెలుగువాన్ని!
- సంక్షోభ సమయాన, సంస్కరణల రథాలతో ప్రగతిని పరుగులు పెట్టించినవాడిని, తెలుగువాన్ని!
- హస్తినలో అధికారం చేపట్టి ఆకాశమే హద్దుగా ఎదిగినవాడ్ని, అచ్చ తెలుగువాడ్ని!
- పలనాటి సీమపై, పౌరుషమే ప్రాణంగా బ్రతికినోడ్ని, తెలుగువాన్ని!
- పదకవితా గానంతో పరమాత్ముడిని కొలిచినోడ్ని, తెలుగువాన్ని!

నన్ను కన్న తెలుగునేలకు , నేను పుట్టిన తెలుగుజాతికి సర్వదా రుణపడిఉంటాను. ఎన్ని జన్మలెత్తినా భారతీయుడిగా, తెలుగువాడిగా జన్మించి ఈ నేలను ప్రేమగా ముద్దాడుతా.  నా జన్మభూమి నాకు స్వర్గతుల్యం.

- అన్వేషణ
- మృత్యు ద్వారం
- గత చరిత్ర
- బ్రిటీష్ గవర్నింగ్
- మహత్తర నిర్మాణం
- తిరుగుబాటు
- సాహసం
- ప్రేమపక్షుల కలయిక
- ప్రేమ ఒక యుద్ధం
- తరలింపు
- ఊహించని మలుపు
- చివరి కలయిక
- బహుదూరపు బాటసారి
- పునర్నిర్మాణం
- మరణమృదంగం

బ్రిటీష్ రెసిడెన్సీ........................................................................ 1

1. పాత్రల పరిచయం ...................................................................... 5

2. మృత్యు ద్వారం........................................................................ 32

3. గత చరిత్ర.............................................................................. 80

4. బ్రిటీష్ గవర్నింగ్........................................................................ 89

5.మహత్తర నిర్మాణం ................................................................... 96

6. తిరుగుబాటు.......................................................................... 104

7. సాహసం .............................................................................. 119

8. ప్రేమపక్షుల కలయిక................................................................ 130

9. ప్రేమ ఒక యుద్ధం .................................................................. 142

10. తరలింపు............................................................................ 166

11. ఊహించని మలుపు ................................................................ 173

13. బహుదూరపు బాటసారి........................................................... 195

# బ్రిటీష్ రెసిడెన్సీ

## నేపథ్యం. . . . .

అది 1904వ సంవత్సరం, మొత్తం భారతదేశం బ్రిటీషువారి పరిపాలనలో బానిసత్వపు సంకెళ్ళతో జీవించేకాలం. బ్రిటీష్ వారి పరిపాలనాకాలంలో భారతీయ సంస్కృతి సంప్రదాయాలపై బ్రిటిష్ వారి ప్రభావం అధికంగానే ఉండేది. బ్రిటిషు ప్రభుత్వం అప్పటికి శతాబ్దం ముందునాటికే మొత్తం భారతదేశంపై పట్టుసాదించినది.బ్రిటీషువారి పరిపాలనాకాలంలో వారి సంస్కృతిని ప్రతిబింబించే విదంగా అనేకరకాలయిన కట్టడాలు, భవంతులు నిర్మించబడినవి.ఇలా నిర్మించబడిన భవంతులు యురోపియన్ మరియు బ్రిటిషు వారిశైలిలో నిర్మించబడి ఉండేవి. ఆకాలంలో బ్రిటిషువారు భారతదేశంలో గల విలువయిన సంపదను దోచుకుని దానినిమొత్తం ఓడల ద్వారా ఇంగ్లాడుకు తరలించేవారు. బ్రిటిష్ వారు సైనికంగా, ఆయుదపరంగా అత్యంత శక్తివంతులు వారిని ఎదురించిన రాజులను, సుల్తానులను, సంస్థానాధీశులను బ్రిటిషు సైన్యం క్రూరంగా అణచివేసేది. బ్రిటిషువారి దగ్గరగల అదునాతన యుద్దపరికరాలు, ఆయుదాలు వారి విజయానికి ఒకప్రత్యేకమయిన కారణంగా చెప్పవచ్చు. అప్పటి భారతీయ పరిపాలకులు చాలామంది సాంప్రదాయక ఆయుధాలను ఉపయోగించేవారు, సాంప్రదాయక ఆయుధాలతో బ్రిటిషువారిని ఎదురించలేని పాలకులు వారికి సామంత రాజులుగా మారిపోయారు. సామంతరాజులు వారివద్దగల విలువయిన ఆభరణాలు, వజ్రాలు, బంగారం బ్రిటిషువారికి సమర్పించేవారు. ఒకవేళవారు ఇవ్వనట్లయితే బ్రిటిషుసైన్యం బలవంతంగా స్వాదీనంచేసుకునేది. ఈవిధంగా బ్రిటీషువారి కిరాతకపాలనలో అనేక రాజ్యాలు ద్వంసం చేయబడి దోచుకోబడ్డాయి. వెలకట్టలేని అపురూపమయిన,

అత్యంతవిలువయిన సంపద ఇంగ్లాండుకు తరలిపోయింది. ఈతరలింపులో ముఖ్యపాత్ర పోషించిన అధికారులకు బ్రిటీషు ప్రభుత్వం ప్రమోషన్లు, నగదుపురస్కారాలతో సత్కరించేది.

భారతదేశంలోని ఇతరప్రాంతాలనుండి, సామంతరాజులు, జమీందార్లు, రాజులనుండి సేకరించిన అతివిలువయిన సంపదను బ్రిటిషుప్రభుత్వం అతిముఖ్యమయిన ఒకరహస్యప్రదేశంలో దాచి వీలుని బట్టి అత్యంత జాగ్రత్తగా ఇంగ్లాండుకు తరలించేవారు, ప్రస్తుత బ్రిటిష్ రెసిడెన్సీ కథ మొత్తం ఈబ్రిటిషువారి పరిపాలనాకాలం నేపథ్యంగా కొనసాగుతుంది. బ్రిటిషుప్రభుత్వం విలువయిన సంపదను అత్యంతజాగ్రత్తగా దాచడానికి, బ్రిటిషుసైన్యానికి సైనిక స్థావరంగా ఉపయోగించుకోవడానికి అత్యంత ఎత్తులో విశాలమయిన ఒక రెసిడేన్సీ బంగ్లాను ఒకకొండపై నిర్మించడం జరిగింది, ఆబంగ్లాపైకి ఒక సైనికస్థావరంగా కనిపించినప్పటికీ, అందులో విలువయిన సంపద దాచిపెట్టబడి ఉంటుంది.ఈసంపదకు సంబందించిన విషయం బ్రిటిషుప్రభుత్వం అత్యంతరహస్యంగా ఉంచుతుంది. అందువల్ల ఈవిషయం అత్యంతముఖ్యమయిన కొద్దిమంది బ్రిటీషు అధికారులకు మాత్రమే తెలిసి ఉంటుంది. మిగతావారికి ఎవ్వరికి దీని గురించి తెలియదు.

ఈ కథలో నడిచే పాత్రలు చూపించే వ్యక్తులు, సంఘటనలు ఊహజనితమైనవి. బ్రిటీష్ బంగ్లా నేపథ్యంలో కథ నడుస్తుంది. ఈ కథలో బ్రిటిష్ రాణి భారతీయ యువకుడిని ప్రేమిస్తుంది. అదే సమయంలో అనుకోకుండా జరిగిన కొన్ని సంఘటనల వల్ల ఒక బ్రిటీష్ సైనికుడు కూడా యువరాణిని ప్రేమిస్తాడు. యువరాణి భారతీయ యువకుడు ఒకరినొకరు పరస్పరం ప్రేమించుకుంటారు.

ఈ కథలో గమనించవలసిన ఒక ముఖ్యమయిన విషయం ఏమిటంటే, రెసిడెన్సీ బంగ్లాలో మొత్తం 300 గదులు ఉంటాయి. అవి కాళాత్మకంగా విలువయిన చిత్రపటాలు, శిల్పాలతో అలంకరించబడి ఉంటాయి. ఈ నిర్మాణంలో అద్భుతమయిన యుద్ధనీతి, చతురత పాటించబడింది. అందుకు కారణం కూడా ఉంది. రెసిడెన్సీలో ఒక గదిలోకి అడుగుపెడితే అది ఇంకొక గదికి దారి చూపుతుంది, ఆ గదిలోకి ప్రవేశిస్తే అది అనేక గదులకు దారితీస్తుంది. ఈ బంగ్లా నిర్మాణంలో బ్రిటీష్ వారు పక్కా ప్రణాళికతో వ్యూహాత్మకంగా వ్యవహరించారు. రెసిడెన్సీ లోపలికి వెళ్ళినప్పటి నుండి బయటకు ఎలా రావాలి, కావలసిన వైపుకి ఎలా వెళ్ళాలి అనే వివరాలు అత్యంత జాగ్రత్తగా మ్యాపుగీసి జాగ్రత్తగా దాచారు. ఈ బ్రిటీష్ గవర్నమెంట్ లో ఉన్నత స్థాయిలో పనిచేసే అతికొద్దిమంది నమ్మకమయిన అధికారులకు మాత్రమే తెలుసు. రెసిడెన్సీ నిర్మాణం గురించి అవగాహన లేనివారు, కొత్తవ్యక్తులు, మ్యాప్ లేకుండా రెసిడెన్సీ అంతర్భాగంలోకి ప్రవేశిస్తే ప్రాణాలతో బయటపడటం కష్టం మాత్రమే కాదు అసాధ్యం.

రెసిడెన్సీనీ అత్యంత వ్యూహాత్మకంగా, యుద్ధనీతిని ఉపయోగించి నిర్మించడానికి ముఖ్యమయిన కారణం ఏమిటంటే, బ్రిటీష్ వారు భారతీయ పాలకుల నుండి సేకరించిన అతివిలువయిన సంపదను దాచడంకోసం ఇలాంటి పటిష్టమయిన ఒక నిర్మాణం అవసరమని భావించడం. ఈ రహస్యం వేరెవ్వరికి తెలియకుండా బ్రిటీష్ గవర్నమెంట్ రెసిడెన్సీ మ్యాప్ ని అత్యంత జాగ్రత్తగా భద్రపరిచారు.

# 1. పాత్రల పరిచయం

**లారా క్రిస్టీనా**

బ్రిటీష్ రెసిడెన్సీకి యువరాణి. అపురూపమయిన సౌందర్య రాశి.  రాణిగారి ముఖంపై ఎప్పుడూ చిరునవ్వు చెరగదు. ఆ చిరునవ్వు ఆమె అందాన్ని రెట్టింపు చేస్తుంటుంది. రెసిడెన్సీలో ఉన్న సైనికులు, పనివాళ్ళు, రాణీగారిని ఎంతో గౌరవిస్తారు. యువరాణి కూడా సైనికులను చాలా గౌరవిస్తుంది. తలపై బంగారు కిరీటం,  తెలుపు రంగు గౌన్ మేడలో వజ్రాలహారం ధరిస్తుంది. అప్పుడప్పుడు తలపై తెలుపురంగు టోపీ, చేతులకి గ్లవ్స్ ధరిస్తుంది. రాణీగారు భయటకు వెళ్ళినపుడు ప్రయాణించడానికి వీలుగా వింటేజ్ కారు సిద్ధంగా ఉంటుంది. దానితో పాటు ఒక గుఱ్ఱపు బండి కూడా ఉంటుంది. రాణిగారి తల్లి చిన్నప్పుడే చనిపోవడం వల్ల, యువరాణి ఒక్కతే కూతురు కావడంవల్ల వారి నాన్నగారు చాలా గారాబంగా పెంచారు.  ఆకట్టుకునే అందంతో పాటు సున్నితమయిన వ్యక్తిత్వం రాణిగారిది. వేటకు వెళ్ళడం యువరాణికి అత్యంత ఇష్టమయిన వ్యాపకం. కొద్దిమంది సైనికులతో రెసిడెన్సీ సమీపంలో ఉన్న అడవికి అప్పుడప్పుడు వేటకి వెళ్తుంది. జంతువులని వేటాడి చంపడం కాకుండా వాటిని చూసి ఆనందిస్తుంది. కుందేళ్ళు, లేళ్ళు, నెమళ్ళ వంటి వాటిని చూడటానికి మాత్రమే వేటకి వెళ్తుంది. చిత్రాలు గీయడం, పియానో వాయించడం యువరాణికి ఉన్న ఇతర వ్యాపకాలు. అందమయిన ప్రకృతి దృశ్యాలు, తన తండ్రిగారి చిత్రాలను చాలా బాగా గీస్తుంది. అదేవిదంగా మనసు సంతోషంగా ఉన్నా, బాధ కలిగినా తన గదిలోఉన్న పియానో వాయిస్తుంది. ఇలా తన బావోద్వేగాలను సంగీతంతో పంచుకుంటుంది.

**జయదేవ్ యువరాజు**

రెసిడెన్సీ కీ సమీపంలో ఉన్న రుద్రకోట్ సంస్థానానికి యువరాజు, తన తండ్రిగారి మరణానంతరం సింహాసనాన్ని అధిష్టించాడు, బ్రిటీష్ వారి వలసపాలన, సామ్రాజ్యవాదానికి తీవ్రమయిన వ్యతిరేఖి.  తన మనసులోని బావాలను ఎదుటివారు గ్రహించకుండా అంతర్ముఖుడిలా ప్రవర్తిస్తాడు. బ్రిటీష్ వారిపట్ల, వారి దోపిడీని విదానాలపట్ల తీవ్రమయిన ఆగ్రహంతో ఉంటాడు, పరిస్తితులకి తలవంచి రుద్రకోట్ రాజ్యాన్ని కూడా బ్రిటీష్ వారి సామంత రాజ్యంగా ఉండేందుకు అంగీకరిస్తాడు, ఈ నిర్ణయం అతడికి ఎంతో బాధని కలిగిస్తుంది. ఎవ్వరికీ తెలియకుండా స్వతంత్రం కోసం పోరాడే విప్లవకారుల సంఘంలో ముఖ్యవ్యక్తిగా ఉండి దేశ స్వాత్రంతం కోసం రహస్యంగా పోరాడుతుంటాడు. సాయంత్రం వేళలో సరదాగా  రుద్రకోట్ పరిసరాలకి వచ్చిన యువరాణిని చూసి ఆకర్షితుడవుతాడు. రాణిగారికి కూడా వీరిపట్ల అమితమయిన ఆకర్షణ కలుగుతుంది. రాణిగారు జయదేవ్ పై ఉన్న ఇష్టాన్ని ప్రేమతోనిండిన చూపులు చిరునవ్వుల ద్వారా తెలేయజేస్తుంది. జయదేవ్ కూడా క్రమంగా యువరాణి పట్ల ఆకర్షితుడై, ఆమెను ప్రేమిస్తాడు.  రాణీగారిని కలవడానికి అర్ధరాత్రి సమయంలో తన గుఱ్ఱంపై రెసిడెన్సీకి వెళ్లివస్తుంటాడు. యుద్ధవిద్యలు, వ్యూహాలు, గుర్రపుస్వారీలో ప్రతిభాశాలి, అందమయిన రూపంతోపాటు రాజరికపు హుందాతనంతో చూడటానికి చాలా ఆకర్షణీయంగా ఉంటాడు. శారీరకంగా అత్యంత బలవంతుండు.ఇతడు తలపై తలపాగా, చేతిలో ఖడ్గం, భారతీయ సంప్రదాయ దుస్తులు ధరిస్తాడు. చూడడానికి రాజపుత్ర వీరుడిలా ఉంటాడు.

**అలెగ్జాండర్ ఫ్రాన్సిస్ విలియం.**

రెసిడెన్సీలో ఎడ్మండ్ అనంతరం అంతటి స్థాయి, అధికారం కలిగిన వ్యక్తి. వృత్తి నిబద్దత, అంకితభావం ఇతడి సహజస్వభావాలు. ప్రభుత్వానికి విధేయుడిగా ఉంటూ అనేక సందర్భాలలో తన సేవలను అందించాడు. సైనిక శిక్షణలో రాటుదేలిన సుశిక్షితుడైన సైనికుడు, విధి ఆడిన చదరంగంలో చివరికి భగ్నప్రేమికుడిలా మిగిలాడు.

**ఎడ్మండ్ రోనాల్డ్ ముర్రే**

బ్రిటీష్ గవర్నమెంట్ లో ఉన్నత స్తాయిలో పనిచేసేఒక అధికారి. అనేక సంవత్సరాలుగా బ్రిటిష్ సైన్యంలో వివిధ హోదాలలో పనిచేసి బ్రిటీష్ గవర్నమెంట్ నమ్మకాన్ని పొందిన వ్యక్తి, అత్యంత విశ్వాసపాత్రుడు. వారు భారతదేశంలో సేకరించిన నిదిని సంరక్షించడంలో కీలకపాత్ర పోషిస్తాడు. ఇందులో బాగంగానే రెసిడెన్సీ కి ముఖ్య అధికారిగా విదులు నిర్వర్తిస్తాడు. బ్రిటీష్ గవర్నమెంట్ లో చాలా పరపతి కలిగిన వ్యక్తి, రెసిడెన్సీలో ఉన్న సైనికులు, అధికారులపై తిరుగులేని ఆదిపత్యం కలిగిఉంటాడు. రెసిడెన్సీ నిర్మాణానికి చెందిన రహస్య మ్యాప్ గురుంచి తెలిసిన అతికొద్ది వ్యక్తులలోఇతడు కూడా ఒకడు. తన కూతురయిన యువరాణి గారిని ప్రపంచంలో అందరికంటే అదికంగా ప్రేమిస్తాడు. రాణిగారిని ఆనందంగా ఉంచడానికి ఏం చేయడానికైనా సిద్దపడే వ్యక్తిత్వం కలవాడు. గతంలో అనేకసార్లు భారతీయ సంపదను దశల వారీగా, ఇంగ్లాండులో ఉన్న బ్రిటీష్ వారి ఖజానాకి చేరవేసి, గవర్నమెంట్ నుండి అనేక ప్రశంసలు పొందినవాడు. కీర్తిప్రతిష్టలు కలిగినవ్యక్తి.

**జార్జ్ హారీసన్**

బ్రిటీష్ గవర్నమెంట్ లో పనిచేసిన అత్యంత నమ్మకమయిన వ్యక్తులలో ఇతడు కూడా ఒకడు. బ్రిటీష్ ప్రభుత్వ ఆదేశం మేరకు రెసిడెన్సీ నిర్మాణానికి ఇతడు ప్లాన్ గీస్తాడు. రెసిడెన్సీలో బ్రిటీష్ వారు రహస్యంగా దాచిన సంపదను విప్లవకారులు, శత్రువులు, బ్రిటీష్ సైన్యంలో పనిచేసే వ్యక్తులు ఎవ్వరూ దొంగిలించకుండా, బంగ్లా లోని గదులను గజిబిజిగా, ఒకదానిలో నుండి ఇంకొక దానికిలోకి వెళ్ళేవిధంగా రూపొందిస్తాడు. గతంలో బ్రిటీష్ సైన్యానికి చెందిన నిర్మాణ ప్రాజెక్ట్ లలో పనిచేసి ఉంటాడు. వృత్తి పట్ల అంకితబావం కలవాడు. నిర్మాణ చతురత తెలివితేటలు కలిగిన ప్రతిబావంతుడు. రెసిడెన్సీ నిర్మాణం గురుంచి, అన్ని విషయాలు పూర్తిగా తెలిసిన వ్యక్తి, ఇతడి ప్లానింగ్ బ్రిటీష్ గవర్నమెంట్కి ఎంతగానో నచ్చి ఇతడితో ఒక ఒప్పందం కుదుర్చుకుంటారు. ఆ ఒప్పంద నియమాల ప్రకారం అతడు ఇటువంటి నిర్మాణానికి గాని, రెసిడెన్సీ ని పోలిన ఎ ఇతర నిర్మాణాలకు ప్లాను గీయకూడదు. మరియు అతడు తన వృత్తిని శాశ్వతంగా వదిలివేయాలి. తన వృత్తిని వదిలివేసి ప్రభుత్వానికి సహకరించినందుకు జీవితకాలం వృత్తిలో కొనసాగితే లబించే ప్రతిపలంకంటే ఎక్కువ మొత్తం డబ్బును ప్రభుత్వం అందిస్తుంది. జార్జ్ ఈ ఒప్పందానికి ఒప్పుకుని బ్రిటీష్ గవర్నమెంట్ నుండి డబ్బును స్వీకరిస్తాడు. అదేవిధంగా రెసిడెన్సీ నిర్మాణం పూర్తి అయ్యేంతవరకు నిర్మాణ పనులను పరిశీలించవలసిందిగా బ్రిటీష్ హైకమాండ్ ఆదేశించింది.

**ఆదిత్య శ్రీవాస్తవ్**

28 సంవత్సరాల వయస్సుగల తెలివైన యువకుడు, బ్రిటిష్ రెసిడెన్సీ రీమోడలింగ్ ప్రాజెక్ట్ కి చీఫ్గా ఉంటాడు. ఇంజనీరింగ్, డిజైన్ ప్లానింగ్ లో ఎంతో నైపుణ్యం

కలిగిన వ్యక్తి. అథ్లెటిక్ లాంటి బాడీ, పొడవయిన జుట్టు, కళ్ళకి కళ్ళద్దాలు ధరించి చాలా ప్రోఫెషనల్ గా కనిపిస్తాడు, దృడంగా ఆకర్షణీయంగా ఉంటాడు. నిర్మాణ సంబంధ ప్రాజెక్ట్ లలో మంచి అనుభవం కలిగి ఉంటాడు. అనుకున్న సమయం కంటే తక్కువ సమయంలో, తక్కువ ఖర్చు అయ్యేవిదంగా జాగ్రత్తపడతాడు. ఎంచుకున్న ప్రతి ప్రాజెక్ట్ను ఒక చాలెంజ్ గా స్వీకరిస్తాడు, ఇతడికి చాలెంజ్ అంటే ఎంతో ఇష్టం. రిస్క్ చేయకుంటే జీవితంలో ఏమి సాధించలేమని బలంగా నమ్ముతాడు. దేవుడిపై నమ్మకం ఉండదు. దేవుడికంటే ఎక్కువగా వృత్తినే ఆరాదిస్తాడు. సరయిన ఆధారాలు, కారణాలు లేకుండా దేనినీ నిజం అని నమ్మడు. ధైర్యం చాలా ఎక్కువ, రెసిడెన్సీలోకి అడుగుపెట్టిన తర్వాత అనేక విచిత్రమయిన సంఘటనలను ఎదుర్కొంటాడు. కాని ఈ విషయాలు ఎవ్వరికీ చెప్పకుండా, హెరిటేజ్ ప్రాజెక్ట్ ని వీలయినంత త్వరగా పూర్తిచేయడానికి ప్రయత్నిస్తాడు. తెలివితేటలు, కేవలం తన గురుంచే కాకుండా పక్కవారి గురుంచి కూడా ఆలోచించే వ్యక్తిత్వం కలవాడు. వృత్తినైపుణ్యం కలిగిన అసాదారణ వ్యక్తి.

**గురుచరణ్ శుక్లా**

ఉత్తర ప్రదేశ్ రాష్టానికి చెందిన పార్లమెంట్ సభ్యుడు, వ్యాపారవేత్త. ఎంతో కష్టపడి పైకి వచ్చిన వ్యక్తి. శ్రమ విలువ బాగా తెలిసిన వ్యక్తి. స్వతహాగా వ్యాపారవేత్త. దేశవిదేశాలలో తన వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరిస్తాడు. ఇతడికి లండన్, సింగపూర్ లలో హోటల్స్, రిసార్ట్స్ వ్యాపారాలు ఉంటాయి. చాలా నిజాయితీపరుడు తన వ్యక్తిగత అవసరాలకోసం, తన పదవినీ అధికారాన్ని ఎప్పుడూ దుర్వినియోగం చేయడు. ఇతడికి మానవాతీత శక్తులపై అస్సలు నమ్మకం ఉండదు. కళాకారుడు కాకపోయినప్పటికీ కళల పట్ల ఆసక్తి కలవాడు. ఏదైనా పురాతన భారతీయ కట్టడాన్ని రీమోడలింగ్ చేసి హెరిటేజ్ హోటల్ గా

మార్చాలనేది ఇతడి స్వప్నం. తన స్వప్నం ఎలా సాకారమవుతుందని ఎప్పుడూ ఆలోచిస్తాడు. ఇతడికి చేరవలసిన గమ్యం తెలుసుగాని, ఆ గమ్యాన్ని చేరుకునే దారి తెలియదు. హెరిటేజ్ హోటల్ ప్రాజెక్ట్ ని తన డ్రీమ్ ప్రాజెక్ట్ గా, జీవిత గమ్యంగా భావిస్తాడు. వ్యాపార పనుల నిమిత్తం అప్పుడప్పుడు విదేశాలకు వెళ్లివస్తుంటాడు. ఎంపీగారి వ్యాపార వ్యవహారాలూ, వ్యకిగత పనులు చేయడానికి సహాయకుడిగా ఒక పర్సనల్ అసిస్టెంట్ ఉంటాడు.

**అర్కెటేక్చర్ టీం**

ఈ టీంని ఆదిత్య లీడ్ చేస్తుంటాడు.  ఇందులో మొత్తం 6 మంది సభ్యులు ఉంటారు ఆదిత్యతో కలిపి. కొంతమంది బంగ్లాలో జరిగిన భయంకరమైన సంఘటనలకు భయపడి పారిపోతారు. మరికొందరు ఎవ్వరి ఊహకు అందనంత భయంకరంగా చనిపోతారు. వీరి చావుకికారణం ఏమిటో ఎవ్వరికీ అర్థంకాదు. వీరి చావు ఆదిత్యని మానసికంగా చాలా డిస్ట్రబ్ చేస్తుంది.

**కన్స్ట్రక్షన్ టీం/ కూలీలు**

వీరు రీమోడలింగ్ ప్రాజెక్ట్ లో పనిచేసే ఇతర పనివాళ్ళు, రెసిడెన్సీలో తాత్కాలికంగా కూలిన ప్రదేశాలు, బలహీనమయిన చోట తిరిగి నిర్మించడానికి, చిన్న చిన్న రిపేర్లు చేయడానికి వీరు నియమించబడతారు.  రెసిడెన్సీ నిర్మాణానికి ఇటువంటి నష్టం కలుగకుండా ఎంతో నైపుణ్యం గల పనివారిని నియమిస్తారు. వీరు మొత్తం 150 మంది ఉంటారు. ఇందులో కొంతమంది నైపుణ్యంలేని సాదారణ పనివారు. రెసిడెన్సీ చుట్టుప్రక్కల పెరిగిన చెట్లు, పొదలు, మొక్కలు నరికి శుభ్రం చేయడానికి నియమించబడతారు.

## రిచర్డ్స్ హెన్రీ

ఇతడు రెసిడెన్సీ నిర్మాణానికి ప్లాన్ గీసిన ఆర్కేటేక్చర్ జార్జ్ గారి మనమడు. చిన్నతనంలో తల్లితండ్రులు చనిపోవడం వల్ల తాత గారి సంరక్షణలో పెరిగి పెద్దవాడవుతాడు. యుక్తవయస్సు వచ్చేసరికి తాతగారు కూడా మరణిస్తాడు. ఇతడికి తాతతో అనుబంధం చాలా ఎక్కువ, చిన్నతనంలో తాతగారు చెప్పే కథలను వింటూ పెరిగాడు. తాతగారి మరణించే సమయంలో ఉన్నత చదువుల నిమిత్తం వారికి దూరంగా ఉంటాడు. కాలేజీలో పుట్ బాల్ చాంపియన్. శారీరకంగా, మానసికంగా చాలా ఆరోగ్యంగా ఉంటాడు. కండలు తిరిగిన శరీరం, వాడిచూపులు, నిశిత పరిశీలన దృక్పథం కలిగిఉంటాడు. ఒక యుద్ధవీరుడికి ఉండవలసిన లక్షణాలన్నీ ఇతడిలో కన్పిస్తాయి. సాఫీగా సాగుతున్న ఇతడి జీవితం, కొన్ని కారణాల వల్ల కొత్తమలుపు తిరుగుతుంది. అందువల్ల ఇతడు ఇండియాకి రావలసివస్తుంది. రెసిడెన్సీ రీమోడలింగ్ ప్రాజెక్ట్ లో ఇతడుకూడా చాలా సహాయపడతాడు.

## మంజరి

రాణిగారితో మంచి స్నేహం, అనుబంధం ఉన్న వ్యక్తులలో ఈమె కూడా ఒకరు. వ్యకిగత విషయాలు చర్చించుకునే చనువు వీరిద్దరి మద్య ఉంటుంది. రాణీగారు జయదేవ్ ని కవలడానికి చాలా సహాయపడుతుంది. వీరి ప్రేమ విషయం ఎవరికీ తెలియకుండా రహస్యంగా ఉంచుతుంది. ఆర్కేటేక్చర్కి, రాణీ గారికి జయదేవ్ కి మద్య జరిగిన అన్ని సంఘటనలు వెల్లడిస్తుంది, చాలా నమ్మకస్తురాలైన , సేవకురాలు.

**రెసిడెన్సీ నిర్మాణానికి గల కారణం**

1904 వ సంవత్సరం.

బ్రిటీష్ ఇండియా.

17వ శతాబ్దంలో వ్యాపార నిమిత్తం, భారతావనిపై అడుగుపెట్టిన బ్రిటీష్ వారు, ఈస్టిండియా కంపనీని స్తాపించారు. క్రమంగా వారి వ్యాపార కార్యకలాపాలను దేశం మొత్తానికి విస్తరించారు. అప్పటి భారతదేశం అనేక రాజ్యాలు, చిన్న చిన్న సంస్థానాలుగా ఉండేది.  పాలకుల మధ్య అనయిక్యత, విబేధాలు రాజ్యమేలుతుండేవి. బ్రిటీష్ వారు ఈ విషయాన్ని గ్రహించి చక్కగా ఉపయోగించుకుని అగ్నికి ఆజ్యం పోశారు. అప్పటికే విబేధాలతో రగిలిపోతున్న పాలకుల మద్య, కుట్రలతో కొత్త విబేదాలు సృష్టించి వారిని విబజించారు. ఆ తర్వాత ఒక్కొక్కరిపై యుద్ధం చేసి ఓడించి వారి సామ్రాజ్యాలను స్వాదీనం చేసుకున్నారు. ఆ సమయంలో ఆయా రాజ్యాల ఖజానాలలో ఉన్న సంపదను స్వాదీనం చేసుకున్నారు. అలా సిరి సంపదలతో విలసిల్లిన సువర్ణభారతం ఆంగ్లేయుల వశమయింది. ఇలా స్వాదీన పరచుకున్న సంపదను ఒక సురక్షిత ప్రదేశంలో దాచి, ఇంగ్లాండుకి తరలించాలి, ఇందుకుగాను వారికి ఒక సురక్షిత ప్రదేశం అవసరమయింది. చివరికి ఈ కట్టడాన్ని బ్రిటీష్ గవర్నమెంట్ నిర్మిస్తుంది. దీనికి సైనికస్తావరంగా బయటి ప్రపంచానికి నమ్మిస్తుంది కానీ, రెసిడెన్సీ ని నిర్మించడం వెనక ఉన్న ముఖ్యకారణం ఏమిటంటే స్వాదీనం చేసుకున్న సంపదను సురక్షితంగా దాచడం. రెసిడెన్సీ చూడడానికి చాలా గంభీరంగా, బ్రిటీష్ యూరోపియన్ వాస్తుశైలిలో అందమయిన శిల్పాలతో చెక్కి ఉంటుంది. ఇందులో మొత్తం 300 గదులు ఉంటాయి వీటిలో అనేక విలువయిన వస్తువులు, ఆభరణాలు, ఆయుదాలు. ఖరీదయిన పెయింటింగ్స్, బ్రిటీష్ రాజులు

రాణుల చిత్రపటాలు, శిల్పాలతోనిండి ఉంటుంది. ఇది ఒక కొండపై నిర్మించబడినది, కొండపై నుండి క్రింది వరకు గవర్నమెంట్ రోడ్డునువేసారు. రెసిడెన్సీ లోపలికి ప్రేవేశించడానికి ప్రారంభంలో ఒక పెద్ద గేటు ఉంటంది. అందులోనుండి లోపలికి ప్రవేశిస్తే విశాలమయిన రెసిడెన్సీ ముందరి భాగం చక్కటి పచ్చదనంతో, ఆహ్లాదకరమైన వాతావరణంతో కూడిన లాన్ (పచ్చిక మైదానం) కనిపిస్తుంది. బ్రిటీష్ వారు రెసిడెన్సీని ఎన్నో వ్యయప్రయాసలకోర్చి నిర్మించారు. రెసిడెన్సిలోపలికి ప్రవేశిస్తే విశాలమయిన పెద్దహాలు వస్తుంది, ఖరీదయిన శ్లాన్డియర్ పైకప్పుపై వేలాదదీయబడి ఉంటుంది. ఈ హాలులో నుండి రెసిడెన్సీ అంతర్భాగంలోకి వెళ్ళడానికి దారి ఉంటుంది. ఈ నిర్మాణం దృడమయిన రాతితో నిర్మిచడం వల్ల కొన్ని వందల సంవత్సరాల వరకు ఇటువంటి ప్రతికూల వాతావరణ పరిస్థితులనైనా తట్టుకుంటుంది. బ్రిటీష్ వారు దీని నిర్మాణంలో ఎంతో ముందుచూపుతో వ్యవహరించారు. కొన్ని సంవత్సరాల తర్వాత రెసిడెన్సీ నిర్మాణం విజయవంతంగా పూర్తవుతుంది. అర్కేటేక్చర్బంగ్లా ప్లాన్ ని గవర్నమెంట్ కి అందిస్తాడు, వారు దానిని జాగ్రత్తగా భద్రపరుస్తారు.అదే సమయంలో అతడిని ఈ విషయమై హెచ్చరిస్తారు, రెసిడెన్సీ ప్లాన్ను ఎవరికైనా తెలిపినా, ఏరకంగా దుర్వినియోగం చేసినా అతడిని చంపడానికి ప్రభుత్వానికి హక్కు ఉంటుంటి. భద్రతా కారణాల దృష్ట్యా నిర్మాణం పూర్తయినా కూడా కొంత కాలం పాటు ఇతడు అందులోనే ఉండవలసివస్తుంది.

## ప్రారంభం

స్థలం: లోక్ సభా మార్గ్, కొత్తడిల్లీ.

భారత పార్లమెంట్, ప్రాంగణం.

డిసెంబర్, 2007 వ సంవత్సరం.

పార్లమెంటు శీతాకాల సమావేశాలు ప్రారంబమై, వివిధ అంశాలపై లోక్ సభలో వాడీ వేడి చర్చ జరుగుతూ ఉంటుంది. మొత్తం సభ్యులలో మూడవవంతు మాత్రమే సభకు హాజరవుతారు. కొన్ని సమస్యలపై అధికార, ప్రతిపక్షాల మధ్య వాదోపవాదాలు జరుగుతుంటాయి. కొంతమందిసభ్యలు వీటితో తమకు ఏ మాత్రం సంబంధం లేనట్లుగా ప్రక్కవారితో కబుర్లలో మినిగిపోతారు, కొందరు సభనుండి ఎప్పుడెప్పుడు బయటికి వెళ్దామా అని పదేపదే వాచీకేసి చూస్తుంటారు. చివరన కూర్చున్న ఒకరిద్దరూ సభ్యులు నిద్రపోతూ ఉంటారు. ఇంతలో రాజ్ కోట్ నియోజకవర్గ పార్లమెంట్ సభ్యుడు, తన నియోజకవర్గ సమస్యలపై మాట్లాడుతుంటాడు. అతడు చెప్పే విషయం మిగతావారికి ఎవ్వరికీ ఆసక్తి కలిగించదు, కొంతమంది సభ్యులు లేచి అతడు చెప్పే విషయాలు అవాస్తవమని గట్టిగా అరుస్తారు, స్పీకర్ వారిని వారి వారి స్థానాలలో కూర్చోవలసిందిగా సున్నితంగా వారిస్తాడు. ఇతడు అవేవి పట్టించుకోకుండా తాను చెప్పవలసినదానిని చెప్తూ పోతుంటాడు, చెప్పవలసిన విషయాలన్నీ ఒక పేపర్పై రాసుకుని వచ్చి అందులో ఉన్న అంశాలను మొక్కుబడిగా చదివి కూర్చుంటాడు. తర్వాత పూనేకి చెందిన పార్లమెంట్ సభ్యుడికి మాట్లాడే అవకాశం వస్తుంది, ఇతడు ప్రతిపక్షానికి చెందినవాడు, ప్రభుత్వంలో అన్ని శాఖలలో అవినీతి పెరిగిపోయిందని, ఈ అంశంపై చర్చకు అనుమతి ఇవ్వాల్సిందిగా స్పీకర్ ని కోరతాడు. ప్రభుత్వ విధానాలను విమర్శిస్తూ, అవినీతి నిర్మూలనను సంబందించిన సూచనలు చేస్తాడు. అధికార పక్ష సభ్యులు ఇతడి ప్రసంగానికి అడుగడుగునా అడ్డుపడతారు, ఇతడికి ప్రజా సమస్యలపై మంచి అవగాహన ఉంటుంది. సభలో గందరగోళం, అల్లరి ఎక్కువకావడంతో స్పీకర్ సభను కొద్దిసమయం పాటు వాయిదావేస్తాడు.

స్వల్ప విరామం అనంతరం సభ తిరిగి ప్రారంభం అవుతుంది. ఇంతలో ఒక చురుకయిన వ్యక్త, మంచి వాగ్దాటి కలవాడు ప్రసంగం ప్రారంబిస్తాడు. ఇతడు చూడటానికి ఉన్నత విద్యావంతుడిగా, ఆజానుబాహుడిలా కన్పిస్తాడు. గాంధేయ వాదానికి సంకేతంగా ఖద్దరు దుస్తులూ దరించి ఉంటాడు, కళ్ళకు కళ్ళజోడు ఉంటుంది. మోహంలో ఆత్మవిశ్వాసం, గాంభీర్యం, ఇతడు కార్యసాదకుడని తెలియజేస్తున్నాయి. చాతిపై మువన్నెల జెండా బ్యాడ్జ్ ఉంటుంది. అతడు మాట్లాడటం ప్రారంబించి, ప్రజాసమస్యలు వాటికి గల కారణాలు, వాటి నివారణ మార్గాలు, పాలనా వ్యవస్థలో ఉన్న వైఫల్యం, మొదలయిన అంశాలను అనర్గళంగా, ధారాళంగా, ఒక ప్రవాహంలా మాట్లాడుతాడు. సభ మొత్తం ఒక్కసారిగా నిశబ్దం అవుతుంది. అందరూ చేస్తున్న పనులన్నీ ఆపి శ్రద్దగా వింటారు. ప్రసంగంలోని పదునైన మాటలు, దృడచిత్తానికి ఆకర్షితులవుతారు. అతడు మాట్లాడే ప్రతి విషయం, వాస్తవికమయినదిగా, సమంజసంగా అన్పిస్తుంది. ప్రసంగం చివరలో అందరికీ ధన్యవాదాలు తెలిపి అతడు ప్రసంగాన్ని ముగిస్తాడు. అతడి పేరు గురుచరణ్ శుక్లా , లోక్ సభకి ఉత్తరప్రదేశ్ నుండి ఎన్నిక కాబడిన వ్యక్తి. మాట్లాడటం పూర్తయిన తర్వాత సభలోనుండి భయటకు వస్తాడు. అక్కడ ఉన్న ఇతర సభ్యులు, సహచరులు అతడి వద్దకి వచ్చి చాలా చక్కగా మాట్లాడారు అని అభినందిస్తారు. అందుకు ప్రతిస్పందనగా చిరునవ్వు నవ్వి ధన్యవాదాలు తెలిపి, ప్రజాసమస్యల పరిష్కారం కోసం అందరు కృషి చేయాలని, సభాయొక్క మర్యాద, విలువలు కాపాడాలని అందరికి సూచిస్తాడు. అక్కడున్న వారిలో ఒక సభ్యడు ఈ సంవత్సరం ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డ్ మీకే వస్తుంది అని చెప్తాడు. అందుకు అతడు చిరునవ్వు నవ్వి “చూద్దాం, వస్తే మంచిదేగా” అంటూ అక్కడినుండి బయటకు వచ్చి కారులోతన నివాసానికి వెళ్తాడు.

ఇరవై నిమిషాలు ప్రయాణం అనంతరం, కారు కరోల్ బాగ్ ప్రాంతంలో ఉన్న పార్లమెంటు సభ్యుల నివాస ప్రాంగణానికి చేరుకుంటుంది. ఇతడు కారుదిగి ఇంటిలోపలికి వెళ్తాడు. అది చాలా పెద్దఇల్లు, చూడటానికి చాలా అందంగా ఉంది. ఇంట్లో చాలా పురాతన చిత్రపటాలు, శిల్పాలు ఉన్నాయి. అక్కడక్కడా కత్తులు, ఒక బల్లెంలో గుచ్చబడి గోడకి వేలాడదీయబడి ఉన్నాయి. అతడు తన గదిలోకి వెళ్లి కంప్యూటర్ ఆన్ చేసి వ్యాపార సంబంధమైన విషయాలు, తనకి వచ్చిన మెయిల్స్ని పరిశీలిస్తుంటాడు. ఇంతలోఅతడి ఫోన్ రింగవుతుంది. రెండుమూడు సార్లు అలా రింగ్ అయిన తర్వాత లిఫ్ట్ చేసి మాట్లాడుతాడు, ఫోన్ చేసిన వ్యక్తి అతడి పర్సనల్ అసిస్టెంట్ అనుపమ్. అతడు తనకు నమ్మకమయిన వ్యక్తి. కేవలం జీతం కోసం మాత్రమే కాకుండా, అంకితబావంతో పనిచేస్తాడు. అన్ని ఆర్థిక వ్యాపారసంబందమయిన విషయాలు చూస్తాడు. తనకి అప్పగించిన ప్రతిపనినీ శ్రద్ధగా నిర్వర్తిస్తాడు, తనని ఎంతగానో అబిమానిస్తాడు. ఎంపీగారికి కూడా ఇతడిపై గౌరవం ఉంటుంది. అవసరమైనప్పుడు మంచి మంచి సలహాలు కూడాఇస్తాడు.

గురుచరణ్ శుక్లా ఎంతో కష్టపడి సాదారణ స్థాయి నుండి, ఎంపీగా ఎదుగుతాడు. ఇతడు సమర్థుడయిన వ్యాపారవేత్త కూడా. విదేశాలలో ఉన్న వ్యాపారపనుల నిమిత్తం అప్పుడప్పుడు విదేశాలకువెళ్తుంటాడు. ఒక్కోసారి పనిఒత్తిడి ఎక్కువయినపుడు విశ్రాంతి కోసం విదేశాలకు వెళ్లివస్తుంటాడు. అయినప్పటికీ ఒక ప్రజప్రతినిదిగా తన భాద్యతను నిర్వర్తిస్తాడు. తన జీవిత ఆకాంక్ష అయిన స్వప్నం గురుంచి ఎప్పుడూ ఆలోచిస్తాడు. ఆ స్వప్నం అతడిని అనుక్షణం నీడలా వెంటాడుతుంది. భారతదేశంలో గల ఏదయినా పురాతన కట్టడాన్ని రీమోడలింగ్

చేసి అందమయిన హెరిటేజ్ హోటెల్ గా మార్చాలని బావిస్తాడు. అందుకు కావలసిన కట్టడాని వెతికే పనిని అనుపమ్ అప్పగిస్తాడు.

అతడు అటువంటి ఒక పురాతన కట్టడాన్ని చాలా రోజులుగా వెదుకుతుంటాడు. ఆలాంటి నిర్మాణాన్ని వెతకడం అతడికి చాలా కష్టమవుతుంది. ఈ పనికి సంబందించిన ప్రోగ్రెస్ ను ఎప్పటికప్పుడు ఎంపీగారికి తెలుపుతాడు. ఒక్కోసారి ఆలాంటి కట్టడాన్ని వెతికి పట్టుకోవడం అసాద్యం అనిపిస్తుంది. ఎందుకంటే స్వాతంత్రానంతరం చాలా కోటలు, చారిత్రక కట్టడాలు ప్రభుత్వం స్వాదీనం చేసుకుని ప్రభుత్వ కార్యాలయాలుగా మార్చివేసింది. రాజస్తాన్ లాంటి రాష్టాలలో హెరిటేజ్ హోటెల్స్ గా మారగా, కొన్ని మ్యూజియాలుగా మారాయి. కొన్ని ఎటువంటి ఆదరణకు నోచుకోకుండా పూర్తిగా శిధిలమైపోయాయి. వాటిని తిరిగి బాగుచేయడానికి ఏమాత్రం వీలుండదు. ఇవన్నీ అతడు ఎంపీగారికి తెలుపుతాడు. కాని శుక్లా మనసులో ఎదోఒక ఆశ అతడి స్వప్నాన్ని సజీవంగా ఉంచుతుంది. ఇంకొంతకాలం పాటు ఆలాంటి కట్టడాన్ని వెతకవలసిందిగా పర్సనల్ అసిస్టెంట్ కి సూచిస్తాడు. కొన్ని రోజులు గడుస్తాయి. ఎంపీగారు వ్యాపారపనుల కోసం లండన్ వెళ్ళవలసివస్తుంది. అతడు కొంతమంది విదేశీ మిత్రులతో ఫైవ్ స్టార్హోటెల్ వ్యాపారంలో భాగస్వామిగా ఉంటాడు. తను ఇప్పుడు లండన్ కి వెళ్ళినా ఆ హోటెల్ లోనే ఉంటాడు. అందులో అతడికోసం ఒక డీలక్స్ సూట్ రూమ్ రిజర్వ్ చేసి ఉంటుంది, అందులో అన్ని సదుపాయాలూ ఉంటాయి.

సమయం: మధ్యాహ్నం 2.05 నిమిషాలు.

స్థలం: ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం, న్యుడిల్లి.

వ్యాపార భాగస్వాములతో సమావేశం ఉండటం వల్ల, తనకి కూడా విశ్రాంతి అవసరం అనిపించి లండన్ కి వెళ్తుంటాడు. ఎయిర్ పోర్ట్ కి వెళ్లి అన్ని ఫార్మాలిటీస్ పూర్తి చేసి ఇండియన్ ఎయిర్ లైన్స్ కి చెందిన విమానంలో కూర్చుంటాడు. ముంబై, దుబాయ్ ల మీదుగా దాదాపు తొమ్మిదిన్నర గంటలు ప్రయాణం చేసిన తర్వాత ఆ విమానం లండన్ కి చేరుకుంటుంది.

సమయం. 11.30 నిమిషాలు.

స్థలం . లండన్ సిటీ ఎయిర్ పోర్ట్, హార్ట్ మన్ రోడ్, లండన్.

యునైటెడ్ కింగ్డమ్.

ఎయిర్ పోర్ట్ నుండి బయటకి వచ్చి, అక్కడ తనకోసం ఎదురుచూస్తున్న మెర్సిడెస్ కారులో కూర్చుంటాడు. ఆ కారు కొద్దిసేపు ప్రయాణించి సెంట్రల్ లండన్ కి సమీపంలో ఉన్న హోటెల్ ముందు ఆగుతుంది. ఎంపీగారు కార్ దిగి హోటెల్ లోపలి వెళ్తాడు. ఆ హోటెల్ మేనేజర్, అతడి వద్దకి వచ్చి గౌరవంగా విష్ చేసి, ఎప్పుడూ అతడు ఉండే సూట్ రూమ్ కి తీసుకువెళ్తాడు. చాలా సమయం ప్రయాణించడం వల్ల అతడు అలసటకు గురవుతాడు. గదిలోకి వెళ్ళాక ఫ్రెష్ అయ్యి పడుకుంటాడు, అలా సుదీర్ఘమయిన నిద్రలోకి జారుకుంటాడు. సాయంతం అవుతుంది, అప్పుడు సమయం దాదాపు 5.30 నిమిషాలు. మొబైల్ అదేపనిగా రింగవుతుంది, అలా కొద్దిసేపటికి ఆ శబ్దానికి నిద్రలేస్తాడు. కాల్ లిఫ్ట్ చేసి , తన వ్యాపార భాగస్వామితో మాట్లాడుతాడు, ఆ వ్యక్తి ఈ రోజు రాత్రికి అందరు భాగస్వాములతో సమావేశం ఉందని చెప్తాడు. శుక్లా సరే నేను అటెండ్ అవుతాను అని చెప్పి ఫోన్ కట్ చేస్తాడు. లేచి రెడీ అయ్యి బయటకి వెళ్దామని బయలుదేరతాడు.

సమయం: సాయంత్రం 6.00 గంటలు

స్థలం: బిగ్ బెన్ టవర్, వెస్ట్ మినిస్టర్, లండన్.

కారులో వచ్చి బిగ్ బెన్ టవర్ సమీపంలో దిగుతాడు. బిగ్ బెన్ టవర్ లండన్ లోని ప్రముఖ పర్యాటక ప్రదేశాలలో ఒకటి.ఇది థెమ్స్ నది ఒడ్డున నిర్మించబడిన ఒక అద్భుతమయిన గడియారపు స్తంబం. దీనికి ప్రక్కగా బ్రిటీష్ పార్లమెంట్ భవనం ఉంటుంది. సాయంత్రం సమయంలో ఈ ప్రాంతాన్ని సందర్శించేందుకు ఎంతోమంది పర్యాటకులు, సాదారణ పౌరులు వస్తుంటారు. అది శీతాకాలం కావడం వల్ల లండన్ లో చలి విపరీతంగా ఉంటుంది. శుక్లా బిగ్ బెన్ టవర్ కి సమీపంలో ఉన్న ఒక కాఫీ బార్ లో కాఫీ తాగుతూ, పార్లమెంటు భవనం వైపుకు ఆసక్తిగా గమనిస్తుంటాడు.  అలా కొంతసేపటి వరకు ఆ ప్రదేశంలో గడిపి హోటెల్ కి తిరిగి వస్తాడు.

ఆ రాత్రి హోటెల్ లో ఉన్న కాన్ఫరెన్సు హాలులో బాగాస్వాములందరూ సమావేశమవుతారు. వ్యాపార ఆర్థికస్థితి, టర్నోవర్, విస్తరణ మొదలయిన అంశాలను చర్చిస్తారు.వారిలో కొందరు వ్యాపార అభివ్రుద్దికి అవసరమయిన కొన్ని సలహాలను ప్రతిపాదిస్తారు వాటి గురుంచి చర్చిస్తారు. కొన్ని గంటల తర్వాత సమావేశం ముగుస్తుంది. అతడు లండన్ కి వచ్చిన పని పూర్తవుతుంది, అయినప్పటికీ కొద్ది రోజులపాటు అక్కడే గడపాలనుకుంటాడు. తన పర్సనల్ అసిస్టెంట్ కి కాల్ చేసి పురాతన కట్టడానికి  సంబందించిన వివరాల గురుంచి ఆరా తీస్తాడు, ఇంకా దొరకలేదని చెప్పడంతో నిరాశకు గురవుతాడు, అయినప్పటికీ ఇంకొంత కాలం వెతకాల్సిందిగా చెప్తాడు.

అతడు  లండన్లో ఆహ్లాదకరం గా గడుపుతుంటాడు, ఉదయం వేళలో హోటెల్ లో ఉన్న కాఫీ బార్లో , కాఫీ తాగుతూ తనకిష్టమైన బుక్స్, మ్యాగజైన్స్, చదువుతూ

కాలక్షేపం చేస్తాడు. మధ్యాహ్న సమయం విశ్రాంతి తీసుకుని, సాయంత్రం వేళల్లో లండన్ లోని ప్రముఖ పర్యాటక ప్రదేశాలు సందర్శిస్తాడు. రాత్రి సమయాలలో అప్పుడప్పుడు మిత్రులతో కలిసి పార్టీలలో పాల్గొంటాడు.ఇది లండన్ లో అతడి రోజువారి దినచర్య.

రానూరానూ హోటెల్ వాతావరణం అతడికి అంతగా నచ్చకపోవడం వల్ల ఇకపై లండన్ కి వస్తే హోటెల్ లో ఉండకుండా ఏదయినా ప్లాట్ గాని ఇల్లుగాని తీసుకుని అందులో ఉండాలని భావిస్తాడు. ఆ మరుసటి రోజు,

సమయం: ఉదయం 11.30 నిమిషాలు.
స్థలం: శ్రీ స్వామీ నారాయణ్ మందిర్.
బ్రెంట్ ఫీల్డ్ రోడ్, లండన్.

శ్రీ స్వామీ నారాయణ్ మందిరం, బ్రిటన్ లోని అతిపెద్ద హిందూ దేవాలయాలలో ఒకటి. ఈ మందిరం ఎంతో విశిష్టంగా చక్కని వాస్తుతో, దగాదగలాడే తెల్లటి పాలరాయితో మెరిసిపోతూ ఉంటుంది. ప్రతిరోజూ అనేకమంది భక్తులు, సందర్శకులు ఈ మందిరాన్ని సందర్శిస్తారు, వారిలో భారతీయులే కాకుండా ఆంగ్లేయులు కూడా పెద్దసంఖ్యలో ఉంటారు.ఎంపీగారు మందిరం లోపలికి వెళ్లి, దర్శనం చేసుకుని ఆ ప్రాంగణంలో తిరుగుతుంటారు. ఆ ఆలయ పరిసరాలు, ప్రాంగణంలోని శిల్పాలు, నిర్మాణ విశిష్టత చాలా ఆనందాన్ని కలిగిస్తాయి. దాంతోపాటు అతడు ఒకవిషయం పట్ల ఆశ్చర్యానికి గురవుతాడు ఎందుకంటే ఆ మందిరంలో పెద్దసంఖ్యలో వేదేశీయులు ఉంటారు, వారు దాదాపు భారతీయులకంటే అధికంగా ఉంటారు. నుదుటన నామంతో, చేతిలో

తపమాలతో నిశబ్దంగా ద్యానం చేస్తుంటారు. కొంతమంది విదేశీ స్త్రీలు చీరలు ధరించి గోవింద నామం స్మరిస్తూ కీర్తనలు పాడుతారు. అక్కడ ఉన్నవారందరూ భారతీయ సంప్రదాయ దుస్తులు ధరించి ఉంటారు. ఎవ్వరూ కూడా ఆదునిక, పాశ్చాత్య దుస్తులలో అతడికి కనిపించలేదు. కొందరు స్త్రీలు చీరలు దరించి వారి చీరకొంగుని తలపై కప్పిఉంచి శ్రావ్యంగా పాడుతుంటారు. ఈ దృశ్యం చూసి అతడి మనస్సు ఆనందంతో పరవశించిపోతుంది. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలపై విదేశీయులకి ఉన్న గౌరవానికి సంతోషించి వారికి మనస్సులోనే అభినందనలు తెలుపుతాడు. పరాయి గడ్డపై తన సంస్కృతి, సంప్రదాయాలకు ఇంతటి ఆదరణ ఉంటుందని అతడు ఊహించలేదు. కొన్ని దశాబ్దాల క్రితం వరకు భారతదేశం ఆంగ్లేయులకి బానిసగా ఉన్నది. వారి వలసపాలనలో అనేక సంవత్సరాలుగా నలిగిపోయింది. అటువంటిది వారి దేశంలోనే తమ సంస్కృతికి ఇంతటి ఆదరణ, గౌరవం అతడిని ఎంతో ఉద్వేగానికి గురవుతాడు. సంతోషంతో బరువెక్కిన హృదయంతో అక్కడినుండి బయటకి బయలుదేరతాడు.

అతడికి చాలా రోజులపాటు ఆ హోటెల్ లో ఉన్నందున ఇక అక్కడ ఉండడం చాలా విసుగ్గా ఉంటుంది. ప్రశాంతంగా లండన్ లో గడపడానికి ఒక ఇల్లు అవసరమని బావించి, తనకోసం లండన్ నగర శివార్లలో ఒక ఇంటిని వెతకవలసిందిగా తనమిత్రుడిని కోరుతాడు. కొన్నిరోజులు గడిచిన తర్వాత ఆ వ్యక్తి అతడి అభిరుచికి అనుగుణంగా, అన్ని విదాలుగా నచ్చేటువంటి ఒక ఇంటిని వెతికి ఉంచుతాడు. అతడు ఆ ఇంటిని చూసి తనకి నచ్చిందని చెబుతాడు. ఆ ఇల్లు ఒక చిన్న బంగాళా వలె ఉంటుంది, ఇంటి యజమాని మరణించడం వల్ల అతడు ఆ ఇంటిని వారి వారసులనుండి కొనుగోలు చేస్తాడు. ఆ ఇల్లు లండన్ నగర శివార్లలో రణగొణ ధ్వనులకు దూరంగా ప్రశాంతమయిన వాతావరణంలో

ఉంటుంది. ఇల్లు చాలా పాతది. అతడు హోటల్ నుండి తాను కొనుగోలు చేసిన ఈ ఇంటికి మారతాడు. ఈ ఇల్లు చూడటానికి చాలా అందంగా ఒక అతిదిగృహంగా ఉంటుంది. మరుసటిరోజు అతడికి తన పర్సనల్ అసిస్టెంట్ ఫోన్ చేసి హెరిటేజ్ ప్రాజెక్ట్ కి కావలసిన నిర్మాణం దొరకలేదని, ఇక దొరుకుతుందని నమ్మకం లేదని, ఇక అటువంటి దాని గురుంచి వెదకడం వృదా అని, దయచేసి ఈ ప్రాజెక్ట్ ని విరమించుకోవాల్సిందిగా కోరతాడు. ఈ విషయం విని అతడు చాలా బాదపడతాడు. తన స్వప్నం ఇక ఎప్పటికీస్వప్నమే కాబోతుందనే విషయం అతడిని అమితంగా బాదిస్తుంది. రెండురోజుల అనంతరం ఈ ప్రాజెక్ట్ ను విరమించుకున్నట్లు తెలుపుతాడు. ఈ విషయం మనసుకి ఎంతో కష్టం కలిగించినప్పటికీ తన బాధని మనసులోనే అణచుకుంటాడు. ఇక అతడు ఇండియాకి తిరిగి బయలుదేరాలని అనుకుంటాడు.

ఇండియాకి బయలుదేరేముందు, వ్యాపార భాగస్వాములకు, కొంతమంది విదేశీ మిత్రులకు విందు ఇస్తాడు.

సమయం: రాత్రి 10.20 నివిషాలు.
స్థలం: బార్ & రెస్టారెంట్, ఫైవ్ స్టార్ హోటెల్.
సెంట్రల్ లండన్.

శుక్లా మరియు అతడి వ్యాపార భాగస్వాములు, ఇతర మిత్రులు, పార్టికి విచ్చేస్తారు. అందరు ఒకరినోకరిని ప్రేమగా పలకరించుకున్నారు. వారందరూ కలిసి వ్యక్తిగత విషయాలు, సరదా కబుర్లు చెప్పుకుంటూ ఉల్లాసంగా గడుపుతుంటారు. ఆ తర్వాత పార్టీ మొదలవుతుంది. రెస్టారెంట్ కూర్చుని వారు

మద్యం తాగుతుంటారు. వెయిటర్స్ అతిధులకు కావలసిన అన్ని సదుపాయాలూ సరపరా చేస్తుంటారు మద్యం, ఆహార పదార్థాలు మొదలైనవి. అందరూ తాగుతూ సరదాగా గడుపుతారు. తక్కువ వెలుతురూ కాంతిలో, సన్నని వెస్ట్రన్ మ్యూజిక్ వాతావరణాన్ని మరింత ఆహ్లాదకరంగా మారుస్తుంది. అలా అందరూ పార్టీని ఎంజాయ్ చేస్తుంటారు. అతడు కూడా మద్యం తాగుతూ వారితో పాటు సరదాగా మాట్లాడుతుంటాడు కాని తన డ్రీం ప్రాజెక్ట్ విఫలమయినందుకు మనసులో చాలా బాధపడతారు, ఈ విషయం అక్కడున్న వారెవరికీ తెలియకుండా మామూలుగానే ఉంటాడు. అక్కడున్న వారిలో ఒకవ్యక్తి అతని మిత్రుడు ఈ విషయం గ్రహించి, అతడికి దగ్గరగా వచ్చి కూర్చుంటాడు. ఆ వ్యక్తి ఎందుకో మీరు మాములుగా లేరని, ఏదో విషయం గురుంచి ఆలోచిస్తున్నారని అర్థమై అందుకు కారణం ఏమిటని అడుగుతాడు. ఎంపీగారు గట్టిగా శ్వాస తీసుకుని, తన గ్లాస్ లో ఉన్న మద్యాన్ని తాగి, తన స్వప్నం గురుంచి, అది సాకారం కాకపోవడం ఇలా అన్ని విషయాలు చెప్తాడు. అది విని ఆ మిత్రుడు, హెరిటేజ్ హోటెల్ చాలా చక్కటి ఆలోచన అని అబినందిస్తాడు. దాని గురుంచి అలోచించి బాధపడవద్దని, ఆలాంటి కట్టడం ఇండియాలో దొరకకపోతే, ఆ హెరిటేజ్ హోటెల్ ని ఇంగ్లాడ్ లోనే ప్రారంబించవచ్చని, ఇక్కడ అటువంటి పురాతన చారిత్రక కట్టడాలకు కొదవలేదని చెప్తాడు. ఆ మాటలు విని బదులుగా అతడు ఒక చిరునవ్వు నవ్వుతాడు. కొద్దిసేపటి తర్వాత పార్టీ పూర్తవుతుంది. శుక్లా పార్టీకి వచ్చిన అతిథులందరికి, ధన్యవాదాలు తెలిపి వారినుండి వీడ్కోలు తీసుకుని తన నివాసానికి వస్తాడు.

ఇంటికి వచ్చేసరికి అర్ధరాత్రి అవుతుంది, తనగదికి వెళ్లి కూర్చుని సిగరెట్ వెలిగిస్తాడు, మద్యం తాగడం వల్ల శరీరమంతా విపరీతమయిన మత్తు

ఆవహించింది. నెమ్మదిగా లేచి మంచం పైపుకు వెళ్తూ, తూలీ ఆ ప్రక్కగా ఉన్న బుక్స్ ర్యాక్ పై పడతాడు.  అందులో చాలా పుస్తకాలు, ఇతర కాగితాలు , డాక్యుమెంట్లు వంటివి ఉంటాయి , అవన్నీ క్రింద పడి చెల్లాచెదురవుతాయి. అతడు వాటిని పట్టించుకోకుండా నిద్రిస్తాడు. మరుసటి రోజు ఉదయం 8 గంటల సమయంలో ఎవరో తలుపు తట్టిన శబ్దంరావడంలో ఆ శబ్దానికి నిద్రలేచి తలుపు తెరవగా, నౌకర్ అతడికి గుడ్ మార్నింగ్ చెప్పి కాఫీ, న్యూస్ పేపర్ ఇస్తాడు. కాఫీ తాగుతూ గదిలో పుస్తకాలు చెల్లాచెదురుగా, పడి ఉండటం చూసి వాటిని సర్దాల్సిందిగా నౌకర్ తో చెప్పి ఆ పక్కన ఉన్న కుర్చీలో కూర్చుని పేపర్ చదువుతూ వేడి వేడి కాఫీని ఆస్వాదిస్తుంటాడు. మరోవైపు ఆ నౌకర్ కిందపడ్డ పుస్తకాలు తీసి జాగ్రత్తగా ర్యాక్ లో సర్దుతుంటాడు,  గాలి బలంగా వీచడం వల్ల కాగితాలు, అక్కడక్కడా ఎగిరిపడతాయి. కొన్ని శుక్లా కి సమీపంలో పడగా అతడు వాటిని తీసి నౌకర్ కి అందిచబోతూ వాటివైపు చూస్తాడు.  ఆ కాగితాలలో కొన్ని నిర్మాణానికి సంబందించినవి ఉంటాయి.  ఒక్కోదాన్ని చూస్తూ, సడన్ గా ఒక కాగితం అతడి దృష్టిని ఆకర్షిస్తుంది. దాన్ని తీసుకుని పరిశీలనగా చూస్తుంటాడు. అది ఒక కట్టడానికి చెందిన నిర్మాణ ప్లాన్.

అందులో ఉన్న తేదీ, ఇతర వివరాల ప్రకారం ఆ కట్టడం ఇండియాలో ఉంది. అదిచూసి ఇది ఎప్పటికి ఇండియాలో నిజంగా ఉందా??  ఒకవేళ ఉంటే తన హెరిటేజ్ ప్రాజెక్ట్ కి పనికివస్తుందా? అనే ప్రశ్నలు అతడి మనస్సులో మెదులుతాయి.

ఈ కట్టడం నిజంగా ఇండియాలో ఉంటే తన స్వప్నం సాకారమయ్యే అవకాశం ఉండవచ్చు. అతడి మనసులో మోడువారిన ఆశ తిరిగి జీవం పోసుకుంటుంది. ఈ విషయం అనుపమ్ కి చెప్పాలని అతడి మొబైల్ కి కాల్ చేస్తాడు.

సమయం: తెల్లవారు జాము 3.30 నిమిషాలు.
స్థలం: గ్రీన్ వే అపార్ట్ మెంట్స్, కళ్యాణ్ విహార్, న్యూడిల్లీ.
అనుపమ్ నివాసం.

మొబైల్ అదేపనిగా రింగ్ అవుతుంటే ఆ శబ్దానికి అతడు లేచి కాల్ లిఫ్ట్ చేస్తాడు. అవతలవైపు తన బాస్ గొంతు విని అలర్ట్ అయి అతడు చెప్పే విషయాన్ని శ్రద్ధగా వింటాడు. అతడు తనకి దొరికిన మ్యాప్ గురుంచి, అందులో గీయబడిన కట్టడం గురుంచి చెప్పి, ఆ కట్టడం ఇండియాలో ఉందని దాన్ని వెతికి అది ఎ పరిస్థితిలో ఉందో తెలుసుకోవాల్సిందిగా సూచిస్తాడు. ఆ మ్యాప్ ని స్కాన్ చేసి వివరాలు మెయిల్ చేస్తాడు. ఉదయం పీఏ  ఆ మెయిల్ వివరాలను జాగ్రత్తగా పరిశీలించి అతడి సూచన మేరకు దానిని ఎవరైనా నిపుణుడయిన ఆర్కేటేక్చర్ కి చూపించాలని అనుకుని , మ్యాప్ తీసుకుని తనకి పరిచయం ఉన్న ప్రముఖ ఆర్కేటేక్చర్ వద్దకి వెళ్తాడు.

సమయం : మద్యాహ్నానం12.30 నిమిషాలు.
స్థలం:  న్యూ క్రియేటివ్ ఆర్కేటేక్ట్స్.
నం. 6. 3వ అంతస్తు, విజన్ టెక్ పార్క్.
మాలవీయ నగర్, న్యూడిల్లీ.

పర్సనల్ అసిస్టెంట్ డిల్లీ లోని ప్రముఖ నిర్మాణ, డిజైనింగ్ నిపుణులయిన న్యూ క్రియేటివ్ కి వచ్చి సంస్థ చీఫ్ ని కలిసి ప్లానింగ్ వివరాలు అందిస్తాడు. అతడు ఆ మ్యాప్ ని కొంతసమయం జాగ్రత్తగా పరిశీలించి కొన్ని విషయాలు తెలుపుతాడు.

అతడు వెల్లడించిన వివరాల ప్రకారం.

- అది ఒక పురాతన కట్టడం తాలూకు ప్లానింగ్. మ్యాప్ లో ఉన్న తేదీ ప్రకారం కట్టడం వయస్సు దాదాపు 100 సంవత్సరాలు ఉండవచ్చు.
- ఇది ఒక విశాలమయిన నిర్మాణం, ఇందులో మొత్తం 250 నుండి 300 గదులు ఉండవచ్చు.
- ఇది బ్రిటిష్ నిర్మాణ శైలిలో నిర్మిచబడింది, దీని నిర్మాణానికి ఒకవేళ రాతిని ఉపయోగించినట్లయితే కొన్ని వందల సంవత్సరాల పాటు చెక్కుచెదరదు.
- ఈ ప్లానింగ్ గీసిన వ్యక్తి డిజైనింగ్, నిర్మాణ రంగాలలో విశేష ప్రతిభావంతుడై ఉండాలి. ఎంతో అనుభవం నైపుణ్యం ఉంటే తప్ప ఇటువంటి ప్లాన్ రూపొందించడం కష్టసాధ్యం.

  పీఏ ఈ విషయాలన్నీ శుక్లా కి ఫోన్ ద్వారా తెలియజేస్తాడు.

శుక్లా ఇండియాకి తిరిగి వచ్చారు, వచ్చిన అనంతరం ఆ కట్టడాన్ని వెతికే పనిలో బిజీగా ఉన్నాడు. తనకి ఉన్న పరిచయాలు రాజకీయ పలుకుబడి ఉపయోగించి అన్ని రకాలుగా ఆ కట్టడం గురుంచి తెలుసుకోవడానికి ప్రయత్నిస్తాడు. కొంతమంది ఉన్నత స్తాయి ప్రభుత్వ అధికారులకు రెసిడెన్సీ గురుంచి చెప్పి వివరాలు తెలుసుకోవాల్సిందిగా కోరతాడు.

కొన్ని రోజులు గడుస్తాయి.

ఒకరోజు పురావస్తుశాఖకు చెందిన ఉన్నత అధికారి అతడికి కాల్ చేసి, చివరికి ఆ బంగ్లా వివరాలు తెలుసుకున్నామని అది ఉత్తరప్రదేశ్ రాష్టంలోని బరేలి, రాంపూర్ మధ్యగల ఆజాద్ నగర్ అనే చిన్న పట్టణానికి సమీపంలో ఒక నిర్జన ప్రదేశంలో ఉందని చెప్తాడు. ఈ విషయం అతడికి చాలా సంతోషకరమైనది, పనిఒత్తిడిలో బిజీగా ఉండటం వల్ల తన అనుపమ్ ఆ కట్టడాన్ని చూసి అది

రీమోడలింగ్ కి అనుకూలంగా ఉందో లేదో అన్ని వివరాలు తెలుసుకుని రావాల్సిందిగా చెబుతాడు.

అతడు ఒకరిద్దరు అనుచరులతో డిల్లీ నుండి ఆజాద్ నగర్ కి కారులో బయలుదేరతాడు. N.H24 మీదుగా వేగంగా కారు పరుగులు తీస్తుంది. దాదాపు 5 గంటల ప్రయాణం తర్వాత వారు ఆజాద్ నగర్ పట్టణానికి చేరుకున్నారు.రెసిడెన్సీ పట్టణానికి దూరంగా ఒక కొండ ప్రాంతంలో నిర్మించబడినది. రెసిడెన్సీ మొత్తం బయటకు కన్పించకుండా దానికి అడ్డుగా అనేక చెట్లు, ఇతర పిచ్చి మొక్కలు ఉంటాయి. వాటి సందుల్లోంచి ఆ కట్టడం కనిపించీ కనిపించకుండా ఉంది. వారు మెల్లగా నడుచుకుంటూ రెసిడెన్సీ వైపుగా వెళ్తుంటారు, ఆ ప్రాంతమంతా దట్టమయిన అడవిలా ఉంది. సరయిన దారి కూడా లేదు. పగటిపూట నే ఆ వాతావరణం అత్యంత బయంకరంగా, నిశబ్దంగా ఉంది. అలా వారు ప్రదాన ద్వారం వద్దకి వస్తారు. అప్పటి దాక కనిపించి కనిపించకుండా ఉన్న కట్టడం స్పష్టంగా కన్పిస్తుంది. అది చాలా గంబీరంగా ఉండడంతో, అతడితో పాటు వచ్చిన వాళ్ళు బయపడి అక్కడి నుండి వెళ్లిపోవాలనుకుని ఆ విషయం అతడితో చెప్తారు. అతడికి కూడా ఆ వాతావరణం చూసి అదే సరైనదేమో అన్పిస్తుంది. ఇంతలో ద్వారం ప్రక్కగా ఒక శాసనం లాంటిది అటువైపుగా వెళ్తాడు. ద్వారం చాలా విశాలంగా అత్యంత నాణ్యమయిన కలపతో చేయబడినది. దానిపై కళాత్మకంగా, బ్రిటిష్ వారి రాజముద్ర, పతాకం, బ్రిటిష్ రాణి, రాజుల చిత్రాలు చెక్కి ఉంటాయి. దానికి పక్కగా శాసనం ఉంటుంది, దానిపై దట్టంగా దుమ్ము పేరుకుపోయింది. అతడు తన చేతితో ఆ దుమ్మును శుబ్రం చేసి ఆ శాసనాన్ని చదివి విపరీతమయిన భయానికి లోనవుతాడు. ఈ కట్టడాన్ని హెరిటేజ్ హోటెల్ గా మార్చక పోవడమే

మేలని అక్కడి నుండి వేగంగా కార్ దగ్గరికి పరిగెత్తుకుంటూ వెళ్తుంటాడు. ఆ సమయంలో తన కాలికి ఎదో తగిలినట్లుగా అనిపించి అదేమిటో అని చేతిలోకి తెసుకుని చూస్తే, అది చేతి వేలు తాలూకు ఎముక. అంతే అక్కడినుండి వాళ్ళు హడావుడిగా కార్ దగ్గరకి వచ్చి, డిల్లీకి తిరుగు ప్రయాణం అవుతారు. ఆ ప్రయాణంలో అతడు ఆ శాసనంలో ఉన్న విషయాలు పదే పదే గుర్తుకు తెచ్చుకుని బయపడతాడు.

ఆ శాసనంలో ఈ విషయాలు చెక్కబడి ఉంటాయి.

బ్రిటీష్ గవర్నర్ జనరల్ కార్యాలయం.

వైస్రాయ్ హౌస్.

న్యూడిల్లీ, బ్రిటీష్ ఇండియా.

బ్రిటీష్ గవర్నర్ జనరల్ మరియు వైస్రాయ్ ఆఫ్ ఇండియా ఆదేశానుసారం.......

బ్రిటీష్ గవర్నమెంట్ వారిచే జారీ చేయబడిన ఈ ఆదేశాన్ని అనుసరించి, సైనిక అవసరాలకోసం నిర్మించిన ఈ రెసిడెన్సీ ని పూర్తిగా నిషేదించడమైనది. ఇకపై ఇది ఒక నిషేదిత ప్రాంతం, ఈ ప్రాంతంలో అన్ని రకాల రాకపోకలు, పౌర సంచారం నిషిద్ధం.ఈ రెసిడెన్సీలో మానవాతీత శక్తులు ఉన్నాయని వాటివల్ల కొందరు చనిపోయారని, అనేక వదంతులు ప్రచారంలో ఉన్నాయి. అది ఎంత నిజమో తెలియనప్పటికీ , ఇందులో పనిచేసే అధికారులు, సైనికులు అసాదారణ రీతిలో ఎవ్వరికీ అంతుపట్టకుండా మరణించడం, ఈ సంఘటనపై దర్యాప్తు జరపడానికి నియమించబడ్డ అధికారుల బృందం కూడా అదే విధంగా చనిపోవడం అనేక అనుమానాలకు దారి తీసింది.

ఇకపై ఈ నిర్మాణంలో ఎటువంటి చావులు సంబవించకూడదని నిర్ణయించి, ఈ రెసిడెన్సీ ని శాశ్వతంగా మూసివేసి దీని చుట్టుపక్కల ప్రాంతాలను నిషేదిత ప్రాంతంగా భావిస్తూ సంబందిత ఉత్తర్వులు జారీచేయడమైనది. ఎవరయినా ఈ ఆజ్ఞ్యలను ఉల్లంఘించినట్లయితే బ్రిటీష్ ప్రభుత్వం చేత కఠినంగా శిక్షించబడతారు.

ఇట్లు.
చీఫ్ గవర్నింగ్ ఆఫీసర్.
వైస్రాయ్ హౌస్.

ఎలాగయినా సరే రెసిడెన్సీ ని హెరిటేజ్ ప్రాజెక్ట్ గా మార్చకుండా ఆపాలని అతడు గట్టిగా నిశ్చయించుకుంటాడు. జరిగిన విషయం చెప్పి ప్రాజెక్ట్ విరిమించుకోవల్సిందిగా కోరితే, శుక్లా కి ఇటువంటి కథలు, మానవాతీత శక్తులపై నమ్మకం లేకపోవడం వల్ల అందుకు ఒప్పుకోకపోవచ్చు. ఇందుకోసం ఏంచేయాలి అని తీవ్రంగా ఆలోచిస్తాడు. కార్ ఇంటిముందు ఆగుతుంది. అతడి వద్దకు వెళ్లి విష్ చేసి కూర్చుంటాడు, ఇద్దరూ కొన్ని నెలల తర్వాత కలుసుకోవడం వల్ల కాఫీ తాగుతూ మాట్లాడుకుంటారు. ఆ తర్వాత కొన్ని ముఖ్యమయిన డాక్యుమెంట్ల పై సంతకాలు తీసుకుంటాడు. ఆ తర్వాత రెసిడెన్సీ గురుంచి చెప్తూ, అది ఒక నిర్మానుష్య ప్రాంతం అని, హెరిటేజ్ హోటెల్ గా మార్చడానికి తగిన కట్టడం కాదని, దయచేసి ఆ ఆలోచన విరమించుకోవాల్సిందిగా కోరతాడు. అతడికికి అనుపమ్ ఎందుకిలా మాట్లాడుతునాడో అర్థం కాదు, రెసిడెన్సీ ఫొటోస్ చూపమని అడుగగా, అతడు వాటిని తీసి అందిస్తాడు. వాటిని చూసిన తర్వాత

పీఏ మాటలు పూర్తిగా నిజం కావని గ్రహించి, వాటిని చూస్తూ ఉద్వేగానికిగురవుతాడు.

రెసిడెన్స్ చాలా వరకు పాడుబడి పోయినప్పటికీ రాచరికపు దర్పంతో, నిర్మాణ శైలితో, శిల్పాలతో నిలిచి గంబీరంగా కన్పిస్తుంది. ఆ బంగ్లాని ఒకసారి సందర్శించాలని అనుకుంటాడు. ఆ తర్వాతి రోజు, అతడు రెసిడెన్సీ ని చూడడానికి బయలుదేరతాడు,అనుపమ్ కూడా అతడితో వెళ్ళాల్సింది కానీ అనారోగ్య కారణాలను సాకుగా చూపివెళ్ళకుండా తప్పించుకుంటాడు.కొన్ని గంటల ప్రయాణం తర్వాత అతడు ఆజాద్ నగర్ కి చేరుకుంటాడు. అక్కడి నుండి రెసిడెన్సీ కొద్ది దూరంలో ఉంది. అతడు రెసిడెన్సీ వద్దకు వెళ్లి ప్రత్యక్షంగా చూసి మాటల్లో చెప్పలేని అద్భుతమైన అనుభూతి చెందుతాడు. దగ్గరగా వెళ్లి అణువణువూ పశీలించి హెరిటేజ్ హోటల్ గా మార్చడానికి ఇదే సరయిన కట్టడం అని బావిస్తాడు. తన స్వప్నం కచ్చితంగా సాకారం అవుతుందన్న నమ్మకం రెసిడెన్సీ చూసిన తర్వాత బలపడుతుంది. వీలయినంత త్వరగా హెరిటేజ్ ప్రాజెక్ట్ పనులు ప్రారంబించాలని బావిస్తాడు. అంతకంటే మందు ఈ బంగ్లా ప్రభుత్వంలోని పురావస్తు పరిశోధన శాఖవారి పరిదిలోకి వస్తుంది,వారినుండి స్వాదీనం చేసుకోవాలి. సంబందిత మంత్రిత్వ శాఖకు చెందిన మంత్రితో మాట్లాడి అన్ని విషయాలు వివరంగా చెప్తాడు. ఈ విషయమై అతడితో తరుచుగా సంప్రదింపులు జరుపుతూ ఉంటాడు.

కొన్ని రోజుల తర్వాత సంబందిత శాఖ , మంత్రిగారి కార్యాలయం నుండి, ఒకసారి కలవాల్సిందిగా సమాచారం అందుతుంది.

సమయం : మద్యాహ్నం 2.30 నిమిషాలు.

స్థలం : ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా,
రాజ్ పథ్ ఏరియా, సెంట్రల్ సెక్రటేరియట్.
న్యూడిల్లీ.

పురావస్తుపరిశోదన శాఖ మంత్రి గారిని వెళ్లి కలుస్తాడు. ఇద్దరూ ఒకే పార్టీకి చెందిన వారు కావడం వల్ల ఒకరితో ఒకరికి పరిచయం ఉంది. కొద్దిసేపు మాట్లాడుకుంటారు, అనంతరం మంత్రిగారు మాట్లాడుతూ, రెసిడెన్సీ ని శుక్లాగారికి నామ మాత్రపు ధరకి స్వాదీనం చేయడానికి ప్రభుత్వం అంగీకరించిందని, అన్ని శాఖల నుండి క్లియరెన్స్ , మరియు నిరభ్యంతర పత్రం వచ్చిందని రెసిడెన్సీ కి చెందిన యాజమాన్యపు హక్కులు శుక్లా పేరుపై బదలాయింపు జరిగిన పత్రాలు చూపి, తీసుకోవాల్సిందిగా కోరతాడు, అతడు తీసుకుని అందులో ఉన్న సమాచారాన్ని క్షుణ్ణంగా చదివి సంతృప్తి చెంది, నిర్ణయించిన మొత్తానికి చెక్కురాసి మంత్రి గారికి అందించి, ఆ డాక్యుమెంట్లు తీసుకుని తన నివాసానికి వెళ్తాడు.

# 2. మృత్యు ద్వారం

హెరిటేజ్ హోటెల్ రీమోడలింగ్ ప్రాజెక్ట్ ని చేపట్టడానికి అవసరమయిన కంపనీ కోసం అన్వేషణ కొనసాగుతుంది. ఇందుకు గాను ప్రముఖ నిర్మాణ కంపనీల నుండి టెండర్లు ఆహ్వానిస్తారు. చాలా కంపనీలు ఈ ప్రాజెక్ట్ పై ఆసక్తి కనబరుస్తాయి, వాటిలో కొన్ని చిన్న కంపనీలు కూడా ఉంటాయి. అప్రోచ్ అయిన కంపనీల వివరాలు సేకరించి అవి గతంలో చేపట్టిన ప్రాజెక్ట్ లు, అనుభవం, రెప్యుటేషన్, లాభదాయకత స్థితి అన్ని క్షుణ్ణంగా పరిశీలించి చివరికి రెండు ప్రముఖ కంపనీలు ఇందుకు అర్హమయినవిగా ప్రకటిస్తారు. అందులో ఒకటి " బ్లూ గ్రేప్ ఇన్ ఫ్రా లిమిటెడ్" కాగా మరొకటి " వీనస్ కన్స్ట్రక్షన్స్ లిమిటెడ్" రెండు కంపనీల ప్రోఫైల్స్ పోల్చి చూడగా వారికి బ్లూ గ్రేప్ కంపనీ అన్నివిదాలుగా అనుకూలమయినది గా బావిస్తారు. ఈ కంపనీకి నిర్మాణ రంగ ప్రాజెక్ట్ లలో మంచి అనుభవం, నాణ్యత విషయంలో మంచి పేరు, ప్రతిష్టలు ఉంటాయి. నిర్ణీత సమయం కంటే ముందుగా ప్రాజెక్ట్ లు పూర్తిచేస్తారు అని మంచిపేరు కూడా ఉంటుంది. శుక్లా ఈ కంపనీకి ప్రాజెక్ట్ అప్పగించినట్లు తెలుపుతారు. ఆ తరువాత రెండు పార్టీలు, సమావేశం అవ్వాలని నిర్ణయించుకుంటారు.

నోయిడాలోని ఒక హోటెల్ లో శుక్లా, బ్లూ గ్రేప్ కంపని మేనేజ్మెంట్ సభ్యులు సమావేశం అవుతారు.ఈ మీటింగ్ కి అతడు, అనుపమ్, మరియు తన అడ్వకేట్, మరియు లీగల్ అడ్వైజర్ కూడా పాల్గొంటారు. హెరిటేజ్ ప్రాజెక్ట్ కి సంబందించిన కాంట్రాక్టుని కుదుర్చుకుని సంబందిత పత్రాలపై రెండు పార్టీలు

సంతకాలు చేస్తాయి. అతడు కొన్ని షరతులతో ఈ కాంట్రాక్టు ను వారికి అప్పగిస్తారు.

ఆ షరతులు ఏమిటంటే. . . . .

- ❖ ఇది బ్రిటీష్ రెసిడెన్సీ కి సంబందించిన రీమోడలింగ్ ప్రాజెక్ట్ మాత్రమే కాని రీకన్స్ట్రక్షన్స్ కాదు, ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని జాగ్రత్తగా వ్యవహరించాలి.
- ❖ రీమోడలింగ్ చేసేటప్పుడు, కట్టడానికి ఎటువంటి నష్టం కలిగించరాదు, కట్టడం దెబ్బతినకుండా, ఇటువంటి నిర్మాణాలను కూల్చకుండా జాగ్రత్తగా రీమోడలింగ్ చేయాలి.
- ❖ కట్టడం బయట ఉన్న శిల్పాలు, లోపల ఉన్న ఫర్నిచర్, ఇతర చారిత్రక వస్తువులకు ఎటువంటి హాని కలిగించరాదు.
- ❖ కట్టడంలో కూలిపోయిన ప్రదేశాలను తిరిగి అదేవిదంగా నిర్మించాలి, ఎటువంటి మార్పులు చేయరాదు.
- ❖ ఎటువంటి జాప్యం లేకుండా వీలయినంత త్వరగాఈ ప్రాజెక్ట్ ని పూర్తిచేయాలి, ఈ క్రమంలో ఏదయినా అదనపు వ్యయం జరిగితే దానిని శుక్లా భరిస్తారు.కంపనీ వారు షరతులకి అంగీకరించి, వీలయినంత త్వరగా ప్రాజెక్ట్ పనులు మొదలుపెడతామని హామీ ఇస్తారు. ఆ తర్వాత అందరూ కలిసి బోజనం చేస్తారు, ఆపై సమావేశం ముగుస్తుంది.

*****

స్థలం : రిజిస్టర్ కార్యాలయం, బ్లూ గ్రేప్ ఇన్ఫ్రాస్ట్రక్చర్.

A- 32, సెక్టార్- 53,

నోయిడా, ఉత్తరప్రదేశ్.

బ్లూగ్రేప్ మేనేజ్మెంట్ ప్రతినిధులు, ఉన్నత ఉద్యోగులు, హెరిటేజ్ ప్రాజెక్ట్ విషయమై చర్చిస్తుంటారు, ఈ ప్రాజెక్ట్ కంపనీకి ఒక కొత్త మలుపు వంటిదని, ఈ ప్రాజెక్ట్ విజయవంతం అయితే కంపనీ పేరు, ప్రతిష్టలు పెరుగుతాయని, మంచి నాణ్యతతో వీలయినంత తక్కువ ఖర్చుతో నిర్మించాలని బావించి, ఉద్యోగులలో సమర్థవంతమైన వ్యక్తిగా పేరున్న ఇంజనీర్ మనోజ్ మెహతా ని నియమిస్తారు, అతడికి ఈ ప్రాజెక్ట్ లో సహాయపడటానికి, అతనితో కలిసి పనిచేయడానికి కొంతమంది ఉద్యోగులను టీంగా ఏర్పరిచారు, ఈ టీం ప్రాజెక్ట్ కి సంబందించిన బ్లూప్రింట్, డాక్యుమెంటేషన్, డిజైన్వర్క్ పూర్తి చేస్తారు.

రెసిడెన్సీ చూసి పని పారంభిద్దామని, మనోజ్ అతడి బృందం రెసిడెన్సీ కి వెళ్లి చూసివస్తారు.మరుసటిరోజుఎవ్వరూ ఊహించనివిధంగా మనోజ్ ఆత్మహత్య చేసుకుని చనిపోతాడు. ఈ విషయం తెలిసి అతడి సహోద్యోగులు, టీం సభ్యులు, కంపనీ మేనేజ్మెంట్ ఎంతో షాక్ కి గురవుతారు, ఈ పరిణామం వారు జీర్ణించుకోలేకపోతారు. నిన్నటిదాకా శారీరకంగా, మానసికంగా ఎంతో ఆరోగ్యంగా ఉన్న వ్యక్తి ఉన్నట్లుండి ఆత్మహత్య చేసుకోవడం ఏమిటి? అతడికి ఆత్మహత్య చేసుకునేంత సమస్యలు ఏమున్నాయి? అనే ప్రశ్న అందరినీ వేదిస్తుంది. అనేక సంవత్సరాలుగా సంస్థ అభివృద్ధి లో భాగాస్వామియై, అనేక ప్రాజెక్ట్ లలో కీలక వ్యక్తిగా సేవలందించిన సమర్థుడయిన ఉద్యోగి హఠాన్మరణం మేనేజ్మెంట్ కి చాలా విచారాన్ని కలిగిస్తుంది. ఈ విషయం ఎంపీగారికి చెప్పాలనుకుంటారు కానీ ప్రాజెక్ట్ భవిష్యత్తు ద్రష్ట్యా వీలు చూసుకుని చెప్పడం మంచిదని అనుకుంటారు. మనోజ్ మరణం కంపనీలో ఒక హాట్ టాపిక్ గా మారుతుంది, ఉద్యోగులందరూ ఈ విషయం గురుంచే చర్చించుకుంటారు. ఈ

సంఘటనపై నెమ్మదిగా అనేక పుకార్లు వ్యాపిస్తాయి. రేసిడేన్సీ కి వెళ్ళివచ్చిన తర్వాత చనిపోయడం, దీని వెనక ఏదో రహస్యం ఉందని కంపనీ ఉద్యోగులు ఒకరితోఒకరు మాట్లాడుకుంటారు. వీటిని ఆపడానికి మేనేజ్మెంట్ ఎంత ప్రయత్నించినా ఆపలేకపోతుంది. టీమ్ లోని మిగిలిన సభ్యులలో ఎవరినైనా ప్రాజెక్ట్ బాధ్యతలు తీసుకోవాల్సిందిగా కోరగా అందరూ నిరాకరిస్తారు, ఎవ్వరూ ముందుకురారు. అయినప్పటికీ బలవంతం చేయడంతో ఒకరిద్దరు ఉద్యోగులు సంస్థతో విభేదించి సంస్థను వదిలి బయటకి వెళ్ళిపోతారు. బ్లూ గ్రేప్ యాజమాన్యానికి ఈ ప్రాజెక్ట్ పెద్ద తలనొప్పిగా మారుతుంది. ప్రాజెక్ట్ ని ప్రారంబించేందుకు ఎన్ని ప్రయత్నాలు చేసినా అవి విఫలం కావడంతో తప్పనిసరి పరిస్థితులలో ప్రాజెక్ట్ ని విరమించుకుని ఒప్పందం రద్దు చేసుకోవాలనుకుంటారు.

అతడికి జరిగిన విషయాలన్నీ వివరించి, ఈ ప్రాజెక్ట్ చేయలేమని తమ నిస్సహాయాతని తెలుపుతారు.ఈ విషయం అతడిని చాలా అసంతృప్తికి గురిచేస్తుంది, సంస్థలో పనిచేసే ఉద్యోగి ఆత్మహత్య చాలా భాదాకరం, అయినప్పటికీ ప్రాజెక్ట్ రద్దు సమంజసం కాదని, ఉద్యోగి మరణానికి, ప్రాజెక్ట్ కి సంబంధం లేదని, అందుకు అతడి వ్యక్తిగత కారణాలు ఉండవచ్చనీ అందువల్ల ఈ విషయమై పునరాలోచించవలసిందిగా కోరతాడు. కానీ తమ ఉద్యోగులు సహకరించడం లేదని, ఇప్పటికే చాలా సమయం వృదా అయ్యిందని, ఈ ప్రాజెక్ట్ పై అధికంగా కాన్సంట్రేట్ చేసి మిగిలినవి నష్టపోతున్నామని ఈ విషయంలో తామేమీ చేయలేమని కాంట్రాక్టు రద్దు చేసుకోవడమే ఇద్దరికీ మంచిదని తమ నిర్ణయాన్ని తెలుపుతారు. ఇక చేసేదేమీ లేక అతడు ప్రాజెక్ట్ ఒప్పందం రద్దు చేసుకుంటాడు.

అంతా సవ్యంగా జరుగుతుంది అనుకునే లోపే ఈ విధంగా ప్రాజెక్ట్ భవితవ్యం ప్రశ్నార్ధకం కావడం అతడికి తీవ్రమయిన అసంతృప్తి, నిరాశ, కలిగిస్తుంది. సరైన సమయం కోసం ఎదురుచూస్తున్న అనుపమ్ ఈ ప్రాజెక్ట్ అంత మంచిదికాదని, ఆరంభంలోనే ఒకవ్యక్తి మరణించడం, ఒప్పందం రద్దు కావడం, అనేక రకాల పుకార్లు వ్యాపించడం ఇలా ఏరకంగా చూసినా ప్రాజెక్ట్ ఆమోదయోగ్యం కాదని, పైగా లాభసాటిగా ఉండకపోవచ్చుని అందువల్ల ఈ ప్రాజెక్ట్ విరమించుకోవాల్సిందిగా కోరతాడు. అప్పటికే తీవ్రమయిన నిరాశలో ఉన్న అతడికి ఈ మాటలు ఇంకా బాద కలిగిస్తాయి. అనుపమ్ మాటలకు స్పందించకుండా మౌనంగా ఉంటాడు. రెండుమూడు రోజులపాటు ఎవ్వరినీ కలవకుండా బాదపడతాడు. ఆ తర్వాత నెమ్మదిగా అలోచించి ఒక నిర్ణయానికి వస్తాడు.

రెసిడెన్సీ ప్రాజెక్ట్ ఆపకుండా వేరే కంపనీకిఈ కాంట్రాక్టు అప్పగించాలనుకుంటాడు. ఈ విషయం అనుపమ్ కి చెప్పగా అతడు ఈ నిర్ణయం వల్ల అంత సంతోషంగా లేదని గ్రహించి, చారిత్రక ప్రదేశాలపై, అనేక సంవత్సరాలుగా నిరుపయోగంగా ఉన్న వాటిపై పుకార్లు రావడం సాదారణమే అని ఎక్కువగా ఆలోచించవద్దని, ఈ ప్రాజెక్ట్ కోసం గతంలో సెలెక్ట్ చేసిన రెండవ కంపనీ వారితో మాట్లాడి, వారు ప్రాజెక్ట్ నిర్మాణానికి సముఖంగా ఉన్నట్లయితే వారితో సమావేశం ఏర్పాటు చేయవలసిందిగా సూచిస్తాడు.

సమయం : సాయంత్రం 6.20 నిమిషాలు.
స్థలం: శుక్లా, నివాసం.
కరోల్ బాగ్, న్యూడిల్లీ.

వీనస్ కన్స్ట్రక్షన్స్ లిమిటెడ్ కంపనీ మేనేజింగ్ డైరక్టర్, ఇతర ముఖ్యమయిన ఉద్యోగులు అతడి నివాసంలో సమావేశమవుతారు. అనుకోకుండా అతడి నుండి ప్రాజెక్ట్ ప్రతిపాదన రావడం వారిని చాలా ఆశ్చర్యానికి గురిచేస్తుంది. చేజారిందనుకున్న ప్రాజెక్ట్ తిరిగి వారికే లబించడం చాలా ఆనందం కలిగిస్తుంది. అతడు ఇంతకు ముందు కంపనీతో కాంట్రాక్టు రద్దు కావడం, అందుకుగల కారణాలు, ఆ కంపనీ ఉద్యోగి ఆత్మహత్య, ఈ సంఘటనపై, రెసిడెన్సీపై ప్రచారంలో ఉన్న పుకార్లు అన్ని వివరంగా చెప్పి ఈ ప్రాజెక్ట్ పైవారి అభిప్రాయం కోరుతాడు. కంపనీ ప్రతినిధులు అన్ని విషయాలు విని పురాతన కట్టడాలపై ఇటువంటి రూమర్స్ సర్వసాదారణం అని, ఇవి మూడనమ్మకాలని, ఎటువంటి ఆధారాలు లేని గాలి కబుర్లుగా కొట్టిపారేస్తారు. భారీ ప్రాజెక్ట్ లు నిర్మించేటపుడు కొంతమంది వ్యక్తులు, ప్రత్యర్థులు ఇటువంటి పుకార్లని లేవదీస్తారని వాటి గురుంచి పట్టించుకోకుండా ముందుకు వెళ్ళాలని చెప్తారు.శుక్లాకి వారి మాటలు విన్న తర్వాత కొంచెం ధైర్యం వస్తుంది, మనసు పొరల్లో ఎక్కడో ఒకమూల ప్రాజెక్ట్ నిర్మాణంపై మళ్ళీ కొత్త ఆశ చిగురిస్తుంది.

ఆతర్వాత శుక్లా మరియు వీనస్ కంపనీ ప్రతినిధులు రెసిడెన్సీని సందర్శిస్తారు. ఈ ప్రాజెక్ట్ అనుకున్నంత సులువయింది కాదని, ఒక చాలెంజింగ్ ప్రాజెక్ట్ అని చూడగానే వారికి అర్థం అవుతుంది. ఆ రోజంతా రెసిడెన్సీ ని రకరకాలుగా పరిశీలించి, పొటోలు తీసుకుంటారు. రెండు పార్టీల మద్య గతంలో మాదిరిగా చట్టబద్దమయిన ఒప్పందం కుదురుతుంది. కంపనీ వారు రెసిడెన్సీ పొటోలు అనేక కోణాలలో పరిశీలించి, విశ్లేషిస్తారు. ఈ కట్టడానికి సంబందించిన వివరాలు, కట్టడం వయస్సు, నిర్మాణ విదానం, రీమోడలింగ్ చేయడంలో ఉన్న సవాళ్లు, సంక్లిష్టత ఈ విషయమై పరిశోదన అవసరమని భావించి కొంతమంది ఉద్యోగుల

బృందానికి ఈ బాధ్యతలు అప్పగిస్తారు. ఈ ప్రాజెక్ట్ గతంలోఅనేక అడ్డంకులు ఎదుర్కొన్నందువల్ల, ఎట్టి పరిస్థితులలో ఎటువంటి అవాంచనీయ కారణాల వల్ల ప్రాజెక్ట్ ఆగిపోకుండా, ఆలస్యం, వాయిదా మొదలైనవి లేకుండా అన్నిరకాలజాగ్రత్తలు తీసుకుంటారు. ఈ ప్రాజెక్ట్ భాద్యతలు సంస్థలో పనిచేసే యువ ఇంజనీర్ ఆధిత్య శ్రీవాస్తవ్ కి అప్పగిస్తారు. ఇతడు సమర్ధవంతమైన ఇంజినీర్ గా పేరుగాంచాడు. మూడు పదుల వయస్సుకి చేరువలో ఉంటాడు.కేవలం ఇంజినీరింగ్ లో మాత్రమే కాకుండా ప్లానింగ్, ఆర్కేటేక్జింగ్, డిజైన్ లాంటి అంశాలపై లోతైన అవగాహన ఉంటుంది. విషయ పరిజ్ఞానం, తెలివితేటలు ఉన్న చురుకయిన వ్యక్తి. అథ్లెటిక్ లాంటి బాడీ, పొడవయిన జుట్టు, పదునైన చూపులు, కళ్ళకుకళ్ళజోడు దరించి, ముఖంపై ఎప్పుడు చెరగని చిరునవ్వుతో ఉంటాడు. ఇతడి ముఖం, వ్యవహారశైలి, ప్రవర్తనలో ఎదో తెలియని ఆత్మవిశ్వాసం, ఉంటుంది. ఇతడు నాస్తికుడు, దేవుడిపై నమ్మకం ఉండదు. అన్నిటికంటే వృత్తినే ఎక్కువగా ప్రేమిస్తాడు ఆరాదిస్తాడు. అదేవిధంగా ఏ ఇతర మానవాతీత శక్తులపై కూడా నమ్మడు. జీవితంలో ఎదురయ్యే సవాళ్ళను ఇష్టపడతాడు. సవాళ్ళతో కూడిన పనులు చేయడానికి ఇంతటి రిస్క్ అయినా చేస్తాడు. ఏ విషయాన్ని అయినా బాగా ఆలోచించి గాని ఒక నిర్ణయానికి రాడు.

ప్రాజెక్ట్ చీఫ్ గా ఆదిత్య నియామకం చాలా మంది సీనియర్ ఉద్యోగులకు అసంతృప్తి కలిగిస్తుంది. తమ కంటే తక్కువ అనుభవం, వయస్సులో చిన్నవాడయిన వ్యక్తి నేతృత్వంలో పనిచేయడం వారి అహాన్ని దెబ్బతీసింది. ఆదిత్య అందరినీ కలుపుకుపోయే వ్యక్తి కావడం, సీనియర్లను గౌరవించడం వల్ల వారి అసంతృప్తి కొంతమేర తగ్గిస్తుంది. మొత్తానికి వారు ఈ ప్రాజెక్ట్ పై పనిచేయడానికి మానసికంగా సిద్దమై ఉంటారు. కంపనీ వారు ప్రాజెక్ట్ పై

పనిచేయడానికి, అవసరమయిన నిర్మాణ కూలీలు, వారిని పర్యవేక్షించే సూపర్ వైజర్లు,  ఆదిత్య అతడి బృందం, వీరందరికీ ఆహారం, అందించడానికి అవసరమైన పనివారు,  ఆరోగ్య సమస్యలూ వస్తే వంటనే వైద్యం అందించడానికి వీలుగా ఒక వైద్యుడు ఉంటాడు. మరుసటి రోజు వీరందరూ రెసిడెన్సీ కి బయలుదేరతారు.

నోయిడా నుండి రీమోడలింగ్ కి అవసరమయిన ఆన్ని రకాల సామాగ్రితో వీరి బృందం రెసిడెన్సీ కి బయలుదేరింది. ఆ ప్రాంతం డిల్లీకి270 కిలోమీటర్ల దూరంలో ఉత్తరప్రదేశ్ రాష్టంలోని ఆజాద్ నగర్ పట్టణ సమీపంలో ఉంది. ఈ బృందం వారితో పాటు రీమోడలింగ్ ప్రాజెక్ట్ కి అవసరమయిన, బుల్ డోజర్లు, కాంక్రీట్ మిక్షర్లు, ట్రక్ లు, నిర్మాణ పనులకోసం ఉపయోగించే భారీ యంత్ర సామాగ్రి, రాత్రిపూట పనిచేయడానికి వీలుగా జనరేటర్లు, తాత్కాలిక నివాసం ఏర్పాటు చేసుకునేందుకు వీలుగా టెంట్లు, ఆహార పదార్థాలు, వారితో తీసుకువెళ్తారు. దాదాపు ఆరు గంటల ప్రయాణం అనంతరం వీరు రెసిడెన్సి కి చేరుకుంటారు. వారు అక్కడికి వెళ్ళేసరికి సమయం సాయంత్రం 4 గంటలు అవుతుంది.

రెసిడెన్సీ దూరం నుండి చూడటానికి చాలా గంబీరంగా కనిపిస్తుంది. దాన్ని చూసిన తర్వాత వారు, ప్రయాణపు అలసట నుండి కొద్దిగా ఉపశమనం పొందుతారు. ఈ కట్టడం వారికి ఆసక్తిని కలిగిస్తుంది. వారు వచ్చిన వాహనాలు కొండపైకి వెళ్ళడానికి సరయిన దారి ఉండదు. దాంతో వారు కొండ కిందనే వాటిని ఆపి టెంట్లు వేస్తారు. పనివారు ఆ ప్రదేశాన్ని శుభ్రపరచి టెంట్లు వేయడానికి వీలుగా సహాయం చేస్తుంటారు. మరికొంత మంది జనరేటర్స్ నుండి

టెంట్లకిపవర్ సరఫరాచేయడానికి అవసరమయిన కేబుల్స్, లైట్లు బిగిస్తూఉంటారు.ఆదిత్య ఈ పనులను దగ్గరుండి పర్యవేక్షిస్తూ ఎవరెవరికి ఏపని చేయాలో స్పష్టమైన ఆదేశాలిస్తుంటాడు. అందరూ ఎవరిపనిలో వారు బిజీగా ఉంటారు. కొద్దిసేపటి తర్వాత ఆదిత్య తన టీం సభ్యులు రెసిడెన్సీ పరిసరాలు, చుట్టుపక్కల ప్రాంతాలుజాగ్రత్తగా పరిశీలిస్తారు. దాంతో వారికిరెసిడెన్సీ నిర్మాణంపై ఒక స్పష్టమైన అవగాహన వస్తుంది. అన్నీ చూసుకుంటూవారు చివరగా ప్రదాన ద్వారం వద్దకి వస్తారు. అదిమూసివేసి చాలా కాలం అవడంవల్ల దాని చుట్టూ దుమ్ముపేరుకుని ఉంది. ఆ డోర్ కి పెద్దతాళం వేసి అది సీల్ చేయబడి ఉంది. దాని ప్రక్కగా అప్పటి ప్రభుత్వం వారు రాసిన శాసనం ఉంటుంది. వారు దాన్ని చదివి తేలికగా తీసుకుంటారు. సరదాగా మాట్లాడుకుంటూ అక్కడినుండి టెంట్లు వేసిన ప్రాంతానికి వస్తారు. అప్పటికి చీకటిపడుతుంది. వారు అక్కడికి వచ్చేసరికి వాతావరణం చాలా సందడిగా ఉంటుంది. అప్పటివరకు వారు చేస్తున్న పనులన్నీ పోర్తయిపోయిఉంటాయి. లైట్లవెలుగులో టెంట్లు దగదగలాడుతూ మెరసిపోతూఉంటాయి. టెంట్లు అన్నీ ఒకే ప్రదేశంలో వేయడం వల్ల అవి చూడటానికి ఒక చిన్నగ్రామంలా కనిపిస్తాయి. పనులు చేసి బాగా అలసిపోవడం వల్ల ఆ అలసటను పోగొట్టుకోవడానికి కూర్చొని సేదతీరుతూ ఉంటారు. ఆదిత్య వారిని బాగా ఉత్సాహపర్చడంతో వారు పాటలు పాడుతూ, డ్యాన్స్ చేస్తూ సరదాగా గడుపుతారు. క్యాంప్ ఫైర్ వేసిదాని చుట్టూ చేరి పాటలు పాడుతూ రకరకాల ఆటలు ఆడతారు. అందరూ ఎటువంటి తేడాలు లేకుండా ఉల్లాసంగా గడుపుతారు, కొద్దిసమయం గడిచిన తర్వాత అందరూ భోజనం చేసి పడుకుంటారు. ఆదిత్యకి నిద్రరాకపోవడంతో తన టెంట్ లో నుండి బయటకి వచ్చి క్యాంప్ ఫైర్ దగ్గరగా వచ్చి దానిలో ఇంకొన్ని కట్టెలువేసి మండించి దాని పక్కగా కూర్చుని చలి కాచుకుంటూ సిగరెట్ తీసి వెలిగించి

తాగుతూఉంటాడు. క్యాంప్ ఫైర్ వెలుతురులో రెసిడెన్సీ ఒక రకమయిన వింత అందంతో మెరుస్తూ ఉంటుంది.అలా సిగరెట్ తాగి మెల్లగా తన టెంట్ వైపు నడుచుకుంటూ వెళ్తుండగా, ఇంతలో వెనకనుండి చిన్నగా ఎదో శబ్దం వినిపిస్తుంది, అదేంటో చూద్దామని వెనక్కి తిరిగి చూస్తే అక్కడ ఏమి ఉండదు. ఆ శబ్దం ఎక్కడి నుండి వచ్చింది??? అని ఆలోచిస్తూ తన టెంట్ లోకి వచ్చి పడుకుంటాడు.

ఉదయం లేచేసరికి అందరూ బ్రేక్ఫాస్ట్ చేస్తూ టీ తాగుతుంటారు. ఆదిత్య వాళ్ళతోపాటు తిని ఆరోజు చేయవలసిన పనులగురుంచి మాట్లాడుతాడు. రెసిడెన్సీ చాలా పెద్దది, విశాలమయినది కావడం వల్ల ప్రాజెక్ట్ పూర్తి కావడానికి చాలా సమయం పడుతుంది, దీనిని అధిగమించడానికి పగలు, రాత్రి సమయంలో కూడా పనిచేయాలని నిర్ణయిస్తాడు. మొత్తం పనివాళ్ళని  రెండు టీంలుగా విభజించి ఒక బృందం ఉదయం నుండి సాయంత్రం వరకు, మరొక బృందం సాయంత్రం నుండి తెల్లవారుజామువరకు పనిచేసే విధంగా వారితో చర్చించి వారిని అందుకు ఒప్పిస్తాడు. ఈవిధంగాఅందరూ పనిచేస్తే అనుకున్న సమయంలోగా ప్రాజెక్ట్ పూర్తిచేయవచ్చని దీనికి అందరూ సహకరించవలసిందిగా కోరతాడు.పనులు ప్రారంబించేముందుగా భూమిపూజ చేసి ప్రారంభించాలని అందరూ ప్రతిపాదిస్తారు. ఆదిత్యకి ఈ విషయం ఏమాత్రం నచ్చదు. కాని అందరి అభిప్రాయాన్ని గౌరవించాలని, తనకు ఇష్టం లేకపోయినా అందుకు ఒప్పుకుంటాడు. భూమిపూజ చేయడానికి సమీపగ్రామం నుండి ఒక పురోహితుడ్ని తీసుకువస్తారు. అతడు రెసిడెన్సీ ప్రాంతాన్ని పరిశీలనగా చూసి ఒకవిదమయిన ఆందోళన చెందుతాడు, ఎదో తెలియని భయం అతడిని ఆవహిస్తుంది, ఆ భయం తాలూకు చాయలు అతడి ముఖంలో స్పష్టంగా కనిపిస్తాయి. పూజ

ప్రారంభించడానికి ఒక గుంతని త్రవ్వి అందులో పసుపు, కుంకుమ, అక్షింతలు, ఇతర పూజా పదార్థాలు వేసి పూజ చేస్తాడు. చివరగా హారతి వెలిగించి అందరికీ ఇచ్చే సమయంలో హటాత్తుగా పెద్దశబ్దంతో హోరున బలమయిన గాలి వీస్తుంది, ఆ గాలి దాటికి అక్కడున్నవారందరూ చేదిరిపోతారు,వస్తువులు చెల్లాచెదురవుతాయి. హారతి ఆరిపోతుంది. అప్పటికే అనుమానంతో ఉన్న పురోహితుడి మనస్సు ఈ సంఘటన అనంతరం ఎదో జరగకూడనిది జరుగుతుందని కీడు శంకిస్తుంది. అతడు వెంటనే పరుగులాంటి నడకతో వేగంగా అక్కడినుండి వెళ్తుండగా అందరూ అతడిని ఆపే ప్రయత్నం చేసినప్పటికీ పట్టించుకోకుండా ముందుకు వెళతాడు. ఇతడి ప్రవర్తనను మొదటినుండి గమనిస్తున్న ఆదిత్య అతడు ఎదో చెప్పాలని చెప్పలేకపోతున్నాడని గ్రహించి అతడిని ఆపి ఏమయిందని ప్రశ్నిస్తాడు, అతడు సమాదానం ఇవ్వకుండా అలాగే వెళ్తుండడంతో, డబ్బులు తీసి ఇవ్వబోగా అతడు ఆగి ఆదిత్యవైపు కోపంగా చూసి,రెసిడెన్సీ ని ఆ పరిసరాలను తీక్షణంగా చూస్తూ, ఈ ప్రాంతం చాలా ప్రమాదకరమయినదని, ఇక్కడ ఎటువంటి నిర్మాణాలు చేయకుండా వెంటనే ఇక్కడి నుండి వెళ్ళిపొమ్మని, లేదంటే

ఎవ్వరూ ప్రాణాలతో మిగలరని చెప్తూ వేగంగా అక్కడినుండి వెళ్ళిపోతాడు. అతడి ప్రవర్తన మాటలకు అందరూ విస్తుపోతారు, అతడు ఎందుకలా ప్రవర్తించాడో ఎవరికీ అర్థం కాదు. ఆబంగ్లా దాని పరిసరప్రాంతాలు చాలా కాలంగా నిరుపయోగంగా ఉండి, భయం కలిగించేవిధంగా ఉన్నందువల్ల అతడు భయపడి ఏవో ఊహించుకుని అలా మాట్లాడిఉండవచ్చని ఆదిత్య అందరికీ చెబుతాడు. ఆ తర్వాత అతడు ఆ విషయం మర్చిపోయి తనపనిలో బిజీగా గడుపుతాడు. రెసిడెన్సీని రీమోడలింగ్ చేయాలంటే ముందుగా దానికి అడ్డంగా పెరిగిన చెట్లను తొలగించాలి. వాటిని తొలగిస్తే రెసిడెన్సీకి వెళ్ళడానికి దారివస్తుంది, గతంలో

రెసిడెన్సీ పైకి వెళ్ళడానికి అప్పటిప్రభుత్వం రోడ్డుని నిర్మించింది ఆ తరువాతకాలంలో బంగ్లా తో పాటు అదికూడా శిథిలమైపోయింది. బంగ్లాకు ముందర ఉన్న ప్రదేశంలో దట్టంగా చెట్లు పెరిగి దానిని కన్పించకుండా చేశాయి. ఆ ప్రాంతమంతా చిన్న అడవిలా తయారయింది. ఆ చెట్లను తొలగించి బంగ్లాముందర ప్రదేశం చదును చేయాలని ఆదిత్య నిర్ణయించుకుంటాడు.

ఆ ప్రాంతం దట్టమయిన చెట్లు పొదలతో నిండిఉండటం వల్ల చదును చేయడానికి చాలా సమయం పడుతుంది. ఆచెట్లు పొదలను కొట్టివేసిన తర్వాతనే ఆ ప్రాంతం చదును చేయడానికి కుదురుతుంది.పనివాళ్ళు ఎలక్ట్రిక్ రంపాలు, బ్లేడ్ లు ఇతర పరికరాలతో ఆ చెట్లను కొట్టివేస్తూఉంటారు. ఇంకొంత మంది పనివారు ఆ తొలగించిన చెట్ల కొమ్మలు తీసుకువచ్చి ట్రక్కులలో నింపి వాటిని దూరంగా తీసుకెళ్ళి పడేస్తారు. మొదట కొమ్మలు నరికి తర్వాత చెట్లను పూర్తిగా తొలగిస్తారు. ఈ విధంగా పని కొనసాగుతూ ఉంటుంది, దాదాపు మూడురోజుల అనంతరం వాహనాలు వెళ్ళడానికి వీలుగా దారి ఏర్పడుతుంది. దాదాపు ఆ ప్రదేశంలో నాలుగవ వంతుబాగం చదును చేయబడింది. ఆదిత్య కొంతమంది పనివారిని కాంపౌండ్ ప్రాంతం శుభ్రం చేయాల్సిందిగా చెప్పగా, కొంతమంది అక్కడికి వెళ్లి ఆపని చేస్తుంటారు. రెసిడెన్సీ కాంపౌండ్ చాలా ఎత్తులో దృడంగా ఎంతో పటిష్టమయిన రాతితో నిర్మించినది. దీని నిర్మాణంలో రాతికి రాతికి మద్య గాజుని కరిగించి ఆ ద్రవంతో అతుకు ఏర్పరిచారు. దాని ప్రక్కగా రకరకాల పిచ్చిమొక్కలు మొలిచాయి. పనివాళ్ళు వాటిని తొలగించి శుభ్రం చేస్తుండగా కొన్నిరకాల విషకీటకాలు, పాములు, తేళ్ళు, కన్పించగా వాటిని చంపుతూ పనిచేస్తుంటారు. సాయంత్రం అవుతుంది పనివారు పనిచేయడం ఆపి రిలాక్స్ అవుతుంటారు. ఆదిత్య కాఫీ తాగుతూ తన టీమ్ సభ్యులతో అప్పటి వరకు

జరిగిన పనిని పరిశీలిస్తాడు. బుల్డోజర్లు ఆ ప్రదేశంలో ఉన్న పిచ్చిమొక్కలు తొలగిస్తూ చదునుచేస్తూ ఉంటాయి. ఈ విధంగా రాత్రి పగలు పనిచేస్తే ఇంకో రెండు రోజులలో ఆ ప్రదేశం మొత్తం చదును చేయబడుతుంది. కొద్దిసేపటి తర్వాత పని తిరిగి ప్రారంభం అవుతుంది. ఆదిత్య తన టెంట్ వద్దకి వచ్చి ఫ్రెష్ అయి సిగరెట్ తాగుతూ ప్రాజెక్ట్ బ్లూప్రింట్ ను ల్యాప్టాప్ లో గమనిస్తూ, అప్పటివరకు అయిన పనిని విశ్లేషించుకుంటాడు. ఒక్కోపనిని ఒక్కో సభ్యుడికీ అప్పగించి, ఎప్పటికప్పుడు దానిని పరిశీలిస్తూ వారికి కావలసిన సూచనలు, ఆదేశాలు ఇస్తాడు. ఎప్పుడూ ప్రాజెక్ట్ విషయమై తీవ్రంగా ఆలోచిస్తాడు, అందరూ విశ్రాంతి తీసుకునే సమయంలో కూడా ఇతడు పని గురుంచి తీవ్రంగా ఆలోచిస్తాడు. రాత్రి సమయం అవుతుంది, పనిచేయడానికి రెండవ టీమ్ పనివాళ్ళు సిద్దంగా ఉంటారు. పనిచేయడానికి అవసరమయిన లైటింగ్ ఇతర ఏర్పాట్లు చేస్తారు. ఆ లైట్లు వెలిగిన తర్వాత ఆ లైట్ల వెలుగులో ఆ పరిసరాలు ధగధగాలాడుతూ వెలిగిపోతుంటాయి. పగటి పూటకంటే, రాత్రి ఎక్కువ అందంగా ప్రకాశవంతంగా వెలిగిపోతూఉంటుంది. అదిచూసి అక్కడున్న వారందరూ ఆశ్చర్యపోతారు. ఈ విధంగా తెల్లవార్లు పని జరుగుతూ ఉంటుంది, ఆదిత్య అతడి బృంద సభ్యులు  పనిని పర్యవేక్షితుంటారు. బుల్డోజర్లు, పవర్ జనరేటర్లు శబ్దం చేస్తుంటాయి. పనివాళ్ళు మధ్యమధ్యలో టీ త్రాగుతూ పనిఒత్తిడి, అలసట నుండి ఉపశమనం పొందుతారు. ఉదయం నుండి అవిశ్రాంతంగా పనిచేయడం వల్ల ఆదిత్య తీవ్రఅలసటకి గురవుతాడు, తన టెంట్లోకి వెళ్లి కూర్చుని కళ్ళుమూసుకుని అలాగే నెమ్మదిగా నిద్రలోకి జారుకుంటాడు.

మరుసటిరోజు ఉదయం ఆలస్యంగా నిద్రలేస్తాడు, లేచి చూడగా అప్పటివరకు రెసిడెన్సీ పరిసరాలు 70% పైగా చదునుగా మారి ఉంటాయి. రెసిడెన్సీ ముందుభాగం అందంగా విశాలంగా కనిపించగా అదిచూసి అతడు ఎంతో

ఆనందిస్తాడు.పనివాళ్ళఅంకితభావానికి మనసులోనే అభినందనలు తెలుపుతాడు మళ్ళీ యదావిదిగా పనిలో నిమగ్నం అవుతాడు, సాయంత్రం అవుతుంది. వీనస్ ఇన్ఫ్రా మేనేజింగ్ డైరక్టర్ ఫోన్ చేసి వర్క్ ప్రోగ్రెస్ గురుంచి అడుగుతాడు, ఆదిత్య అతడికి అప్పటివరకు జరిగిన పని వివరాలు,వర్క్ ప్రోగ్రెస్, ప్రాజెక్ట్ మొదలవకముందు రెసిడెన్సీఎలా ఉండేది, ప్రాజెక్ట్ మొదలయిన తర్వాత ఎలా అయ్యింది అనే విషయం అర్థమయ్యేవిదంగా చెప్పి అన్ని వివరంగా అందుకు సంబందించిన పోటోలు పంపుతాడు. దానితో పాటు రెసిడెన్సీలో జరిగే వర్క్ తాలూకు వీడియోని పంపుతాడు.అతడు ఆ పోటోలను వీడియోలను చూసి వర్క్ కి సంబందిచిన కొన్ని సూచనలు చేస్తాడు. ఆదిత్య వాటిని జాగ్రత్తగా నోట్ చేసుకుంటాడు. కొద్దిసేపటికి చీకటి పడుతుంది, రెండవ టీమ్ పని ప్రారంబించాలని అందుకు సిద్దంగా ఉండమని వారితో చెప్తాడు.

సమయం: రాత్రి 7.45 నిమిషాలు.
బ్రిటీష్ రెసిడెన్సీ ప్రాంతం.

రాత్రి అవుతుంది, జనరేటర్లు పనిచేయడం మొదలుపెడతాయి, లైట్లు వెలిగి ఆ ప్రాంతం వెలుగులు సంతరించుకుంది. వర్కర్స్ అందరూ వేగంగా పనిచేస్తూండగా ఆదిత్య ఆప్రాంతమంతా తిరుగుతూ పనిని సమీక్షిస్తుంటాడు. అందరూ అతడి మాటలు వింటూ పనిచేస్తుంటారు, బుల్డోజర్లు, క్రేన్లు, పనిచేస్తుంటాయి. ఆదిత్య టీమ్ లోని మిగిలిన సభ్యులు అక్కడే ఉండి వారికీ అప్పగించిన పనులు చేస్తుంటారు.

అర్ధరాత్రి అవుతుంది. . . . . . . . .

ఆదిత్య టీమ్ సభ్యులలో యోగేశ్ ఒకడు.  ఇతడు రెసిడెన్సీ ప్రాంగణంలో ఉన్న చెట్లు మొక్కలను దగ్గరుండి  శుభ్రం చేయిస్తూ, ఆప్రాంతాన్ని చదును చేయిస్తుంటాడు. ఇంతలో ఉన్నట్లుండి, హటాత్తుగా అతడికి విచిత్రమయినశబ్దాలు వినిపిస్తాయి, మొదట అతడు వాటిని పెద్దగా పట్టించుకోడు అవి బుల్డోజర్లు, పవర్ జనరెటర్ల శబ్దం అయి ఉండవచ్చని అనుకుంటాడు. కొద్దిసేపు గడిచిన తర్వాత ఎవరో మనుషుల ఏడుపులాంటి బాధతో కూడిన ఆర్తనాదాలు వినిపిస్తాయి రాను రాను అవి ఇంకా ఎక్కువవుతాయి. ఆ ఆర్తనాదాలతో పాటు యుద్ధంలో తీవ్రంగా గాయపడి చావబోతూ సైనికులు చేసే ఆర్తనాదాలు, ఏడుపులు, గురాన్ని నడిపేటపుడు వచ్చే గుఱ్ఱం కాళ్ళ శబ్దాలు వినిపిస్తాయి. అవి వినడానికి చాలా భయంకరంగా ఉంటాయి. ఆశబ్దాలు విని యోగేశ్ చాలా భయపడతాడు. అతడికి గతంలో రెసిడెన్సీ ద్వారం దగ్గర చదివినశాసనం గుర్తుకువస్తుంది,ఆశాసనంలో ఉన్న విషయాలు పదేపదే గుర్తుకువచ్చి అతడి మనస్సు భయంతో నిండిపోతుంది, శరీరంలో సన్నగా వణుకు ప్రారంభం అవుతుంది. ఏవేవో ఊహలు అతడిని వేదిస్తాయి.

అతడు బుల్డోజర్లు, ఆపమని చెప్తాడు, పనివారు వాటిని ఆపివేయగా, విచిత్రంగా అప్పటివరకు అతడికి వినిపించిన శబ్దాలు కూడా ఆగిపోతాయి, ఇది నిజమా లేక తన భ్రమా అతడికి అర్థం కాదు. బుల్డోజర్ ఆపరేటర్ ని ఇంతకుముందు ఏమయినా ఏడుపులాంటి శబ్దాలు వినిపించాయా? అని అడుగుతాడు. అందుకు ఆవ్యక్తి ఆలాంటి శబ్దాలేవి తనకు వినిపించలేవని చెబుతాడు, అతడికి పని చేసుకోమని చెప్పి తన టెంట్ వైపుగా వస్తాడు, ఆ భయంకరమయిన ఆక్రందనలు మళ్ళీమళ్ళీ గుర్తుకు వచ్చి అతడిని ఎంతగానో డిస్టర్బ్ చేస్తాయి, ఏంజరుగుతుందో అతడికి అర్థం కాదు, మరోవైపు పని జరుగుతూఉంటుంది.పదినిమిషాల

అనంతరం ఒక పెద్దశబ్దం వినిపించి అప్పటివరకు వెలుగుతున్న లైట్లన్నీ ఒక్కసారిగా ఆగిపోయి, అప్రాంతమంతా చీకట్లు వ్యాపిస్తాయి. ఆశబ్ధం విని యోగేశ్ తన టెంట్లో నుండి బయటకు వస్తాడు. ఆదిత్య, అతడి సహోద్యోగులు ఏంజరిగిందా అని ఆ ప్రాంతాన్ని పరిశీలిస్తారు, పవర్ జనరేటర్ పనిచేస్తూ సడన్ గా ఆగిపోవడంవల్ల అటువంటి శబ్దం వచ్చిందని తెలుసుకుంటారు.లైటింగ్ ఆగిపోయి, చీకట్లు కమ్ముకోవడంతో వాళ్ళు పని ఆపుతారు. ఆదిత్య, ఇతర టెక్నీషియన్స్ జనరేటర్ వద్దకు వెళ్లిదాని పార్ట్స్ ని మొత్తం జాగ్రత్తగా పరిశీలిస్తారు. అన్ని సరిగానే ఉంటాయి, సమస్య ఏమిటో వారు తెలుసుకోలేక పోతారు. జనరేటర్ పనిచేస్తూ మళ్ళీ ఆగిపోతూ, తిరిగి ఆన్ అయి వెంటనే ఆఫ్ అవుతుంది, మిగిలిన జనరేటర్ ల పరిస్థితి కూడా ఇదేవిధంగా ఉంటుంది. పవర్ జనరేటర్లు చాలా నాణ్యమైనవి, మంచి పనితీరు కలిగినవి, గతంలో చాలా ప్రాజెక్ట్ లలో వీటిని ఉపయోగించారు కాని ఎప్పుడూ ఇలా అవ్వలేదు, మొదటిసారిగా ఇలా మొరాయించడం ఏమిటో అంతుపట్టదు. ఎంతసేపు రిపేర్ చేయడానికి ప్రయత్నించినా వీలు కాకపోవడంతో చేసేదేమీలేక ఆరాత్రికిపనులు నిలిపివేయాల్సిందిగా ఆదిత్య అక్కడున్న పనివారితో చెప్పి తన టెంట్ వైపుగా వెళ్తాడు. ఈసంఘటన అతడికీ చాలా చిరాకుని కలిగిస్తుంది, త్వరత్వరగా ప్రాజెక్ట్ పనులు పూర్తిచేద్దాం అనుకునే సమయంలో ఇలా అనుకోని అవాంతరాలు రావడం అతడు భరించలేకపోతాడు. ఈఆలోచనలతో అతడి మెదడు వేడెక్కి పోతుంది, తన జేబులోనుండి సిగరెట్ తీసి కాల్చుతూ బయటకి వచ్చి జనరేటర్ రిపేర్ చేసే వారితో మాట్లాడుతాడు. అప్పటికి కూడా వాళ్ళు రిపేర్ చేయలేకపోవడం తో అసహనంగా అక్కడినుండి వెళ్ళిపోతాడు.

మరుసటిరోజు పని ప్రారంభించే సమయానికి జనరేటర్లు స్టార్ట్ చేయగా అవి చక్కగా పనిచేస్తాయి, దాంతో అతడు, అక్కడున్న వాళ్ళందరూ చాలా ఆశ్చర్యపోతారు. ఎప్పటిలాగే పని మొదలవుతుంది. రెసిడెన్సీ ముందుభాగం శుభ్రం చేసి చదునుగా చేయడంతో అక్కడ పుట్ బాల్ గ్రౌండ్ లాంటి విశాలమయిన స్థలం ఏర్పడుతుంది, అప్పటిదాకా సగం సగం, కనిపించీ కనిపించకుండా ఉన్న రెసిడెన్సీ చాలా స్పష్టంగా కనిపిస్తుంది. అప్పటి వరకు స్మశానంలా ఉన్న ఆ ప్రాంతం, కొత్త అందాన్ని సంతరించుకుని, ఆ పరిసరాలను ఎంతో ఆహ్లాదకరంగా మార్చివేసింది. బయట దాదాపు అన్ని పనులు పూర్తయినందున రెసిడెన్సీ లోపలికి అడుగుపెట్టే సమయం వచ్చింది. మరోవైపు యోగేశ్ కి గతంలో బయపెట్టిన శబ్దాలు మళ్ళీ వినిపిస్తాయి, అతడిని ఆప్రాంతం విడిచివెళ్లాల్సిందిగా ఎవరో అతడిని పరోక్షంగాహెచ్చరించినట్లు ఉంటుంది, అతడికి ప్రాజెక్ట్ పై పనిచేయాలనే ఆసక్తి మొత్తం పోతుంది. ఇక ఈ ప్రాజెక్ట్ నుండి తప్పుకోవడమే మంచిదని భావించి ఈ విషయం ఆదిత్యకి తెలుపుతాడు. ఈవిషయం విని అతడు నిరాశ చెందుతాడు.ఇటువంటి పాతకాలంనాటి కట్టడాలపై అనేక కట్టుకథలు, పుకార్లు , వ్యాపించి ఉంటాయని వాటిని నమ్మవద్దని, ఇవన్నీ పట్టించుకుంటే జీవితంలో ఏమి సాదించలేమని, పదేపదే ఆశాసనం అందులోని విషయాలను గూర్చి ఎక్కువగా ఆలోచించడం వల్ల, అటువంటి శబ్దాలు విన్నట్లుగా అనిపించవచ్చని, అన్నీ మర్చిపోయి ధైర్యంగా ఉండమని చెబుతాడు. ఆదిత్య మాటలు యోగేశ్ లో ఏమాత్రం ధైర్యం నింపలేకపోతాయి. అప్పటికీ కూడా అతడు ప్రాజెక్ట్ నుండి తప్పుకోవాలనుకుంటాడు. ఇదే విషయం ఆదిత్యకి చెప్పగా, అతడు ఎంతో సర్దిచెప్తాడు,అతడి ప్రాణాలకు ఎటువంటి హాని జరగదని, తనపై నమ్మకంతో ప్రాజెక్ట్ లో ఉండి సహకరించవలసిందిగా కోరతాడు, అతడు అంతగా అడిగేసరికి

యోగేశ్ తాను అక్కడినుండి వెళ్లిపోవాలనే నిర్ణయాన్ని తాత్కాలికంగా వాయిదా వేసుకుంటాడు. ఇంకోసారి ఇలాంటి భయానక అనుభవం మళ్ళీ కలిగితే ఆదిత్యతో చెప్పకుండా అయినా అక్కడినుండి వెళ్ళిపోవాలని నిర్ణయించుకుంటాడు.

రెసిడెన్సీ ముందుభాగం అంతా చదునుగా మారి, సమాధి ప్రాంతం మాత్రం మిగిలిఉంటుంది. ఆసమాది చుట్టూ ఉన్న చెట్లు, చిన్న చిన్న మొక్కలు తొలగించడంతో అది చాలా స్పష్టంగా కనిపిస్తుంది. అది చూడడానికి భయం కలిగించే విధంగా ఉండటంతో అదిచూసి కొంతమంది పనివాళ్ళు భయపతారు. దానిపై చెక్కబడిన ఒక విషయం అందరి దృష్టి ని ఆకర్షిస్తుంది. దానిపై “if you enter your name will be here” చెక్కి ఉండటంతో అది చదివిన కొందరు తెలియని ఆందోళనకు గురవుతారు.ఆదిత్య, అతడి బృందం ఈ విషయాన్ని పెద్దగా పట్టించుకోరు. అది మామూలు సమాధి కంటే పెద్దగా విశాలంగా, ప్రధాన ద్వారానికి సరిగ్గా ఎదురుగా ఉంది. సామన్య ప్రజలు ఎవరూ లోపలికి వెళ్ళకుండా, వారిని బయపెట్టడానికి ఈవిధంగానిర్మించవచ్చని ఆదిత్య భావిస్తాడు.ముందరి భాగంలో మొత్తం పని పూర్తవడంతో ప్రదాన ద్వారం తెరచి లోపలికి ప్రవేశించాల్సిన సమయం వచ్చింది. ఆద్వారం చాలా పాతబడిపోయిఉంది అయినా చెక్కుచెదరకుండా ఉంది, చాలా సంవత్సరాలుగా మూసివేయడం వల్ల అది అలాగే బిగుసుకుపోయి ఉంది. దాన్ని తెరవడం శ్రమతో కూడినది, డోర్ పై దుమ్ము పేరుకుని ఉంది.

సమయం: సాయంత్రం 7.20 నిమిషాలు.
స్థలం: రెసిడెన్సీ మెయిన్ డోర్ దగ్గర

అప్పటిదాకా కొద్దిగా విశ్రాంతి తీసుకున్న ఆదిత్య, రెసిడెన్సీ డోర్ దగ్గరికి వచ్చి దాన్ని తెరచి శుభ్రం చేయాల్సిందిగా అక్కడున్న పనివాళ్ళకి, తన టీమ్ సభ్యులకి చెప్తాడు. అందరూ మామూలుగా ఉంటారు. యోగేశ్ మనసులో ఎదో తెలియని భయం మొదలవుతుంది. ఆదిత్య ఫోన్ రింగవడంతో చేతిలోకి తీసుకుని చూడగా అది శుక్లా గారి పర్సనల్ అసిస్టెంట్ నంబర్, పోన్ లిఫ్ట్ చేసి మాట్లాడుతాడు. పీఏ ప్రాజెక్ట్ పని వివరాలు అడిగి తెలుసుకుంటాడు, ఆదిత్య అతడికీ అన్ని విషయాలు చెప్పి గతంలో వీనస్ ఇన్ఫ్రా మేనేజింగ్ డైరక్టర్ కి పంపినట్లుగా ప్రాజెక్ట్ ప్రోగ్రెస్ కి సంభందించిన పొటోలు వీడియోలు పంపుతాడు. పీఏ వాటిని సంతృప్తి చెంది చూసి వీలు చూసుకుని ఒకసారి రెసిడెన్సీ కి వస్తానని చెప్పగా, ఆదిత్య అతడిని తప్పకుండా రమ్మని ఆహ్వానిస్తాడు. ఆతర్వాత వారి సంభాషణ ముగుస్తుంది. ఆదిత్యా కొంతమంది పనివాళ్ళు తన టీమ్ సభ్యులతో  మెయిన్ డోర్ దగ్గరికి వెళ్తాడు.  లైట్ల వెలుతురులో ఆప్రాంతం మెరిసిపోతుంది. ఆడోర్ పై కట్టి ఉంచిన గొలుసులు తొలగించాల్సిందిగా పనివారిని ఆదేశిస్తాడు దాంతోవారు ఆ గోలుసులని వాటిపై అక్కడక్కడా ఉన్న తాళాలను తొలగిస్తారు, ఎంతో కష్టపడి ఆడోర్ పై బ్రిటిష్ వారు వేసిన సీల్ ని తొలగిస్తారు, డోర్ ని తెరవడానికి ప్రయత్నిస్తారు, ఎనిమిదిమంది పనివాళ్ళు ఆడోర్ ని నెడుతూ ప్రయత్నించగా అది అస్సలు ఇంచుకూడా కదలదు. కొంతసేపు అలాగే ప్రయత్నించినా కూడా అది తెరచుకోదు. ఆదిత్య డోర్ ఎడమవైపుకు పదిమందిని, కుడివైపుకు పదిమందిని వెళ్లి తెరవడానికి ప్రయత్నించాల్సిందిగా చెప్పగా వారు అతడు చెప్పిన విధంగా ఎడమవైపు పదిమంది, కుడివైపు పదిమంది బలంగా నెడుతూ డోర్ తెరవడానికి ప్రయత్నిస్తారు. కొన్ని నిమిషాలు అలా ప్రయత్నించిన తర్వాత మెల్లగా టర్ ర్ ర్ ర్ ర్ ర్ ర్ ర్, టక్ టక్, టక్, టక్, టక్ అని శబ్దం చేసుకుంటూ మెల్లగా

తెరచుకుంటుంది. ఆడోర్ ఓపెన్ చేయగానే ఒక రకమయిన చెడువాసన వస్తుంది. దాదాపు 100 సంవత్సరాలుగా ఆడోర్ మూసి ఉంచడంతో లోపల చాలా చెత్తపేరుకునిఉంది. డోర్ తెరచి లోపలికి వెళ్ళగానే ప్రధాన హాలు వస్తుంది, అది చాలా పెద్దది. లోపల ప్రదానహాల్ లో చీకటి దట్టంగా ఉంది, గబ్బులాలు, ఇతర పక్షులు, పెద్ద పెద్ద సాలీడ్లు అనేకం ఉంటాయి. సాలీడ్లు వాటి గూళ్ళు మెత్తం ఫరదాల మాదిరిగా ఏర్పరచుకుని ఉంటాయి. వారు నెమ్మదిగా లోపలికి ప్రవేశిస్తారు, చాలా చీకటిగా ఉండటం వల్ల యేమీ కనిపించక వెలుతురు కోసం వాళ్ళచేతిలో ఉన్న టార్చ్ లైట్ ఆన్ చేస్తారు, అంతే ఒక్కసారిగా లోపల ఉన్న గబ్బిలాలు వందల సంఖ్యలో లేచి టపటపా రెక్కలతో శబ్దం చేసుకుంటూ వచ్చి వాళ్ళపై దాడి చేస్తాయి. వాటి బారినుండి ఆదిత్య అతికష్టం మీద తప్పించుకుంటాడు, అవి మిగతావాళ్ళపై దాడిచేసి బాగా గాయపరిచాయి. కొంతమంది భయపడి ఉరుకులు, పరుగులతో అక్కడినుండి బయటకు పరుగుతీస్తారు. గబ్బిలాల అరుపులు, వీళ్ళ ఆక్రందనలతో ఆహాలంతా విపరీతమయిన శబ్దంతో భయంకరంగా ఉంటుంది. ఆదిత్య వారి చేతుల్లో ఉన్న టార్చ్ ఆఫ్ చేయమని గట్టిగా అరుస్తాడు, వెంటనే వారు టార్చ్ ఆఫ్ చేస్తారు. కొద్దిక్షణాలకి గబ్బిలాలు అరవడం నెమ్మదిగా తగ్గుతుంది, వెంటనే వారు వేగంగా అక్కడినుండి బయటకి పరుగెత్తుకుంటూ వస్తారు. అందరి ముఖాలపై గబ్బిలాలు దాడిచేసి రక్కి ఉండటం వల్ల రక్తం కారుతూ చూడడానికి చాలా భయానకంగా ఉంది, ఆదిత్య చెంపపై గబ్బిలం దాడిచేయబోగా అతడు తప్పించుకునే ప్రయత్నంలో ఆ గబ్బిలం కాలి గోళ్ళు బలంగా తాకడం వల్ల సన్నగా గీసుకుపోయి రక్తం కారుతూ ఉంటుంది. ఈ దాడిలో అందరికంటే ఎక్కువగా యోగేశ్ గాయపడతాడు. గబ్బిలం అతడి ముఖంపై అతుక్కుని ఉంటుంది, అతికష్టం మీద వారు అతడిని ఆ గబ్బిలాల బారినుండి కాపాడుతారు. పరిగెత్తుకుంటూ టెంట్ల

వద్దకు వస్తారు. రక్తం కారుతున్న శరీరభాగాలు, రక్తసిక్తమైన ముఖాలు చూసి అక్కడ ఉన్న మిగిలిన వాళ్ళు బయపడతారు. ఆదిత్య అక్కడ ఉన్న డాక్టర్ తో ట్రీట్మెంట్ చేయాల్సిందిగా చెప్పగా, డాక్టర్ అందరికీ ట్రీట్మెంట్ చేసి కట్టుకట్టి, గాయాలకు మందు రాస్తాడు. గాయాల తాలూకు నొప్పి తగ్గడానికి తీవ్రంగా గాయపడ్డ వాళ్లకి ఇంజెక్షన్ చేస్తాడు.

జరిగిన సంఘటన యోగేశ్ లో విపరీతమయిన భయాన్ని కలిగిస్తుంది, అతడు ఆ భయం నుండి తేరుకోలేకపోతాడు. మరోవైపు గాయాల తీవ్రత అతడిని భాదిస్తుంది. అతడి పరిస్థితి గమనించి సహోద్యోగులు ధైర్యం చెబుతారు. అతడికి అక్కడ ఉండటం ఇక ఎంతమాత్రం ఇష్టం లేదు. తను అక్కడినుండి వెళ్ళిపోవాలని ఆదిత్యకి, మిగిలిన సహోద్యోగులకు చెప్తే వారు మళ్ళీ అతడిని ఆపే ప్రయత్నం చేయవచ్చని అందరూ పడుకున్నాక ఎవరికీ చెప్పకుండా వెళ్ళిపోవాలని అనుకుంటాడు. ట్రీట్మెంట్ తర్వాత అందరూ ఎవరి టెంట్లకు వెళ్లి పడుకుంటారు. యోగేశ్ కి నిద్రరాదు కొద్దిసేపటి తర్వాత సైలెంట్ గా అక్కడినుండి వెళ్లిపోవాలనుకుంటాడు.

*****

ఆదిత్య తన టెంట్ లో  కూర్చుని సిగరెట్ తాగుతూ జరిగిన సంఘటనను గురుంచి ఆలోచిస్తూంటాడు. రెసిడెన్సీ అంతర్భాగం క్లీన్ చేయాలంటే ముందుగా అందులో గుంపులు, గుంపులుగా ఉన్న గబ్బిలాలను, సాలీడ్లను చంపడం ఒక్కటే మార్గం అని రేపు ఉదయం కెమికల్స్ స్ప్రే చేసి వాటిని చంపివేయాలని తర్వాత మిగిలిన పనులు చేయాలనిఅనుకుంటాడు.

*****

యోగేశ్ తనటెంట్ లో మంచంపై అలా పడుకుని ఆలోచిస్తూంటాడు.  ఇంతలో సడన్ గా అతడి ముఖంపై నుండి నీడ వెళ్తుంది. వంటనే అతడు లేచికూర్చుంటాడు.  కంగారుగా బయటకు వచ్చి అటూ ఇటూ చూస్తాడు. కానీ అక్కడ ఎవరూ లేరు, చాలా నిశబ్దంగా ఉంది, అందరూ అప్పటికీ గాడమయిన నిద్రలో ఉంటారు. ఫ్లడ్ లైట్ల వెలుతురులో రెసిడెన్సీ దగదగలాడుతూ, మెరిసిపోతూ ఉంది, రెసిడెన్సీ మెయిన్ డోర్ ఓపెన్ చేసి ఉండటం వల్ల అందులో నుండి సన్నటి వెలుతురు వెలుగుతూ ఉంది. అదిచూసిన యోగేశ్ కి అదేమిటో తెలుసుకోవాలని అనిపించి, టెంట్ల బయట ఉన్న క్యాంప్ ఫైర్ లో నుండి మండుతున్న ఒక కర్ర తీసుకుని ఆ మంటల వెలుతురులో రెసిడెన్సీ లోపలికి వెళ్తుంటాడు.  మెల్లగా వెనకనుండి ఎవరో తనని ఫాలో అవుతున్నట్లుగా అనిపించి, వెనక్కి తిరిగి చూస్తే ఎవ్వరూ ఉండరు. యోగేశ్ ఒకరకమయిన వశీకరణం ( హిప్నటైజ్)  చేయబడిన వాడిలాగా లోపలికివైపు కి వెళ్తుంటాడు. కొద్దిక్షణాలు అలా నడిచిన తర్వాత ద్వారం దగ్గరగా వెళ్తాడు. ఇంతలో గాలి బలంగా వీస్తుంది, ఏవో తెలియని కేకలు, అరుపులు వినిపించి వినిపించనట్లుగా దూరం నుండి వినిపిస్తాయి. ఇంతకు ముందు బీబత్సం సృష్టించిన గబ్బిలాలు ఎటువంటి అలికిడి లేకుండా, ప్రాణంలేని వాటిలా తలక్రిందులుగా వేలాడుతూ ఉంటాయి. లోపలికి వెళ్ళగానే రెండుకళ్ళు తీవ్రమయిన ఆగ్రహంతో నిప్పులు కురిపించేవిధంగా రౌద్రంగా చూస్తూ అతడిపైవే వస్తుంటాయి. అదిచూసి అతడుఒక్కసారిగా తీవ్ర భయానికి లోనవుతాడు.

అప్పటిదాకా వశీకరణం చేయబడిన వాడిలాగా ఒకరకమయిన మత్తులో ఉన్న అతడు ఒక్కసారిగా ఆమత్తులో నుండి బయటకు వచ్చి అలర్ట్ అవుతాడు. తాను రెసిడెన్సీ లోపల ఉండటం చూసి నేను ఇక్కడికి ఎలా వచ్చానా అనుకుని

అక్కడినుండి వేగంగా భయటకు వెళ్తుండగా, ఆ రెండు కళ్ళు ఇంకా ప్రకాశవంతంగా మెరుస్తూ అతడికి దగ్గరగా వస్తున్నట్లు అనిపిస్తుంది అంతలో వెనకనుండి ఎవరో తనను పిలిచిన శబ్దం వినిపించడంతో భయంతో అక్కడినుండి బయటకు పారిపోతాడు. ఆ అలజడిలో తన చేతిలో ఉన్న కర్రను కింద పడేస్తాడు. డోర్ దాటి భయటకు వచ్చేలోగా అతడి కళ్ళ ముందు ఎదో తెలియని అస్పష్టమైన ఆకారం ప్రత్యక్షం అవుతుంది. అది అతడిని పట్టుకోవడానికి వస్తుండగా దానినుండి తప్పించుకోవడానికి బయటకు వస్తూ భయంతో అక్కడికక్కడే ప్రాణాలు విడుస్తాడు. అతడి శవం పరిగెత్తుతున్నట్లు ఒకచేతి గాలిలోకి లేచి ఇంకోచేతి సహాయం కోసం చాపినట్లుగా ఉంటుంది. అతడి నోరు పూర్తిగా తెరచి సహాయం కోసం అరుస్తున్నట్లుగా ఉంది. అతడి కళ్ళు ఎదో ఘోరం చూసినట్లుగా పెద్దవిగా మారాయి, అతడి మనసులో ఉన్న భయం కళ్ళలోకి ప్రసరించినట్లు అనిపిస్తుంది. శరీరం మొత్తం నీలిరంగులోకి మారి చూడటానికి చాలా భయంకరంగా తయారయింది. అతడి మృతదేహం ప్రధాన ద్వారం పడిఉంటుంది.

ఉదయం వరకు అతడి శవాన్ని ఎవరూ గమనించరు, తెల్లవారుజామున ఒక వ్యక్తి శవాన్ని చూసి బిగ్గరగా అరుచుకుంటూ టెంట్ల వద్దకు పరిగెత్తుకువస్తాడు.ఆ అరుపులకి నిద్రలోనుండి లేచి బయటకు వస్తారు.  అందరూ రెసిడెన్సీ డోర్ దగ్గరకి వెళ్లి శవాన్ని చూస్తారు. ఆశవాన్ని చూసి వాళ్ళ కాళ్ళ కింద భూమి కంపించినట్లు అవుతుంది. భయంతో నిలువెల్లా వణికిపోతారు. వారు అంతటి భయంకరమయిన చావును గతంలో ఎప్పుడూ చూసి ఉండలేదు. చివరకి డాక్టర్ వచ్చి కొంతమంది పనివాళ్ళ సహాయంతో అక్కడినుండి తీసుకువెళ్తారు. ఈచావుని చూసి అందరూ మానసికంగా చాలా డిస్టర్బ్ అవుతారు, ఎవ్వరికీ

పనిచేయాలనే ఆసక్తే ఉండదు. తన బృందంలో పనిచేసే, సహోద్యోగి చనిపోయినందుకు అతడు ఎంతో ఆవేదన చెందుతాడు. అతనితో పాటు యోగేశ్ చాలా సంవత్సరాలుగా అనేక ప్రాజెక్ట్ లలో కలిసి పనిచేసాడు, అతడికి ఎవరితో శతృత్వం ఉండేది కాదు, చాలా సరదాగా ఉండే వ్యక్తి ఉన్నట్లుండి అకస్మాత్తుగా చనిపోవడం అతడు జీర్ణించుకోలేకపోతాడు. అదికాక అతడి శరీరం అసాదారణరీతిలో నీలిరంగులోకి మారి, నోరు భయంకరంగా తెరచి ఉండటం, ఇది సహజ మరణం కాదని యోగేశ్ మరణం వెనక ఎదో ఉందని అనుమానం కలుగుతుంది. అయినా ఈ విషయం ఎవరికీ చెప్పకుండా మనసులోనే దాచుకుంటాడు. పనివాళ్ళు, ఇతర ఉద్యోగులందరూ తీవ్రమయిన విషాదంలో మునిగిపోతారు. ఈ ప్రాజెక్ట్ పై వారి మనసులో తెలియని భయం మొదలవుతుంది.

*****

యోగేశ్ శరీరాన్ని పరీక్షించినడాక్టర్ ఆశ్చర్యపోతాడు. అతడి శరీరాన్ని పరీక్షించి చావుకి గల కారణం ఏమిటో కచ్చితంగా చెప్పలేకపోతాడు, అతడి శరీరంలో అన్ని అవయవాలు సక్రమంగా పనిచేస్తుంటాయి, శరీరంపై ఎక్కడా ఎటువంటి గాయాలు ఉండవు. ఒకవేళ ఏమైనా విషజంతువులూ, కీటకాలు, పాములు, తేళ్ళ వంటివి కరచిఉంటే అందుకు సంభందించిన గాయాలు కాని విషం కాని ఉండదు. ఇదే విషయం అతడు ఆదిత్యకి తెలుపుతాడు. అతడు ఈదుర్గటన గురుంచిన అన్ని విషయాలు వీనస్ ఇన్ఫ్రా ఎండీగారికి ఫోన్ చేసి తెలియజేస్తాడు. అతడి సూచన మేరకు యోగేశ్ శవాన్ని డిల్లీలో ఉన్న అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ (AIMS) కి తరలిస్తారు. అతడి శరీరంపై అన్నిరకాల పరీక్షలు జరిపి మరణానికి సంభందించిన అన్ని కారణాలు తెలుసుకోవడం ఈ తరలింపు

వెనకఉన్న ముఖ్యఉద్దేశం. యోగేశ్ శరీరాన్ని పరిశీలించిన ఎయిమ్స్ వైద్యులు అన్ని సక్రమంగా ఉన్న వ్యక్తికి మరణం ఎలా సంభవించిందో అనే విషయం విస్మయానికి గురిచేస్తుంది. అదేసమయంలో వారు ఇతర కేసులతో బిజీగా ఉండటం వల్ల ఈకేస్ పై ఎక్కువగా దృష్టి పెట్టలేకపోతారు. దీన్ని ప్రత్యేకమయిన కేస్ గా బావించి ఫోరెన్సిక్ ల్యాబ్ కి తరలిస్తారు.

*****

మరోవైపు రెసిడెన్సీ దగ్గర నిశబ్ద వాతావరం నెలకొని ఉంది. ఎవరూ ఏపనీ చేయకుండా నిశబ్దంగా ఉంటారు. వారి నిశబ్దం తుఫాను ముందు ప్రాశాంతతలా ఉంది. ఆదిత్య వారందరితో మాట్లాడి వారిలో దైర్యం నింపే ప్రయత్నం చేస్తాడు. యోగేశ్ మరణాన్ని ఒక ప్రమాదంగా పోల్చుతాడు. కొద్దిరోజులలో అందుకు సంభందించిన అన్ని విషయాలు తెలుస్తాయని అప్పటిదాకా ధైర్యంగా ఉండమని చెప్తాడు. అయినా ఎవ్వరూ స్పందించరు. సమయం గడిచిపోతున్నా పని ప్రారంభించకుండా జరిగిన దాని గురుంచే ఆలోచిస్తారు. వారి మనసులలో అనేక రకాల ప్రశ్నలు చెలరేగుతాయి, ఇదేఅదునుగా పుకార్లు కూడా వ్యాపిస్తాయి. కొంతమంది పనివారు ఇకపై ఇక్కడ పనిచేయలేమని అక్కడినుండి వెళ్లిపోవాలనుకుంటారు. తమ ప్రాణాలకు రక్షణ లేని ఇలాంటి చోట పనిచేసి ప్రమాదంలో పడలేమని అక్కడినుండి వెళ్లిపోతామని తెగేసి చెప్తారు. ఆదిత్య వారిని కన్విన్స్ చేయడానికి ఎంతగానో ప్రయత్నిస్తాడు. వారి ప్రాణాలకుఎటువంటి హానీ జరగదని, పని ప్రారంభినచమని వారిని కోరతాడు. కొంతమంది అతడి మాటలకి కన్విన్స్ అవుతారు. కొద్దిమంది మాత్రం అతడు చెప్పినదానిని పట్టించుకోకుండా అక్కడి నుండి వెళ్ళిపోతారు. దాంతో అతడు చేసేదేమీలేక మిగిలినవాళ్ళను పనిచేయాల్సిందిగా చెప్తాడు. వారు అందుకు సరేనని, ఇకపై

ఎట్టిపరిస్థితులలోను రాత్రిపూట పనిచేయమని దీనికి ఒప్పుకుంటేనే పనిచేస్తామని చెప్తారు. ఈమాటలు విని అతడు తీవ్రమయిన అసహనం చెందుతాడు. ఈనిర్ణయం ఏమాత్రం నచ్చకపోయినా వారి మానసిక స్థితి అర్థం చేసుకుని అయిష్టంగానే ఒప్పుకుంటాడు.

ఈవిధంగా ఆరోజు చాలా ఆలస్యంగా మధ్యాహ్నం 12.00 ప్రాంతంలో పని మొదలవుతుంది. రెసిడెన్సీ లోపల హాల్ లో ఉన్న  గబ్బిలాలు, సాలీడ్లను, చంపడానికి శక్తివంతమయిన కెమికల్స్ స్ప్రే చేస్తారు అది చాలా ఘాటైన వాసన కలిగిఉంది. అలా చేసేటపుడు ఎటువంటి హానీ కలగకుండా చేతులకి గ్లవ్స్, ముక్కుకీ, నోటికీ మాస్క్ ధరిస్తారు. స్ప్రే చేసిన తర్వాత కొన్ని నిమిషాలపాటు ఒకరకమయిన దుర్వాసన వచ్చి అందులో ఉన్న గబ్బిలాలు విలవిలలాడుతూ రాలి కిందపడి చనిపోతాయి. అయినప్పటికీ మూలల్లో అక్కడక్కడా కొన్ని దాగి ఉంటాయి. వాటిని కూడా వదలకుండా స్ప్రే చేసి చంపుతారు. అలాగే దట్టంగా ఉన్న సాలేగూడ్లకు నిప్పు పెడతారు. కొన్ని గంటల అనంతరం బంగ్లాలో ఉన్న గబ్బిలాలు, ఇతర కీటకాలు మొత్తం చనిపోయి కిందపడతాయి. విశాలమయిన ఆహాల్ లో అప్పటి ఫర్నిచర్ ఎంతో కళాత్మకంగా ఉంది. పైకప్పుపై పెద్ద బెల్జియం శ్లాన్డియర్ వేలాడదీసి ఉంది. అది చాలా పాతగా బలహీనంగా, ఏసమయంలోనైనా జారి కిందపడడానికి సిద్దంగా ఉంది. పనివాళ్ళు అందరూ హాల్ ని జాగ్రత్తగా క్లీన్ చేస్తుంటారు.  ఆహాల్ లోకి అడుగుపెట్టగానే ఎదురుగా ఒకపెద్ద చిత్రపటం ఉంది, అది డోర్ నుండి దాదాపు ఇరవై, ఇరవై అయిదు అడుగుల దూరంలో ఉంది. ఆ చిత్రంపై దుమ్ముపట్టి ఉంది, ఆచిత్రంలో కళ్ళ దగ్గర దుమ్ములేకుండా సాదారణంగా ఉంది. ఆదిత్య దానిని క్లీన్ చేసి దుమ్ముని తొలగించాల్సిందిగా చెప్పడంతో పనివాళ్ళు, కొన్ని నిమిషాలపాటు శ్రమించి

దానిని క్లీన్ చేస్తారు. అది బ్రిటీష్ యువరాణీగారి నిలువెత్తు చిత్రపటం, అది ఆయిల్ పెయింటింగ్ రాణీగారిని అద్భుతంగా చిత్రించడం జరిగింది. ఇన్ని సంవత్సరాలు గడిచినా దాని అందం, నాణ్యత, చెక్కుచెదరలేదు. ఆ పెయింటింగ్ లో జీవత్వం ఉట్టిపడుతుంది. ఆదిత్య కొన్ని క్షణాలపాటు రాణీగారి చిత్రపటాన్ని చూస్తూ అలాగే ఉండిపోతాడు. ఈవిధంగా పని కొనసాగుతుంది టీమ్ సభ్యులలో ఒకడయిన రాజీవ్ లోచన్ దగ్గరుండి పనివాళ్ళతో హాల్ లో జరిగే పనిని గమనిస్తూ ఉంటాడు. ఆదిత్యకూడా హాల్ లోపల అటూ,ఇటూ తిరుగుతూ హాలంతా పరిశీలనగా చూస్తాడు. ఆ హాల్లో బ్రిటీష్ కాలం నాటి తుపాకులు, టెలిఫోన్ సెట్, ఇతర శిల్పాలు ఉంటాయి. వాటిని ఆసక్తిగా గమనిస్తుండగా ఉన్నట్లుండి ఎదో సన్నని చప్పుడు అయినట్లుగా అనిపిస్తుంది దాని తీవ్రత చాలా తక్కువ స్థాయిలో ఉండటం వల్ల అది దేని తాలూకు శబ్దమే తెలియదు. బహుశా శ్రామికులు పనిచేయడం వల్ల వచ్చే శబ్దమేమో అనుకుంటాడు. ఇంతలో కిర్ర్ ర్ ర్ ర్ ర్ ర్ ర్ ర్ ర్ ర్ కిర్ ర్ ర్ ర్ ర్ ర్ మని చప్పుడు వినిపిస్తుంది. అదేమిటో చూద్దామని పైకప్పు వైపు చూడగా అక్కడ వేలాడదీయబడిన శ్లాన్డియర్ ఏ క్షణంలోనైనా తెగికింద పడటానికి సిద్దంగా ఉంది. సరిగ్గా అదేసమయంలో రాజీవ్ లోచన్ సరిగ్గా దాని కింద నిలబడి పనివాళ్ళకు ఆదేశాలిస్తుంటాడు. చూస్తుండగానే అది తెగి కిందపడుతూ ఉంది. ఆదిత్య వెంటనే వెళ్లి రాజీవ్ ని బలంగా పక్కకు నేడుతాడు. దాంతో వాళ్ళిద్దరూ ఎగిరి దూరంగా పడతారు. వారు కిందపడ్డ కొన్ని సెకండ్ల వ్యవదిలోశ్లాన్డియర్ నేలపై పడి ముక్కలు ముక్కలవుతుంది. దాని తాలూకు గాజు ముక్కలు ఆహాలంతా చెల్లాచెదురుగా పడతాయి. లోచన్ తలకి గాయమై రక్తం కారుతుంది, ఆదిత్యకి కూడా భుజం మోచేతులపై గాయాలవుతాయి. కొద్దిగా రక్తం కూడా కారుతుంది. వారు నెమ్మదిగా లేచి టెంట్ల వద్దకి వెళ్లి డాక్టర్ నకలిసి గాయాలకు చికిత్స

చేసుకుంటారు. లోచన్ కి గాయాల నొప్పి అదికంగా ఉండటంతో పెయిన్ కిల్లర్ ఇంజెక్షన్ తీసుకుని కొద్దిసేపు విశ్రాంతి తీసుకుంటాడు.

కొద్దిసేపటి తర్వాత ఆదిత్య రెసిడెన్సీ హాల్ లోకి తిరిగివస్తాడు. అతన్ని చూసి పనివాళ్ళు ఎలా ఉంది అని అడగగా తాను బాగానే ఉన్నానని అందరూ పనిచేయాల్సిందిగా కోరడంతో వారు పనిలో నిమగ్నం అవుతారు. ఈవిధంగా సాయంత్రం అవుతుంది అందరూ పనిఆపి విశ్రాంతి తీసుకుంటారు. ఆదిత్య తన టీమ్ సభ్యలతో టీ తాగుతూ ప్రాజెక్ట్ విషయాలు చర్చిస్తుంటారు. వారు యోగేశ్ మరణం తాలూకు జ్ఞాపకాలనుండి కొందరు ఇంకా తేరుకోలేదు. మొదట్లో ఉన్నంత సందడి వాతావరణం ఇప్పుడు అక్కడ లేదు. ఆదిత్య వారితో మాట్లాడటం పూర్తయిన తర్వాత లాప్టాప్ ఓపెన్ చేసి మెయిల్స్ చూసి వాటికి రిప్లయ్ ఇస్తాడు. వాటిలో చాలా వరకు కంపనీవారు పంపినవి కొన్ని సహోద్యోగులు పంపినవి కూడ ఉంటాయి. తర్వాత రెసిడెన్సీ ఫొటోలు చూస్తుండగా లోచన్ అక్కడికి వస్తాడు. ఇద్దరూ సిగరెట్ తాగుతూ ఫొటోలు చూస్తుండగా ఆదిత్య కి కాల్ రావడంతో అక్కడినుండి పక్కకి వెళ్తాడు. లోచన్ ఒక్కడే కూర్చుని ఫొటోలు చూస్తుంటాడు, అలా వాటిని చూస్తుండగా వాటి మధ్యలో సడన్ గా ఎదో నీడలాంటి ఆకారం మెరుపులా కనిపించి మాయం అవుతుంది. అతడి మనసు పొరల్లో ఎదో అలజడి రేగుతుంది. ఆ ఆకారం మళ్ళీ కనిపిస్తుందేమోఅని ఫోటోలను మెల్లగా పరిశీలించి చూడగా అది కనిపించదు. బహుశా తాను ఫోటోలను స్పీడ్ గా చూడటం వల్ల అలా అనిపించవచ్చని బావించి అక్కడినుంచి లేచి తన టెంట్ కి వెళ్తాడు. పనివాళ్ళు క్యాంప్ ఫైర్ వేసి దానిచుట్టూ చేరి కబుర్లు చెప్పుకుంటారు.

మరుసటిరోజు సాయంత్రానికి ఆ హాల్ పూర్తిగా క్లీన్ అవుతుంది.అప్పటివరకు గబ్బిలాలు, ఇతర క్రిమికీటకాలతో భయంకరంగా ఉండే ఆప్రదేశం రాచరికపు దర్పంతో కళకళలాడుతూ ఉంది.దాన్ని అలా చూసి ఈ కట్టడం హెరిటేజ్ హోటెల్ ప్రాజెక్ట్ కి చక్కగా సరిపోతుందని విశ్వాసం ఆదిత్యలో బలపడుతుంది. దాన్ని అలా చూసి పనివాళ్ళు కూడా ఆనందిస్తారు. వారి శ్రమకి తగినట్లు ఆ హాల్ కొత్తరూపు సంతరించుసోవడం వారిని సంతోషంలో ముంచింది. ఆరాత్రి మామూలుగానే గడుస్తుంది. మరుసటిరోజు వారు పనిచేయడానికి హాల్ లో అడుగు పెడతారు. లోపల అందమయిన ఫర్నిచర్ తో చూడడానికి చాలా అందంగా కన్పిస్తుంది. మెట్లు ఎక్కి పైకి వెలితే అక్కడ చాలా ద్వారాలు ఉంటాయి. వారికి దేన్నీ ఓపెన్ చేసి లోపలికి వెళ్ళాలో అర్థం కాదు. చివరికి కుడిపైపు ఉన్న చివరి గది తలుపులు తెరుస్తారు. వాటికి గొలుసులు, సీల్ లాంటి ఏర్పాట్లు ఉండవు. మామూలుగానే మూసి ఉంటాయి కొద్దిపాటి శ్రమతోనే ఆ డోర్ తెరచుకుంటుంది. లోపల దట్టంగా దుమ్ము పేరుకుని ఉండటం వల్ల డోర్ తెరచీ తెరవడంతోనే వాళ్ళు ఆదుమ్ము కి ఉక్కిరిబిక్కిరై దగ్గుతారు. చాలా సంవత్సరాల తర్వాత ఆ గదిలోకి వెలుగు ప్రసరిస్తుంది. ప్రదాన ద్వారం నుండి సూర్య కిరణాలు గదిమధ్యలో పడి అన్నివైపులకు సమానంగా ప్రసరిస్తాయి. ఆ అర్కిటేక్చర్ ప్లానింగ్, ఇంజనీరింగ్ నైపుణ్యానికి వారు అబ్బురపడతారు. ఓపెన్ చేసిన డోర్ ద్వారా నెమ్మదిగా వారు లోపలికి ప్రవేశిస్తారు. ఆదిత్య, అతడి వెనక అతడి టీమ్ మెంబర్స్, వారి వెనకగా పనివాళ్ళు ఒక్కొక్కరుగా లోపలికి ప్రవేశిస్తారు. ఆగది కూడా పెద్దదే కాని ప్రదాన హాల్ అంత పెద్దది కాదు. గదిలో అక్కడక్కడా క్రిమికీటకాలు ఉంటాయి కానిగబ్బిలాల వంటివి ఉండవు.ఆగది గోడలకు అప్పటి బ్రిటీష్ సైనికులు వాడే తుపాకులు రెండు ఎదురెదురుగా తగిలించి ఉంటాయి. ఆదిత్య వాటిని చూసి తాకి తిరిగి అక్కడే పెడతాడు. లోపలికి వెళ్తున్న కొద్ది

వెలుతురూ క్రమంగా తగ్గుతుంది. టార్చ్ లైట్ వెలుతురులో ముదుకు వెళతారు అలా రెండు నిముషాలు ముందుకు వెలితే ఇంకొక డోర్ వస్తుంది, వారు దాన్ని తెరవగానే దుమ్ము దూళీ వారిపై పడుతుంది. ఆగదిలో ఒక మూలన మెట్లు ఉన్నాయి. వాటి రెయిలింగ్ చాలా కళాత్మకంగా ఉంది. ఆమెట్లను పరిశీలించి చూడగా అవి పై అంతస్తులో ఉన్న గదులలోకి దారి తీస్తాయని ఆదిత్యకి అర్ధమవుతుంది. సరయిన ప్లానింగ్ లేకుండా ఇలాగే లోపలికి వెళితే ప్రమాదమని గ్రహించి అందరూ అక్కడినుండి వెనుదిరుగుతారు. రెసిడెన్సీ ప్లాన్ లేకుండా ఇకపై పనిచేయడం కష్టమని అతడికి తెలుస్తుంది.

రెసిడెన్సీ తాలూకు ప్లానింగ్ మ్యాప్ ని పంపాల్సిందిగా ఆదిత్య అనుపమ్ కాల్ చేస్తాడు. ఎవరినయినా శుక్లాగారి నివాసానికి వచ్చి దాన్ని తీసుకువెళ్లాల్సిందిగా అతడు సమాదానమిస్తాడు. ఆదిత్య అందుకు దానిని స్కాన్ చేసి తనకు మెయిల్ చేయాల్సిందిగా కోరగా, అందుకు అతడు ఆ మ్యాప్ గీసి అనేక సంవత్సరాలు కావడం వల్ల అది శిధిలావస్థలో ఉందని దాన్ని స్కాన్ చేస్తే నాణ్యత దారుణంగా దెబ్బతిని, చెరిగిపోవచ్చని అందువల్ల నేరుగా వచ్చి తీసుకెళ్లాల్సిందిగా కోరుతూ ఇబ్బంది పెట్టినట్లయితే మన్నించాల్సిందిగా చెప్తాడు. అతడి వాదన కూడా సరయినదే అనిపిస్తుంది. అందువల్ల దానిని కలెక్ట్ చేసుకోవడానికి తానే వస్తానని చెప్పి అతడితో సంబాషణ ముగిస్తాడు. డిల్లీకి వెళ్ళడానికి రెడి అయి తాను వచ్చేవరకు ఎలాగూ పని జరగదు, తన టీమ్ సభ్యలతో తాను తిరిగి వచ్చేంత వరకు అన్ని జాగ్రత్తగా చూసుకోమని చెప్పి బయలుదేరబోగా ఇంతలో మ్యాప్ తీసుకురావడానికి డిల్లీకి తాను వెళ్లివస్తానని చెప్పగా మొదట ఆశ్చర్యపోయి అతడి ఉత్సాహం చూసి కాదనలేకపోతాడు. జాగ్రత్తగా వెళ్ళిరమ్మని చెప్పి కారు తాళంచెవి అందిస్తాడు. అతడు కార్ స్టార్ట్ చేసి బయలుదేరతాడు.

*****

ప్లాన్ వచ్చి దాని విశ్లేషించి ఒక నిర్ణయానికి వచ్చేదాకా పని ముందుకు సాగదు, అందరూ కాళీగా ఉంటారు. అప్పటిదాకా నిమిషం తీరిక లేకుండా అవిశ్రాంతంగా పనిచేసినవారికి ఒక్కసారిగా తీరిక దొరుకుతుంది. మొదట బాగానే అనిపించినా ఏపనీ లేకపోవడంతో అందరికీ బోర్ కొడుతుంది, ఆదిత్య టీమ్ మెంబర్స్ ఎలాగూ పనిలేనందున ఈరాత్రికి పార్టీ చేసుకుందామని ప్రతిపాదిస్తారు, అతడు మొదట ఇది విని కొంచెం డైలమాలో ఉన్నా ఆలోచిస్తే ఇది ఒకరకంగా మంచిదేమో అనిపిస్తుంది.ప్రదాన హాల్ ని విజయవంతంగా క్లీన్ చేసిన సందర్భంగాపార్టీ చేసుకుందాం అని వారి చెప్పగా వారి సంతోషం చూసి సరే అని అంటాడు. ఈ ప్రాజెక్ట్ మొదలయినప్పటి నుండి ఎప్పుడూ పనులతోనే సతమతం అవుతున్నాడు గతకొద్ది రోజులుగా పార్టీలో పాల్గొనలేదు. ఇదివరకు వీకెండ్ లలో ఫ్రెండ్స్ తో పార్టీలలో మునిగితేలేవాడు. పనిఒత్తిడిని మర్చిపోయి సరదాగా గడిపేవాడు. చాలా రోజుల తర్వాత మళ్ళీ పార్టీలో పాల్గొనే అవకాశం రావడంతో ఉత్సాహం ఉరకలు వేస్తుంది. సాయంత్రం పార్టీకి కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేయాల్సిందిగా తన టీమ్ తో చెప్తాడు. వారు అందుకు సంబందించిన ఏర్పాట్లలో బిజీగా ఉంటారు.

*****

24వ నెంబరు జాతీయ రహదారిపై నలుపురంగు టాటా సఫారీ కార్ వేగంగా ముందుకు దూసుకెళ్తుంది, లోచన్ కార్ ని డ్రైవ్ చేస్తుంటాడు, అతడికి ఈ ప్రయాణం చాలా ఆహ్లాదకరంగా అనిపిస్తుంది. కార్లో ఉన్న MP3 playerలో పాటలు వింటూ ఆనందంగా కూనీరాగాలు తీస్తూ డిల్లీవైపుగా సాగిపోతుంటాడు, అతడి ప్రయాణంలో మధ్యమధ్యలో టోల్ ప్లాజాలు తగులుతాయి. అలసట తీర్చుకోవడానికి మద్య మద్యలో హైవే పక్కలో ఉన్న హోటెల్స్, దాబాల వద్ద ఆగి

స్నాక్స్, కూల్డ్రింక్, తీసుకుని మళ్ళీ ముందుకు వెళతాడు. అతడు కరోల్ బాగ్ లో ఉన్న ఎంపీగారి నివాసానికి చేరుకునేసరికి సాయంత్రం 5.00 గంటలు అవుతుంది. అనుపమ్ కి తనని తాను పరిచయం చేసుకుని వచ్చిన విషయం చెప్తాడు. కొద్దిసేపు వారిద్దరూ ప్రాజెక్ట్ విషయాలు మాట్లాడుకుంటారు. అనంతరం పీఏ ఇచ్చిన మ్యాప్ ఎన్వలప్ ని తీసుకుని అక్కడినుండి బయలుదేరతాడు. అమ్యాప్ ని కార్ డ్యాష్ బోర్డ్ లో ఉన్న లాకర్లో పెట్టి కార్ స్టార్ట్ చేస్తాడు. అప్పటికి సమయం సాయంత్రం 6.30 అవుతుంది. మ్యాప్ తీసుకుని బయలుదేరానని ఆదిత్యకి ఫోన్ చేసి తెలుపుతాడు. డిల్లీ నగర శివార్లు దాటి టాప్ గేర్ లో కార్ దూసుకుపోతుంది.

*****

రెసిడెన్సీ వద్ద సందడి వాతావరణం నెలకొంది. అందరూ ఆటపాటలలో మునిగితేలుతున్నారు. అక్కడున్న వారందరూ రకరకాల ఆటలు, పాటలు, అంత్యాక్షరి లతో ఆనందిస్తున్నారు. చాలా సరదాగా సమయం గడచిపోతుంది. ఇంకా ఏదయినా సరదాగా ఉండే గేమ్ ఆడదామని వారు ఆదిత్యతో చెప్పగా, మీ ఇష్టం వచ్చిన గేమ్ చెప్పండి ఆడుదాం అంటూ వారిని పోత్సహిస్తాడు, ఒక్కొక్కరు ఒక్కో గేమ్ ని ప్రతిపాదిస్తారు. చివరగా ఒకరు టగ్ ఆఫ్ వార్ ని ప్రతిపాదించగా అది అందరికీ నచ్చి ఆనందంతో గెంతులేస్తారు. ఒక పెద్దతాడు తీసుకుని దానికి రెండువైపులా, ఆదిత్య అతడి టీమ్, ఇతర పనివాళ్ళు రెండు గ్రూపులుగా విడిపోయి దాన్ని అటూ, ఇటూ లాగుతూ ఆడతారు. మిగిలిన వాళ్ళు వీరిని చూస్తూ గట్టిగా అరుస్తూ, అల్లరిచేస్తూ ఆటను ఆస్వాదిస్తారు. ఈ గేమ్ వారికి చాలాసరదాగా అనిపిస్తుంది సాయంత్రం వరకు ఈవిధంగా సరదాగా గడుపుతారు. ప్రదాన హాల్ లో పార్టీ చేసుకోవడానికి అవసరమయిన లైటింగ్ అమరుస్తారు. అక్కడక్కడా అందంగా డెకరేట్ చేయడం వల్ల మిరుమిట్లుగొలిపే

కాంతులతో వెలిగిపోతుంది. సన్నటి మోతాదులో బాలీవుడ్ పాటలు వినిపిస్తుంటాయి అలా పార్టీ మొదలైంది. ఆదిత్య తన టీమ్ మెంబర్ లతో సేల్ఫీలు దిగుతాడు, అందరూ ఉత్సాహంగా సేల్ఫీలు దిగుతారు. పార్టీకి కావాల్సిన మద్యం, ఇతర డ్రింక్స్ ఏర్పాటు చేయబడిఉంటాయి. ఆదిత్య తన టీమ్ సభ్యులు, సంస్థ ముఖ్య ఉద్యోగులతో మద్యం తాగుతూ కబుర్లు చెప్పుకుంటూ ఉంటాడు. కబుర్లలో పడి అందరూ అదిక మోతాదులో మందు తాగుతుంటారు.

మిగిలిన సాదారణ పనివాళ్ళు, రెసిడెన్సీ ముందరగల ఖాళీ ప్రదేశంలో వారికి సరపరా చేయబడిన మద్యం తాగుతూ గడుపుతారు సమయం గడుస్తుంది. అందరూ అన్నీ టెన్షన్స్ మరచిపోయి హాయిగా సేదతీరుతూ ఉంటారు. దాదాపు అర్ధరాత్రి సమయం వరకు కొనసాగి అనంతరం రుచికరమయిన మాంసాహార వంటకాల విందుతో పూర్తవుతుంది.

*****

లోచన్ కార్ ని వేగంగా నడుపుతున్నాడు, హుషారయిన పాటలు వింటూ ప్రయాణాన్ని ఆస్వాదిస్తున్నాడు. మధ్యలో డీజిల్ కోసం బాంక్ దగ్గర ఆపి తిరిగి బయలుదేరతాడు. రాత్రి సమయం కావడం వల్ల నేషనల్ హైవే వచ్చిపోయే వాహనాలతో చాలా సందడిగా ఉంది. రోడ్డుపక్కల ఉన్న హోటళ్ళు, దాబాలు రకరకాల లైట్లతో అలంకరించడం వల్ల చాలా కలర్ ఫుల్ గా ఉంది. అలా కొద్దిగంటలు ప్రయాణించి చివరికి ఆజాద్ నగర్ పట్టణ శివార్లకు చేరుకుంది. దాదాపు అర్ధరాత్రి కావడం వల్ల ఆపట్టణమంతా నిర్మానుష్యంగా ఉంది. అక్కడినుండి రెసిడెన్సీ 20 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. ఆజాద్ నగర్ నుండి రెసిడెన్సీ కి వెళ్ళేదారి మట్టిరోడ్డు, అక్కడక్కడా మలుపులు, ఎత్తుపల్లాలతోకూడినది.లౌడ్ మ్యూజిక్ వింటూ కారులో వేగంగా వెళ్తుండగా

ఒక్కసారిగా ఎవరో ఏడ్చినట్లుగా ఆర్తనాదాలు, గుర్రపు అడుగుల చప్పుడు అస్పష్టంగా వినిపించింది, అదివిని రాజీవ్ లో తెలియని భయం మొదలయింది. వెంటనే MP3 Player ఆఫ్ చేస్తాడు. దాంతోపాటు అప్పటిదాకా వినిపించిన భయానక శబ్దాలు కూడా ఆగిపోతాయి. చుట్టుపక్కల ఉన్న వాతావరణం మరింత భయం కలిగిస్తుంది. తొందరగా రెసిడెన్సీ కి చేరుకోవాలని కార్ స్టార్ట్ చేసి వేగంగా నడుపుతాడు. ఇంతలో కార్ కి ఎదురుగా ఏదో తెలియని ఆకారం అడ్డుగా వస్తుంది. అది గమనించి అతడు కార్ ఆపి కిందకి దిగి ఏమిటా అని చూస్తాడు. కానీ అక్కడ ఎవ్వరూ లేరుఅతడికి చాలా విచిత్రంగా అనిపిస్తుంది ఇందాక కనిపించిన ఆకారం కనిపించకపోవడం, అతడు ఆ ఆకారాన్ని మనిషేమో అనుకున్నాడు. కార్ స్టార్ట్ చేసేందుకు ప్రయత్నించగా అది స్టార్ట్ కావట్లేదు. ఏమయిందోనని కార్ ముందుభాగంలో ఉన్న బానేట్ ఎత్తి అందులో ఉన్న ఇంజిన్, ఇతర విడిబాగాలు పరిశీలిస్తుండగా వెనకనుండి ఎవరో పట్టుకోవడానికి వచ్చినట్టు అనిపించి తిరిగిచూస్తే ఎవరూఉండరు. గాలి బలంగా వీయడం మొదలైంది ఆగాలి దాటికి రోడ్డుకు ఇరువైపులా ఉన్నచెట్లు వేగంగా ఊగుతున్నాయి. కార్ ని స్టార్ట్ చేయడానికి ప్రయత్నించగా అది స్టార్ట్ కావడంతో వేగంగా ముందుకు దూసుకెల్తాడు. హమ్మయ్య అనుకుని గట్టిగా ఊపిరి తీసుకుని కేవలం తనకు మాత్రమే ఎందుకిలా విచిత్రమయిన సంఘటనలు జరుగుతున్నాయి అని ఆలోచిస్తూ డ్రైవ్ చేస్తుండగా కార్ ముందుభాగంలో ఉన్న అద్దంపై నుండి ఒక నీడ ముందుకు వెళ్తుంది అది చూసి లోచన్ గట్టిగా అరుస్తాడు. ఈసంఘటన కొండలాటి ప్రాంతంలో ఒక మలుపు వద్ద జరిగింది.

*****

పార్టీ ముగిసిన తర్వాత అందరూ బొంచేసి పడుకుంటారు. ఆదిత్య తన టెంట్ లో కూర్చిని లోచన్ కి కాల్ చేస్తాడు. అతడు ఈ పాటికి వచ్చేసి ఉండాలి ఇంకా

రాకపోవడం ఏంటి?? అని ప్రశ్నించుకుంటాడు. సమయం అర్ధరాత్రి అవుతుంది. రాజీవ్ కి కాల్ చేస్తాడు అతడి ఫోన్ రింగవుతుంది, రింగవుతుంది అవుతూనే ఉంది అవతలి వైపు నుండి ఎటువంటి రెస్పాన్స్ లేదు. డ్రైవింగ్ లో ఉండడం వల్ల ఫోన్ లిఫ్ట్ చేయడం లేదేమో అని అనుకుని పడుకుంటాడు. తెల్లవారుతుంది అందరూ పని ప్రారంబించడానికి సిద్దంగా ఉన్నారు. మ్యాప్ తీసుకుని రాజీవ్ ఇంతవరకు రాలేదని తెలిసి అతడు ఆశ్చర్యపోతాడు. అతడి ఫోన్ కి కాల్ చేయగా ఎప్పటిలాగే రింగవుతుంది కాని ఎవ్వరూ లిఫ్ట్ చేయడం లేదు. అతడికి ఏంజరుగుతుందో అర్ధం కాదు, అనుపమ్ కి కాల్ చేసి ఆరాతీయగా అతడు మ్యాప్ తీసుకుని నిన్ననే అక్కడినుండి వెళ్ళాడని తెలుస్తుంది. క్షణక్షణానికిరాజీవ్ కి ఏంజరిగింది,? అతడు ఎందుకు రాలేకపోయాడు? వచ్చేదారిలో ఏదైనా ప్రమాదంలో చిక్కుకున్నాడా? కార్ ఏమైనా ట్రబుల్ ఇచ్చిందా? ఇలా అనేక ఆలోచనలు అతడిని వేదిస్తుంటాయి. ఒకవేళ కార్ ఏదైనా ప్రమాదానికి గురైతే ఫోన్ లిఫ్ట్ చేసి చెప్పవచ్చు కదా అలా కాలేదంటే ఎదో జరిగి ఉంటుంది అని అనిపిస్తుంది. వెంటనే ఈ విషయం కంపనీ మేనేజ్మెంట్ కి తెలిపి వారి సలహాపై అతడి కుటుంబ సభ్యులకి తెలుపుతాడు, అతడి కుటుంబ సభ్యులు అతడు వారి వద్దకు రాలేదని అతడితో చివరిసారిగా రెండురోజుల క్రితం మాట్లాడామని చెప్తారు.జరుగుతున్న సంఘటనలు అత్యంత అసాదారణంగా ఉన్నాయి. అతడి ఫ్రెండ్స్, బందువులు, అందరికీ కాల్ చేసిచూస్తే అందరూ ఏమీ తెలియదని చెప్తారు. ఇక ఆలస్యం చేయకూడదనిబావించి ఆజాద్ నగర్ పట్టణం, దాని చుట్టూప్రక్కల ప్రాంతాలు వెదుకుతారు, పట్టణంలోని పెట్రోల్ బాంక్ లు మెకానిక్ షాప్ లు తిరిగి వారికి రాజీవ్ ఫోటో చూపించి వివరాలు అడగగా ఏమీ తెలియదని అస్సలు చూడలేదని సమాదానం వస్తుంది. సాయంత్రం వరకు వెదికి ఫలితం లేకపోవడంతో చివరి ప్రయత్నంగా పోలీసులను ఆశ్రయిస్తారు. పోలీస్

స్టేషన్ కి వెళ్లి రాజీవ్ గురుంచి అన్ని వివరాలు తెలిపి కంప్లయిట్ తీసుకోవలసిందిగా కోరతాడు. పోలీసులు రాజీవ్ గురుంచి రకరకాల ప్రశ్నలు అడుగుతారు. అతడి సన్నిహితులు, కుటుంబ సభ్యుల వివరాలు వారి చిరునామా ఫోన్ నంబర్లు, అతడు చివరిసారిగా ధరించిన దుస్తులు, నడిపిన వాహనం దాని నెంబరు, ఫోన్ నెంబరు ఇలా అన్ని వివరాలు తీసుకుని మిస్సింగ్ కేసు నమెదుచేసుకుంటారు. కేసు దర్యాప్తు వెంటనే మొదలుపెడతామని ఏదయినా సమాచారం తెలిస్తే తెలియజేస్తామని తెలుపుతారు. వీలయినంత త్వరగా ఈకేసు ని పరిష్కరించాల్సిందిగా వారిని కోరి అక్కడినుండి రెసిడెన్సీ కి వస్తాడు.

ఎన్నిజాగ్రత్తలు తీసుకున్నా ఎదోఒక రూపంలో ఊహించని అడ్డంకులు అతడి స్థిరచిత్తానికి సవాళ్లు విసురుతున్నాయి. ఎందుకిలా అవుతుంది??? అని ఆలోచిస్తూంటాడు.మరోవైపు ఈసంఘటన పనివాళ్ళకి హాట్టాపిక్ అవుతుంది, వాళ్ళు ఈవిషయమై పదేపదే మాట్లాడుతూ చర్చించుకుంటారు. ఎటువంటి అడ్డంకులు లేకుండా ప్రాజెక్టు పనులు జరుగుతాయనుకుంటే ప్రాజెక్టు భవితవ్యంపై అనుమానపు నీలినీడలు కమ్ముకున్నాయి. రేపటి వరకు రాజీవ్ గురుంచి ఎటువంటి సమాచారం రానట్లయితే ఎలాగోలా పని తిరిగి ప్రారంబించాలని ఆదిత్య బావిస్తాడు.

మరుసటి రోజు

సమయం: ఉదయం 10.30 నిమిషాలు

ఆజాద్ నగర్ పట్టణ పోలీస్స్టేషన్ నుండి కానిస్టేబుల్ ఆదిత్య కి ఫోన్ చేసి రాజీవ్ గురించిన సమాచారం లబించిందని, ఆజాద్ నగర్ నుండి రెసిడెన్సీ కి వెళ్ళే

దారిలో ఉన్నామని అక్కడికి వెంటనే రావాల్సిందిగా చెబుతాడు. ఆదిత్య అతడి సహోద్యోగులు అక్కడికి వెళ్తారు. ఆప్రదేశం రెసిడెన్సీ నుండి 6 కిలోమీటర్ల దూరంలో ఉంది. అక్కడ దారి వంపులు తిరిగి ప్రమాదకరంగా ఉంది దానికి పక్కనే లోయ ఉంది. వారు అక్కడికి వెళ్ళేసరికి అక్కడ పోలీసులు, వారి వాహనాలు, ఒక క్రేన్ ఉంది. పోలీసులు క్రేన్ సహాయంతో లోయలో పడ్డ కార్ ని బయటకు తీసుతున్నారు. సఫారీ కార్ లోయలో పడటం వల్ల నలిగిపోయి ఉంది, మలుపు నుండి క్రింద పడటం వల్ల దారుణంగా దెబ్బతింది.దాన్ని చూస్తే దానిలో ప్రయాణించిన వారెవరు బ్రతికే అవకాశం లేదని స్పష్టంగా తెలుస్తుంది. కార్ ని జాగ్రత్తగా తీసి అందులో ఉన్న రాజీవ్ శవాన్ని అతికష్టం మీద అందులో నుండి బయటకు తీసి పక్కన ఉన్న స్టేచర్ పై ఉంచుతారు, అతడి ఒళ్ళంతా గాయాలు రక్తపుదారలు, తల కార్ స్టీరింగ్ కి బలంగాగుద్దుకోవడం వల్ల తలపగిలి రక్తం చెల్లాచెదురుగా కారంతా వ్యాపించింది. రాజీవ్ కార్ డ్రైవ్ చేస్తూ అది అదుపుతప్పి లోయలో పడి ప్రమాదవశాత్తు మరణించినట్లుగా అందరూ అనుకుంటారు. పోలీసువారు కూడా దీన్ని ఒక ప్రమాదంగా బావిస్తారు. గతంలో యోగేశ్ అంతుచిక్కని విధంగా మరణించడం వల్ల ఆసంఘటనకు రాజీవ్ మరణానికి ఏదయినా సంబంధం ఉందా? అనే ప్రశ్న ఆదిత్యని వేదించసాగింది. అందువల్ల అతడు రాజీవ్ శరీరాన్ని నిశితంగా పరిశీలిస్తాడు, అలా చేస్తుండగా ఒక దృశ్యాన్ని చూసి అతడి వెన్నులో వణుకుపుడుతుంది. ఒళ్ళు ఒక్కసారిగా గగుర్పొడుస్తుంది. రాజీవ్ మొహంపై, తలపగిలి నుదురుపై రక్తం కారి ఉంటుంది. ఆరక్తం నుదుటిపై గడ్డకట్టి రెసిడెన్సీ చిత్రం ముద్రించబడి ఉంటుంది. ముఖమంతా రక్తం వ్యాపించి ఉండటంవల్ల అది సాదారణంగా అనిపిస్తుంది కానీ, జాగ్రత్తగా పరిశీలించి చూస్తే అది ఒక స్కెచ్ లా అతడి నుదుటిపై ముద్రించబడింది. ఈవిషయం కేవలం ఆదిత్య మాత్రమే గమనిస్తాడు. ఎవరికీ చెప్పడు. పోలీస్ వారి అనుమతితో ఆ కార్

డాష్ బోర్డ్ లో ఉన్న మ్యాప్ ఎన్వలప్ ని తీసుకుంటాడు. అంతకుముందే వారు దానిపై ఉన్న వేలిముద్రలను సేకరించి ఉంటారు. వారు శవాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం అంబులెన్స్ లో ఆస్పత్రికి తరలిస్తారు. ఆసమయంలో ఆదిత్య రాజీవ్ శవాన్ని ముఖ్యంగా నుదుటిని తన మొబైల్ లో ఫోటో తీస్తాడు. అప్పటిదాకా రకరకాల ఊహాగానాలు వ్యాపించినా చివరికి ఇది ఒక ప్రమాదమే అని అందరూ అనుకుంటారు, ఆదిత్య కూడా అలాగే చెప్పి పుకార్లకు ముగింపు పలుకుతాడు. రెసిడెన్సీ కి తిరిగి వచ్చిన తర్వాత ఆమ్యాప్ ని జాగ్రత్తగా విశ్లేషించి దాని నమూనా మ్యాప్ ని గీస్తాడు.పనివాళ్ళు అందరూ పని ప్రారంబిస్తారు. ప్లాన్ జాగ్రత్తగా విశ్లేషించిన అనంతరం అది అత్యావసరమని అందులో ఉన్న సూచనల ఆదారంగా గదులలోకి వెళ్లి బయటకు రావాలని తెలుస్తుంది. గతంలో పనిఆపిన చోటకివెళ్లి అక్కడనుండి తిరిగి మొదలుపెడతారు. ఆగదిలోకి వెలుతురు ప్రసారం సరిగా లేకపోవడం వల్ల టార్చ్ లైట్లవెలుతురు ఏమాత్రం సరిపోకపోవడం వల్ల ఫ్లడ్ లైట్లు బిగించి వాటి వెలుతురులో పనికొనసాగిస్తారు. వర్కర్స్ ని అక్కడ ఉన్న వస్తువులకి ఏమాత్రం హాని కలిగించకుండా జాగ్రత్తగా పనిచేయాలని చెప్పి అగది పరిసరాలు తిరుగుతూ ఉండగా అక్కడ వివిధ రకాల పెయింటింగ్స్ ఉంటాయి అవి అప్పట్లో బ్రిటిష్ ప్రభుత్వ సైన్యంలో వివిధ హోదాలలో పనిచేసిన అదికారులవి. అక్కడినుండి తన టెంట్ కి వచ్చి పడుకుని రాజీవ్ మరణం గురుంచి ఆలోచిస్తాడు, అతడి నుదుటిపై రక్తంతో రెసిడెన్సీ స్కెచ్ ఏర్పడటం, యోగేశ్ శరీరం నీలిరంగులోకి మారి చనిపోవడం ఈరెండు అసాదారణ మరణాలు అతడిని ఎంతో కన్ఫ్యూజన్ కి గురిచేస్తాయి. ఇవి కేవలం ప్రమాదాలేనా లేక వీటివెనక ఇంకేమయినా ఉందా? మానవాతీతశక్తుల ప్రమేయం ఉండవచ్చా? అందువల్లనే ఇలా జరిగిందా? అనేక ప్రశ్నలు ఉక్కిరిబిక్కిరి చేస్తుంటాయి. ఈఆలోచనల తీవ్రతకి అతడి తల పగిలిపోయినట్లుగా అనిపిస్తుంది. ఆలోచిస్తూ

నెమ్మదిగా నిద్రలోకి జారుకుంటాడు. మరుసటి రోజు సాదారణంగానే గడుస్తుంది. రెసిడెన్సీ లో ఉన్న మరిన్ని గదులు శుభ్రం చేయబడతాయి.

రాత్రి సమయం అవుతుంది, అందరూ నిద్రపోతున్నారు. ఆదిత్య తన మొబైల్ లో రాజీవ్ ఫొటోలు చూస్తుంటాడు. అతడి నుదుటిపై బంగ్లా స్కెచ్ ప్రింట్ అయిన ఫోటోని జూమ్ చేసి చూస్తాడు. మనసులో అతడి మరణానికి సంభందించిన ఆలోచనలు పరుగులు తీస్తుంటాయి. కొన్ని నిమిషాలు గడుస్తాయి. పడుకుని మోచేతిని కళ్ళకు అడ్డుగా పెట్టుకుని కళ్ళుమూసుకుని ఉంటాడు. ఇంతలో ఒక్కసారిగా అతడి శరీరంలోకి కరెంట్ ప్రవహించినట్లు అయి అతడి కళ్ళు నీలిరంగులోకి మారి తిరిగి మామూలుగా అవుతాయి. ఇదంతా కొన్ని సెకండ్ల వ్యవదిలో జరగుతుంది. వెంటనే లేచి కూర్చుని గట్టిగా శ్వాస తీసుకుంటాడు. అదే సమయంలో ఒకనీడ అతడి టెంట్ పై నుండి వెళుతుంది అదేమిటో అని తిరిగిచూసే లోపు మాయం అవుతుంది. చుట్టూ చూస్తే ఎవరూ ఉండరు. ఎలాంటి అలికిడి శబ్దం ఉండదు. వరుసగా ఇలాంటి సంఘటనలు జరగడం, విచిత్రమయిన అనుభవాలు ఎదురుకావడం అతడి మనస్సులో తీవ్రమయిన అలజడిని రేపుతాయి మనసులో నెమ్మదిగా భయం కలగడం ప్రారంభం అవుతుంది. ముందు ఈరెసిడెన్సీ చరిత్ర తెలుసుకుంటే జరుగుతున్న సంఘటనలకు కారణం తెలుసుకోవచ్చని బావిస్తాడు. రెసిడెన్సీ లో దాని చరిత్రకు సంభందించిన ఆధారాలు ఏమైనా దొరుకుతాయేమోనని అందులోకి వెళ్లి లైట్లు ఆన్ చేసి అక్కడున్న వాటిని జాగ్రత్తగా పరిశీలించగా ఎటువంటి ఆధారాలు దొరకవు. దాంతో బయటకు రావడానికి ప్రదాన హాల్ లోకి వస్తాడు. అక్కడ ఒక దృశ్యం కనబడుతుంది. గతంలో తాను రాజీవ్ ని ఒక ప్రమాదం నుండి కాపాడినపుడు ఇద్దరికీ గాయాలై ఆఫ్లోర్ రక్తం వెదజల్లబడి ఉంటుంది దాన్ని

పనివాళ్ళు క్లీన్ చేసినా కూడా అవి పూర్తిగా పోలేదు. ఆక్కడ రక్తంతో బ్రిటీష్ సైనికులు వాడే క్యాప్ ఆకారం ఏర్పడుతుంది. అది నలుపురంగులోకి మారి ఉంటుంది. దాన్ని చూసి ఆదిత్య మెదడు మొద్దుబారుతుంది.  అక్కడినుండి వేగంగా బయటకు వస్తాడు.

రోజులు గడుస్తున్నాయి పని కొనసాగుతుంది ఒక్కోగది క్లీన్ చేయబడి శిథిలావస్థనుండి బయటకు వస్తుంది. ఆదిత్య ప్రతీగదిలోనూ రెసిడెన్సీ కి సంబంధించిన పత్రాలు దొరుకుతాయేమోనని ఆత్రుతగా చూడటం అవి దొరకక నిరాశ చెందుతాడు. వర్క్ అప్ డేట్స్ ఎప్పటికప్పుడు కంపనీ వారికి, శుక్లాగారికి తెలియజేస్తాడు.  ఒకసారి శుక్లాగారికి ఫోన్ చేసి రెసిడెన్సీ చరిత్రకు సంభందించిన సమాచారం ఏమైనా ఉందా అని అడగగా, అటువంటిది ఏమీ లేదని సమాదానం వస్తుంది. ఈకట్టడం వివరాలు ఎలా తెలిసాయని ప్రశ్నిస్తాడు.అందుకు ఎంపీగారు లండన్ లో తన ఇంట్లో దొరికిన విషయం వివరిస్తాడు. రెసిడెన్సీ చరిత్రకి సంభందించిన వివరాలు ఏమైనా ఆఇంట్లో ఉంటే తనకి తెలియజేయల్సిందిగా కోరతాడు.  అందుకు అతడు గతంలో తనకి చరిత్రకి సంభందించిన ఎటువంటి వివరాలు లబించలేదని మరొకసారి వెతికించి చూస్తానని చెప్పి, చివరగా ఎందుకు రెసిడెన్సీ వివరాలు అడుగుతున్నావని ప్రశ్నిస్తాడు.  అందుకు అతడు కట్టడంచరిత్రని తెలుసుకుంటే అందులో ఉన్న వివరాలు రీమోడలింగ్ చేసేటపుడు ఉపయోగపడవచ్చని చెబుతాడు.  అలా వారిద్దరి మద్య సంబాషణ ముగుస్తుంది. రెసిడెన్సీ చరిత్రని ఎలా తెలుసుకోవాలని తీవ్రంగా ఆలోచిస్తుండగా దానికి సమీపంలో ఉన్న ఆజాద్ నగర్ పట్టణంలో ఎవరినైనా అడిగితే ఏమైనా వివరాలు తెలియవచ్చని అనిపిస్తుంది. అక్కడి నుండి కార్ లో ఆజాద్ నగర్ కి వెళ్తాడు.

పట్టణంలోకి వెళ్లి అక్కడ జనాలు ఎక్కువగా ఉండే కూడళ్ళు, దుకాణాల వద్దకి వెళ్లి అక్కడున్నవారిని అడిగి చూడగా ఎవ్వరూ తమకి ఏమీ తెలియదని చెప్తారు. రెసిడెన్సీ ద్వారం దగ్గర రాయబడ్డ శాసనాన్ని అనుసరించి దాని వయసు దాదాపు 100 సంవత్సరాలు. అందువల్ల ఇప్పటివారికి దానిగురుంచి ఏమీ తెలియకపోవచ్చని ఎవరైనా వృద్ధులని అడిగితె లాభం ఉండవచ్చని బావించి పట్టణంలో కనిపించిన ప్రతీ వృద్ధుడిని వివరాలు అడుగుతాడు. వారిలో చాలా మంది తమకు తెలిసినప్పటినుండి అదిఒక నిషేదితప్రాంతం అని పైగా పాడుబడిపోయి ఉండటం వల్ల ఎవ్వరూ ఆచుట్టూపక్కలకు వెళ్ళేవాళ్ళం కాదని చెబుతారు. దాంతో అక్కడ ఎవరికీ కూడా రెసిడెన్సీ వివరాలు పూర్తిగా తెలియదని అర్ధంఅవుతుంది. తిరిగి తిరిగి చాలా అలసిపోవడం వల్ల అక్కడనుండి రెసిడెన్సీ కి వెళ్తాడు. రెసిడెన్సీ పని జోరుగా కొనసాగుతుంది. ఇదేస్పీడ్ లో కొనసాగినట్లయితే వీలయినంత త్వరగా ప్రాజెక్ట్ పూర్తి చేయవచ్చని ఆదిత్య టీమ్ సభ్యులు అతడితో అంటారు. వారు లోపలి గదులలోకి వెళ్లి పరిశీలిస్తారు అక్కడక్కడా కొన్ని ఆయుదాలు ఉంటాయి. కత్తులు బల్లాలు ఎదురెదురుగా గోడకి వేలాడదీయబడి ఉంటాయి. వాటితోపాటు కొన్ని జంతువుల అవశేషాలు పులితల, దున్నపోతు కొమ్ములు, లేడికొమ్ములు, అగోడలపై ఉంటాయి. వాటిని జాగ్రత్తగా క్లీన్ చేయాల్సిందిగా చెబుతాడు. వర్కర్స్ వాటిని కెమికల్స్ తో జాగ్రత్తగా శుభ్రపరుస్తారు. ఆతర్వాత తన టెంట్ కి వెళ్లి రెసిడెన్సీ వివరాల కోసం నెట్ లో వెదుకుతాడు ఎంతసేపు వెదికినా ఆరెసిడెన్సీ గురుంచి ఎలాంటి సమాచారం ఉండదు. ఇక చేసేదేమీలేక విండో క్లోజ్ చేసి తిరిగి పనిలో నిమగ్నమవుతాడు. ఆవిధంగా ఒక్కో గది క్లీన్ అవుతుండగా, అప్పటిదాకా క్లీన్ అయిన గదులలో ఫినిషింగ్, పెయిటింగ్, పవర్ సప్లై జరుగుతుంటాయి. యోగేశ్, రాజీవ్ ల ఆకస్మిక మరణాలు ఆదిత్యని మానసికంగా డిస్టర్బ్ చేస్తాయి. ఇకపై ఆవిషయాలు

ఆలోచించకుండా ప్రాజెక్ట్ పై దృష్టి పెట్టాలని గట్టిగా నిర్ణయించుకుంటాడు. మరోవైపు రెసిడెన్సీ చరిత్రను తెలుసుకోవాలనే ఆసక్తి అతడిలో అంతకంతకు పెరుగుతూఉంది. ఎదోఒకరోజు ఖచ్చితంగా తెలుస్తుందని ఒకచిన్న ఆశ అతడిలో సజీవంగా ఉంది. రెసిడెన్సీ తాలూకు ప్లాన్ ని పరిశీలించి ప్రాజెక్ట్ వర్క్ ని సమీక్షించడం వల్ల ప్లానింగ్ గురుంచి ఒక స్పష్టమైన అవగాహన వస్తుంది. అక్కడక్కడా ఉన్న వ్యూహాత్మక నిర్మాణాల తాలూకు వివరాలు అంతగా గుర్తుండవు. ఆదిత్య టీమ్ లోని మిగిలిన సభ్యులు చురుకుగా పనిచేయడం, ఒక బాధ్యతగా ఫీల్అవ్వడంవల్ల అతడిపై పనివత్తిడి గతంలో కంటే కొద్దిగా తగ్గుతుంది.ఈపరిణామం అతడికి ఆనందాన్ని కలిగిస్తుంది, కొద్దిగా కుదరడం వల్ల రెసిడెన్సీ చరిత్ర తాలూకు ఆలోచనలు మెదడులో పరుగులుతీస్తుంటాయి.

మరుసటిరోజు ఆజాద్ నగర్ పట్టణంలోని గ్రామ సచివాలయానికి వెళ్లి అక్కడ రెసిడెన్సీ వివరాలకోసం వెదుకుతాడు.అలా చాలా సేపు శ్రమించాక, కొద్దిపాటి సమాచారం లబిస్తుంది దానిప్రకారం అప్పట్లో ఆప్రాంతంలో ఒక పోలీస్ స్టేషన్ ఉండేది, దానికి సంబందించిన పొటోలు లభిస్తాయి. వాటిని చూసి అందులో ఉన్నప్రాంతం గురుంచి ఆసచివాలయంలో పనిచేసే ఉద్యోగిని ఆరాతీయగా, అది గతంలో బ్రిటీష్ ప్రభుత్వ పోలీస్ స్టేషన్ అనిప్రస్తుతం గవర్నమెంట్ కాలేజ్ అని చెప్తాడు. అక్కడికి ఎలా వెళ్ళాలో అతడిని అడిగి తెలుసుకుని వెళ్తాడు. అ కాలేజ్ గతకాలపు చరిత్రకు మౌనసాక్షంగా ఉంది.లైబ్రెరీలో చాలా పుస్తకాలు, గుట్టలు గుట్టలుగా పడి ఉన్నాయి వాటిని ఎవ్వరూ పట్టించుకోకపోవడం వల్ల చాలా వరకు చెదలుపట్టి శిథిలమైపోయాయి, వాటిపై అంగుళాలమేర దుమ్ము పేరుకుపోయింది. వాటిని ఒక్కొక్కటిగా జాగ్రత్తగా పరిశీలిస్తుంటాడు అలా చాలా సమయం గడుస్తుంది. అక్కడున్న వాటిలో బ్రిటీష్ గవర్నమెంట్ డాక్యుమెంట్స్,

కేస్ రిపోర్ట్స్, ఎఫ్ ఐ ఆర్ కాపీస్,ఉంటాయి కాని రెసిడెన్సీ వివరాలు ఏమీ ఉండవు. ఆ డాక్యుమెంట్లలో ఉన్న వివరాల ప్రకారం అవి రెసిడెన్సీ లో పనిచేసి అందులో అకారణంగా చనిపోయిన వ్యక్తుల పేర్లు, ఫొటోలు ఉంటాయి. ఆవివరాలు ఎప్పుడైనా ఉపయోగపడవచ్చని వాటిని తీసుకుని రెసిడెన్సీ కి వస్తాడు. అలా ఆరోజు గడుస్తుంది. రాత్రి అవుతుంది. వీనస్ కంపనీ ఎండీతో వర్క్ వివరాలు మాట్లాడుతాడు, మధ్యమధ్యలో అతడు అడిగే ప్రశ్నలకు సమాదానాలు ఇస్తాడు. అలా కొద్దిసమయం పాటు వారిమధ్య సంబాషణ కొనసాగుతుంది. ఆతర్వాత క్యాంప్ ఫైర్ దగ్గరకి వచ్చి సిగరెట్ తాగుతూ ఒకసారి బంగ్లావైపు చూస్తాడు ఏదోఒక గుర్తుతెలియని ఆకారం బంగ్లావైపుకి నడుచుకుంటూ వెళ్తుంది. పరిశీలించి చూడగా ఎవరో ఒకవ్యక్తి అటువైపుగా వెళ్తున్నాడ, గట్టిగా పిలిచినప్పటికి వినిపించుకోకుండా అటువైపు వెళ్తున్నాడు. ఆవ్యక్తిని ఆపడానికి వేగంగా వెళ్లి భుజంపై చేయి వేస్తాడు, అతడిని చూసి చాలా ఆశ్చర్యపోతాడు, అతడు సుహాస్ రెసిడెన్సీ ప్రాజెక్ట్ టీంలో అసోసియేట్ ఇంజినీర్. అతడు ఇలావేళకాని వేళా ఇలా అటువైపుగా ఇందుకు వెళ్తున్నాడో అర్థం కాదు. ఇదే విషయం గూర్చి అతడిని ప్రశ్నించగా అతడు సమాదానం చెప్పకుండా శూన్యంలోకి చూస్తూ నిలబడతాడు. అతడి ప్రవర్తన చాలా విచిత్రంగా ఉంది. ఎంతగా పిలిచినా కదిలించినా ఏమాత్రం స్పందనలేకుండా రాతిశిల్పంలా అలాగే నిల్చుని ఉంటాడు. చివరిప్రయత్నంగా గట్టిగాపిలిచి కదిలించగా అతడు హ్ హ్ హ్ హ్ హ్ అని శబ్దం చేస్తూ నిద్రలోనుండి లేచిన వాడిలా మామూలుగా అవుతాడు. అతడు ఆ పరిసరాలను చూసి నేను ఇక్కడ ఎందుకు ఉన్నానని ప్రశ్నిస్తాడు, అందుకు ఆదిత్య ఇందాకే కదా మనం మాట్లాడుకుంటూ వచ్చాం అతడితో చెప్పి ఇద్దరూ టెంట్ల వైపుకి వెళతారు. వాతావరం చలిగా ఉంది. ఇద్దరూ

సిగరెట్ తాగుతూ చలి నుండి ఉపశమనం పొందుతారు. ఆతర్వాత ఒకరికొకరు గుడ్ నైట్ చెప్పుకుని పడుకోవడానికి వెళ్తారు.

అటుఇటూ దొర్లుతూ నిద్రపోవడానికి ప్రయత్నిస్తాడు. సుహాస్ ఎంతకీ నిద్రరావడం లేదు. హెడ్ సెట్ పెట్టుకుని కొద్దిసేపు పాటలు వింటాడు. అలా వింటూ వింటూ నెమ్మదిగా నిద్రలోకి జారుకుంటూఉండగా, ఇంతలో ఎవరో ఏడ్చిన శబ్దాలు, ఆర్తనాదాలు వినిపిస్తాయి. గుర్రపు డెక్కల చప్పుడు వినిపిస్తుంది. దాంతో అతడు ఆశబ్దాలు బయటినుండి వస్తున్నాయేమో అనుకుని టెంట్ నుండి బయటకు వస్తాడు. బయట అంతా నిశబ్దంగా ఉంది ఎటువంటి శబ్దాలు, అలికిడి లేదు. ఈపరిణామం అతడికి చాలా వింతగా అనిపిస్తుంది. తిరిగి టెంట్ వైపుకి వెళ్తూ అనుకోకుండా రెసిడెన్సీ వైపుగా చూస్తాడు. ఫ్లడ్ లైట్ల వెలుతురులో గోధుమరంగులో మెరిసిపోతుంది, అంతలో నీలిరంగులోకి మారిపోతుంది అదోచూసి అతడు ఆశ్చర్యపోతాడు, తన కళ్ళని తానే నమ్మలేకపోతాడు. అలా చూస్తూ ఉండగా ఒక్కసారిగా ఏదో తెలియని శక్తి అతడి శరీరంలోకి ప్రవేశించినట్లు అనిపిస్తుంది. రెసిడెన్సీ వైపుగా నడుచుకుంటూ వెళ్తాడు అలా ప్రదాన హాల్ లోకి ప్రవేశిస్తాడు. అప్పటిదాకా వినిపించిన శబ్దాలు, అరుపులు రెట్టింపు అవుతాయి. ఇంతలో అతడి పోన్ రింగవుతుంది, అతడు ఏమాత్రం గమనించడు, ఫోన్ అదేపనిగా రింగవుతూఉంది. అలా కొద్దిసేపటి తర్వాత ఆశబ్దానికి అతడు స్పృహలోకి వస్తాడు. ఒక్కసారిగా అలర్ట్ అవుతాడు. తనప్రమేయం లేకుండా తాను అక్కడికి ఎలా వచ్చాడో అతడికి అర్థం కాదు. ఆశబ్దాలు విని అతడికి భయం కలుగుతుంది అతడు అక్కడినుండి వెళ్ళిపోవాలని వేగంగా బయటకి వస్తుండగా సడన్ గా పవర్ ఆఫ్ అవుతుంది. అతడి సెల్ ఫోన్ వెలుగులో మెయిన్ డోర్ దగ్గరికి పరిగెత్తుతూ ఉండగా ఆ డోర్ నెమ్మదిగా

మూతపడటం ప్రారంభిస్తుంది. అతడి వెనకవైపు నుండి ఎదో వెలుగువచ్చి ఒక ఆకారం అతడిని వెంబడిస్తుంది అతడు దాన్ని చూసి విపరీతంగా బయపడి అక్కడినుండి వేగంగా పరిగెత్తుతాడు. అలా పరిగెత్తుతుండగా ఆఆకారం అతడిని వేగంగా వెంబడిస్తుంది. అలా అతడు ప్రాణభయంతో పరిగెత్తుతూ, పరిగెత్తుతూ రెసిడెన్సీ మెయిన్ డోర్ వద్దకి వస్తుండగా ఆడోర్ దాదాపుగా మూతపడుతుంది అందులో నుండి బయటకి వెళ్ళేంతలో ఎదోఒక శక్తి బలంగా వెనకకి లాగుతుంది. అదేక్షణంలో డోర్ ఒక్కసారిగా మూసుకుపోతుంది. ఈసంఘటనతో సుహాస్ శరీరం రెసిడెన్సీ లోపలవైపు ఉంటుంది, తలభాగం మాత్రం రెండు డోర్ల మధ్యలో నలిగిపోతుంది. ద్వారం తలుపులు బలంగా అతడి తలను తాకడంతో తీవ్రంగా గాయపడి రక్తసావం అవుతుంది. గొంతులోని నరాలు తెగి నరకయాతన అనుభవించి చివరికి సుహాస్ మరణిస్తాడు.అతడి తల రెసిడెన్సీ డోర్ల మధ్యలో అలాగే ఉండిపోతుంది, మిగిలిన శరీరం డోర్లకి అవతవైపు ఉంటుంది. ఈదృశ్యం చూడడానికి అత్యంత భయంకరంగా ఉంది. అలా అతడి శరీరం అక్కడే ఉంటుంది.

మరుసటిరోజు

ఉదయం పూట

ఆదిత్య టీమ్ సభ్యుడు అటుగా వెళ్తూ సుహాస్ తల రెండు తలుపుల మధ్య ఇరుక్కుపోవడం, ఆ చుట్టుపక్కల రక్తసిక్తం కావడం చూసి విపరీతమయిన భయానికి లోనయి ఈవిషయం అందరికీ చెప్పాలని వేగంగా పరిగెత్తుతూ ఎదో తగిలి క్రిందపడతాడు. అక్కడక్కడా చిన్న చిన్న దెబ్బలు తగులుతాయి. అతడి అరుపులు విని అందరూ బయటకు వస్తారు. అతడిని పైకిలేపి ఏమయిందని

ప్రశ్నిస్తారు. అతడికి ఉద్వేగంతో నోటినుండి మాటలు రావు, ఒకవ్యక్తి మంచినీళ్ళు తీసుకువచ్చి అందిస్తాడు అతడు ఆత్రంగా నీటిని తాగి రెసిడెన్సీ వైపుకు చూపిస్తాడు. అందరూ అక్కడ ఉన్న భయానక దృశ్యాన్ని చూసి బిగుసుకుపోతారు. వాళ్ళ కాళ్ళకింది భూమి కంపించిపోయినట్లు అనిపిస్తుంది.భయం భయంగా అరుస్తూ అక్కడినుండి తలోవైపుకి పరిగెత్తుతారు. ఒక్కసారిగా వాతావరణం గందరగోళంగా మారింది, అరుపులు కేకలతో ఆప్రాంతం దద్దరిల్లింది.ఆశబ్దానికి అప్పటిదాకా పడుకున్న వాళ్ళు నిద్రలేస్తారు. ఆదిత్య సహోద్యోగులు ఆగుంపును ఆపడానికి ప్రయత్నిస్తారు, కాని వాళ్ళు వారి మాటలు పట్టించుకోరు. అలా పారిపోతున్న ఒకవ్యక్తిని ఆదిత్యఆపి ఏమైందని ప్రశ్నిస్తాడు, అతడు సరిగ్గా సమాదానం ఇవ్వకుండా ఆఆఆఆ శవం........ డోర్, తల........ అంటూ మాట్లాడుతూ వేగంగా అక్కడినుండి పారిపోతాడు.

దాంతో ఆదిత్య, అక్కడున్నవాళ్ళు హడావిడిగా రెసిడెన్సీ వైపుకు వెళ్తారు. సుహాస్ తల రెండు డోర్ల మధ్య ఇరుక్కుపోవడం చూసి వారి మెదడు మొద్దుబారుతుంది. ఆదిత్యకి సుహాస్ ని ఆ పరిస్థితిలో చూసి మతిపోతుంది. అతడు షాక్ కి గురవుతాడు. సుహాస్ తలపై గాయం అయ్యి రక్తం కారుతూ అతడి ముఖాన్ని తడిపేసింది.అలా అతడి ముఖం ఎరుపు రంగులోకి మారి చూడటానికి అత్యంత భయంకరంగా మారింది. ఆదృశ్యాన్ని చూసిన వారందరికీ వెన్నులో వణుకు ప్రారంబమైంది. ఆదిత్య నిర్ఘాంతపోయి చూస్తుంటాడు, గతరాత్రి అతడితో మాట్లాడటం, ఉదయాన్నే ఇలాంటి సంఘటన చూడటంతో అతడికి ముచ్చెమటలు పడతాయి. ఈసంఘటన చూసిన పనివాల్లందరూ దాదాపుగా అక్కడినుండి ప్రాణభయంతో పారిపోయారు. వరుసగా ఇటువంటి అనుమానాస్పద, అసాదారణ మరణాలు సంభవించడం అతడిని ఎంతగానో

కలవరపరుస్తుంది. జరిగిన ఈసంఘటనలకి మానవాతీత శక్తులే కారణం అతడి మనసు పదేపదే చెబుతుంది. అతడి మెదడు మాత్రం అందుకు పూర్తి

వ్యతిరేఖంగా ఆలోచిస్తుంది. ఏది నిజమో ఇది కాదో తేల్చుకోలేక సతమతమవుతాడు.

పోలీసువారు వచ్చి కేసు దర్యాప్తు ప్రారంబిస్తారు, ఇదివరకు రాజీవ్ కేసు వారే దర్యాపు చేస్తుంటారు, అది పూర్తి కాకుండానే మళ్ళీ కొత్తకేసు రావడం వారికి విస్తుకలిగిస్తుంది. సబ్ ఇన్స్పెక్టర్ ఆదిత్యకి కొద్దిగా పరిచయం, వారు గతంలో రాజీవ్ కేసు విషయమై కలిసి ఉంటారు. పోలీస్ వారు సుహాస్ శరీరాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తారు. ఇటువంటి భయంకరమయిన మరణాన్ని వారు గతంలో ఎప్పుడు చూసి ఉండలేదు. వారు శవం తల దగ్గరికి వెళ్లి పరిశీలించి ఆధారాలు ఏమైనా దొరుకుతాయేమోనని వెదుకుతుంటారు, అదే సమయంలో ఒక కానిస్టేబుల్ అనుకోకుండా రెసిడెన్సీ ని తాకుతాడు. ఆ అలికిడికి డోర్ నెమ్మదిగా తెరచుకుని సుహాస్ శరీరం ముందుకు పడుతుంది. శవాన్ని రకరకాలుగా పరిశీలించి వివిధ కోణాల్లో ఫొటోలు తీసుకుంటారు. కొన్ని రకాల ఆధారాలు కూడా సేకరిస్తారు.అనంతరం తదుపరి విచారణ నిమిత్తం శవాన్ని శవపరీక్షకు తరలిస్తారు. సబ్ ఇన్స్పెక్టర్ ఆదిత్యను అతడి సహోద్యుగులను ఇతర పనివాళ్ళను సుహాస్ గురుంచి రకరకాల ప్రశ్నలు అడిగి తెలుసుకుంటారు ఆవిధంగా ఫార్మాలిటీస్ పూర్తి చేసుకుని అక్కడినుండి వెళ్ళిపోతారు.

వాళ్ళు వెళ్ళిపోయిన తర్వాత ఆదిత్య ఒక్కసారిగా కూలబడతాడు. జరిగిన మరణాలు ఒకదానివెంట ఒకటి పదేపదే గుర్తుకువచ్చి తీవ్రమయిన నిరాశ

నిస్పృహలకు గురవుతాడు. మరొక ముఖ్యమయిన విషయం ఏమిటంటే ఈముగ్గురి చావుకి సంబందించిన నిప్పులాంటి నిజాలు ఇతడికి తెలిసిఉంటాయి. ఈచావులు సాదారణమైనవి కావు. ఇవి సహజమైనవిగాని, ప్రమాదం వల్ల జరిగినవి కాదు, ఏదో మానవాతీత శక్తుల వల్ల జరిగాయని అనిపిస్తుంది. కానీ ఈవిషయం ఎవ్వరికీ చెప్పలేని పరిస్థితి, ఒకవేళ ఎవరికైనా చెబితే రెసిడెన్సీ పై అప్పటివరకు ఉన్న పుకార్లకు బలం చేకూరుతుంది. అసలు ఏం జరుగుతుందో ఏమాత్రం అర్ధం కాదు, రెసిడెన్సీ లో గతంలో ఏంజరిగిందో చెప్పేవారు ఎవ్వరూలేరు. అందుకు సంబందించిన ఎటువంటి ఆధారాలు ఉండవు. ప్రాజెక్ట్ ని కొనసాగించడం కంటే దాని చరిత్రను తెలుసుకోవడంపై విపరీతమయిన ఆసక్తి ఉంటుంది.

ఇతడు నాస్తికుడు, హేతువాది ప్రతీవిషయాన్ని లోతుగా ఆలోచించే వ్యక్తి అటువంటివాడు తన అభిప్రాయాలకు విరుద్దంగా ఆలోచించడం అతడికే విచిత్రంగా ఉంటుంది. ఈఆలోచనదాటికి తీవ్రమయిన సంఘర్షణకు గురవుతాడు.

*****

# 3. గత చరిత్ర

జార్జ్ హారీసన్1902 వ సంవత్సరం బ్రిటీష్ గవర్నమెంట్ కోరిన విధంగా వ్యూహాత్మకంగా నిర్మించడానికి అవసరమయిన కట్టడం తాలూకు ప్లానింగ్ రూపొందించి దాని నిర్మాణాన్ని దగ్గరుండి పర్యవేక్షిస్తాడు. కొద్దినెలల అనంతరం రెసిడెన్సీ నిర్మాణం విజయవంతంగా పూర్తవుతుంది. అయినప్పటికీ బద్రత కారణాల దృష్ట్యా కొంతకాలం పాటు అతడు రెసిడెన్సీలోనే ఉండవలసి వస్తుంది.ఈప్రాజెక్ట్ విషయమై ఇతడితో బిటీష్ గవర్నమెంట్ ఒక ఒప్పందం కుదుర్చుకుని ఉంటుంది. దానిప్రకారం అతడు ఎటువంటి మరొక నిర్మాణానికి ప్లానింగ్ రూపొందించకూడదు, ఒకవేళ అతడు ఈనియమాన్ని ఉల్లంగించినట్లయితే మరణశిక్షకు గురవుతాడు. ఇతడు ఈఒప్పందానికి అంగీకరించి బారీమొత్తంలో బ్రిటీష్ గవర్నమెంట్ నుండి ప్రతిఫలం స్వీకరిస్తాడు. రెసిడెన్సీ నిర్మాణం అనంతరం దాని మ్యాప్ ని ప్రభుత్వానికి అందించి, దాని వివరాలు అందులో ఉన్న వ్యూహాత్మకత, క్లిష్టత గురుంచి వారికీ వివరిస్తాడు.

కొద్దిరోజుల అనంతరం. . . . . . . . .

రెసిడెన్సీలో జరిగిన కొన్ని బయంకరమైన సంఘటనలకు బయపడి ఎవ్వరికీ చెప్పకుండా అక్కడినుండి ఇంగ్లాండ్ కి పారిపోతాడు. ఇంగ్లాండ్ కి లండన్ నగర శివార్లలో ఉన్న తన ఇంటికి వెళతాడు. తన ఇంటిని హడావిడిగా అమ్మి తన కొడుకు కోడలితో అజ్ఞాతం లోకి వెళ్ళిపోతాడు.మరోవైపు బ్రిటీష్ ప్రభుత్వం ఇతడి ఆచూకీ గురుంచి రహస్యంగా అన్వేషణ కొనసాగిస్తుంది.ఇంటిని విక్రయించే హడావిడిలో అతడు చాలా వస్తువులను అక్కడే వదిలిపోతాడు అలా

వదిలినవాటిలో రెసిడెన్సీ ప్లానింగ్ మ్యాప్ కూడా ఉంటుంది.తన కొడుకు, కోడలితో కలిసి లండన్ ని దూరంగా ఒక కొత్త ప్రదేశంలో ఒక కొత్త గుర్తింపుతో ఆనందంగా నివసిస్తుంటాడు. అప్పుడప్పుడూ రెసిడెన్సీ లో అతడు చూసిన భయానక సంఘటనలు గుర్తుకువచ్చి ఎంతో మానసిక వేదనకు గురిచేస్తాయి. ఇలా కొన్ని సంవత్సరాలు గడుస్తాయి. అంతా బాగుంది అనుకునే సమయంలో అనుకోకుండా ఒక ప్రమాదంలో ఇతడి కొడుకు, కోడలు మృత్యువాత పడతారు. అప్పటికే వృద్ధాప్య బారం ఇతర శారీరక సమస్యలతో ఉన్న ఇతడికి ఈవార్త ఆశనిపాతంలా తగులుతుంది.  అతికష్టంమీద దుఖాన్ని భరించి పసివాడైన మనవడి పాలన పోషణకై సిద్ధం అవుతాడు.

తనకు ఈప్రపంచంలో మిగిలిన ఒకేఒక బంధం తన మనవడే కావడంతో జార్జ్ తన మనవడిని ఎంతో ప్రేమగా, పెంచుతాడు. తన జీవితంలో ఉన్న విషాదాన్ని, దుఖాన్ని మనవడి ఆలనా పాలన లో మరచిపోతాడు. మనవడికి కూడా ఇతడితో మంచి అనుబందం సాన్నిహిత్యం ఏర్పడుతుంది. మనవడితో ఆడుతూ ఆడిస్తూ కాలం గడుపుతాడు. ఆపిల్లవాడు చాలా తుంటరి, ఎప్పుడు తాతగారితో ఆడుతూ అతడు చెప్పే కథలు ఇష్టంగా వింటాడు. రోజు నిద్రించే సమయంలో కథలు చెప్పమని మారాం చేసేవాడు. తన మనవడిని నిద్రపుచ్చేందుకు ఆర్కేటేక్చర్ రకరకాల కథలు చెప్పేవాడు, ఆకథలలో కొన్ని కల్పితాలు, యదార్థగాధలు,తను సైన్యంలో పనిచేసినపుడు జరిగిన యుద్దాలు, సాహసాలు, తన స్వీయఅనుభవాలు కూడా ఉండేవి. అదేవిదంగా రెసిడెన్సీ లో జరిగిన భయానక అనుభవాలు అతడిని వెంటాడుతూనే ఉంటాయి, అతడు వాటి నుండి ఎంతగా తప్పించుకోవాలనుకున్నా ఆ ఆలోచనలు పదేపదే గుర్తుకువచ్చి మానసికంగా డిస్టర్బ్ చేస్తాయి. రెసిడెన్సీ గురుంచి గుర్తుకు వచ్చి దాని ప్లానింగ్ కోసం

వెదుకుతాడు అది దొరకకపోవడంతో నిరాశ చెందుతాడు. కానీ దాని వివరాలు తనకి పూర్తిగా గుర్తుండటం వల్ల మళ్ళీ గీయాలనుకుంటాడు. దానితోపాటు రెసిడెన్సీ కి సంబందించిన వివరాలు, తను ఎదుర్కొన్న సంఘటనలు, అనుభవాలతో ఒక పుస్తకం రాయాలని బావిస్తాడు. ఈపుస్తకం భవిష్యత్తులో ఎవరికైనా  రెసిడెన్సీ చరిత్రను ఇతర వివరాలను తెలుసుకోవడానికి ఉపయోగపడవచ్చని  బావించి అన్ని వివరాలను పుస్తకంగా రాస్తాడు. రెసిడెన్సీ ప్లానింగ్ ని ఒక నాణ్యమైన కాగితంపై గీసి ఆపుస్తకం ప్రారంబ పేజీలలో ఉంచుతాడు. ఇలా కొంత కాలం తర్వాత అతడి మనవడు పెరిగి పెద్దవాడవుతాడు. వృద్దాప్యం, ఇతర అనారోగ్య సమస్యలతో జార్జ్ మరణిస్తాడు.

తాతగారి మరణం రిచర్డ్స్ ని ఎంతగానో బాదిస్తుంది. కొద్దిరోజులపాటు అతడు ఆబాదనుండి తేరుకోలేకపోతాడు. కాలం గడిచేకొద్ది అతడు ఈవిషయాన్ని దాదాపుగా మర్చిపోయి తన పైచదువులను కొనసాగిస్తూఉంటాడు. కొద్ది రోజుల అనంతరం ఇతడికి ఒక విచిత్రమయిన సంఘటన ఎదురవుతుంది.తను ఇంట్లో నిద్రిస్తుండగా ఒక కల వస్తుంది ఆకలలో

“తన తాత జార్జ్ హారీసన్ విపరీతంగా రోదిస్తున్నాడు, ఆరోదన చాలా దయనీయంగా, హృదయవిదారకంగా ఉంది.  కొన్నిరకాల ప్రేతాత్మలు అతడి చుట్టుముట్టి బాదపెడుతూ ఉంటాయి. గతంలో బ్రిటీష్ గవర్నమెంట్ అవసరాల కోసం తాను నిర్మించిన బంగళాలో అనేక మంది చనిపోయి ప్రేతాత్మలుగా మారారు. అటువంటి కట్టడమే లేకుంటే ఎవ్వరూ చనిపోయేవారే కాదు. ఒకవిధంగా వారందరి చావుకి పరోక్షంగా ఇతడే కారణం అయ్యాడు. అలా అకారణంగా చనిపోయిన వ్యక్తులఆత్మాలు ఇతడిని చుట్టుముట్టి వేదించసాగాయి”

చాలా సంవత్సరాల తర్వాత ఆరెసిడెన్సీ తిరిగి తెరవబడి, చావులు తిరిగి మొదలయ్యాయి. మరణ మృదంగం బీకరంగా ప్రతిధ్వనించసాగింది. తాను ఏఉద్దేశంతో ఆకట్టడాన్ని నిర్మించానో అది నేరవేరకపోగా, ఆభవనం ఎంతోమంది చావుకి కారణమైందని, ఆలా చనిపోయిన వారి ఆత్మలు తనని బాదిస్తున్నాయని, ఇకపై ఆరేసిడేన్సీ లో ఎటువంటి మరణాలు సంబవించకుండా చూడాలని ఆ ఆత్మ హృదయవిదారకంగా రోదిస్తూ చెబుతుంది.

రిచర్డ్స్ ఒక్కసారిగా నిద్రలోనుండి మేల్కొంటాడు.

వేగంగా శ్వాసతీసుకుంటాడు, తనకి ఇలాంటి స్వప్నం రావడం చాలా బయాందోళనలు కలిగించింది. తల విపరీతంగా తిరిగినట్లు అనిపించి తన చేతులతో మెల్లగా పట్టుకుని లేచి నీరు తాగుతాడు. అనంతరం హాల్ లో ఉన్న తాతగారి ఫోటోని చూసి బిగుసుకుపోతాడు, అతడి గుండె వేగంగా కొట్టుకోవడం ప్రారంబించింది విపరీతమయిన భయం, ఉత్కంట కలుగుతాయి. ఆఫోటోలో ఉన్న తన తాతగారి కళ్ళలోనుండి రక్తం కారసాగింది. ఆదృశ్యాన్ని చూసి తనకి వచ్చిన కల బ్రమ కాదని, నిజమని అందులో చెప్పిన విధంగా తాతగారి ఆత్మ ఘోశిస్తుందని అర్ధమవుతుంది. ఏది ఏమైనా ఆరెసిడెన్సీ కి వెళ్లి అక్కడ చావులను ఆపాలని గట్టిగా నిర్ణయించుకుంటాడు.

తనకి చిన్నతనంలో తాతగారు చెప్పిన కథలు, ఇతర వివరాల వల్ల రెసిడెన్సీ గురుంచి చూచాయగా తెలుసు కానీ పూర్తి వివరాలు తెలియవు. మరుసటిరోజు రెసిడెన్సీ వివరాల కోసం తాతగారి గది మొత్తం వెదుకుతాడు, ఆగదిలో చాలా పుస్తకాలు, డైరీలు, ఇతర డాక్యుమెంట్లు ఉంటాయి వెదకగా

వెదకగా చివరికి రెసిడెన్సీ చరిత్ర రాయబడ్డ పుస్తకం దొరుకుతుంది. మెల్లగా పుస్తకం చేతిలోకి తీసుకుని దానిపై ఉన్న దుమ్ము దులిపి  తెరచి చూస్తాడు. అందులో రెసిడెన్సీ ప్లాన్ గీయబడిన కాగితం ఉంటుంది దాన్ని చూసి అర్థం చేసుకోవడానికి ప్రయత్నిస్తాడు కాని అందులో ఉన్న విషయాలు ఎంతకీ కొరుకుడుపడవు. మ్యాప్ పక్కన పెట్టి అందులో ఉన్న రాయబడ్డ రెసిడెన్సీ చరిత్రను కూర్చుని చదవడం ప్రారంబిస్తాడు. అందులో రెసిడెన్సీ నిర్మించడానికి గల కారణాలు, నిర్మాణం, అప్పటి సాంఘీక, రాజకీయ పరిస్థితులు, బ్రిటీష్ వారి విదానాలు, పరిపాలన మొదలైన అనేక అంశాలు అంతర్లీనంగా ఉంటాయి. అందులో ఉన్న విషయాలు చాలా ఆసక్తిని కలిగించడంతో కొన్నిగంటలపాటు ఏకాగ్రతతో శ్రద్దగా పుస్తకం చదువుతుంటాడు. అలా చదివేటప్పుడు అందులో వర్ణించబడిన సంఘటనలు కళ్ళముందు సజీవంగా కదలాడుతాయి. అక్కడక్కడా కొన్ని సంఘటనలు భయాన్ని కలిగిస్తాయి. అలా చదువుతూ చదువుతూ చివరికి పుస్తకం చదవడం పూర్తిచేస్తాడు. పుస్తకం చదవడం పూర్తిచేసిన తర్వాత తన తాతగారి ఆత్మ ఘోషించడానికి  గల కారణం స్పష్టంగా తెలుస్తుంది. దానితో పాటు రెసిడెన్సీ కి సంబందించిన అనేక రహస్యాలు, తెలుసుకుంటాడు. వీలయినంత త్వరగా ఇండియా వెళ్లి రెసిడెన్సీ ని చూడాలని,  అక్కడ జరిగే దారుణాలని ఆపాలని అనుకుంటాడు. ఇండియా ప్రయాణానికి అన్ని రకాల ఏర్పాట్లు చేసుకుంటాడు.

వారం రోజుల అనంతరం. . . . . . . . .

లండన్ సిటీ ఎయిర్ పోర్ట్.
హార్ట్ మన్ రోడ్,  లండన్ E16, 2PX  యునైటెడ్ కింగ్ డమ్.

సమయం : రాత్రి 9.50 నిమిషాలు

వర్జిన్ అట్లాంటిక్ 300 విమానం ప్రయాణీకులతో లండన్ ఎయిర్ పోర్ట్ నుండి న్యూడిల్లీ కి బయలుదేరింది. వినువీదిలో విహంగంలా ప్రయాణించసాగింది. రిచర్డ్స్ విండో సీట్ లో కూర్చుని అక్కడి నుండి వేగంగా వెనక్కు వెళుతున్న మేఘాలను చూస్తున్నాడు, రెసిడెన్సీ తాలూకు ఆలోచనలు, తాతగారి జ్ఞాపకాలు, ఆయనతో గడిపిన సమయం అనుభవాలు పదేపదేగుర్తుకు వస్తాయి, చిన్నతనంలో తను తాతగారితో చేసిన అల్లరిపనులు గుర్తుకు వచ్చి అప్రయత్నంగా పెదవులపై చిరునవ్వు కదలాడుతుంది. కొన్ని గంటల ప్రయాణం తర్వాత ఫ్లైట్ ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకుంది.

గతకొద్ది రోజులుగా తన స్వప్నాలలో కదలాడుతున్న ఇండియాలో అడుగుపెడతాడు.
కొన్ని దశాబ్దాల క్రితం ఈప్రాంతం బ్రిటీష్ వారికి వలస రాజ్యంగా ఉండేది. తన తాతగారు బ్రిటీష్ గవర్నమెంట్ ఉద్యోగిగా పనిచేసిన ప్రాంతానికి తను వచ్చానన్న ఆలోచన ఒక రకమయిన ఉద్వేగానికి గురిచేస్తుంది. తనకి ఉన్న అవగాహన, నాలెడ్జ్ ప్రకారం ఇండియా గురుంచి కొన్ని వివరాలు మాత్రం తెలుసు. ఎయిర్ పోర్ట్ కి సమీపంలో ఉన్న ఒక త్రీస్టార్ హోటెల్ వెళ్లి అక్కడ బసచేస్తాడు. ఆరాత్రికి అక్కడే ఉండి మరుసటి రోజు రెసిడెన్సీ కి వెళ్ళాలనుకుంటాడు. రెసిడెన్సీ కి వెళ్ళే వివరాలు హోటెల్ సిబ్బందిని అడిగి తెలుసుకుంటాడు, మరిన్ని వివరాలు గూగుల్ మ్యాప్స్ ద్వారా తెలుసుకుంటాడు.
మరుసటి రోజు
డిల్లీ నుండి ఆజాద్ నగర్ కి కార్లో బయలుదేరాడు

24 వ నెంబర్ జాతీయ రహదారిపై కార్ వేగంగా దూసుకెళ్ళసాగింది.

ఇండియా రిచర్డ్స్ ని ఎంతగానో ఆకర్షిస్తుంది, ఇక్కడి జీవ వైవిధ్యం, వాతావరణం, ప్రకృతి సౌందర్యానికి ముగ్దుడవుతాడు. సృష్టికర్త ప్రకృతి అనే కాన్వాస్ పై గీసిన రంగురంగుల వర్ణచిత్రం చూసిన అనుభూతికి లోనవుతాడు. కార్లో వెళ్తుంటే హైవే కి చుట్టుపక్కల ఉన్న చెట్లు, అడవులు, జలపాతాలు, స్వచ్ఛమైన వాతావరణం, ఇంకా స్వచ్ఛమైన మనుషులను చూసి ఆనందిస్తాడు. హైవేపై టాప్ గేర్ లో కార్ దూసుకుపోతుంది.

6 గంటలు పాటు ప్రయాణించి కార్ ఆజాద్ నగర్ పట్టణానికి చేరుకుంటుంది. అక్కడినుండి కొన్ని నిమిషాలు ప్రయాణించి చివరగా రెసిడెన్సీ కి చేరుకుంటుంది.

అతడు రెసిడెన్సీ ని చూసేసమయానికి అక్కడ దాదాపుగా నిశబ్ద వాతావరణం నెలకొని ఉంది. అప్పటి దాక కొనసాగిన నిర్మాణ పనులు ఆగిపోయానని ఆపరిసరాలను చూసి గ్రహిస్తాడు. అలా నడుచుకుంటూ వెళ్లి రెసిడెన్సీ ని చూస్తాడు. దాని నిర్మాణ విశిష్టత,  బారీతనం, గాంభీర్యం చూసి అబ్బురపడతాడు. తాను ఇప్పటిదాకా ఇంగ్లాండ్ లో చాలా భవనాలు, రాచరిక, చారిత్రక కట్టడాలు చూసాడు కాని రెసిడెన్సీ లాంటి బారీ నిర్మాణాన్ని చూడలేదు. ఆకట్టడం ఆణువణువూ అద్భుతమైన నిర్మాణ నైపుణ్యంతో కూడినది. ఇటువంటి మహత్తర కట్టడాన్ని రూపొందించిన తన తాతగారి ప్రతిభకు మనసులోనే జోహార్లు అర్పిస్తాడు. అలా నడుచుకుంటూ వెళ్తూ కొద్ది దూరంలో కొంతమంది వ్యక్తులు మాట్లాడుకోవడం గమనించి అటువైపుగా వెళతాడు. అక్కడ ఉన్న వ్యక్తులను కలిసి తనను తాను పరిచయం చేసుకుని, ప్రాజెక్ట్ చీఫ్ ని కలవాలని కోరగా ఆదిత్య నేనే

ఈ ప్రాజెక్ట్ చీఫ్ అని చెప్పి వచ్చిన విషయం తెలపాల్సిందిగా కోరతాడు. ఇద్దరూ పరస్పరం షేక్ హ్యాండ్ ఇచ్చుకుని అక్కడి నుండి నడుచుకుంటూ పక్కకు వెళ్లి మాట్లాడుకుంటారు. రిచర్డ్ ని ఆదిత్య ఒకసారి పరిశీలనగా చూస్తాడు, అతడు చూడడానికి తెలుపురంగులో మెరసిపోతూ, బ్రౌన్ రంగు జుట్టు, నీలి రంగు కళ్ళు, మోడరన్ లుక్ తో చాలా స్టైలిష్ గా ఉన్నాడు అతడి మేడలో ఒక DSLR కెమెరా ఉంది, తనకి నచ్చిన వాటిని వెంటనే పోటో తీయడం అతడికి చాలా ఇష్టమైన హాబీ అని దాని ద్వారా తెలుస్తుంది. అతడు ఏదో ఒక ముఖ్యమయిన విషయం మాట్లాడాలని చెప్పడంతో వాళ్ళు అలా రావడం జరిగింది.

అలా వారు నడుచుకుంటూ రెసిడెన్సీ ముందర గల ఖాళీ ప్రదేశానికి చేరుకుంటారు. ఆదిత్య రిచర్డ్స్ ని అక్కడకి రావడానికి గల కారణం, తనతో చెప్పాలనుకున్న ముఖ్యమయిన విషయం ఏమిటని అడగగా అతడు చెప్పడం ప్రారంబిస్తాడు. ఆదిత్య అతడు చెప్పే విషయాలు శ్రద్ధగా వింటుంటాడు. ఆయువకుడు తన పేరు రిచర్డ్స్ హెన్రీ అని, తాను ఇంగ్లాడ్ నుండి వచ్చానని, ఈకట్టడ నిర్మాణ ప్రణాళికను రూపొందించినది తన తాతగారే నని చెబుతూ, తాతయ్య గురుంచి, తనకి వచ్చినకల, రెసిడెన్సీ చరిత్ర గురుంచి తాత రాసిన పుస్తకం వివరాలు మొత్తం వివరంగా చెబుతాడు. ఆవిషయాలు విని తీవ్రమయిన బావోద్వేగం చెంది తనకు రెసిడెన్సీ చరిత్రను తెలిపే పుస్తకాన్ని ఇవ్వాల్సిందిగా కోరతాడు. రిచర్డ్స్ తనదగ్గర ఉన్న బ్యాగ్ నుండి ఆపుస్తకాన్ని తీసి అతడికి అందిస్తాడు.

విపరీతమయిన ఉత్కంటతో చేతులు సన్నగా వణుకుతుండగా ఆపుస్తకాన్ని చేతిలోకి తీసుకుని నెమ్మదిగా తెరచి చూస్తాడు. అందులో ఒక కాగితంపై రెసిడెన్సీ

ప్లాన్ కళాత్మకంగా గీయబడింది. అదిగీసి చాలా సంవత్సరాలు అయినప్పటికీ ఎక్కడా చెరిగిపోలేదు. అక్కడి నుండి వారిద్దరూ టెంట్ల వైపుగా వెళ్తారు. టెంట్ లో కూర్చుని ఆదిత్య పుస్తకం చదవడం మొదలుపెడతాడు, తన మనసుని వేదిస్తున్న అనేక రకాల చిక్కుముడులు, ప్రశ్నలకు ఈపుస్తకం సమాధానం ఇవ్వగలదనే ఆశాబావం అతడికి కలుగుతుంది.

*****

# 4. బ్రిటీష్ గవర్నింగ్

1902 వ సంవత్సరం

బ్రిటీష్ ఇంటలిజెన్స్ కౌన్సిల్ హెడ్ ఆఫీస్

లండన్, ఇంగ్లాడు.

బ్రిటీష్ సైన్యంలో ఇంటలిజెన్స్ వింగ్ అతి ముఖ్యమయిన విభాగం. సైన్యానికి సంబందించిన రహస్య ఆపరేషన్లు, గూడచర్యం, రక్షణ ప్రణాళికల అమలు దీని ముఖ్య ఉద్దేశాలు. బ్రిటీష్ సైన్యంలో ఉన్నత హోదాలలో ఉన్న కొందరు ముఖ్యఅధికారులతో ఒక రహస్య సమావేశం జరుగుతూఉంటుంది. ఇంటలిజెన్స్ వింగ్ చీఫ్ ఈ సమావేశానికి అద్యక్షత వహిస్తాడు. వారిమధ్య ఒక ముఖ్యమయిన విషయమై సుదీర్గ చర్చలు జరుగుతుంటాయి. ఆ వివరాల ప్రకారం భారతదేశంలోని విలువయిన సంపదను చాలాబాగం వరకు ఇంగ్లాడ్ కి తరలించారు. అయినప్పటికీ బారతదేశంలో బ్రిటీష్ ప్రభుత్వ ఆదీనంలో ఇంకా విలువయిన సంపద ఉంది. ఆ సంపద విలువను మొత్తం లెక్కిస్తే అది ఒకదేశ ఆర్థిక వ్యవస్తను ప్రబావితం చేయగలదు. అప్పటిదాకా బారతీయుల నుండి దోచుకోబడ్డ, స్వాదీన పరచుకున్న సంపదను దేశంలోని వివిధ ప్రాంతాలలో జాగ్రత్తగా దాచడం జరిగింది. అయితే ఇప్పుడున్న పరిస్థితుల దృష్ట్యా ఆ సంపదను ఇంగ్లాడ్ కి తరలించడం సాద్యం కాదు.ఎందుకంటే అప్పుడు ఉన్న రాజకీయ పరిస్థితులే కారణం. బ్రిటీష్ వారి వలస పాలనకు, దోపిడీ వ్యవస్తకు వ్యతిరేఖంగా అనేక రకాల ఉద్యమాలు ఊపందుకున్నాయి. అందులో చాలా వరకు విప్లవ

పోరాటాలు, తిరుగుబాట్లు, ఇతర సైనిక చర్యలు కూడా ఉన్నాయి, ఇంకొంతమంది శాంతియుతంగా, అహింసాయుత పద్ధతిలో బ్రిటీష్ వారిని దేశం నుండి వెల్లగొట్టేందుకు ప్రయత్నించసాగారు. సామాన్య ప్రజలలో కూడా స్వాతంత్ర కాంక్ష రగిలి అది నానాటికి తీవ్రం కాసాగింది. క్రూరమయిన, దౌర్జన్యమైన బ్రిటీష్ పాలనతో వారు ఎంతగానో విసిగిపోయారు. దేశస్వాసంత్రం కోసం పోరాడుకున్న యోధులు, విప్లవకారులు అంటే సామాన్య ప్రజలకు అమితమయిన, గౌరవం, ఆరాధన ఉండేవి. వీలున్నప్పుడల్లా వారికి పరోక్షంగా సహకరించేవారు.

బ్రిటీష్ వారి వల్ల రాజ్యాలను కోల్పోయిన, రాజులు, జమీందార్లకు కూడా వీరి పాలన కంటగింపుగానే ఉండేది. వీరిలో కొందరు రహస్యం గా సైన్యాన్ని సమకూర్చుకుని, గెరిల్లా మెరుపు దాడులతో బ్రిటీష్ సైనికులను చంపసాగారు. ఇందుకు ప్రతిచర్యగా బ్రిటీష్ ప్రభుత్వం తమకు దొరికిన, విప్లవకారులు, దేశభక్తులను ఉరితీసి చంపేది. ఈవిధంగా దేశమంతా ఆందోళనలు, విప్లవాలు, తిరుగుబాట్లు, సాయుధ పోరాటాలతో అల్లకల్లోలంగా ఉంది. ఇటువంటి సమయంలో అత్యంత విలువయిన సంపద తరలింపు ప్రమాదకరం అని కౌన్సిల్ అభిప్రాయపడుతుంది. ఈవిషయాలన్నీ బ్రిటీష్ సైన్యంలో పనిచేసే కొద్దిమంది ఉన్నత అధికారులకు మాత్రమే తెలుసు. మిగిలినవాళ్ళకు ఎవరికీ దీని గురుంచి ఏమీతెలియదు. ఈవిషయంలో బ్రిటీష్ గవర్నమెంట్ తన స్వంత అధికారులు, సైనికులను కూడా నమ్మదు. అందుకే ఇది ఒక రహస్యంగా ఉంచుతుంది. ఇంటలిజెన్స్ చీఫ్ అక్కడ సమావేశమైన అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈనిదుల తరలింపు సమస్యకు తగిన పరిష్కారం సూచించాల్సిందిగా కోరతాడు. అక్కడ ఉన్నవారు తమకు తోచిన

సలహాలు, సూచనలు ఇస్తారు, రకరకాల అభిప్రాయాలను వ్యక్తపరుస్తారు. అవేవి అంత ఆచరణాత్మకంగా లేకపోవడంతో ఇంటలిజెన్స్ చీఫ్ కి నచ్చవు.ఈ విషయమై మళ్ళీ సమావేశం అవుదామని అతడు అంతటితో మీటింగ్ ముగిస్తాడు. ఇతడు బ్రిటీష్ రాజకుటుంబానికి అత్యంత సన్నిహితుడు. బ్రిటీష్ సైన్యంలో వివిధ హోదాలలో పనిచేసి కీలకమయిన ఇంటలిజెన్స్ వింగ్ చీఫ్ గా నియమితుడవుతాడు. సైన్యంలో చాలా పరపతి కలిగిన వ్యక్తి.

ఇంటలిజెన్స్ వింగ్ చీఫ్ ఈనిదుల తరలింపు వ్యవహారాన్ని చాలా ప్రతిష్టాత్మకంగా బావిస్తాడు. ఈవిషయాన్ని అత్యంత రహస్యంగా ఉంచడంలో విజయవంతం అవుతాడు. ఈవిషయం ఎవ్వరికీ తెలియకుండా ఉండేందుకు అనుక్షణం అంత్యంత జాగ్రత్తగా ఉంటాడు, ఎందుకంటే ఈసంపద విషయం బయటకు పొక్కినట్లయితే బ్రిటీష్ ప్రభుత్వంలో పనిచేసే వ్యక్తులే దానిని దొంగిలించవచ్చు. ఓడలలో సంపదను తరలించేటప్పుడు సముద్రపు దొంగలు దోచుకోవచ్చు, అత్యాశతో ఓడలోని సిబ్బంది దానిని గమ్యస్థానం చేర్చకుండా వేరే ఎక్కడికయినా తీసుకెళ్ళవచ్చు. ఈవిషయం, విప్లవకారులకు, స్వాతంత్ర సమరయోదులకు తెలిస్తే వారుకూడా చేజిక్కించుకోవాలని ప్రయత్నించవచ్చు. అందువల్ల ఏరకంగా చూసినా ఈవిషయం ఎవ్వరికీ తెలియకపోవడమే మేలని అతడు బలంగా విశ్వసిస్తాడు. అదేసమయంలో అందరి దృష్టిని వేరే ఏఇతర అంశంపైకో మరల్చి రహస్యంగా నిదుల తరలింపు జరపాలనుకుంటాడు.

అతడు ఈవిషయమై చాలా తీవ్రంగా ఆలోచిస్తుంటాడు.

కొన్ని రోజుల అనంతరం.

చాలా రోజులపాటు ఆలోచించగా ఇంటలిజెన్స్ చీఫ్ కి ఒక అద్భుతమయిన ఆలోచన వస్తుంది. అదేమిటంటే "భారతదేశంలో బ్రిటీష్ వారికి అనేక సైనిక స్థావరాలున్నాయి. వాటి మాదిరిగానే ఒక దృడమయిన, పటిష్టమయిన సైనిక స్థావరాన్ని నిర్మించాలని, అందులో మొత్తం సంపదను దాచాలని ఈ విషయం బయటపడకుండా బాహ్య ప్రపంచానికి ఈభవనం కేవలం సైనిక అవసరాల కోసమే నిర్మించారని అనుకునేవిధంగా చేయాలని అనుకుంటాడు".

కొద్దిరోజుల అనంతరం కౌన్సిల్ తిరిగి సమావేశమౌతుంది. చీఫ్ తన ఆలోచనను వివరంగా చెప్పి దానిపై వారి అభిప్రాయాలను కోరతాడు. వారి మద్య ఈవిషయమై చర్చలు జరుగుతాయి. ఒకరిద్దరూ అధికారులు అభ్యంతరం తెలిపినా, మిగిలిన వాళ్ళు ఒప్పుకోవడంతో వారుకూడ అంగీకరిస్తారు.మిగిలిన విషయాలు తదుపరి సమావేశంలో మాట్లాడుదామని మీటింగ్ ముగిస్తాడు. ఈవిషయమై ఎంతగానో ఆలోచిస్తాడు. భవనం యొక్క నిర్మాణం వ్యూహాత్మకంగా ఉంటే శత్రువుల దాడుల నుండి సంపదను కాపాడుకోవడం సులువవుతుంది. ఒకవేళ ఎవరికైనా అందులో సంపదను దాచిన విషయం పొరపాటున తెలిసినా కూడా ఆసంపదను దక్కించుకోవడం సాధ్యం కాకూడదు. ఈవిషయాలన్నీ పరిగణలోకి తీసుకుని అత్యంత పకడ్బందీగా నిర్మాణం చేయాలని బావిస్తాడు. రెసిడెన్సీ నిర్మాణానికి అవసరమయిన ప్లానింగ్ రూపొందించవలసిందిగా బ్రిటీష్ ప్రభుత్వంలో పనిచేసే కీలకమైన ఇంజనీర్లకు ప్రతిపాదన పంపబడుతుంది. వారు ఈవిషయమై తీవ్రంగా అలోచించి వారివారి ఆలోచనలకు అనుగుణంగా ప్లాన్ లను రూపొందిస్తారు. ఇంటలిజెన్స్ వింగ్ అన్నింటిని జాగ్రత్తగా పరిశీలిస్తుంది, కాని వాటిలో వ్యూహాత్మకత, క్లిష్టత అంతగా లేకపోవడంతో వాటిని పక్కన పెట్టడం జరుగుతుంది. ఇలా ప్లానింగ్ ప్రక్రియ తాత్కాలికం గా నిలిచిపోతుంది.

కొన్ని రోజుల గడిచిన అనంతరం. . . . . . .

బ్రిటీష్ సైన్యంలో భవనాలు, రైల్వే ప్రాజెక్ట్ లు పర్యవేక్షించే ఇంజనీర్ జార్జ్ హారీసన్ ఒక వినూత్న ప్రణాళికతో ఇంటలిజెన్స్ చీఫ్ ని కలుస్తాడు. వారిద్దరూ ప్రత్యేకంగా సమావేశమవుతారు. ఆమీటింగ్ లో అతడు తన ప్లాన్ వివరాలు, దాని ప్రత్యేకత, అందులో గల వ్యూహాత్మకత మొదలైన అంశాలను వివరంగా చెప్తాడు. అతడి మాటలు విన్న అనంతరం చీఫ్ అతడు తెలివితేటలు, ప్రతిభ, ఇంజనీరింగ్ పరిజ్ఞానానికి ముగ్దుడవుతాడు. ఇటువంటి దూరదృష్టి అసాదారణ తెలివితేటలు కలిగిన వ్యక్తిని అతడు అప్పటిదాకా చూడలేదు. పైగా ఇతడికి సైన్యంలో చాలా మంచిపేరు, హోదా ఉంది, చూడడానికి నమ్మదగిన వ్యక్తిలా కనిపిస్తునాడు. అంతే కాకుండా గతంలో రైల్వేలు, భవన నిర్మాణం, ఇతర మౌలిక సదుపాయాల ప్రాజెక్ట్ లలో పనిచేసి విశేషమైన అనుభవం పొందిఉంటాడు. ఇతడికి గతంలో యుద్ధరంగంలో పనిచేసిన అనుభవం కూడా ఉంది. చీఫ్ కొన్నిరోజుల సమయం తీసుకుని అతడు రూపొందించిన ప్లాన్ చాలా జాగ్రత్తగా అద్యయనం చేయగా అందులో అక్కడక్కడా కొన్ని లోపాలు కనిపిస్తాయి. వాటిని నోట్ చేసుకుని, ఆలోపాలను సవరించి అత్యంత ప్రతిబావంతంగా ప్లానింగ్ రూపుదిద్దాల్సిందిగా కోరగా, జార్జ్ ఎంతో తీవ్రంగా శ్రమించి చివరకు అతడి సూచనలకు అనుగుణంగా ప్లానింగ్ కు తుదిరూపు తీసుకువస్తాడు. అదే సమయంలో గతంలో పక్కన పెట్టిన ప్లాన్ లకు కూడా రూపకర్తలు సవరణలు చేసి కొత్త నమూనాలు పంపుతారు. మరోవైపు ఇప్పటికే చాలా జాప్యం కావడంవల్ల చాలా త్వరగా నిర్మాణం చేపట్టవలసిందిగా బ్రిటీష్ హైకమాండ్ నుండి ఇంటలిజెన్స్ వింగ్ పై ఒత్తిడి రోజురోజుకి పెరగసాగింది. ఈపరిస్థితుల మధ్య వింగ్ అప్పటికి

ప్రతిపాదనలు పంపిన అన్ని ప్రణాళికలు  జాగ్రత్తగా అధ్యయనం చేసి చివరగా, ఆర్కేటేక్చార్ రూపొందించిన ప్లాన్ అన్నివిదాల అనుకూలమయినదిగా బావించి దానిని తుదిపరిశీలన నిమిత్తం సైన్యంలోని ఉన్నతాదికారులకు పంపుతారు, వారినుండి సానుకూల స్పందన లబిస్తుంది. ఈప్లానింగ్ ప్రాతిపదికగా బ్రిటీష్ ఇండియాలో అతిపెద్ద రెసిడెన్సీ నిర్మాణానికి ఆమోదముద్ర పడుతంది.

ఇంటలిజెన్స్ వింగ్ కౌన్సిల్  సభ్యులు,  ప్రాజెక్ట్ నిర్మాణం,  అందులో గల సవాళ్లు, సాధ్యసాధ్యాలపై     చర్చించడానికి సమావేశమవుతారు. ప్రాజెక్ట్ నిర్మాణ ప్రణాళికను నిశితంగా పరిశీలించి అందులోని ముఖ్యాంశాలను గురుంచి తీవ్రంగా చర్చిస్తారు. చివరికి అందులో ఉన్న వ్యూహాత్మకత, యుద్ధనైపుణ్యం వారికి అర్ధం అవుతుంది. ఆప్రణాళిక ప్రకారం రెసిడెన్సీ లో మొత్తం 250 గదులుంటాయి. బ్రిటీష్ గవర్నమెంట్ విలువయిన సంపదను ఆకట్టడం అంతర్బాగంలో ఎదో ఒక ప్రాంతంలో బద్రపరుస్తుంది. కట్టడంలోని వ్యూహాత్మకత వల్ల ఎవరైనా వ్యక్తులు ఆసంపదను దొంగిలించాలంటే అదిఉన్న గదిలోకి ప్రవేశించి తిరిగి బయటకురావడం అసాధ్యం, ఎందుకంటే అందులో ఉన్న గదులు ఒకదానితోఒకటి అనుసందానించబడి ఉంటాయి. ఒకగదిలోపలికి వెళ్తే అది అనేక గదులకు దారితీస్తుంది. ఆకట్టడం గురుంచి స్పష్టంగా తెలిసినవాళ్ళు, దాని ప్లాన్ దగ్గర ఉన్నవాళ్ళు మాత్రమే అందులోకి వెళ్లి బయటపడగలరు. ప్లానింగ్ లేకుండా రెసిడెన్సీ అంతర్బాగంలోకి వెళ్ళిన వాళ్ళు ఎలా బయటపడాలో తెలియక అందులోనే తిరుగుతారు. అక్కడ ఉన్న అదికారులందరూ ఈప్లానింగ్ విషయాలు విని సంతృప్తి చెందుతారు. కొంతమంది సభ్యులు దీనిపై కొన్నిరకాల అభ్యంతరాలను లేవనేత్తుతారు.  వింగ్ వీరి అభ్యంతరాలను కూడా పరిగణలోకి తీసుకుని కొన్ని షరతులతో ఈప్లానింగ్ ని ఆమోదిస్తుంది.

బ్రిటీష్ గవర్నమెంట్ జార్జ్ హారీసన్  కి విదించిన షరతులు. . . . . . . . . . .

- ❖ అతడు ఇటువంటి ప్లాన్ గాని, దీనిని పోలిన ప్లాన్ ని గానీ ఎవ్వరికీ రూపొందించి ఇవ్వకూడదు.
- ❖ రెసిడెన్సీ నిర్మాణం పూర్తి అయ్యేంత వరకు దగ్గరుండి దాని నిర్మాణ సంబందమైన విషయాలను జాగ్రత్తగా పర్యవేక్షించాలి.
- ❖ షరతులకు అంగీకరించి ప్రభుత్వానికి సహకరించినట్లయితే అతడికి జీవితకాల ప్రతిఫలం అందజేయడం జరుగుతుంది,ఈ ప్రతిఫలం జీవితాంతం వృత్తిని కొనసాగిస్తే వచ్చే మొత్తం కంటే ఎంతో అధికంగా ఉంటుంది.
- ❖ ఒకవేళ ఆర్కేటేక్చార్  ఈనిబంధనలు అతిక్రమించినా, రెసిడెన్సీ ప్లాన్ దుర్వినియోగం చేసినా ప్రభుత్వం ఇతడికి మరణశిక్ష విదిస్తుంది.

షరతులు, అందులోగల అంశాలను విని అతడు కొంత కలవరం చెందుతాడు. బాగా ఆలోచించిన తర్వాత వారు అటువంటి షరతులను విదించడం వెనక గల ఉద్దేశం స్పష్టంగా అర్ధమౌతుంది. అతడు కొద్దిసమయం పాటు అలోచించి ఒప్పంద షరతులకి సమ్మతిస్తూ కౌన్సిల్ కి తన అంగీకారాన్ని తెలుపుతాడు. ఇంటలిజెన్స్ చీఫ్ అన్ని అంశాలను పొందుపరచి చట్టబద్దమయిన ఒప్పందాన్ని రూపొందించగా, దానిపై  సంతకం చేస్తాడు.

ఈవిదంగా ఒప్పంద పక్రియ విజయవంతంగా పూర్తయింది.

*****

# 5.మహత్తర నిర్మాణం

రెసిడెన్సీ నిర్మాణంలో ఎటువంటి జాప్యం లేకుండా సాధ్యమైనంత త్వరగా నిర్మాణ పనులు ప్రారంబించాలని కౌన్సిల్ బావించి, అందుకు అవసరమైన అంశాలను పరిశీలించి ప్రతిపాదనలు తయారుచేస్తుంది. అందులో నిర్మాణానికి అనువయిన ప్రదేశం, మొత్తం నిర్మాణ వ్యయ బడ్జెట్, నిర్మాణ సమయం, ముడిపదార్థాల లభ్యత, వాటి తరలింపు, పనివాళ్ళ సంఖ్య మొదలైన అనేక అంశాలను చేర్చి, రెసిడెన్సీ నిర్మాణానికి అనుకూలమయిన ప్రదేశాన్ని కనుగొని యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టవలసిందిగా కోరుతూ బారతదేశంలో ఉన్న గవర్నర్ జనరల్ (వైస్రాయ్) కి లేఖ రాయడం జరుగుతుంది. వైస్రాయ్ కార్యాలయం ఒక అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేసి రెసిడెన్సీ నిర్మాణానికి అవసరమైన  వ్యూహాత్మక ప్రదేశాన్ని కనుగొనవలసిందిగా కొంతమంది అధికారులను ఒక బృందంగా ఏర్పాటు చేసి వారికి బాధ్యతలు అప్పగిస్తారు. వారు ఈవిషయమై శ్రమిస్తూ ఉంటారు.  కొన్ని రోజులు గడిచిన అనంతరం వారు రెసిడెన్సీ నిర్మాణానికి అనుకూలమయిన ప్రదేశాన్ని కనుగొంటారు. ఆప్రదేశం ఒక కొండప్రాంతంలో ఉంది, అటువంటి ప్రాంతంలో రెసిడెన్సీ ని నిర్మించడం వల్ల అది శత్రుదుర్భేద్యం గా ఉంటుంది, దూరంనుండి శత్రువుల రాకను పసిగట్టవచ్చు, యుద్ధసమయాలలో చాలా అనుకూలంగా ఉంటుంది. నిర్మాణపనులు ప్రారంభం అవుతాయి. మొదటగా ఆ కొండపైన ఉన్న చెట్లు, మొక్కలు, బండరాళ్ళు తొలగించి చదును చేసి, పునాదులు త్రవ్వుతారు. నిర్మానంతరం కట్టడం ఎటువంటి, ప్రకృతి వైపరీత్యాలకు, ఇతర కాలానుగత మార్పులకు గురికాకుండా ఉండేదుకు వీలుగా నాణ్యమైన రాతితో నిర్మిస్తారు. అందువల్ల కొన్ని శతాబ్దాలపాటు కట్టడం చెక్కుచెదరకుండా నిలిచి ఉంటుంది.

కట్టడం నిర్మాణానికి అవసరమైన రాతిని, దేశంలోని వివిధ ప్రాంతాలనుండి తరలిస్తారు. అది ఎంతో దృడంగా, నాణ్యమైనదిగా ఉంటుంది. నిర్మాణపనులలో అనేకమంది బారతీయ శ్రామికులు, ఖైదీలు, బ్రిటీష్ సైనికులు కూడా పాల్గొంటారు, నిర్మాణానికి అవసరమైన సరుకులు వివిధ ప్రాంతాలనుండి చేరవేయడానికి రైల్వేలను ఉపయోగిస్తారు. రైల్వే స్టేషన్ నుండి రెసిడెన్సీ నిర్మాణ ప్రాంతం వరకు సరుకుల తరలింపుకు, గుర్రపు బళ్ళు, ఒంటెలు, గాడిదలు, ఎక్కువగా ఉపయోగిస్తారు. నిర్మాణం ఆద్యంతం ఒక మహాయజ్ఞంలా కొనసాగుతుంది. కొన్ని వందలమంది శ్రామికులు, పగలురాత్రి తేడాలేకుండా నిర్విరామంగా పనిచేస్తారు.నిర్మాణంలో ఎక్కడా ఎటువంటి పొరపాట్లు, అనవసర జాప్యం జరగకుండా ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకుంటుంది. యుద్ధప్రాతిపదికన నిర్మించవలసిందిగా ఇంటలిజెన్స్ వింగ్ నుండి స్పష్టమైన ఆదేశాలు జారీకావడం వల్ల ఎక్కడా ఎటువంటి విరామం లేకుండా, నెలలతరబడి నిర్మాణ కార్యక్రమాలు కొనసాగుతాయి. మధ్యమధ్యలో  ఉన్నతాదికారులు వచ్చి పనులను పరిశీలించి తగిన, సూచనలు, సలహాలు, ఇస్తుంటారు.ఈవిదంగా 8 నెలలు గడుస్తాయి. నిర్మాణపనులు దాదాపుగా పూర్తిఅవుతాయి, ఈమొత్తం సమయంలో జార్జ్ శక్తివంచన లేకుండా శ్రమించి తన సహాయ, సహకారాలను అందిస్తాడు. నిర్మాణం పూర్తికావడంతో రెసిడెన్సీ యొక్క ఇంటీరియర్, ఫర్నిషింగ్, ఫినిషింగ్ & కలరింగ్, గార్డెనింగ్, మొదలయిన సుందరీకరణ పనులపై దృషి సారిస్తారు. నిర్మాణం పూర్తి అయినందున అప్పటిదాకా పనిచేసిన శ్రామికులు, ఖైదీలను, అక్కడనుండి యదాస్థానానికి తరలిస్తారు. సుందరీకరణ పనుల నిమిత్తం కొద్దిమంది పనివాళ్ళు అక్కడే ఉంటారు.

అనుభవజ్ఞులయిన కొద్దిమంది, నిపుణుల ఆధ్వర్యంలో సుందరీకరణ పనులు మొదలవుతాయి. కట్టడం అన్నివైపులా బ్రిటీష్ సంస్కృతిని ప్రతిబింబించే విధంగా రకరకాల మార్పుచేర్పులు కొనసాగుతాయి. అనేకరకాల అందమైన వర్ణచిత్రాలు, శిల్పాలు, ఫర్నిచర్, శ్లాన్డియర్స్, తో సర్వాంగసుందరంగా తీర్చిదిద్దుతారు. భవనంలోని అన్ని గదులలో రాచరికపు వైభవం, పాశ్చాత్య కళానైపుణ్యం స్పష్టంగా కనిపిస్తుంది. రెసిడెన్సీ నుండి కొండక్రింది వరకు రోడ్డును నిర్మించి, ఇరువైపులా విద్యుత్ దీప స్తంభాలు ఏర్పాటుచేస్తారు. కట్టడం చుట్టూ ఎత్తుగా, అత్యంత దృడంగా ప్రహారీగోడను నిర్మిస్తారు. లోపలికి ప్రవేశించడానికి ప్రదాన ద్వారం ఎదురగా కొండకింద పెద్దగేటును నిర్మిస్తారు. ఇది లోపలకి వెళ్లేవారికి రాజమార్గం లాంటిది. బంగాళా ముందరి ఖాళీ ప్రదేశం చాలా విశాలమైనది, ఇంచుమించు చిన్నపాటి పుట్ బాల్ మైదానమంత వైశాల్యం కలిగినది. దీనిలో పచ్చటిగడ్డి (లాన్) ఇతర పూలమొక్కలు, చెట్లు పెంచుతారు. దీనికి మధ్యభాగంలో ఒకపెద్ద వాటర్ ఫౌంటేన్ అమరుస్తారు. దాంతో అక్కడి వాతావరణం చాలా ఆహ్లాదకరంగా మారింది.దాదాపు 10 నెలల కాలం గడిచిపోయింది. రెసిడెన్సీ నిర్మాణం చివరకు విజయవంతంగా పూర్తయింది. ఎత్తైన కొండపై కట్టడాన్ని నిర్మించడం వల్ల చాలా గంబీరంగా, హుందాగా కన్పిస్తుంది. నిర్మాణం పూర్తికావడం వల్ల ప్రభుత్వం సైన్యాన్ని రెసిడెన్సీ లో మొహరిస్తుంది. చాలా మంది సైనికులు పగలు, రాత్రి తేడాలేకుండా భవనాన్ని కంటికి రెప్పలా కాపాడుతుంటారు. సైన్యానికి అవసరమైన ఆయుదాలు, ఆహారపదార్థాలు, నిత్యావసర సరుకులు, తరుచుగా సరఫరా చేయబడి కట్టడంలో ఉన్న వివిధ గదులలో నిల్వచేయబడతాయి. సరుకులతోపాటు, మధ్యమధ్యలో , విలువయిన సంపదను కూడా రెసిడెన్సీ కి తరలించి జాగ్రత్తగా వేరుచేసి అంతర్భాగం మధ్య ఒకగదిలో అత్యంత జాగ్రత్తగా దాచిపెడతారు. ఈమొత్తం పక్రియ అత్యంత

రహస్యంగా చేయడం వల్ల కీలకమయిన అధికారులకు తప్ప ఇంకెవ్వరికీ తెలియదు.

మరోవైపు ప్రభుత్వం రెసిడెన్సీని పూర్తిస్థాయి సైనిక స్తావరంగా ఉపయోగించడం ప్రారంబించింది, సైనికులకు, అవసరమైన శారీరక శిక్షణ ,పరేడ్, తుపాకీ కాల్చడం, గుర్రపుస్వారీ, మొదలైన అన్ని అంశాలలో సైనికులు తర్ఫీదును పొందుతారు. సైనికులకు అవసరమైన, ఆయుదాలు, ఫిరంగులు, వైద్యసదుపాయాలూ సిద్దంగా ఉంటాయి. ఈవిదంగా బ్రిటీష్ గవర్నమెంట్ తెలివిగా రెసిడెన్సీ ని కేవలం సైనికపరమయిన అవసరాలకోసం మాత్రమే నిర్మించినట్లుగా బాహ్య ప్రపంచాన్ని నమ్మిస్తుంది. రెసిడెన్సీ పైన గోపురం లాంటి భాగంలో బ్రిటీష్ ప్రభుత్వ జెండాను ఏర్పాటు చేయడం వల్ల, గాలికి రెపరెపలాడుతూ చాలా అందంగా, ఆకర్షణీయంగా కనిపిస్తుంది.రెసిడెన్సీ ముందుభాగంలో ఉన్న ఖాళీప్రదేశంలో సైనికులు, ఉదయం, సాయంత్రం, పరేడ్ నిర్వహిస్తారు. సైనికుల రవాణా, స్వారీకి అవసరమైన గుర్రాలు, వాటిని సంరక్షించేదుకు ప్రక్కగా గుర్రపు శాలలు ఏర్పాటు చేయబడి ఉంటాయి. గుర్రపు బళ్ళు కూడా అందుబాటులో ఉంటాయి. సాదారణ సైనికులు గుర్రాలు ఉపయోగిస్తారు, సైనికుల కంటే పైస్థాయి అధికారులు గుర్రపు బళ్ళు, వింటేజ్ కార్లు ఉపయోగిస్తారు.రెసిడెన్సీ రక్షణ, నిర్వహణ, పరిరక్షణకు సమర్ధుడయిన వ్యక్తి ఎడ్మండ్ రోనాల్డ్ ని మేజర్ గా నియమిస్తుంది. ఇతడి ముఖ్యకర్తవ్యం ఏమిటంటే నిదిని, సంరక్షించడం, ఎవ్వరికీ తెలియకుండా దశలవారీగా తరలించడం. ఇతడు బ్రిటీష్ గవర్నమెంట్ కు అత్యంత నమ్మకస్తుడు, అనుభవశాలి. సైనికులపై తిరిగులేని అధికారాన్ని చలాయిస్తాడు. రెసిడెన్సీ మ్యాప్ రహస్యం తెలిసిన అతికొద్దిమందిలో ఇతడు కూడా ఒకడు. అందరిచేత విశేషంగా

గౌరవించబడతాడు. ఇతడికి 20 సంవత్సరాల వయస్సు కలిగిన అందమైన కూతురు లారా క్రిస్టీనా ఉంటుంది. ఈమెను అందరూ యువరాణీ (ప్రిన్సెస్) అని పిలుస్తారు, పేరుకు తగినవిధంగానే రాణీగారు చాలా అందంగా ఉంటుంది. అంతకంటే విశేషం ఏమిటంటే తను అందమైన మనస్సు కలిగినది కూడా. ఈమె వస్త్రదారణ రాచరిక సంస్కృతిని ప్రతిబింబిస్తుంది. ఎల్లప్పుడూ చిరునవ్వులు నవ్వుతూ చూసేవారికి ఆహ్లాదాన్ని కలిగిస్తుంది. తలపై బంగారు కిరీటం, మెడలో వజ్రాలహారం, చేతులకి తెలుపురంగు గ్లవ్స్, మొహంపై పల్చని ముసుగు దరించి ఉంటుంది. ఒక్కమాటలో చెప్పాలంటే తనకంటే అందమైన అమ్మాయి ప్రపంచంలో ఎవ్వరూ లేరేమో అనిపించేవిధంగా ఉంటుంది. అంతఅందం, హోదా ఉన్నప్పటికీ ఎటువంటి గర్వం, పొగరు ఉండదు. తనచుట్టూ ఉన్నవాళ్ళను, తనకంటే క్రింది స్థాయివారిని కూడా ఎంతో గౌరవిస్తుంది. రాణీగారి తల్లి చిన్నతనంలోనే చనిపోవడం వల్ల, తండ్రి ఆమెను, ఎంతో గారాబంగా, ప్రేమతో పెంచుతాడు. మూర్తీభవించిన ప్రేమకు నిలువెత్తు ప్రతిరూపంలా ఉంటుంది తను. రాణీగారికి కూడా తండ్రిని అమితంగా ఇష్టపడుతుంది. ఉన్నతమైన వ్యక్తిత్వం కలది. అది భారతీయులు బ్రిటీష్ వారికి బానిసలుగా ఉన్న సమయం, క్రూరమైన బ్రిటీష్ వలసపాలనలో బారతీయసమాజం మ్రగ్గుతున్న వేళా. బ్రిటీష్ ప్రభుత్వానికి భారతీయులంటే చులకనభావం. వారితో వెట్టిచాకిరీ చేయిస్తూ జంతువులకంటే హీనంగా చూసేది. భారతీయులు వారి ఆజ్ఞ్యలను పాటిస్తూ, వారికి సేవకులుగా ఉండేవారు. కొంతమంది భారతీయులు బ్రిటీష్ సైన్యంలో కూడా సేవలందించేవారు. వీరికి ప్రభుత్వం ఎటువంటి గౌరవం ఇచ్చేదికాదు. రాణీగారు మాత్రం, బ్రిటీష్ సంతతి సైనికులను గౌరవించిన విధంగానే భారతీయ సైనికులు, పనివాళ్ళతో

నడుచుకోవడం వల్ల, వారు రాణీగారిని ఎంతగానో అభిమానిస్తారు, అంతకంటే ఎక్కువగా గౌరవిస్తారు.

ఎడ్మండ్  రాణీగారు వినియోగించేందుకు వీలుగా రెండు ఖరీదయిన రోల్స్ రాయిస్ వింటేజ్ కార్లు కొనుగోలు చేస్తాడు.  వాటిలో ఒకటి తెలుపురంగు మరొకటి నలుపు. వీటిలో రాణీగారు మాత్రమే ప్రయాణం చేస్తారు. వారు తప్ప ఇంకెవరూ ప్రయాణించరు. రానురాను ప్రభుత్వం పెద్దసంఖ్యలో సైనికులను రెసిడెన్సీ కి తరలిస్తుంది. సాదారణ సైనికులు, ఉన్నత స్థాయి అధికారులు,  వారికి సేవలందించే పనివారు, గుర్రాలు, వాటి సంరక్షకులు,  మొదలైన వారందరితో ఆప్రాంతం సందడి సందడిగా మారుతుంది. ఎడ్మండ్ తన కూతురు యువరాణీతో కలిసి రెసిడెన్సీ ప్రాంగణంలోకి అడుగుపెడతాడు అక్కడ వారికి అపూర్వమయిన ఘనస్వాగతం లభిస్తుంది. సైన్యంలో పనిచేసే ఉన్నతస్థాయి అధికారులు ఎదురొచ్చి, పుష్పగుచ్ఛం అందించి సాదరంగా ఆహ్వానిస్తారు. సైనికులు వారి రాకకు గౌరవసూచకంగా గన్ సెల్యూట్ చేయగా, అనంతరం అతడు సైనిక వందనం స్వీకరిస్తాడు. ఈవిధంగా అధికారిక లాంచనాలు పూర్తయిన అనంతరం వారు లోపలికి ప్రవేశిసారు.  వారి గౌరవార్థం రాత్రి పెద్ద విందు ఏర్పాటు చేయబడుతుంది.  అక్కడ పనిచేసే వారందరూ పాల్గొంటారు. ఈవిందుకు గౌరవ అతిథులుగా బ్రిటీష్ ప్రభుత్వానికి సామంతరాజులులుగా ఉండి సహాయ, సహకారాలు అందించే భారతీయ రాజులు, సంస్థానాదీశులు పాల్గొంటారు. అనేక రకాలయిన రుచికరమైన శాకాహార, మాంసాహార వంటకాలు సిద్దం చేయబడతాయి,  ఖరీదయిన విదేశీ మద్యం అతిథులకి సరఫరా చేయబడుతుంది. కట్టడంలోని విశాలమైన ప్రదాన హాలులో విందు ఏర్పాటు చేసారు, విశాలమైన డైనింగ్ టేబుల్ వద్ద అతిథులందరూ ఆశీనులవుతారు, వారి వారి కోరికలకు

తగినట్లుగా ఇష్టమైన వంటకాలు వడ్డిస్తారు, వాటిని తింటూ మాట్లాడుకుంటూ ఆనందంగా సమయం గడుపుతారు. మరోవైపు రాణీగారికని రెసిడెన్సీ ఎంతగానో సంభ్రమాశ్చర్యాలకు గురిచేస్తుంది. కట్టడం నిర్మాణంలోని విశిష్టత, నిర్మాణశైలి, ఇంటీరియర్ డిజైనింగ్ చాలా ఆకట్టుకుంటాయి. రాణీగారు ఇంగ్లాడ్ లో జన్మించి, అక్కడే పెరిగారు,  అక్కడ ఎన్నో బ్రిటీష్ నిర్మాణ శైలిలో నిర్మించబడిన అనేక కట్టడాలు, చూసారు బంకింగ్ హోం ప్యాలస్ తో సహా, అయినప్పటికీ ఈరెసిడెన్సీ వారికి ఎంతో ప్రత్యేకంగా, ఆకర్షణీయంగా అనిపిస్తుంది. భారతదేశంలో బ్రిటీష్ నిర్మాణవిలువలు, సంస్కృతిని ప్రతిబింబించే ఇటువంటి ఒక అద్భుత నిర్మాణం ఉంటుందని తను ఊహించలేదు.

విందు కొనసాగుతూనే ఉంటుంది. డైనింగ్ కి ప్రక్కన కొద్దిదూరంలో కొంతమంది సంగీతవాయిద్యకారులు యువరాణీ గారికి ఇష్టమైన సంగీతాన్ని  వాయిస్తారు. విందుకు వచ్చిన భారతీయ పాలకులు ఒక్కొక్కరుగా వచ్చి రాణీగారి కోసం తెచ్చిన విలువయిన కానుకలు గౌరవంగా సమర్పిస్తారు, ఆమె వాటిని ఆనందంగా స్వీకరిస్తుంది. వాటిలో స్వర్ణాభరణాలు, ముత్యాలు, వజ్రాలు, విలువయిన పగడాలు, రత్నాలు, మొదలైనవి ఉంటాయి. వాటిని చూసి నచ్చిన వాటిని దరించి మురిసిపోతుండగా కూతురిని అలా చూసి మేజర్ సంతోషిస్తాడు. అలా వచ్చిన అతిథులు తిరిగి వెళ్ళిపోతారు, విందు ముగుస్తుంది. యువరాణి తన గదికి వెళుతుంది, రాణీగారి గది వారి అభిరుచికి అనుగుణంగా తీర్చిదిద్దబడినది, చాలా ఆకర్షణీయంగా ఉంది. గదిలో చాలా వరకు అందమైన పాశ్చాత్య శిల్పాలు, రంగురంగుల వర్ణచిత్రాలు ఉన్నాయి. గదిలో ఒకవైపు కిటికీకి దగ్గరగా రాణీగారికి అత్యంత ఇష్టమైన సంగీత వాయిద్యమైన పియానో ఉంది. గదిలో కొన్ని ఆంగ్ల సాహిత్యం, అందుకు సంబందించిన పుస్తకాలు కూడా ఉంటాయి. రాణీగారికి

కళలు అంటే చలా ప్రీతి, స్వతహాగా తను ఒక మంచి కళాభిమాని. సంగీతం, చిత్రలేఖనం అంటే ఆసక్తి, వీటిలో చాలా ప్రావీణ్యత కలది. గదిలో ఉన్న చిత్రపటాలను ఆసక్తిగా గమనిస్తుంది.

*****

# 6. తిరుగుబాటు

ఎడ్మండ్ రోనాల్డ్  రెసిడెన్సీ లో ఉన్న ముఖ్యమయిన అధికారులతో సమావేశమై భవిష్యత్ కార్యాచరణ విషయమై చర్చిస్తారు. తన తరువాత ఉన్నత హోదాలో ఉన్న విలియంకి రెసిడెన్సీ రక్షణ వ్యవహారాలూ, యువరాణీ లారా గారి బద్రత విదులు అప్పగిస్తాడు. విలియం అందుకు సమ్మతిస్తాడు. ఇతడు చాలా సమర్థుడయిన అధికారిగా పేరుగాంచాడు. 16 వ యేట బ్రిటీష్ సైన్యం సాదారణ సైనికుడిలా ఎన్నిక కాబడి, తన శక్తీ సామర్థ్యాలు, విదేయత, దైర్య సాహసాలతో, సైన్యంలో ఉన్నత స్తాయి అధికారిగా ఎదిగాడు. చాలా యుద్దాలలో పాల్గొని, అజేయ దైర్యసాహసాలను ప్రదర్శించి ప్రభుత్వం నుండి అనేక పతకాలు, బిరుదులూ పొందాడు. తనకి అప్పగించిన విదులను అంకితబావంతో నిర్వహిస్తాడు. శారీరకంగా చాలా బలశాలి, సైనిక శిక్షణ, యుద్దవ్యూహాలలో ఆరితేరిన సుశిక్షితుడైన  సైనికాధికారి. పని రాక్షసుడిగా ఇతడి గురుంచి సహచరులు చెప్పుకుంటారు. ఈవిదంగా విలియం, రెసిడెన్సీ, రక్షణ, యువరాణిగారి భద్రత వ్యవహారాలూ నిర్వహిస్తాడు.

రెసిడెన్సీ లో యువరాణీ గారు చాలా ఉల్లాసంగా గడపుతుంది, సంగీతం, చిత్రలేఖనం తన రోజూవారీ దినచర్యలో భాగం అవుతాయి. సాయంత్రంవేళల్లో తనకి ఇంతగానో ఇష్టమైన పియానో వాయిస్తూ దానిపై రకరకాల ప్రయోగాలు, వాటిని సాదన చేయడం వంటివి చేస్తుంది. ఇలా తను సంగీతంలో మునిగిపోయి తనను తాను మైమరచిపోతుంది.ఈవిధంగా తరుచుగా సాదన చేసి సంగీతంలో చక్కటి ప్రావీణ్యం సంపాదిస్తుంది. చిత్రలేఖనం కూడా యువరాణీ గారికి ఇష్టమైన వ్యాపకాలలో ఒకటి, అందమైన ప్రకృతి దృశ్యాలు, నెమళ్ళు, ల్లేళ్ళ వంటి

జంతువులు, తన తండ్రి గారి చిత్రపటాలు అద్భుతంగా చిత్రిస్తుంది.ఆచిత్రాలలో జీవకళ ఉట్టిపడుతుంది. మేజర్ తన కూతురు గీసిన చిత్రాలు చూసి సంతోషించి ప్రశంసల్లో ముంచెత్తుతాడు, అందుకు ఆమె పొంగిపోతుంది. ఇలా రెసిడెన్సీ లో రాణీగారు సమయం గడుపుతుంటారు. అప్పుడప్పుడు రెసిడెన్సీ సమీపంలోని అడవికి సరదాగా వ్యాహాలి కి వెళుతుంది, యువరాణీ గారికి రక్షణగా కొంతమంది సైనికులు తోడుగా ఉంటారు. అడవి ఉన్న వివిధరకాల వన్యప్రాణులు, జంతువులను చూసి ఉత్సాహం చెందుతుంది.జంతువులను వేటాడటం, హింసించడం తనకు ఏమాత్రం నచ్చదు. కేవలం ప్రకృతి సౌందర్యాన్ని ఆస్వాదించడానికి, ఏకాంతంగా గడపడానికి అలా వెళ్తుంది.

1924-1925 నాటికి బ్రిటీష్ వారి వలసపాలన, దౌర్జన్యమైన విదానాల పట్ల భారతీయులలో తీవ్రమయిన అసంతృప్తి, అసహనం నెలకొంది. నేతలు అతివాదులు, మితవాదులు, ఇలా అనేక రకాలుగా విడిపోయి ఎవరి మార్గంలో వారు స్వాతంత్రం కోసం పోరాడుతున్నారు.1857 లో మీరట్ లో జరిగిన సిపాయిల తిరుగుబాటు, సాతంత్రవీరుడు మంగళ్ పాండే హత్య, బ్రిటీష్ వారిపై జరిగిన ఊచకోత దాడి దేశవ్యాప్తంగా ప్రజలకు సూర్తినిచ్చింది.సిపాయిల తిరుగుబాటును బ్రిటీష్ వారు క్రూరంగా అణిచివేసినప్పటికీ దాని ప్రభావం మాత్రం నివురుగప్పిన నిప్పులా అందరి హృదయాలలో రగలసాగింది. బ్రిటీష్ వారి వలసవాదం, సామ్రాజ్యవాదం కారణంగా స్వదేశంగా అనేక మంది రాజులు, జమీందార్లు, నవాబులు వారి రాజ్యాలను, అధికారులను కోల్పోయి అనామకులుగా, ఆంగ్లేయులకి సామంతరాజులుగా మిగిలిపోయారు. ఈపరిణామం వారి ఆత్మగౌరవాన్ని దారుణంగా దెబ్బతీసింది. వారు అజ్ఞాతం లోకి వెళ్లి తమ తమ సైన్యంతో ప్రతీకార దాడులకు అణువయిన సమయం కోసం

ఎదురుచూస్తుంటారు. కొంతమంది పాలకులు మాత్రం సామంతరాజులుగా నే మిగిలిపోతారు. ఇలా ఆంగ్లేయులకు, స్వాతంతసమరయోదులకు, నిత్యం సంఘర్షణ, పోరాటాలు దాడులు, ప్రతిదాడులు, జరుగుతుంటాయి. అఖండ భారతదేశం మొత్తం ఎందరో దేశభక్తులు విప్లవకారులుగా మారి పోరాటం సాగిస్తుంటారు. వీరి పోరాటాలకు సామాన్య ప్రజలనుండి పూర్తిస్థాయి మద్దత్తు లభిస్తుంది. క్రమక్రమంగా ఈపోరాటం హింసాయుతంగా మారి ఆసేతు హిమాచలం వరకు విస్తరిస్తుంది.

స్థలం: శివనేరి ప్రెసిడెన్సీ,

బ్రిటీష్ కంటోన్మెంట్,

ఉత్తర ప్రదేశ్, బ్రిటీష్ ఇండియా.

సమయం: రాత్రి 7.45 నిమిషాలు.

శివనేరి ప్రెసిడెన్సీ, బ్రిటీష్ ఇండియాలోని ఒక ప్రదాన సైనిక స్తావరం. బ్రిటీష్ సైన్యానికి అవసరమైన ఆయుదాలు, ఫిరంగులు, తూటాలు, ఇందులో నిల్వచేయబడిఉంటాయి. ఇక్కడినుండి దేశంలోని వివిధ ప్రాంతాలలో ఉన్న కంటోన్మెంట్ లకు, రేజిమెంట్లకు తరుచుగా ఆయుదాల సరఫరా జరుగుతుంది. కొంతమంది సైనికులు కంటోన్మెంట్ లోపలి నుండి ఆయుదాలు ఉన్న పెట్టెలను ట్రక్కులలోకి ఎక్కిస్తుంటారు. బయట కొంతమంది సెంట్రీలు కాపలా కాస్తుంటారు. ఒక అధికారి ఈతరలింపును జాగ్రత్తగా పర్యవేక్షిస్తుస్తుంటాడు. త్వరత్వరగా ఆయుధాల పెట్టెలను ట్రక్కులలోకి ఎక్కించాల్సిందిగా సైనికులకి ఆదేశాలిస్తూ వేగంగా అటుఇటు తిరుగుతుంటాడు. అదే సమయంలో బయటనుండి పెద్ద శబ్దం వినిపిస్తుంది, ఆశబ్దం విని ఏమిటో చూద్దామని కొంతమంది సైనికులు బయటకు పరిగెత్తుతారు. అక్కడ కాపలాగా ఉన్న

సెంట్రీలు నిర్జీవులుగా పడిఉంటారు. అదిచూసి వారు ఒక్కసారిగా అలర్ట్ అయ్యి తుపాకులను చేతిలోకి తీసుకుని గట్టిగా అరుస్తారు. వెంటనే వాడి బాణాలు శరపరంపరగా వారి శరీరంలోకి దిగబడుతాయి, వారు అక్కడికక్కడే చనిపోయారు. కంటోన్మెంట్ లోపల ఉన్న వారికి ఏంజరుగుతుందో అర్ధమయ్యేలోపున 20విప్లవకారులు ఆయుధాలు దరించి లోపలికి ప్రవేశించి, లోపల ఉన్న సైనికులను చంపుకుంటూ ముందుకు సాగుతారు. వారు ప్రవేశించిన వెంటనే ఒక బాంబు పేల్చడంతో కంటోన్మెంట్ భవనం మొత్తం దట్టమైన పొగలు అలుముకుంటాయి, ఈహడావిడిలో విప్లవకారులు మెరుపుదాడి చేస్తారు. ఊహించని పరిణామంతో బ్రిటీష్ సైనికులు పూర్తిస్థాయిలో ప్రతిఘటించలేకపోతారు. ఈదాడిలో అక్కడ ఉన్న బ్రిటీష్ సైనికులు దాదాపుగా అందరూ చనిపోతారు. ఒకరిద్దరు విప్లవకారులకు తీవ్రమైన గాయాలయ్యి చనిపోతారు, కొంతమంది సైనికులు కూడా గాయపడతారు. అనంతరం విప్లవకారులు అక్కడున్న ఆయుధాలు తీసుకుని గుర్రాలపై  అక్కడి నుండి వేగంగా వెళ్లిపోతారు.

అలా వారు శివనేరి నుండి పశ్చిమం వైపుగా చాలా మైళ్ళ దూరం ప్రయాణించి అటవీప్రాంతంలో ఉన్న వారి రహస్య స్థావరానికి చేరుకుంటారు. అక్కడ ఆయుధాలను జాగ్రత్తగా దాచి కొద్దిసేపు సమావేశమౌతారు. ఆతర్వాత కొద్దిమంది మినహా మిగిలినవాళ్ళు అక్కడినుండి వేరువేరు ప్రదేశాలకు వెళ్ళిపోతారు. అలా అక్కడినుండి వెళ్ళిన విప్లవకారులలో ఒకవ్యక్తి గుర్రంపై వేగంగా స్వారీచేస్తూ రుద్రకోట పరిసరాలను చేరుకుంటాడు. రుద్రకోట్ రాజప్రసాదం సమీపంలోకి రాగానే తలకు, మొహానికి కప్పిఉంచిన ముసుగును తొలగిస్తాడు. తన శరీరంపై ఉన్న నలుపురంగు దుస్తులను తీసివేసి కోట వెనకపైపుగా ఉన్న ద్వారం నుండి

లోపలకి ప్రవేశిస్తాడు. అతడిని చూసి అక్కడ కాపలా ఉన్న సైనికులు గౌరవంగా నమస్కరిస్తారు. అందుకు అతడు ప్రతిగా చిన్నగా నవ్వుతాడు. గుర్రందిగి అక్కడ తనకోసం వేచిఉన్న సేనాదిపతితో  కలిసి కోట లోపలికి వెళ్తాడు.

ఆవ్యక్తి రుద్రకోట్ సంస్థాన యువరాజు రాజా జయదేవ్ మార్తాండ్. జయదేవ్ వారి తండ్రిగారయిన మహారాజా రుద్రదేవ్ మార్తాండ్, మరియు వారి పూర్వీకులు అనేక సంవత్సరాలలుగా రుద్రకోట్ రాజ్యాన్ని జనరంజకంగా పరిపాలించారు. మహారాజావారి మరణానంతరం రాజ్యపాలనా పగ్గాలు స్వీకరిస్తాడు. రుద్రకోట్ ప్రజల హృదయాలలో రుద్రదేవ్, మరియు జయదేవ్ పట్ల ఎంతగానో గౌరవం, ఆరాధ్యభావం ఉంటుంది. జయదేవ్ 27 సంవత్సరాల వయస్సు కలిగి, చూడడానికి కండలు తిరిగిన దేహం, ముఖంపై  కదలాడే అంచలమైన ఆత్మవిశ్వాసం,  నడక, నడత, హావభావాలలో తొణికిసలాడే రాజసం, యుద్దవిద్యలలో అశేషమైన ప్రావీణ్యం, చూపులలో కనిపించే గాంభీర్యం మొత్తంగా పరిపూర్ణమైన రాచరికపు యోధుడిలా కనిపిస్తాడు. ఇతడి వేషదారణ రాచరికపు సంస్కృతిని ప్రతిబింబించే విధంగా తలపై ముత్యాలు, రత్నాలు, వజ్రాలతో అలంకరించిన తలపాగా, నడుముకు వేలాడే ఖడ్గం, చేతివేళ్ళకు విలువయిన రత్నాలు పొదిగిన ఉంగరాలు, మేడలో విలువయిన హారాలు ధరించి ఉంటాడు. మోహంలో ఎప్పుడూ రాచరికపు లక్షణం ఉట్టిపడుతుంది. యుద్దవిద్యలలో అసామాన్య ప్రావీణ్యం కలవాడు. కత్తి సాము, మల్లవిద్య, ధనుర్విద్య, గుర్రపుస్వారీలలో అజేయమైన నిష్ణాతుడు.గుర్రపుస్వారీ అంటే యువరాజా వారికి అమితమయిన ఇష్టం,  మేలుజాతి గుర్రాలను ఎంచుకుని వాటిపై స్వారీ చేస్తుంటాడు. శారీరకంగా చాలా బలశాలి.

జయదేవ్ కి ఆంగ్లేయులన్నా, వారి క్రూరమైన వలసపాలన, భారతీయుల పట్ల వారి నిరంకుశ వైఖరి అన్నా అస్సలు నచ్చదు. వారిని తీవ్రంగా ద్వేషిస్తాడు. స్వతహాగా యువరాజు అయినప్పటికీ మిగతా సమరయోధులు, విప్లవకారుల మాదిరిగా వారితో కలిసి బ్రిటీష్ వారిపై దాడులు చేయడం వెనక ఒక బలమైన కారణం ఉంది. అది అతడి జీవన గమనాన్ని మిగతా పాలకులలాగా విలాసాల వైపుగా కాకుండా పోరాటాల వైపు, విప్లవాల వైపు మరల్చింది. జయదేవ్ వారి తండ్రిగారి మరణం తర్వాత పాలనాపగ్గాలు స్వీకరించేసమయానికి పరిస్థితులు అస్తవ్యస్తంగా ఉన్నాయి. అప్పటికే దేశంలో వేగంగా తమ ఉనికిని విస్తరిస్తున్న బ్రిటీష్ వారు,  చాలా స్వదేశీ రాజ్యాలను బలవంతంగా బ్రిటీష్ ఇండియాలో కలపసాగారు. ఎదురించిన వారిని అమానుషంగా అణచివేస్తూ ముందుకు సాగుతున్నారు. కొన్ని సామ్రాజ్యాలు అప్పటికీ స్వతంత్రంగా ఉంటాయి, వాటిని కూడా వారి స్వాదీనంలోకి తీసుకోవడానికి అవసరమైన కుట్రలు పన్నుతూ ఉంటారు.  జయదేవ్ యువరాజా వారికి తనకంటే పెద్దదైన సోదరి (అక్క) ఉంటుంది, ఆమె యొక్క వివాహం చందన్ ఘడ్ పాలకుడైన  రాజా మహేంద్రనందన్ వర్మ గారితో జరుగుతుంది. వారు చాలా అన్యోన్యంగా జీవితం గడుపుతుంటారు. హటాత్తుగా ఒక రోజు బ్రిటష్ ప్రభుత్వ ప్రతినిది నుండి వర్తమానం అందుతుంది. అది చదివి అతడు ఆగ్రహంతో రగిలిపోతాడు. ఆవర్తమానం లో ఉన్న వివరాల ప్రకారం " చందన్ ఘడ్ పాలకుడైన రాజా మహేంద్రనందన్ వర్మ గారు  క్రమంగా విస్తరిస్తున్న బ్రిటీష్ సామ్రజ్య అధికారానికి అంగీకరించి వారికి సామంతరాజుగా ఉండటానికి అంగీకరించాలి, ఇకపై వారి అధికారాలన్నీ బ్రిటీష్ గవర్నమెంట్ కి చెందుతాయి.  అవసరమైనపుడు ప్రభుత్వం నుండి సైనిక సహాయం స్వీకరించవచ్చు. నిర్ణీత మొత్తం, కప్పంగా బ్రిటీష్ ప్రభుత్వానికి క్రమం తప్పకుండా చెల్లించాలి. ఈషరతులను అంగీకరించనట్లయితే

బ్రిటష్ ప్రభుత్వ ఆగ్రహానికి గురికావలసి వస్తుంది. ఎసమయంలోనైనా బ్రిటష్ సేనలు విరుచుకుపడవచ్చు. యుద్ధం అనివార్యం.”

బ్రిటీష్ వారికి దాసోహమై , సామంతరాజులుగా మారిన పాలకులు, వారి ప్రజలు, ఎలా జీవచ్ఛవాలుగా జీవిస్తున్నారో అతడికి తెలుసు, ఏదిఏమైనా సరే తన రాజ్యానికి, ప్రజలకు అటువంటి దుస్థితి రాకూడదు, అని భావించి వారి ప్రతిపాదనను నిర్ద్వంద్వంగా వ్యతిరేఖిస్తూ లేఖ పంపుతాడు. ఆ మరుక్షణం అతడు తన సేనాదిపతితో సమావేశమై, ఆంగ్లేయులతో యుద్దానికి సిద్దంగా ఉండమని, అందుకు సైన్యాన్ని సమాయత్తం చేయాల్సిందిగా ఆదేశిస్తాడు. సైన్యాధిపతి సైనికులందరినీ అప్రమత్తం చేసి యుద్దసన్నాహాల్లో నిమగ్నమై ఉంటారు. చందన్ ఘడ్ రాజ్యం రాజపుత్ర వీరుల మాత్రుభూమి, ఎంతోమంది రాజపుత్ర వీరులు, యుద్ధరంగంలో విశేషమైన అనుభవం గడించిన యోధులు చాలా మంది సైన్యంలో ఉన్నారు. వారు సమరోత్సాహంతో కదం తొక్కుతున్నారు. ప్రాణాలను లెక్క చేయని అసాదారణ దైర్యసాహసాలు, పౌరుషం, ఈరాజపుత్రుల సొంతం.

రెండురోజుల అనంతరం. . . . . . . . . . .

కదిలే కొండలా, రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యపు సైనికులు, వేగంగా చందన్ ఘడ్ రాజప్రసాదం వైపుగా చొచ్చుకొస్తుంటారు. మరోవైపు అరివీర భయంకరమైన చందన్ ఘడ్ సైన్యం వారిని దీటుగా ఎదుర్కొంటుంది. ఇరుపక్షాల మధ్య భీకరమైన పోరు కొనసాగుతుంది. మొదట రాజపుత్రులు పైచేయి సాదించినప్పటికీ, క్రమంగా యుద్ధం తీవ్రతరమౌతున్న కొద్ది, వారు బ్రిటీష్ సైన్యం దాటికి చెల్లాచెదురవుతారు. ఆంగ్లేయులు ఫిరంగులు, తుపాకులతో వారిపై విరుచుకుపడతారు, రాజపుత్రులు ఎంత వీరోచితంగా పోరాడినప్పటికీ వారి

అదునాతన ఆయుద సంపత్తి దాటికి తట్టుకుని నిలవలేకపోతారు. వరుసదాడులతో చందన్ ఘడ్ సైన్యం కోలుకోలేని దెబ్బతింటుంది. పరిస్థితులు చేజారిపోతుండడంతో రాజావారు తన బార్య అయిన రాణీగారిని కొంతమంది అంతరంగిక పరివారంతో రుద్ర కోట్ కి పంపుతాడు. బ్రిటీష్ వారి గెలుపు దాదాపుగా ఖాయం అవుతున్న సమయంలో, ఇక అక్కడ ఉండటం ఎంతమాత్రం సురక్షితం కాదని మహేంద్రనందన్ ని సైనికులు సురక్షిత ప్రాంతానికి తరలించాలని భావించగా అందుకు అతడు తిరస్కరించి, తన ఊపిరి ఉన్నంత వరకు పోరాడుతూనే ఉంటానని వారితో అంటాడు. ఇప్పటికే యద్ధంలో చాలా నష్టపోయామని, ముందు ఇక్కడనుండి ప్రాణాలతో బయటపడితే, అదును చూసి ఆంగ్లేయులను దెబ్బతీయవచ్చని అతడికి నచ్చజెపుతారు. అతడు అయిష్టంనే అందుకు ఒప్పుకుని, సేనాదిపతితో, ప్రాణాలతో ఉన్న కొద్దిమంది సైనికులతో రహస్య ప్రదేశానికి వెళ్తుండగా కొద్దిమంది బ్రిటీష్ సైనికులు వారిని వెంబడిస్తారు. వారిని నలువైపుల నుండి చట్టుముట్టి దాడి చేస్తారు. వారిని తీవ్రంగా ప్రతిఘటించి పోరాడుతూ, పోరాడుతూ, మహేంద్రనందన్ అతడి సైనికులు చివరికి వీరమరణం చెందుతారు.

మరోవైపు బ్రిటీష్ సేనలు చందన్ ఘడ్ రాజప్రసాదాన్ని వశపరచుకుని, అందులో ఉన్న కొద్దిపాటి సైన్యం ఇతర పరివారాన్ని చంపి దాన్ని తమ హస్తగతం చేసుకుంటారు. చందన్ ఘడ్ కోటపై బ్రిటీష్ జెండా ఎగురవేయబడుతుంది. రుద్ర కోట్ చేరుకున్న రాణీగారికి తన భర్త మరణవార్త తెలిసి తీవ్రంగాకలత చెంది, మనస్తాపంతో అనారోగ్యం పాలవుతుంది. ఆసమయంలో ఆమె గర్భవతి. రోజురోజు కి ఆమె ఆరోగ్యం క్షీణించసాగింది. తన సోదరిని అలా చూసి జయదేవ్ చలించిపోతాడు. చాలా బాధపడతాడు. జరిగిన విషయాలన్నీ తెలుసుకుని

ఆంగ్లేయులమీద కోపంతో రగిలిపోతాడు. తన సోదరి బాగోగులు చూసుకుంటూ ఆమె కోలుకోవడానికి రకరకాల వైద్యచికిత్సలు చేయిస్తాడు. ఇలా కొన్ని రోజుల చికిత్స అనంతరం రాణీగారు కోలుకుంటారు. అయినప్పటికీ మానసికంగా చాలా క్రుంగిపోవడం వల్ల చాలా వేదన చెంది, ఒక మగబిడ్డకు జన్మనిస్తుంది. అదేసమయంలో ఆమె మరణానికి చేరువవుతుంది. చనిపోయేసమయంలో జయదేవ్ నుండి ఒక వాగ్దానం స్వీకరిస్తుంది. ఆవాగ్దానం ప్రకారం బ్రిటీష్ వారితో పోరాడి ప్రమాదాలు తెచ్చుకోకుండా, పూర్ణయుష్కుడిలా జీవించమని, తన బిడ్డ సంరక్షణను బాధ్యతను తీసుకోవాల్సిందిగా కోరుతూ మరణిస్తుంది.తను అమితంగా ఇష్టపడే సోదరి మరణించడం జయదేవ్ ని చాలా విషాదంలో ముంచింది. కొద్దికాలం క్రితం, వారి తండ్రిగారు, ఇప్పుడు సోదరి ఇద్దరూ ఈలోకాన్ని వదిలివెళ్ళడం చాలా వేదన కలిగిస్తుంది, జీవితం ఒక్కసారిగా శూన్యంలోకి జారిపోయినట్లు అనిపిస్తుంది. ఈ బావన నుండి కొద్దిరోజులపాటు తేరుకోలేకపోతాడు. ఎప్పుడూ బాదపడుతూ ఉంటాడు, తన మేనల్లుడి ఆలనాపాలనా చూస్తూ స్వాంతన చెందుతాడు. తన సోదరికి చేసిన వాగ్దానం తన ఆశయాలకు విరుద్దమైనది, తనవరకు అది ఆచరణసాధ్యం కానిది.ఈవిషమై ఏనిర్ణయం తీసుకోలేకపోతాడు.

రోజులు గడిచే కొద్ది అతడి పరిస్థితి ఇలాగే ఉండటంతో అతడి సేనాధిపతి ఈవిషయమై మాట్లాడుతాడు. జీవితంలో అనుకోని ఆటంకాలు ఎదురవుతూ ఉంటాయని వాటిని అధిగమించి లక్ష్యం వైపు సాగాలని, నిరాశవాదాన్ని, జడత్వాన్ని వదిలి సాదారణ జీవితం ప్రారంబించాలని, రాజ్యవ్యవహారాలూ పాలన సాగించాలని కోరతాడు.అతడి మాటలు జయదేవ్ కి దిశానిర్దేశం చేస్తాయి, అతడు చెప్పిన విషయాలు వాస్తవమని గ్రహిస్తాడు. అతడు కేవలం తన

సేనాధిపతి మాత్రమే కాదు, శ్రేయోభిలాషి, నమ్మకమైన సేవకుడు. బాగా ఆలోచించిన అనంతరం తన లక్ష్యసాధనకు ఎటువంటి ఆటకం రాకుండా తన స్వాతంత్ర్య పోరాటాలు, విప్లవకార్యక్రమాలు రహస్యంగా కొనసాగించాలని నిర్ణయించుకుంటాడు.

కొద్దిరోజులు గడుస్తాయి. బ్రిటీష్ గవర్నమెంట్ నుండి వర్తమానం అందుతుంది. అతడు వారి షరతులకు అంగీకరించి వారికీ నిర్ణీత మొత్తం కప్పంగా చెల్లించి సామంతరాజుగా ఉండటానికి అంగీకరిస్తాడు. అతడిపై ప్రభుత్వానికి ఎటువంటి అనుమానం రాదు, రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటాడు. బ్రిటీష్ వారిపై తీవ్రమైన ద్వేషంతో రగులుతున్న జయదేవ్ వారిపై తన ప్రతీకారం తీర్చుకోవడానికి విప్లవకారులతో చేతులు కలిపి తను కూడా రహస్యవిప్లవకారుడిగా మారతాడు. విప్లవ కార్యక్రమాలకు అన్ని విదాలుగా తన సహాయసహకారాలను అందిస్తాడు. పెద్దఎత్తున యువకులను తన సైన్యంలో చేర్చుకుని వారికి అన్నిరకాల శిక్షణ, పోరాటవిద్యలు నేర్పి వారితో కలిసి వ్యూహాత్మకంగా ఆంగ్లేయులపై దాడిచేస్తుంటాడు. విప్లవకారులకు అవసరమైన అన్నిరకాల సైనిక, ధన సహాయం చేస్తుంటాడు. నమ్మకమైన సైనికులను గూడాచారులుగా నియమించి బ్రిటీష్ వారి సైనిక కార్యకలాపాలు, కదలికల సమాచారం సేకరించి విప్లవకారులకు అందిస్తాడు. వారికి కొరియర్ లా సహాయపడతాడు. వారితో పాటు అనేక దాడులలో రహస్యంగా పోరాడుతాడు, తన ఉనికిని ఎవ్వరూ గుర్తించకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటాడు. ఈవిదంగా విప్లవ కార్యక్రమాలు, అంతర్గత పోరాటాలు, వ్యూహరచన, సైనిక శిక్షణతో ఊపిరి సలపనంత తీరికలేకుండా ఉంటాడు. అదేవిదంగా తన మేనల్లుడిని జాగ్రత్తగా చూసుకుంటూ, ఆముద్దుమురిపాలతో తన ఒత్తిడిని మరచిపోతాడు.

ఆరోజులలో చాలామంది పాలకులు స్త్రీలోలులుగా ఉంటారు. తీరికసమయాలలోతమ రాజభవనాలలో ఉన్న నర్తకులు, వేశ్యలతో శృంగార కలాపాలలో మునిగితేలుతుంటారు. ప్రజాసంక్షేమాన్ని గాలికి వదిలి నిత్యం మదువు సేవిస్తూ బోగవిలాసాలలో తేలియాడుతుంటారు. జయదేవ్ యువరాజు ఇందుకు పూర్తి విరుద్ధం, మదువు సేవించకుండా, స్త్రీల జోలికి పోకుండా ఒక కర్మయోగి మాదిరిగా సాదారణ జీవితం గడుపుతుంటాడు. అందుబాటులో అనేక విలాసాలు, సదుపాయాలున్నా కూడా అతడి మనసు వాటిపై పోదు. తన సమయాన్ని, పోరాటపటిమను పెంచేందుకు యుదవిద్యలను సాదన చేస్తుంటాడు. ఎప్పుడూ ఈపోరాటాలో మునిగిపోవడం వల్ల చాలా ఒత్తిడిగా అనిపిస్తుంది, దానినుండి ఉపశమనం పొందడానికి అప్పుడప్పుడు పౌర్ణమి రోజు రుద్రకోట్ కి ఉత్తరదిశగా అటవీప్రాంతంలో ఉన్న సుందర జలపాతానికి వెళతాడు. ఆజలపాతం స్వచ్చమైన నీటితో ప్రవహిస్తూంటుంది, దాని చట్టుప్రక్కల పచ్చదనం, రకరకాల జంతువులూ స్వేచ్చగా తిరుగుతుంటాయి. ఆప్రాంతం చాలా ఆహ్లాదకరంగా ఉంటుంది. రాత్రిపూట అక్కడికి వెళ్లి తెల్లవారేవరకు అక్కడ ఉండి తరిగివస్తాడు.

మరోవైపు బ్రిటీష్ ప్రభుత్వం దేశంలో అనేక ప్రాంతాలలో దాచిపెట్టిన సంపదను, జాగ్రత్తగా రెసిడెన్సీ లోకి తరలిస్తుంది. ఇలా దశలవారీగా సంపదను రెసిడెన్సీ లోకి చేర్చి అందులో ఉన్న గదిలో రహస్యం బద్రపరుస్తారు.

యువరాణీ లారా గారు తన పరిచారికలతో. ఆనందంగా తుళ్ళుతూ, గెంతుతూ, చాలా ఉల్లాసంగా గడుపుతుంది. మంచి సువాసనలు వెదజల్లే ఫర్ఫ్యూమ్స్ అంటే తనకి అమితమైన ఇష్టం. తన దగ్గర అనేక రకాలయిన పువ్వులు, ఇతర

ద్రవ్యాలతో తయారుచేయబడిన ఫర్ఫ్యూమ్స్ కలెక్షన్ చాలా ఉంటుంది. తను ఎప్పుడు మంచి పరిమళం వెదజల్లే సెంట్ వాడుతుంది. తను నడుస్తుంటే ఆ పరిమళం చట్టు ప్రక్కల కూడా వ్యాపిస్తుంది. ఆసువాసనను బట్టి రాణీగారు వస్తున్నారని సాయి సైనికులకు, పనివాళ్ళకు తెలుస్తుంది. రాణీగారికి రెసిడెన్సీ చుట్టూ ఉన్న పరిసరాలు, ఆహ్లాదకరమైన వాతావరణం ఎంతగానో నచ్చుతుంది. ఆపరిసరాలు తాను గీసే చిత్రాలకు ఒక ప్రేరణను కలిగిస్తుంది. ఒకసారి ఆమె తన తండ్రిగారి చిత్రపటాన్ని చిత్రించి వారికి బహుకరిస్తుంది. అతడు ఆమె ప్రతిభను ఎంతగానో మెచ్చుకుని, అభినందిస్తాడు. రాణీగారు అప్పుడప్పుడు కొంతమంది సైనికులతో అడవికి వ్యూహాలికి వెళ్ళేవారు. రాణీగారికి గుర్రపుస్వారీ స్వారీ అంటే చాలా ఇష్టం, కానీ అందులో అంతగా ప్రావీణ్యం ఉండదు. తను ఎక్కడికి వెళ్ళినా కట్టుదిట్టమైన భద్రత ఉంటుంది.

మరోవైపు జయదేవ్ తన విప్లవ కార్యాక్రమాలలో తల మునకలై ఉంటాడు. విప్లవకారుల కదలికలపై బ్రిటీష్ ప్రభుత్వం నిఘా ఉంచుతుంది, ఈవిషయం అతడికి స్పష్టంగా తెలుసు అందువల్ల చాలా జాగ్రత్తగా, ఎవ్వరికీ అనుమానం రాకుండా అత్యంత రహస్యంగా కార్యకలాపాలు నిర్వహిస్తాడు.తన వద్ద ఉన్న కొంతమంది నమ్మకస్తులైన సైనికులకు తప్ప వేరే ఎవ్వరికీ ఈవిషయం తెలియదు.

విప్లవకారుల రహస్య స్థావరంలో ఒక ముఖ్యమైన సమావేశం జరుగుతుంది. జయదేవ్ కూడా అందులో పాల్గొంటాడు. అక్కడ వారు బవిష్యత్ కార్యాచరణ, వ్యూహాలు, పోరాటాలకి సంబందించిన అనేక విషయాలు చర్చించుకుంటారు. ప్రతీకారదాడులతో బ్రిటీష్ సైన్యాన్ని ఎదురించాలని, ఇందుకుగాను అదికమొత్తంలో సైన్యాన్ని సమీకరించాలని నిర్ణయించుకుంటారు. సమావేశం

అనంతరం జయ్ రుద్రకోట్ కి వస్తుంటాడు. అలా కొన్ని మైళ్ళదూరం ప్రయాణించిన తర్వాత అతడికి బ్రిటీష్ యువరాణి, ఆమెకు రక్షణగా వచ్చిన సైనికులు ఎదురుపడతారు. అతడిని చూసి రాణీగారికి ఒక ప్రత్యేకమైన ఆసక్తి కలుగుతుంది. అతడి వస్త్రదారణ, హావభావాలు, శరీరకదలికలను బట్టి అతడు క్షత్రియుడని తెలుస్తుంది. విశాలమైన కళ్ళు, యోదులను పోలి ఉండే శరీర సౌష్టవం,  ముఖంలో కదలాడే ఆత్మవిశ్వాసం అతడు అత్యంత దైర్యవంతుడని చెప్పకనే చెబుతాయి. అతడు రాణీగారిని చూసి, ఎటువంటి స్పందన లేకుండా అక్కడనుండి వేగంగా వెళ్లిపోతాడు. అతడు కనుచూపుమేర కనుమరుగయ్యేంత వరకు అతడినే చూస్తూ అలా ఉండిపోతుంది. తర్వాత నెమ్మదిగా అక్కడినుండి వెళ్తూ జయదేవ్ గురుంచి సైనికులను అడుగుతుంది. వారు అతడి గురుంచిన అన్ని విషయాలు చెబుతారు. బ్రిటీష్ ప్రభుత్వానికి సామంతరాజై ఉండి కూడా తనకు నమస్కరించకపోవడం కొంత ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. అతడి విషయంలో యువరాణిగారి మనసులో ఏదో తెలియని ఆసక్తి, శ్రద్ధ, అతడిని గురుంచి తెలుసుకోవాలనే కుతూహలం కలుగుతుంది.  తన గదిలో ఉన్న పియానోపై రకరకాల సాదనలు చేస్తూ సమయం గడుపుతుంది, సమయం గడిచేకొద్దీ తను ఈసాధనలో చాలా ప్రావీణ్యం సంపాదిస్తుంది. విలియం రాణీగారికి అప్పుడప్పుడు గురిచూసి కాల్చడం, తేలికపాటి యుద్ధవిద్యలు నేర్పుతుంటాడు. అతడు రాణీగారి పట్ల అత్యంత గౌరవం, కలిగి ఉంటాడు. అతడి ప్రవర్తన, విదేయత రాణీగారిని ఆకట్టుకుంటుంది. అతడిపై ఆమెకు సదభిప్రాయం ఏర్పడుతుంది.

కొన్నిరోజుల తర్వాత. . . . . . . . . . . . .

బ్రిటీష్ సైనికులు కొంతమంది భారతీయులను బందీలుగా తీసుకువస్తారు. వారు దాదాపు 20 మందిదాక ఉంటారు. వారిని రెసిడెన్సీ ముందర బందిస్తారు.

వారంతా విప్లవకారులు స్వాతంత్రసమరయోదులు, ఆంగ్లేయుల పాలనకు వ్యతిరేఖంగా పోరాడుతున్నవారు. అప్పటికే చాలా క్రూరంగా హింసించడం వల్ల వాళ్ళ శరీరం రక్తసిక్తమై ఉంది. వారు గతంలో బ్రిటీష్ వారి పోలీస్ స్టేషన్ లు, కంటోన్మెంట్ లపై దాడి చెసి ఎంతోమందిని చంపి, ప్రాణనష్టం , ఆస్తినష్టం కలుగజేశారు. వీరిని ప్రభుత్వం ఎంతోకాలంగా వెదుకుతుంది. చివరికి వారు పట్టుబడ్డారు. వారు బ్రిటీష్ వారికి వ్యతిరేఖంగా నినాదాలు చేస్తుండగా, సైనికులు వారిని కొరడాలతో విచక్షణా రహితంగా కొడుతుంటారు. వారు ఆదెబ్బలను బరిస్తూకూడా అలాగే నినాదాలు చేస్తుంటారు. విలియం అక్కడికి వస్తాడు, అతడిని చూసి గౌరవసూచకంగా సెల్యూట్ చేస్తారు. అతడు విప్లవకారులను ఆస్థితిలో చూసి ఆనందిస్తాడు. వారిలో ఒకవ్యక్తి దగ్గరకి వెళ్లి అతడి తలను చేతిలో పట్టుకుని వారి రహస్య స్థావరం, మిగిలిన అనుచరుల వివరాలు చెప్పమనీ, చెబితే అందరినీ వదిలేస్తామని లేనట్లయితే చంపుతామని అంటాడు. అతడి మాటలు విని వారు మౌనంగా ఉంటారు. పదేపదే అడిగినా వారి నుండి ఎటువంటి స్పందనా ఉండదు. వారి మౌనం విలియం కోపం కట్టలు తెంచుకుంటుంది. ఒక విప్లవకారుడి తలను అతడిని కట్టిఉంచిన స్తంబానికి బలంగా బాదుతూఉంటాడు. కొద్దిసేపటికి ఆవ్యక్తి తల పగిలి చనిపోతాడు. అది చూసి మిగిలినవారు తమ కట్లను తెంపుకోవడానికి ప్రయత్నిస్తుండగా వారిని కొట్టాల్సిందిగా విలియం ఆదేశించడంతో సైనికులు వారి తుపాకీ వెనకబాగంతో విప్లవకారుల మోకాళ్ళపై బలంగా కొడతారు. వారు ఆబాధను తట్టుకోలేక విలవిలలాడిపోతారు. అలా కొడుతుండడంతో వారు బాదతో ఆర్తనాదాలు చేస్తారు. వారిలో కొంతమంది స్పృహతప్పి పడిపోతారు. చివరిసారిగా విలియం వారిని హెచ్చరిస్తాడు, వారు దాన్ని పట్టించుకోకుండా బ్రిటీష్ ప్రభుత్వానికి వ్యతిరేఖంగా మళ్ళీ నినాదాలు చేస్తారు. అక్కడ ఉన్న సైనికులు విప్లవకారుల కాళ్ళు, చేతులు, కట్టి, వారిని

గుర్రాలకు కట్టి ఆప్రాంతం అంతా ఈడ్చుకుంటూ వెళ్తారు. ఆదృశ్యం చూడడానికి చాలా హృదయవిదారకంగా ఉంటుంది. వారి రోదన, అరుపులు, ఆర్తనాదాలతో ఆపరిసరాలు మారుమోగిపోతాయి. వారిని అత్యంత దారుణంగా గుర్రాలతో తొక్కించి చంపుతారు. మిగిలినవారిని ఉరితీసి చంపుతారు. చనిపోతూవారు "విప్లవం వర్ధిల్లాలి," అంటూ అమరులవుతారు. ఈసంఘటనను యువరాణీ మేడపైనుండి చూస్తుంది. వారిచర్య ఆమెకు ఎంతో క్రూరమైనదిగా అనిపిస్తుంది. సాటిమనుషులనే బావం లేకుండా వారిని హింసించి చంపడం అమానుషంగా, ఆటవికంగా అనిపిస్తుంది. ఆమె మనసంతా బాధతో నిండిపోతుంది, కాని ఆమె బ్రిటీష్ ప్రభుత చర్యలను అడ్డుకోలేదు, ఈవిషయంలో తాను ఒక నిస్సహాయురాలు, కన్నీళ్ళతో అక్కడినుండి వెనుదిరుగుతుంది.

జయదేవ్ తన సైనికులకు యుద్ధవిద్యలలో శిక్షణఇస్తూ మద్యమద్యలో విప్లవకారులకు సహాయం అందిస్తుంటాడు. అదేవిదంగా పావురాలను కూడా పెంచుతాడు. పావురాల ద్వారా లేఖలు పంపుతూ, స్వీకరిస్తూ విప్లవకారులతో సంప్రదింపులు జరుపుతాడు. సాయంత్రం సమయంలో పావురాలకు మేతవేస్తూ, వాటిని మచ్చిక చేసుకుంటూ సరదాగా గడుపుతాడు. ఒకరోజు తన సహచరులైన విప్లవకారుల నుండి వర్తమానం అందుతుంది దాని ప్రకారం " ఆంగ్లేయులతో పోరాటానికి మరిన్ని ఆయుధాలు అవసరమని, వారివల్ల చంపబడిన దేశభక్తుల మరణాలకు ప్రతీకారం తీర్చుకోవాలని, తరువాత వారు చేయబోయే దాడి అందుకు సంబందించిన వివరాలు ఉంటాయి. లేఖ చదివిన జయదేవ్ పోరాటానికి మానసికంగా సిద్దమవుతాడు. దాడి చేయబోయే రోజుకోసం ఆత్రుతగా ఎదురుచూస్తుంటాడు.

# 7. సాహసం

ప్రదేశం: ఘుజల్ పూర్ కంటోన్మెంట్.
మధ్యప్రదేశ్ రాష్టం
బ్రిటీష్ ఇండియా.

ఘుజల్ పూర్ కంటోన్మెంట్ ఆంగ్లేయుల ముఖ్యమైన సైనిక స్థావరం. గతంలో ఈ కంటోన్మెంట్ లో గతంలో అనేకమంది స్వాత్రంత వీరులను, యోదులను ఉరితీసి చంపడం జరిగింది. అనేక దారుణాలకు ఈప్రాంతం మౌనసాక్షి లాంటిది. ఆయుధాలతో విప్లవకారులు గుర్రాలపై స్వారీచేస్తూ, వేగంగా సాగిపోతుంటారు. వారు వారి ముఖం కనిపించకుండా తలపై ముసుగు దరించి ఉంటారు. వారు దాదాపుగా 50 మంది వరకు ఉంటారు. వారు కంటోన్మెంట్ సమీపంలోకి రాగానే వ్యూహాత్మకంగా వ్యవహరించి రెండు బృందాలుగా విడిపోతారు. ఒక బృందం ముందునుండి, మరొకటి వెనకనుండి దాడి చేయాలనుకుంటారు. జయదేవ్ ముందుభాగం నుండి దాడి చేసే బృందంలో ఉంటాడు. దూరంనుండి వీరిరాకను పసిగట్టిన సైనికులు తుపాకులతో కాల్పులు జరుపుతారు. వెంటనే అప్రమత్తమై విప్లవకారులు వారివద్ద ఉన్న బాంబును విసురుతారు. అది కంటోన్మెంట్ ముందుభాగంలో ఉన్న ఫిరంగుల వద్ద పడి పెద్దశబ్దంతో పేలుతుంది. ఆపేలుడు దాటికి అక్కడ ఉన్న సైనికులు మృతి చెందుతారు. పేలుడు శబ్దానికి మిగిలినవారు అప్రమత్తమై ఏంజరిగిందో తెలుసుకునే లోపునే విప్లవకారులు కత్తులు, తుపాకులు, బాంబులతో వారిపై విరుచుకుపడతారు. జయదేవ్ పదునైన కత్తులతో వారిని ఎదుర్కొన్ని చంపుతాడు. చాలా మంది

సైనికులు ఊచకోత కోయబడతారు. విప్లవకారులు కూడా గాయపడతారు, కొంతమంది సైనికుల తూటాలు తగిలి అమరులవుతారు. ఊహించని విధంగా కొంతమంది సైనికుల రెజిమెంట్ కంటోన్మెంట్ ను నలువైపులా నుండి చుట్టుముట్టి  కాల్పుల వర్షం కురిపిస్తారు. కాల్పుల తీవ్రత చాలా అధికంగా ఉండటం వల్ల విప్లవకారులు కూడా బారీగా గాయపడి మరణిస్తారు. మిగిలిన వారు సైనికులు కంటోన్మెంట్ లోపలికి ప్రవేశించకుండా వారిని ఎదుర్కొంటారు, క్రమేణా వారు సైనికులను పూర్తిస్థాయిలో నిలువరించలేక పోతారు. ఏక్షణంలో అయినా వారు లోపలికి ప్రవేశించవచ్చని తెలిసి అక్కడక్కడా దాక్కుని ఉంటారు.

సైనికులు కంటోన్మెంట్ లోపలికి ప్రవేశిస్తారు. అప్పటికి ఆప్రాంతం శవాలతో నిండిపోయింది. బ్రిటీష్ సైనికులు, విప్లవకారుల రక్తంతో అక్కడక్కడా  మరకలు ఏర్పడి ఉంటాయి. వారి శరీరభాగాలు ముక్కలుగా అక్కడక్కడా చెల్లాచెదురుగా పడి ఉంటాయి. అది చూసివారు కొద్దిగా భయపడతారు. ఇంకా లోపల ఎవరైనా ఉన్నారేమోనని వెదుకుతుంటారు. వారి రాకను విప్లవకారులు దాక్కుని చూస్తుంటారు. ఇంతలో ఒక సైనికుడు జయదేవ్ ని గమనించి తుపాకీతో కాల్పులు జరుపుతాడు. జయదేవ్ వాటి బారి నుండి తప్పించుకోవాలని వేగంగా కదలగా  కణకణ  మండే అగ్నికణంలా ఒక తూటా రివ్వున దూసుకొచ్చి అతడి భుజంలో దిగబడుతుంది. ఆనొప్పిని బరిస్తూ  తనకత్తితో ఆసైనికుడి గొంతుభాగంలో గాయపరిచి చంపుతాడు. మిగిలిన సైనికులు జయదేవ్ ని చుట్టుముడతారు. చేతిలో ఉన్న కత్తినికిందపడేయాల్సిందిగా వారు ఆదేశించడంతో దాన్ని కిందపడేస్తాడు. ఇంతలో వారికీ సమీపంలో ఒక బాంబుపడి బారీశబ్దంతో పేలి పొగలు దట్టంగా వ్యాపిస్తాయి. అందరూ చెదిరిపోయి దూరంగా విసిరివేయబడతారు. అదే అదనుగా విప్లవకారులు

జయదేవ్ ని తీసుకుని పారిపోతారు. అలా పారిపోతున్న వారిపై సైనికులు కాల్పులు జరుపుతారు. కానీవారు అప్పటికే అక్కడనుండి దూరంగా వెళ్ళిపోయిఉండటం వల్ల వారికి ఏమి తగలవు. మరోవైపు విప్లవకారులు ఎక్కడా ఆగకుండా వేగంగా సాగిపోతారు. చాలా దూరం ప్రయాణించిన తర్వార వారిని ఎవ్వరూ వెంబడించడం లేదని గమనించి అక్కడ కొద్దిసేపు ఆగుతారు. భుజంబాగంలో తూటా దిగిఉండటం వల్ల జయదేవ్ విపరీతమయిన నొప్పితో బాదపడుతుండగా, వారి నాయకుడైన తులసీరామ్ తన దగ్గర ఉన్న ఒకరకమయిన మందుని కొన్ని ఆకులతో కలిపి గాయంపై కట్టుకట్టగా నొప్పి కొద్దిగా తగ్గి తాత్కాలికంగా ఉపశమనం కలుగుతుంది. అలా వాళ్ళు కొంతసేపు అక్కడ విశ్రాంతి తీసుకుని రహస్య స్థావరానికి వెళ్ళిపోతారు. అక్కడికి చేరగానే, విపరీతమయిన అలసట గాయాల బాధతో ఒక్కసారిగా కుప్పకూలిపోతారు. మిగిలిన వారు వారికి సపర్యలు చేస్తూ గాయాలకు చికిత్స చేస్తారు. జయదేవ్ భుజంలో దిగిన తూటాని తొలగించి గాయం తగ్గడానికి ఆయుర్వేదమందులతో కట్టుకడతారు. ఈదాడి వారిని ఎంతగానో నష్టపరిచింది, చాలా మంది చనిపోయారు, మిగిలినవాళ్ళు తీవ్రంగా గాయపడ్డారు. రెండురోజుల చికిత్స అనంతరం జయదేవ్ కోలుకుంటాడు. ఇక అక్కడినుండి రుద్రకోట్ కి బయలుదేరతాడు.వేగంగా గుర్రంపై సాగిపోతుంటాడు. దట్టమైన అరణ్యాల గుండా అనేక మైళ్ళు ప్రయాణించి చివరికి రుద్రకోట్ సమీపంలోకి వస్తాడు.

అదేవిధంగా ఆసమయంలో బ్రిటీష్ యువరాణీగారు ఆఅడవికి వ్యాహాలికి వస్తారు. ఆమెకు రక్షణగా కొంతమంది సైనికులు ఉంటారు. గుర్రంపై అటూఇటూ తిరుగుతూ వేగంగా తన వెంట ఉన్న సైనికులను దాటి ముందుకు వెళ్తుంది. కొద్దిదూరం పోయాక ఆవిషయం గమనించి గుర్రాన్ని ఆపాలని కళ్ళెం

గట్టిగా లాగడంతో  అది ఒక్కసారిగా ఆగి ప్రక్కకు తిరగడంతో ఆదాటికి రాణీగారు గుర్రంపై నుండి కిందపడతారు. వారికి అక్కడక్కడా స్వల్ప గాయాలవుతాయి. లేచి తన సైనికులను గట్టిగా పిలుస్తూ అక్కడ తిరగసాగింది. ఆమె ఎటువైపు నుండి వచ్చిందో, ఎటువైపుగా వెళ్ళాలో ఏమీ అర్ధంకావడంలేదు. అన్నివైపులా ఒకేవిదంగా ఉండటంతో ఆమె దారి మరచిపోయింది. తనకి అంతా గందరగోళంగా ఉంది. ఆసమయంలో పులి గర్జన వినిపిస్తుంది. ఆఅరుపులతో ఆపరిసరాలు ప్రతిధ్వనించసాగాయి. సమయం గడిచేకొద్ది ఆ ఆరుపులు మరింత గట్టిగా, స్పష్టంగా వినిపించసాగాయి. ఒక చిరుతపులి అక్కడకి వచ్చింది. దాన్ని చూసి యువరాణీగారు విపరీతమయిన భయానికి లోనయి గట్టిగా ఆర్తనాదాలు చేస్తుంది. ఆఅరుపులు అటుగా వెళ్తున్న జయదేవ్ కి వినిపించి ఎవరో ప్రమాదంలో ఉన్నట్లు గ్రహించి, ఆఅరుపులు వచ్చే వైపుగా వెళ్తాడు. అక్కడ యువరాణీగారు ఆమెకు సమీపంలో చిరుతపులి గర్జిస్తూ వేగంగా ముందుకు రాసాగింది. జయ్ గుర్రందిగి చిరుతకు ఎదురుగా వెళతాడు. గట్టిగా గర్జిస్తూ పులి ఒక్కసారిగా అతడిపైకి దూకుతుంది. చిరుత తన వాడి పంజాతో అతడిపై దాడి చేయసాగింది. జయ్ అతికష్టం మీద తన బాహువులతో నిలువరించసాగాడు. చిరుత వేగంగా దాడిచేస్తూ మధ్యమధ్యలో గర్జించసాగింది. ఆపోట్లాటలో చిరుత తన వాడి గోళ్ళతో జయదేవ్ ని బలంగా కొట్టడంతో బాధతో విలవిలలాడిపోతాడు. చిరుత వాడి గోళ్ళు గీసుకుని శరీరంపై గాయలవుతాయి. ఈపరిణామం అతడిని ఊపిరిసలపనివ్వదు. గాయాల బాధను పంటి బిగువున భరిస్తూ క్రమంగా చిరుతపై పట్టు సాదిస్తాడు. తన బలమైన పిడికిలితో దాని తలపై అదేపనిగా గుద్దగా అది  బాధతో ప్రతిదాడి చేయకుండా తలను అటుఇటు విదుల్చుతూ అరుస్తుంది, ఇదే సరయిన సమయం గా బావించి. తన రెండు చేతులను ఉక్కుపిడికిలిగా బిగించి చిరుత తలపై పిడిగుద్దులతో విరుచుకుపడతాడు.

ఆదెబ్బల తీవ్రత చాలా అధికంగా ఉండటంతో బాధతో అది అక్కడినుండి పారిపోతుంది. ఈపోరాటంలో అతడు ముఖానికి ధరించిన ముసుగు తొలగిపోతుంది అది అతడు గమనించడు. ఈసంఘటన మొత్తం యువరాణీగారు పక్కన నిలబడి చూస్తుంటారు. ఆమెకు అతడి ధైర్యసాహసాలు అబ్బురమనిపిస్తాయి గతంలో అతడిని ఒకసారి చూసినట్లు జ్ఞాపకం వస్తుంది. అతడి సాహసం, పోరాటస్ఫూర్తి ఎంతగానో నచ్చుతాయి. తన ప్రాణాలు కాపాడిన వ్యక్తిగా అతడిపట్ల కృతజ్ఞతతో పాటు ఒక రకమైన ఆకర్షణ కలుగుతుంది. జయదేవ్ కూడా రాణీగారిని చూసి ఆమె ఒక ఉన్నతస్థాయి ఆంగ్లేయ వనిత అని గ్రహిస్తాడు. రాణీగారు అతడికి జరిగిన విషయం చెప్పి తనని రెసిడెన్సీ వద్దకి చేర్చవలసిందిగా కోరుతుంది. ఆమె అలా అడగటంతో అతడికి కొంత ఇబ్బందిగా అనిపిస్తుంది. రాణీగారి ముఖం చూసి అఇష్టంగానే అంగీకరిస్తాడు.

రాణీగారు గుర్రంపై ఎక్కడానికి ప్రయత్నించి తన వల్ల కాక జయ్ వైపు చూస్తుంది, ఆచూపులు అతడిలో అలజడి రేపుతాయి. ఆమెను గుర్రం ఎక్కించి ఇద్దరూ రెసిడెన్సీ వైపుగా ప్రయాణించసాగారు. ఈఅనుభవం రాణీగారికి చాలా కొత్తగా ఉంది, అలా కొంతదూరం ప్రయాణించాక వారు రాణీగారితో వచ్చిన సైనికులున్న ప్రాంతానికి సమీపంలోకి వస్తారు, జయ్ వారిని దూరంనుండి చూసి రాణీగారిని అక్కడ దించి వారితోపాటు క్షేమంగా వెళ్లాల్సిందిగా చెప్పి, వేగంగా అక్కడ నుండి వెళ్ళిపోతాడు. అతడు కనుమరుగయ్యేంత వరకు అలా చూస్తూ ఉండిపోతుంది. ఈ మదుర ప్రయాణం చాలా త్వరగా ముగిసిపోవడం తనకి ఒక చిన్న అసంతృప్తి కలిగించింది. అప్పటిదాకా యువరాణీ గారి కోసం తీవ్రంగా వెదుకుతున్న సైనికులు ఆమెను చూసి చాలాఆనందిస్తారు. వారు రాణీగారు లేకుండా రెసిడెన్సీ

కి వెళ్ళినట్లయితే మేజర్, మరియు విలియం బ్రతకనివ్వరు. సైనికులు రాణీగారిని రెసిడెన్సీ కి జాగ్రత్తగా తీసుకువెళ్తారు.

రెసిడెన్సీ కి వచ్చాక రాణీగారు తనగదిలో ఉన్న మంచంపై వెల్లకిలా పడుకుని, జయదేవ్ గురుంచి ఆలోచిస్తుంది, అతడి రూపం, మాటతీరు, గుర్తుకువచ్చి ఆలోచనలతో ఉక్కిరిబిక్కిరవుతుంది. వారిద్దరూ ఒకే గుర్రంపై ప్రయాణించడం, ఆసమయంలో వారి శరీరాలు పరస్పరం స్పర్శించుకుని వలపుల జడివానలో తడిసి ముద్దవడం పదేపదే గుర్తుకు వచ్చి ఎంతగానో సిగ్గుపడుతుంది. అతడిని ఇంకోసారి చూస్తే బాగుండు అనిపిస్తుంది. రోజులు గడిచేకొద్దీ జయ్ ఆలోచనలు చాలా తీవ్రమై అతడి పట్ల ఉన్న ఆకర్షణ ప్రేమగా మారుతుంది.రాణీగారి ప్రవర్తనలో మార్పులు చోటుచేసుకోవడం తనకి అత్యంత సన్నిహితంగా ఉండే చెలికత్తె గ్రహిస్తుంది. రాణీగారు జయ్ చిత్రపటాన్ని గీసి తన గదిలో ఎవరూ లేనపుడు దాన్ని చూస్తూ అతడిని ప్రత్యక్షంగా చూసిన అనుభూతి చెందుతుంది. ఆమె అతడిని ప్రేమించడం మొదలుపెట్టినప్పటి నుండి ఎదో తెలియని ఆనందం ముఖంపై కదలాడసాగింది. మధురమైన ఊహలు, ప్రేమ జ్ఞాపకాల పూదోట లో తుమ్మెదలా స్వేచ్చగా విహరించసాగింది.

భుజంభాగంలో తూటా తాలూకు గాయం, చిరుత చేసిన గాయాలు జయదేవ్ ని చాలా శారీరక బాధలకు గురిచేస్తాయి. కోటలో నుండి బయటకు రాకుండా తన గదిలో పూర్తిస్థాయి చికిత్సను తీసుకుంటాడు. గాయాల తీవ్రత అధికంగా ఉండటం వల్ల కొన్ని రోజులపాటు అధిక శ్రమను కలిగించే యుద్ధవిద్యలు సాదన చేయకపోవడం మంచిదని వైద్యులు సూచించడంతో గాయాలు పూర్తిగా తగ్గేంతవరకు పూర్తిగా విశ్రాంతి తీసుకుంటాడు. అప్పుడప్పుడు సాయంత్రాలు కోటలో తన పెంచే పావురాలకు మేతవేస్తూ ఆహ్లాదకంగా గడుపుతాడు. ఒకరోజు

అతడికి విప్లవకారుల నాయకుడు తులసీరామ్ నుండి పావురం ద్వారా వర్తమానం అందుతుంది.జయ ఆపావురాన్ని ప్రేమగా దగ్గరకు తీసుకుని దానికి కట్టిన లేఖను చదువుతాడు. అందులో కింది విషయాలు ఉంటాయి.

"మిత్రులు జయదేవ్ గారికి. . . . . . . . .
మీఆరోగ్యం ప్రస్తుతం నిలకడగా ఉందని బావిస్తాను. ఘజల్ పూర్ కంటోన్మెంట్ పై మనం చేసిన దాడి మనకు ఒక చేదు అనుభవం, అది మనకు తీవ్రమయిన నష్టాన్ని కలిగించింది. మన సహచరులు చాలా మంది అమరులైనారు. ప్రస్తుతం మన దగ్గర సైనికబలం చాలా తక్కువగా ఉంది, దానికి తోడు ఆంగ్లేయుల నిఘా కూడా అధికంగా ఉంది. ఇటువంటి పరిస్తితులలో వెంటనే మరో దాడికి సిద్దమవడం సరయినది కాదు. కొద్దికాలం పాటు ఇటువంటి దాడులు చేయకుండా వ్యూహాత్మక మౌనం పాటిద్దాం. బారీసంఖ్యలో బలగాలు, ఆయుదాలు సమకూర్చుకుని తగిన సమయంలో దాడులు చేద్దాం.

ఈనిర్ణయం అన్ని విధాల సరయినది మీరు కూడా అంగీకరిస్తారని ఆశిస్తున్నాను.
తదుపరి కార్యాచరణ ఎప్పటికప్పుడు లేఖల ద్వారా తెలియజేస్తాను.
విప్లవం వర్ధిల్లాలి

కృతజ్ఞతలతో
తులసీరామ్".

లేఖ చదివిన అనంతరం జయ్ కి కూడా తులసీరామ్ నిర్ణయం సరైనదిగా అనిపిస్తుంది. అందుకు తన అంగీకారాన్ని తెలుపుతూ ప్రత్యుత్తరం పంపుతాడు.

పక్షం రోజులు గడిచే సరికి అతడి ఆరోగ్యం మెరుగవుతుంది. కోలుకుని ఎప్పటిలాగా ఆరోగ్యవంతుడవుతాడు. నెమ్మదిగా ఖడ్గవిద్య, గుర్రపుస్వారీ, సైనికశిక్షణ విద్యలు సాదన చేస్తుంటాడు. క్రమంగా వీటిపై అతడికి విసుగు కలుగుతుంది. ఒకసారి పౌర్ణమికి తను ఎప్పుడూ వెళ్ళే జలపాతానికి వెళ్లి సేదతీరాలనుకుంటాడు.

యువరాణీగారిలో వచ్చిన మార్పును ఆమెకు అత్యంత సన్నిహితంగా ఉండే చెలికత్తె అయిన మంజరి గ్రహిస్తుంది. వారిద్దరూ మంచి స్నేహితురాళ్ళులుగా ఉంటారు. ఆమె రాణీగారికి సంబందించిన అవసరాలు చూసుకుంటుంది. ఒకరోజు ఆమెకు రాణీగారి గదిలో ఆమె గీసిన ఇతర చిత్రపటాలతో పాటు జయదేవ్ చిత్రపటం కనిపిస్తుంది. దానిలో జీవకళ ఉట్టిపడుతుంది. ఆమె రుద్రకోట్ కి చెందినది కావడం వల్ల అతడికి గుర్తించగలిగింది, అతడిని గూర్చి కొన్ని వివరాలు ఆమెకు తెలుసు. కానీ అతడి చిత్రపటం రాణీ గారి గదిలో ఎందుకుందో అర్ధం కాదు. ఇంతలో అక్కడకి రాణీగారు అక్కడకు వస్తారు. మంజరీ ఆచిత్రపటం గురుంచి అడగటంతో ఎదో చెప్పి సమాధానం దాటవేస్తుంది. అయినప్పటికీ తను పదేపదే అడగటంతో జరిగిన సంఘటన వివరంగా చెప్పి అతడు తన ప్రాణాలను కాపాడాడని, అతడి వల్లనే తను ప్రాణాలతో ఉన్నదని చెబుతుంది. ఆమాటలు విన్న తర్వాత యువరాణీ గారికి జయదేవ్ పట్ల కృతజ్ఞతభావం ఉందని ఆమెకు అర్ధమవుతుంది. అతడి ప్రస్తావన రావడంతో , జయదేవ్ రుద్రకోట్ సంస్థానాధిపతి, బ్రిటీష్ ప్రభుత్వానికి సామంతరాజు, స్వతహాగా చాలా మంచివాడు, ఉన్నతమయిన వ్యక్తిత్వం కలవాడని, తనకు తెలిసిన కొద్దిపాటి వివరాలు రాణీగారికి చెబుతుంది.

కొన్నిరోజులు గడుస్తాయి. . . . . . . . . .

జయదేవ్ ఆలోచన వల్ల వచ్చిన ఆనందం నెమ్మదిగా కరిగిపోయి, అతడిని చూడాలి అనే కోరిక కలిగి అది నెమ్మదిగా దిగులుగా మారుతుంది. అతడిని మళ్ళీ కలవగలనా? చూడగలనా?? లేదా?? ఇటువంటి ప్రశ్నలు ఆమె మనసులో తిరుగుతుంటాయి. కొద్దిపాటి నిరాశ కలుగుతుంది. అది ఎంతగా దాచాలన్నా ఎదో ఒక రూపంలో ఆమె ముఖంలో స్పష్టంగా ప్రతిఫలిస్తుంది. ఒకరోజు రాత్రిపూట యువరాణీ మేడపై నుండి ఆకాశంలోకి చూస్తూ ఏవో ఆలోచనలో మునిగిపోయింది, మంజరి అక్కడకు వచ్చి ఆమె చాలా సేపటినుండి అలాగే ఉండటం గమనించి, రాణీగారిని ఎంతగా పిలిచినా స్పందించదు, ఆమె భుజంపై చేయివేసి తట్టగా వెంటనే ఆలోచనలనుండి తేరుకుంటుంది. దేని గురుంచి అంతలా ఆలోచిస్తున్నారని మంజరి ప్రశ్నించగా యువరాణీగారి ముఖంపై ఒక చిరునవ్వు విరిసింది. తనకు ఒకసారి జయదేవ్ ని చూడాలని ఉందని, ఒంటరిగా అతడిని కలిసి తన ప్రాణాలు కాపాడినందుకు కృతజ్ఞతలు తెలపాలని ఉందని ఈవిషయంలో తనకు సహాయం చేయవలసిందిగా కోరుతుంది. అదివిని మంజరి ఉలిక్కిపడుతుంది, ఈవిషయం రాణీగారి తండ్రిగారికి చెబితే వారే అందుకు ఏర్పాటు చేస్తారని చెప్పగా, అలా చేస్తే తను ఎవరికీ చెప్పకుండా వ్యాహాలి వెళ్ళిన విషయం తెలిసిఆయన బాదపడవచ్చని, ఇక ముందు తను బయటకు వెళ్ళకుండా, ఒకవేళ వెళ్ళినా బారీగా సైనికులను పంపడం, ఇతర ఆంక్షలు విదించడం చేయవచ్చు అది తనకు ఎంతమాత్రం ఇష్టం లేదని చెబుతుంది. ఇది చాలా ప్రమాదకరమైన ఆలోచన ఎవరికీ తెలియకుండా రహస్యంగా రెసిడెన్సీ నుండి వెళ్లి జయదేవ్ కలిసి రావడం అంత సులభం కాదని మంజరికి తెలుస్తుంది.

కానీ యువరాణీగారు అంతలా అడగడంతో కాదనలేక పోతుంది, తనకు ఆమె అంటే చాలా అభిమానం. తనకి కొంత సమయం ఇస్తే ప్రయత్నించి చూస్తానని తెలుపుతుంది.

జయదేవ్ ని కలవడానికి మంజరి తనకున్న మార్గాల ద్వారా ఎంతగానో ప్రయత్నించి చూస్తుంది. కాని అనేక రకాల పరిమితులు, ఆంక్షల వల్ల కలవలేకపోతుంది. యువరాణీ గారు ఈవిషయం ఎవరికీ చెప్పకుండా ఉండాలని కోరడంతో జయదేవ్ ని కలవడానికి స్పష్టమైన కారణం రుద్రకోట్ సైన్యాధిపతి చెప్పలేక నిరాశతో వెనుదిరుగుతుంది. కానీ తనకు వారిద్దరిని కలపాలని మనసులో బలంగా ఉంది. ఏదైనా అద్భుతం జరగకపోదా? అని తన మనసులో ఒక ఆశ చిగురిస్తుంది.

రెండుమూడు రోజులు గడుస్తాయి, రుద్రకోట్ నుండి ఎటువంటి సమాచారం ఉండదు కాని మంజరికి ఒక అత్యంత విలువయిన సమాచారం , ఒక విశ్వసనీయమైన వ్యక్తి ద్వారా లభిస్తుంది. అదేమిటంటే రాబోయే పౌర్ణమికి జయదేవ్ ఒంటరిగా రుద్రకోట్ పశ్చిమాన గల మధువన్ జలపాతానికి వెళ్ళే అవకాశం తెలుస్తుంది. రాణీగారు జయదేవ్ ని కలవడానికి ఇదే మంచి సమయంగా అనిపిస్తుంది. ఈవిషయాన్ని రాణీగారికి తెలియజేస్తుంది, అది విని తను చాలా ఆనందిస్తుంది, తన సంతోషం బయటకు వ్యక్తపరచకుండా లోలోన మురిసిపోతుంది. కానీ వారు జయదేవ్ ని కలవడానికి ఒక అడ్డంకి ఉంది. రాత్రిసమయం అతడిని ఎవ్వరికీ తెలియకుండా రెసిడెన్సీ నుండి రహస్యంగా వెళ్లి రావాలి. అత్యంత కట్టుదిట్టమైన భద్రత ఉండే ఆ కట్టడం నుండి ఎవరికీతెలియకుండా బయటకు వెళ్ళడం దాదాపు అసాధ్యం. యువరాణీ గారు ఈవిషయమై తనకు సహాయం చేయవలసిందిగా తనకు బాగా తెలిసిన ఒక

సైనికుడిని కోరుతుంది, అతడు గతంలో యువరాణీతో పాటు వ్యాహాలికి రక్షణగా వెళ్ళాడు. అతడు ఈవిషయం విని ఇది చాలా ప్రమాదకరమైనదని దీనికి తాను సిద్దంగా లేనేని క్షమించాల్సిందిగా కోరతాడు. ఈవిషయం అత్యంత రహస్యంగా ఉంటుందని, ఒకవేళ ఎవరికైనా తెలిసినా అతడి ప్రాణాలకు ఎటువంటి హాని కలగకుండా చూసే బాద్యత తనదని పదేపదే కోరడంతో అతడు ఒప్పుకుంటాడు. కాని అతడి మనసులో ఈవిషయం విన్నప్పటినుండి విపరీతమైన భయం గూడుకట్టుకుని ఉంది.

నాలుగురోజులు గడుస్తాయి పౌర్ణమి సమయం.  యువరాణీ, మంజరి ఇద్దరూ గదిలో ఉంటారు, రాత్రిసమయం కావడం వల్ల రెసిడెన్సీ పరిసరాలు చాలా నిశబ్దంగా ఉన్నాయి. కొంతమంది సైనికులు ముందుబాగంలో ఇంకొంతమంది అక్కడక్కడా ఆయుధాలు పట్టి పహారా కాస్తుంటారు. మిగిలినవాళ్ళు నిద్రలో మునిగిఉంటారు. మంజరి గదిలో నుండి బయటకు వచ్చి పరిసరాలన్నీ ఒకసారి గమనించి చూస్తుంది, అలాగే ఆసైనికుడిని కలుస్తుంది అతడు వారికోసం గుఱ్రాలను సిద్దంగా ఉంచాడు.. అంతా సవ్యంగానే ఉన్నట్లు తెలుస్తుంది. రాణీగారు, మంజరి గదిలో నుండి బయటకు వచ్చి గుఱ్రాలున్న ప్రదేశానికి వస్తారు, రాణీగారిని ఎవ్వరూ గుర్తించకుండా ఒక నలుపురంగు ముసుగు శరీరం పై ధరిస్తుంది, అది తల బాగాన్ని పూర్తిగా కప్పివేసింది. గుఱ్రాలపై ఎక్కి వారిద్దరూ వేగంగా మధువన్ జలపాతం వైపు సాగిపోతారు.

*****

# 8. ప్రేమపక్షుల కలయిక

స్థలం: రుద్రకోట్ కి పశ్చిమాన గల మధువన్ జలపాతం

సమయం: అర్ధరాత్రి.

అనేకరోజులుగా పోరాటాలు, యుద్ధాలు, వ్యూహప్రతివ్యూహాలలో మునిగిపోవడం వల్ల జయ్ శారీరకంగా, మానసికంగా, చాలా ఒత్తిడి, అలసటకి గురయ్యాడు. వీలుకాకపోవడం వల్ల అతడు గత కొంతకాలంగా మధువన్ వైపుకి వెళ్ళనేలేదు. చాలా రోజుల అనంతరం గాయాల బారినుండి కోలుకుని విశ్రాంతి లభించడం, వల్ల ఆహ్లాదకరంగా గడుపుదామని మధువన్ జలపాతానికి వస్తాడు. ఈప్రాంతం అతడికి చాలా ఇష్టం, కొండలపై నుండి పరవళ్ళు తొక్కుతూ, పరుగులు తీస్తూ స్వచ్ఛమైన నీటితో దూకే జలపాతం తనలో ఉన్న జడత్వాన్ని దూరంచేస్తుంది. హోరున వచ్చే ఆపాల నురగల జలపాతం చప్పుడు తన మనసులో ఉన్న వేదన, నిరాశను దూరం చేస్తుంది. దాన్ని అలా చూసినపుడు మనసుకు ఎదో తెలియని ప్రశాంతత కలుగుతుంది. జలపాతం హోరు, చల్లగా వీచే హాయిగొలిపే పిల్లగాలులు, అందమైన పక్షుల శబ్దాలు, ఆహ్లాదకరమైన వాతావరణం తన మనసులో ఒక కొత్త ఉత్సాహాన్ని నింపుతాయి. అక్కడకి సమీపంలో ఉన్న పచ్చటి పచ్చిక బయళ్ళపై పడుకుని, ప్రకృతి ఒడిలో హాయిగా సేదతీరుతుంటాడు. కొద్దిసమయం గడిచేసరికి దూరంగా గుర్రపు డెక్కల చప్పుడు వినిపించసాగింది. క్షణక్షణానికి ఆచప్పుడు దగ్గరవుతూ మరింత స్పష్టంగా వినిపించసాగింది. మొదట అంతగా పట్టించుకోనప్పటికీ ఆసమయంలో అక్కడికి ఎవరు వస్తున్నారో అని అప్రమత్తమవుతాడు. కనుచూపుమేరలో ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు అతడి

వైపుగా రాసాగారు. దూరం నుండి వారిని గుర్తించడం వీలుకావట్లేదు. పైగా వారు ముఖభాగం కనిపించకుండా నలుపురంగు ముసుగు దరించి ఉన్నారు.వారు అతడి వైపుగా వచ్చి కొద్దిపాటి దూరంలో ఆగుతారు. దాంతో అతడు ఎవరు మీరు? ఈప్రదేశానికి ఎందుకు వచ్చారు? అని ప్రశ్నిస్తాడు. మంజరి తన ముసుగును తొలగించి కృతజ్ఞతపూర్వకంగా అతడికి నమస్కరిస్తుంది. అతడు ఆమెను గతంలో ఎప్పుడూ చూడలేదు. ఆమె హావభావాలను బట్టి రుద్రకోట్ పరిసరాలకు చెందినదై ఉండవచ్చని బావిస్తాడు. మంజరి అతడితో మాట్లాడటం ప్రారంబిస్తుంది. “ యువరాజా వారికి అభినందనం, బ్రిటీష్ యువరాణి గారు మిమ్మల్ని కలవాలని కోరడంతో, ఆవిషయమై వచ్చామని చెప్పి అక్కడనుండి పక్కకు వెళుతుంది. జయదేవ్ రాణీగారి వైపు చూడగానే ఆమె తన ధరించిన నల్లటి ముసుగుని తొలగిస్తుంది.

పౌర్ణమి నాడు వికసించిన కలువ పువ్వులా దగదగ మెరిసిపోసాగింది. అతడు ఆమె వైపు పరిశీలనగా చూస్తాడు. విశాలమైన నున్నటి నుదురు, నీలిరంగులో ఆకర్షించే కళ్ళు, సిగ్గు, బిడియం వ్యక్తపరుస్తూ ఎరుపెక్కే నున్నటి చెంపలు, స్వచ్ఛమైన చిరునవ్వుతో విచ్చుకునే చిగురాకు లాంటి అధరాలు, శ్వేతవర్ణంలో మెరిసిపోయే శరీరకాంతి. తనని అలా చూస్తూ తెలియని పరవశించిపోతాడు. కొన్ని నిమిషాల పాటు వారు ఒకరినొకరు చూస్తూ అలాగే ఉండిపోతారు. యువరాణీ నెమ్మదిగా అతడిని సమీపించి “ నా ప్రాణాలు కాపాడినందుకు కృతజ్ఞతలు” అని తెల్పగా అతడు అందుకు ప్రతిస్పందనగా చిరునవ్వు నవ్వుతాడు. మీకోసం నేనిచ్చే చిన్న కానుక దయచేసి స్వీకరించండి అంటూ, అతడు వారించేలోగా తన గీసిన అతడి చిత్రపటాన్ని అందజేస్తుంది. అపురూపమయిన కానుక అతడికి ఆశ్చర్యంలో ముంచివేసింది అది అతడి

చిత్రపటం,  అందులో తన రూపం, వస్త్రదారణ, ముఖళీకలు ఎంతో సహజంగా ఉన్నాయి. చితంలో జీవం ఉట్టిపడుతుంది. ఆమె తనను కేవలం రెండుసార్లు మాత్రమే చూసింది ఇంత తక్కువ సమయంలో తనని అంత అద్భుతంగా చిత్రించడం తనకి ఎలా సాధ్యపడింది?? అనే ప్రశ్న అతడిని కలిగింది. వారిద్దరి మధ్యకొద్దిపాటి సంభాషణ జరుగుతుంది. మంజరి అక్కడకు వచ్చి ఇక బయలుదేరదామని చెప్పగా ఆమె అక్కడినుండి బారంగా కదులుతుంది. వడివడిగా నడుస్తూ అక్కడి నుండి వెళ్ళలేక వెళ్ళలేక వెళుతుంది. అతడు ఆమెను అలాగే చూస్తూ ఉండిపోతాడు. యువరాణీ మంజరి తిరిగి రహస్యంగా రెసిడెన్సీకి చేరుకుంటారు.

యువరాణీ లారా ఇచ్చిన చిత్రపటం తన గదిలో ఉంచుతాడు. ఆమెను చూసినప్పటి నుండి తన మనసులో ఎదో తెలియని అలజడి మొదలైంది. ప్రశాంతమయిన తీరంలా ఉండే మనస్సు, ఉప్పొంగిన సాగరంలా ఎగిసెగసి పడసాగింది. నెమ్మదిగా ఆమె ఆలోచనలు అతడిని చుట్టుముట్టసాగాయి. అంగ్లేయులంటే అతడికి విరోది బావం ఉంది, వారు జాత్యహంకారులని, భారతీయులను చులకనగా చూస్తూ వారిపట్ల దురుసుగా, అమానుషంగా ప్రవర్తిస్తారని అతడి మనులో స్థిరమైన అభిప్రాయం ఉంది. అటువంటి ఆంగ్లేయ సంతతికి చెందిన యువరాణి తన పట్ల ఇలా కృతజ్ఞత వ్యక్తపరచడం, ఒంటరిగా కలవడం, ఆమె సంస్కారం, ప్రవర్తన, మాటతీరు, అతడిని చాలా నచ్చింది. ఆమె చాలా సున్నిత మనస్కురాలని, అదేవిధంగా కొన్ని విషయాలలో తనకి దైర్యం చాలా ఎక్కువని తెలుస్తుంది.

రోజులు గడిచేకొద్దీ యువరాణి తాలూకు ఆలోచనలనుండి కొద్దిగా బయటపడగలుగుతాడు. కాని మనసుపొరల్లో ఎక్కడో ఆమె జ్ఞాపకాలు పదిలంగా ఉంటాయి. తనని మళ్ళీ ఒకసారి కలవాలని పదేపదే అనిపిస్తుంది. తనతో ఒక్కసారి మాట్లాడితే బాగుండునేమో అనిపిస్తుంది, కాని అది జరగకపోవచ్చని ఆమెను మర్చిపొమ్మని మనసు హెచ్చరిస్తుంది. బహుశా తనని మర్చిపోవడమే తనకి ఉత్తమమేమో అని అతడికి కూడా ఒక బావన కలుగుతుంది. ఆవిధంగా కొంతకాలం కాలం గడిచేకొద్దీ జయ్ ఎప్పటిలాగే తన కార్యక్రమాలలో నిమగ్నమయి ఉంటాడు. ఒకరోజు సాయంతం కోటలోని మేడపై పావురాలకు మేత వేస్తూ సరదాగా గడుపుతుండగా ఒకదృశ్యాన్ని చూసి కొంత కలవరపాటు చెందుతాడు. దూరంగా బ్రిటీష్ సైనికుల గుంపు ఒకటి కోటవైపుకి రాసాగింది. వారి ముందర ఒక నలుపురంగు వాహనం ఉంది, అందులో రాణీగారు కూర్చొని ఉన్నారు. అతడు దూరంనుండి కూడా ఆమెను స్పష్టంగా గుర్తించగలిగాడు. ఒకవేళ వారు తనకోసం రావడం లేదు కదా అని మనస్సులో అనేక రకాల ప్రశ్నలు ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఇంతలో రాణీగారు అతడికేసి చూసింది, అతడు కూడా ఆమెను చూసాడు. ఆవిధంగా వారు చూపులతోనే పరస్పరం ఒకరినొకరు పలకరించుకుని పరవశించిపోయారు. కేవలం తనని చూడటానికే రాణీగారు అలా బయటకు వచ్చిందన్న విషయం అర్ధమై మనసంతా సంతోషంతో నిండిపోతుంది.

అప్పటిదాకా తనని మర్చిపోవాలనే అనుకునే మనసులో తనరాక తిరిగి అతడిని ఆమె గురించి ఆలోచించేలా చేసింది. తనని చూడటం కోసం ఆమె అలా రావడం సంతోషంతో పాటు ఒకింత ఆశ్చర్యంగా కూడా ఉంది. అలా వారు ఒకరినొకరు చూసుకుంటుండగానే ఆమె వాహనం కాలం తో పాటు ముందుకు సాగి

కనుమరుగయింది. కనుచూపు మేర వరకు అతడి అలా చూస్తూనే ఉండిపోయాడు. మర్చిపోలేని మధురమయిన ఊహలు, మనసులో అలజడి రేపే సమయంలో , అవి కళ్ళముందు సాక్షాత్కరిస్తే వాటి నుండి తప్పించుకోవడం సులభం కాదు, ప్రేమికులకు అది దాదాపు అసాధ్యమే అని చెప్పాలి.

మళ్ళీ తనని చూసే అపూర్వ క్షణం కోసం నిరీక్షిస్తుంటాడు.

కొద్దీ రోజుల గడిచిన తర్వాత. . . . . . . .

అంగ్లేయలులకు భారతీయపాలకులు సామంతులుగా ఉన్నందుకు నిర్ణీత మొత్తం, కప్పంగా చెల్లించవలసి వచ్చేది. ఎప్పటిలాగే ఈసారి కూడా చెల్లించాల్సిందిగా వారినుండి రుద్రకోట్ సంస్థానానికి లేఖ అందుతుంది. సేనాధిపతి ఆ లేఖను జయదేవ్ కి అందిస్తాడు, దాన్ని చదివిన అనంతరం అతడి మనస్సులో ఒక ఆలోచన మెదులుతుంది. సేనాధిపతిని  ఒకరిద్దరు సైనికులను, తోడుగా తీసుకుని, రెసిడెన్సీ కి వెళతాడు.  దూరంనుండే ఎవరైనాసరే తన ఉనికిని గుర్తించేవిధంగా, బారీతనం, రాచరికపు దర్పంతో చాలా హుందాగా ఉంది. చాలామంది రాజులు, సంస్థానదీశులు, జమీందార్లు, కప్పం చెల్లించడానికి, ఇతర పనుల నిమిత్తం వచ్చిపోతూ ఉంటారు. అక్కడ పనిచేసే వాళ్ళలో ఆంగ్లేయులతో పాటు భారతీయులు కూడా ఉన్నారు, వారు ముఖ్యంగా రుద్రకోట్ పరిసరాలకు చెందినవారు. వారికి జయదేవ్ తెలుసు, ఆయనను చూసి మర్యాద పూర్వకంగా నమస్కరించి సగౌరవంగా ఖజానా అధికారి వద్దకు తీసుకెళతారు. అక్కడ ఉన్న అధికారిని జయదేవ్ గురుంచి చెప్పగానే అతడు గౌరవంగా నమస్కరించి కూర్చోవలసిందిగా కోరగా, జయ్ అతడి కోరికను మన్నించి అక్కడఉన్న

ఆసనంపై కూర్చుంటాడు. ఆఅధికారి ఒక ఆంగ్లేయుడు అయినప్పటికీ జయదేవ్ పట్ల అమితమైన మర్యాద కనబరుస్తునాడు, బహుశా అతడు ధనం చెల్లించడానికి వచ్చినందుకేమో. తనతో పాటు వచ్చిన సైనికులు, వారు తెచ్చిన బారీ పెట్టెలను అక్కడ ఉంచుతారు. ఖజానా అధికారి వాటిని తెరచిచూసి సంతృప్తి చెందుతాడు. జయదేవ్ మనస్సులో యువరాణి  లారా కనీసం ఒక్కసారైనా కనిపిస్తే బాగుండు అని పదేపదే అనిపిస్తుంది, అతడి మనసు ఆమెను చూడాలని ఎంతగానో ఆరాటపడుతుంది. ఇకనేను వెళ్లివస్తాను అని అతడికి వీడ్కోలు చెప్పి, జయ్ పైకి లేస్తాడు.

ఆ అధికారి రెసిడెన్సీ వచ్చినందుకు, చాలా సంతోషంగా ఉందని, ఒక్కసారి తమ ఆథిత్యాన్ని స్వీకరించి వెళ్లాల్సిందిగా కోరడంతో, తనకి పెద్దగా ఇష్టం లేకపోయినప్పటికీ, యువరాణీ కనిపిస్తుందేమో అన్న చిన్న ఆశతో సరే అంటాడు. అతడు జయదేవ్ ని రెసిడెన్సీ ప్రధాన హాల్ కి తీసుకువెళతాడు.దాన్ని చూసి జయ్ చాలా సంభ్రమాశ్చర్యాలకు లోనవుతాడు, ఇంత బారీ నిర్మాణాన్ని అతడు అంతవరకూ చూడలేదు, బారీతనంతో పాటు అందమయిన అలంకరణ ఆకట్టడానికి ప్రాణం పోసింది. నేలపై పరచిన రంగురంగుల తివాసీలు, జీవకళ ఉట్టిపడే అద్భుతమైన శిల్పాలు,  బ్రిటష్ రాజవంశస్తులు, అధికారుల, తైలవర్ణ చిత్రపటాలు.   చూడటానికి చాలా ఆహ్లాదకరంగా ఉంది. అలా వారు నడుచుకుంటూ హాల్ లో ఉన్న డైనింగ్ టేబిల్ వద్దకు వచ్చారు. జయదేవ్ అక్కడ కూర్చుని, అటూ, ఇటూ చూస్తూ యువరాణి ఎప్పుడెప్పుడు కనిపిస్తుందా అని ఆత్రుతతో ఎదురుచూస్తుండగా, ఆంగ్లేయ అధికారి, రెసిడెన్సీ గొప్పదనం, దాన్ని నిర్మించిన తీరు, ఇతర అంశాల గురుంచి చెప్పసాగాడు, అతడు చెప్పే విషయం అతడికి ఏమాత్రం ఆసక్తిని కలిగించనప్పటికీ ఆవిషయం బయటకి తెలియకుండా

వింటున్నట్టు నటించసాగాడు. కొద్ది క్షణాల అనంతరం ఒక సేవకుడి, తాజా పళ్ళరసాన్ని ఒక వెండి పాత్రలో తీసుకుని వచ్చాడు. ఆంగ్లేయ అధికారి అపాత్రలను తీసుకుని జయ్ కి అందించాడు. అలా వారు పళ్ళరసం తాగుతూ మాట్లాడుకోసాగారు. ఎదో ఒక పని నిమిత్తం అటుగా వచ్చిన మంజరి అక్కడ జయదేవ్ , అధికారి ఇద్దరూ మాట్లాడుకోవడం చూసి పరుగులాంటి నడకతో ఈ విషయం యువరాణీ గారికి చెప్పాలని, ఆమె గదికి వెళ్ళింది.

మంజరి వెళ్ళేసరికి యువరాణీ గారు తాను చిత్రించిన తన తండ్రిగారి చిత్రపటానికి తుదిమెరుగులు దిద్దుతుంది, మంజరి జయదేవ్ అక్కడకి వచ్చాడని చెప్పగా, ఆ వార్త యువరాణి కి నమ్మశక్యం కాదు. కానీ తను పదేపదే చెప్పడంతో నిజమేమో అనిపిసుంది, ఒకసారి వచ్చి చూడమని మంజరి చెప్పగా , నువ్వు వెళ్ళు, నేను వస్తాను అని చెప్పింది. యువరాణి ఉత్సాహం, పరుగులు తీసే నదిలా ప్రవహించసాగింది, బహుశా అది అతడి ప్రేమ తీరం చేరడానికేమో. యువరాణి ఆహాల్ లో ఉన్న మెట్ల పై భాగం దగ్గరికి వచ్చేసరికి మంజరి అక్కడే నిలబడి ఉంది. అప్పుడు ఆమె జయదేవ్ ని చాలా రోజుల అనంతరం చూసింది, అప్రయత్నం గా అటుఇటు చూస్తూ అతడు కూడా ఆమెను చూసాడు. ఇన్నాళ్ళు సాగిన నిరీక్షణ ఒక్కసారిగా దూరమైనట్లు, వారి కళ్ళు పరస్పరం సంభాషించుకోసాగాయి. ఒక ఆహ్లాదకరమైన చిరునవ్వు వారిద్దరి పెదాలపై విరిసింది. అలా వారు కొన్ని క్షణాలపాటు ఒకరినొకరు చూసుకుంటూ గడిపారు. అనంతరం భారంగా జయదేవ్ అక్కడి నుండి బయలుదేరాడు. ఇంతలో యువరాణి పరుగులాంటి నడకతో అక్కడినుండి వెళ్లిపోయింది. తనతోపాటు ఉన్న అధికారికి వీడ్కోలు పలికి గుర్రంపై ఎక్కి ముందుకు సాగుతూ ఎందుకో వెనక్కి తరిగిచూడగా, రెసిడెన్సీ మేడపై నుండి యువరాణి అతడివైపే చూస్తుండటం

కనిపిస్తుంది. అంటే ఇందాక తను పరుగెత్తుతూ వచ్చింది, మేడపై నుండి తనని చూడటం కోసమేనని అతడికి అర్ధమవుతుంది. ఆమెవైపు వీడ్కోలు చెబుతున్నట్లుగా చూసి అక్కడినుండి వేగంగా రుద్రకోట్ వైపు సాగిపోతాడు. జయ్ ని మళ్ళీ చూడటం, రాణీగారికి అమితమయిన ఆనందాన్ని కలిగించింది, అతడు తనని చూడటానికే అక్కడికి వచ్చాడని ఆమెకు స్పష్టంగా అర్ధమైంది. అతడు కూడా తనలాగే ఆలోచిస్తున్నాడెమో అనిపిస్తుంది. తన కోరిక అనుకోని విధంగా నెరవేరడం తను అస్సలు ఊహించలేదు. తన స్నేహానికి జయదేవ్ చాలా గౌరవవైనదిగా, విలువయినదిగా జయ్ భావిస్తున్నాడని తెలుసుకుంటుంది. అతడి గురంచి ఆలోచిస్తూ నిరాశ చెందిన తనకి, ఒక కొత్త ఉత్సాహం దానితో పాటు కొంత ధైర్యంకూడా వస్తుంది. యువరాణి ని అలా చూసి మంజరి సంతోషిస్తుంది, ఆమె ప్రవర్తన ద్వారా ఆమె మనస్సులోని భావాలను కొంతవరకు గ్రహిస్తుంది. రాణీగారిని ఈ మధురభావనలు ఉక్కిరిబిక్కిరి చేస్తుండగా వాటి నుండి తప్పించుకోవడానికి కాబోలు అన్నట్లుగా తన ఏకాగ్రతను జయ్ చిత్రపటాలను గీయడానికి ఉపయోగిస్తుంది.

రోజులు గడిచేకొద్దీ వారిద్దరి మనసులలో ఉన్న స్నేహం రూపాంతరం చెంది ప్రేమగా మారుతుంది. ఒకరి గురుంచి ఒకరు ఆలోచిస్తూ సమయం వెళ్ళదీస్తుంటారు. ఒకరోజు సాయంత్రం జయ్ పావురాలకు మేత వేస్తూ ఉండగా తన కోసం ఎవరో వచ్చారని సేవకుడు చెప్పడంతో, ఎవరై ఉంటారు అనుకుని, సరే రమ్మని చెప్పు మేము కలుస్తాం అని బదులిస్తాడు. కొన్ని నిమిషాల తర్వాత దర్బార్ హాల్ లో ఉన్న జయ్ వద్దకి మంజరి వచ్చి రాజావారికి ప్రణామము అంటూ వినయంగా నమస్కరిస్తుంది. ఆశబ్దం విని ఆవైపుగా ఉన్న మంజరిని చూసి ఒకింత ఆశ్చర్యపోతాడు. అతడు ఆమెను గతంలో ఒకటి రెండు సార్లు

చూసినందు వల్ల ఆమె యువరాణీ గారి పరిచారిక అనే విషయం వెంటనే గ్రహించాడు. మంజరి యువరాణీ గారు పంపిన లేఖని మర్యాదపూర్వకంగా జయదేవ్ ని అందించి, అతడు వెళ్లాల్సిందిగా చెప్పడంతో ఆమె అక్కడినుండి వెనుదిరుగుతుంది. రాణీగారు పంపిన లేఖను అపురూపంగా తడిమి చూసి, ఒక రకమయిన ఉద్వేగానికి లోనవుతాడు. నెమ్మదిగా లేఖను తెరచి చదవడం ప్రారంబిస్తాడు.

ప్రియమైన రుద్రకోట్ రాజాగారికి. . . . . . . . . . . . . . . . . .

యువరాణీ లారా రాయునది.  ఆపదలో ఉన్నపుడు నా ప్రాణాలు రక్షించినందుకు కృతజ్ఞతలు. ఆ సమయంలో మీరు చూపిన ధైర్య సాహసాలు అజేయం. ఆవిధంగా మీరు నన్ను కాపాడుతారని అస్సలు ఊహించలేదు. నేను గీసిన చిత్రపటం మీకు నచ్చిందని భావిస్తాను.  మీ మాటతీరు, ప్రవర్తన, నాకు ఎంతగానో నచ్చాయి, మీ స్నేహం పొందినందుకు, చాలా ఆనందంగా ఉంది.

మీ నుండి వచ్చే సమాదానం కోసం ఎదురుచూస్తుంటాను.

లేఖను చదవడం పూర్తి చేయగానో జయదేవ్ ఒక్కసారి గట్టిగా శ్వాస పీల్చుకుంటాడు. రాణీగారి లేఖకు బదులు రాసి పంపుతాడు.

మరోవైపు జయదేవ్ నుండి ప్రత్యుత్తరం, కోసం ఎదురుచూస్తున్న రాణీగారు ఆత్రుతగా తెరచి చదవడం ప్రారంబిస్తుంది.
ప్రియమైన రాణీగారికి. . . . . . . . . . . . . . . . . .

మీ అభిమానానికి ధన్యవాదాలు. మీనుండి ఈవిధంగా లేఖను అందుకోవడం చాలా సంతోషంగా ఉంది. మీప్రాణాలు కాపాడటం కోసం నేను అంత పెద్ద సాహసం ఎలా చేసానో తెలియడం , బహుశా అప్పుడు మీరు ఉన్న ప్రాణాపాయ పరిస్థితులు నన్ను ఆ విదంగా ప్రేరేపించి ఉండవచ్చు. మీరు నాకు అందించిన చిత్రపటం నాకు చాలా అపురూపమైనది, వెలకట్టలేనిది. మీరు చిత్రించిన విదానం చాలా స్పష్టంగా , సజీవంగా ఉంది. అంతకు ముందు నన్ను కేవలం ఒకటి రెండు సార్లు మాత్రమే చూసిన మీరు పోలికలన్నీ అదే విధంగా చిత్రించడం అద్భుతం. చిత్రలేఖనం లో మీప్రతిభ అపూర్వం.

మీ స్నేహం పొందటం చాలా సంతోషం.

ఇట్లు
జయదేవ్.

ఈవిధంగా జయ్, మరియు రాణీగారు తరుచుగా లేఖల ద్వారా సంభాషించుకుంటారు.

క్రమంగా ఒకరికొకరు ఈలేఖల ద్వారా మరింత దగ్గరవుతారు, వారి మధ్య సాన్నిహిత్యం బాగా పెరుగుతుంది.

జయదేవ్ ని చూసి చాలా రోజులు గడిచిపోవడంతో అతడిని మళ్ళీ చూడాలనే కోరిక మొదలై అది తీవ్రంకాసాగింది. జయ్ ని చూడాలనే కోరికను ఒక లేఖ

ద్వారా వ్యక్తపరుస్తుంది. తనని కలవడానికి రెసిడెన్సీ కి రాత్రి సమయంలో ఎవ్వరికీ తెలియకుండా రావాల్సిందిగా కోరుతూ అందుకు సంబందించిన వివరాలు లేఖలో రాయడం జరుగుతుంది. లేఖని చదివిన జయదేవ్, యువరాణీ గారిని కలవాలని నిర్ణయించుకుంటారు. అది అతడి ప్రాణాలకు ప్రమాదం కలిగించే , సాహసం. అతడి రాకను రెసిడెన్సీ లో ఎవ్వరూ గమనించినా అదే అతడి జీవితంలో చివరిరోజు కావచ్చు. ఈఆలోచనలన్నీ మసులో సుడులు తిరుగుతుంటాయి, కానీ రాణీగారిని చూడాలనే కోరిక వాటన్నిటినీ అధిగమించింది.

సమయం: దాదాపు అర్ధరాత్రి

ప్రదేశం రెసిడెన్సీ.

రుద్రకోట్ నుండి జయదేవ్ రెసిడెన్సీ వైపుగా గుర్రంపై వేగంగా సాగిపోతుంటాడు. కొన్ని నిమషాల అనంతరం అతడు రెసిడెన్సీ వెనకవైపుకు దాదాపు సమీపంలోకి వస్తాడు, సమీపంలో ఉన్న పొదలలో గుర్రాన్ని విడిచిపెట్టి, కొద్దిదూరం ముందుకు నడుస్తాడు. ఎదురగా ఎత్తుగా ఉన్న ప్రహారీగోడను ఎక్కి అవతలికి దూకి , మెల్లగా అటూఇటూ చూస్తూ నడుచుకుంటూ లోపలికి ప్రవేశిస్తాడు. రాత్రి సమయం కావడం, సైనికులందరూ పడుకుని ఉంటడం, పైగా అది కట్టడం వెనకభాగం కావడం వల్ల ఎవ్వరూ కూడా అతడి రాకను గమనించలేదు. యువరాణీ లేఖలో సూచించిన విధంగా ఒక్కొక్క గదీ దాటుకుంటూ చివరకు యువరాణీ గదికి వెళ్లి నెమ్మదిగా తలుపు తడతాడు.

కొన్ని క్షణాల తర్వాత యువరాణి తలుపు తెరచి, చిరునవ్వుతో అతడిని లోపలికి ఆహ్వానిస్తుంది. అతడు గది లోపలికి వెళ్ళిన వెంటనే తలుపులు మూస్తుంది. రాణీగారి గది చాలా విశాలంగా ఉంది, గదికి ఒక ప్రక్కగా పెద్దమంచం, దానికి

నలువైపులా పలుచని తెరలు,  దానికి ప్రక్కగా ఒక పియానో దానికి ప్రక్కగా ఒక కిటికీ ఉంది. పరిమళభరితమైన సువాసన గదంతా వ్యాపించి ఉంది. ఇద్దరూ ఒకరినొకరు చూసుకుంటూ అలాగే నిలబడిఉంటారు.   వారిద్దరి మధ్య మౌనం చోటుచేసుకుంది. జయ్ ని చూసి రాణీగారి బుగ్గలు, సిగ్గుతో ఎరుపెక్కుతాయి. ఇద్దరి మనసులలో ఒక రకమయిన బిడియం, మొహమాటం చోటుచేసుకోవడం వల్ల వారు ఏమీ మాట్లాడలేకపోతారు. చివరకి ఆమె చొరవ తీసుకుని మాట్లాడుతుంది. అలా వారు కొంతసేపు గడిపాక రాణీగారు తాను గీసిన చిత్రపటాలు చూపిస్తుంది. రకరకాల చిత్రాలు, రంగురంగులలో అవన్నీ అతడివే, అవి చూసి ఆమెకు తనంటే అభిమానంతో పాటు మాటల్లో చెప్పలేనంత ఇష్టం కూడా ఉందని తెలుస్తుంది. ఆతర్వాత అతడు అక్కడినుండి బయలుదేరతాడు, రాణీగారు తలుపు దాకా వచ్చి వీడ్కోలు పలుకుతుంది. అక్కడినుండి బయలుదేరి రుద్రకోట్ కి చేరుకుంటాడు.

# 9. ప్రేమ ఒక యుద్ధం

యువరాణీగారు, జయ్ లేఖల ద్వారా సంభాషించుకోవడం, మంజరి వారిద్దరి మధ్య రాయబారి లా పనిచేయడం అతడి సేనాధిపతి గమనిస్తాడు. అతడు జయ్ కి అత్యంత విదేయుడు. దృడమయిన వజ్రంలా ఉండే తమ రాజావారు, రోజురోజుకి సున్నితమయిన పుష్పంలా మారడం అతడు గమనించాడు. అతడు గతంలో లాగా యుద్ధవిద్యలను సాదన చేయడం లేదు. యువరాణి గురుంచి ఆలోచించడం, లేఖలు చదవడం, వాటికి తిరిగి బదులివ్వడం, పావురాలకు మేత వేస్తూ కాలక్షేపం చేయడం అతడికి తెలుస్తుంది. జయ్ లోని సమరోత్సాహం రోజు రోజుకి తగ్గిపోవడం అతడు గమనించాడు. ఈపరిణామాలు ఇక్కడికి దారితీస్తాయో నని అతడిలో భయం మొదలవుతుంది. ఎలాగైనా సరే రాజావారి మనసు మార్చి తరిగి లక్ష్యం వైపు వెళ్ళేవిధంగా చేయాలనుకుంటాడు.

ఒక సాయంత్రం జయ్ అంతరంగిక మందిరంలో సేనాదిపతిలో సమావేశమౌతాడు.

"ప్రభూ ఈమధ్య కాలంలో మీ ప్రవర్తనలో చాలా మార్పు వచ్చింది. దానికి కారణం ఆంగ్లేయ రాణీ గారి స్నేహం. ఆంగ్లేయులకు బద్దవిరోదిగా ఉండేమీరు, ఇలా ఆంగ్లేయ యువతితో స్నేహంగా ఉండటం నమ్మలేకపోతున్నాను. మీస్నేహం భవిష్యత్తులో చాలా విపరీతమైన పరిణామాలకు దారి తీయవచ్చు. ఇది మనకి, మన రాజ్య శ్రేయస్సుకి అంత మంచింది కాదు. యువరాణికి దూరంగా ఉండి,

గతంలో మాదిరిగా పోరాటానికి సన్నద్ధం కావాల్సిందిగా నా  కోరిక" అంటూ ముగిస్తాడు.

అతడి మాటలు విన్న అనంతరం అవి సమంజసంగానే అనిపిస్తాయి. తాను రోజురోజుకి రాణీగారికి మానసికంగా దగ్గరవుతున్నాడు.

కొద్దిసమయం గడిచిన తర్వాత జయ్ అతడి మాటలకు జవాబిస్తాడు. బ్రిటీష్ యువరాణీ తనకి మంచి స్నేహితురాలని, ఆమెపై తప్ప మిగిలిన బ్రిటీష్ వారిపై తన అభిప్రాయం అలాగే ఉందని, అది ఎప్పటికీ మారదని, తన పోరాటస్ఫూర్తి విషయమై ఎటువంటి సందేహాలు వద్దని, గతంలో లాగానే తను ఎప్పటికీ స్వాతంత్రం కోసం పోరాటం సాగిస్తానని చెబుతాడు. అతడి మాటలు అనేక సందేహాలతో కొట్టుమిట్టాడుతున్న సేనాదిపతికి ఓదార్పు నిస్తాయి.

చాలా కాలం అనంతరం విప్లవ కార్యక్రమాలు తరిగి ప్రారంభం అవుతాయి. అందుకు సంభందించిన వర్తమానం తులసీరాం నుండి అందుతుంది. పునఃపోరాటానికి సంబందించిన పక్రియ పారంభం అయ్యిందని, వారి రహస్య స్థావరంలో, విప్లవ యోదుల సమీకరణ, కొత్తగా చేరిన యోదులకు అవసరమైన, అన్ని రకాల యుద్ధ శిక్షణలు వేగంగా కొనసాగుతున్నాయని, బీకర పోరాటానికి, శారీరకంగా, మానసికంగా సిద్దం కమ్మని ఆలేఖ సారాంశం. ఆతర్వాత జయ్ పూర్తిస్తాయి యుద్ధవిద్యల సాధనలో మునిగిపోతాడు. భుజంపై గాయం అనంతరం అతడు, ఎటువంటి సాదన చేయలేదు. అభ్యాసం లోపించడం వల్ల అతడి సాధనలో మునుపు ఉన్న వేగం లేదు, చాలా వరకు తగ్గిపోయింది. ఈపరిణామం అతడికి ఒక పెద్ద అవమానం గా తోచింది. రోజులతరబడి

అదేపనిగా సాదన చేస్తూ తన పూర్వపు శక్తి సామర్థ్యాలను తిరిగి సాదించగలిగాడు.

తులసీరాం కి ఒక గూడాచారి ద్వారా అత్యంత విలువయిన సమాచారం అందుతుంది. కలకత్తా నుండి ఆయుధాలతో నిండిన ఒక రైలు కాన్పూర్ సమీపంలో గల ఒక కంటోన్మెంట్ స్టేషన్ కి వస్తుందని, అక్కడ నుండి వాటిని వేరువేరు ప్రాంతాలకు
తరలించబోతున్నారని తెలుస్తుంది. అప్పటికే ఆయుధాల లేమితో సతమతమౌతున్న విప్లవకారులకు ఇది ఒక చక్కటి అవకాశంగా గా తోస్తుంది. ఈరైలును లూఠీ చేసినట్లయితే భారీమొత్తంలో ఆయుదాలు సమకూర్చుకోవచ్చు. ఇందుకు సంభందించిన వ్యూహాలను రూపొందించడం లో వారు పూర్తిగా నిమగ్నమైపోయారు.

*****

స్థలం: హౌరా రైల్వే స్టేషన్, ప్రాంగణం
కలకత్తా నగరం, పశ్చిమ బంగ రాష్ట్రం.
బ్రిటీష్ ఇండియా

కలకత్తా రైల్వే స్తేషన్, బ్రిటీష్ వారు నిర్మించిన ఒక పెద్ద , ముఖ్యమయిన రైల్వే స్టేషన్, మరియు జంక్షన్. అప్పటి బ్రిటీష్ ఇండియాలోని ఇతర ముఖ్య నగరాలను, రేవుపట్టణాలను చేరుకోవడానికి ఇక్కడి నుండి రైలు మార్గం వేయబడింది. బ్రిటీష్ వారి పాలన, ఇతర విషయాలు ఆయుధాలు, సైనిక దళాల తరలింపులో రైల్వేలు ఒక ముఖ్యమైన పాత్రను నిర్వహించాయి. ఏడవ నంబరు

ప్లాట్ ఫాం చాలా కోలాహలంగా ఉంది, సైనికులు, బ్రిటీష్ అధికారులతో సందడిగా ఉంది. ఎనిమిది బోగీలు కలిగిన ఆ ప్రత్యేక రైలు నిండా, తుపాకులు, తూటాలు, మందుగుండు, బాంబులు, కొద్దిమొత్తంలో చిన్నపాటి ఫిరంగులు నింపబడిఉన్నాయి. రోడ్డు మార్గంలో ఆయుదాల తరలింపు కంటే, రైలు మార్గం అత్యంత సురక్షితమైనది.  ఈవిషయం వారు చాలా రహస్యంగా ఉంచడం వల్ల ఎవ్వరికీ తెలియకపోవచ్చు. రైలుకు కాపలాగా సాయుదులైన 20 మంది సుశిక్షితులైన సైనికులు ప్రతి బోగీలోను ఉంటారు. ఆకుపచ్చ జండా ఊగడంతో నిశబ్దాన్ని చీలుస్తూ, పొగలు కక్కే స్టీం ఇంజిన్ గల ఆరైలు గట్టిగా కూతలు పెడుతూ వేగంగా ముందుకు సాగిపోయింది.

కలకత్తాను దాటి, గయా, వారణాసి, అలహాబాద్,  ఫతేపూర్ నగరాలన్నీ ఒక్కొక్కటికీ దాటుకుంటూ దాదాపు 18 గంటల ప్రయాణం అనంతరం  ఆరైలు కాన్పూర్ నగరానికి  60కి.మీ దూరంలో వేగంగా పరుగులు తీయసాగింది. కొద్ది దూరంలో వారికోసం ఒకప్రమాదం వేచిఉంది అనే సంగతి అప్పుడు వారికి ఏమాత్రం తెలియదు.

రైలు వస్తున్న దారిలో కొన్ని మైళ్ళ దూరంలో భారీసంఖ్యలో విప్లవకారులు మొహరించి ఉన్నారు. వారిలో తులసీరాం, జయ్, అతడి సేనాధిపతి, నమ్మకస్తులైన ఇతర సైనికులు , అనేక మంది ఉన్నారు. వారంతా రెండు బృందాలుగా విడిపోయి పట్టాలకు రెండువైపులకు చేరి రైలు రాకకోసం ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. కొన్ని నిమిషాల తర్వాత వారి నిరీక్షణ ఫలించి  పొగలు కక్కుతూ రైలు అటువైపుగా రాసాగింది. రైలు శబ్దం విని వారంతా ఒక్కసారిగా అప్రమత్తమై రెండువైపుల నుండి దాన్ని వెంబడిస్తారు. కొంతమంది విప్లవకారులు

గుర్రాలను రైలుకి దగ్గరగా తీసుకువెళ్ళి దానిలోకి ప్రవేశించాలని ప్రయత్నిస్తారు. ఈఅలికిడి, శబ్దాలకు, బ్రిటీష్ సైనికులు వీరి రాకను పసిగట్టి కాల్పులు జరుపుతారు. కొంతమందికి తూటాలు తగిలి నేలరాలిపోతారు అయినప్పటికీ మిగిలిన వారు పట్టు వదలకుండా రైలు ని వెంబడించి దాని ఎక్కాలని ప్రయత్నిస్తూనే ఉన్నారు. రానురాను కాల్పుల తీవ్రత అధికం కావడంతో విప్లవకారులు ప్రతిదాడి చేయడం మొదలుపెట్టారు, తుపాకులు, విషపు బాణాలతో వారిపై విరుచుకుపడసాగారు. రెండు పక్షాల మధ్య హోరాహోరీ గా పోరాటం సాగుతుంది. తులసీరాం, వారిపై బాణాలతో అదేపనిగా దాడిచేసి తీవ్రనష్టం కలిగిస్తాడు. ఇంతలో పెద్దశబ్దంతో రైలుకి సమీపంలో బాంబులు పేలి దట్టమైన పొగలు అలుముకుంటాయి, ఇదే అదునుగా చాలా మంది విప్లవకారులు రైలులోకి ప్రవేశింది సైనికులతో ముఖాముఖిగా పోరాడుతుండగా, ఇంకొందరూ రైలును ఆపడానికి ఇంజిన్ ముందు భాగం వైపు దూసుకేల్తారు. వారిని ఒక సైనికుడు గమనించి కాల్చి చంపుతాడు. రైలు వేగంగా కాన్పూర్ వైపుకి దూసుకుపోసాగింది. జరుగుతున్న పరిణామాలను చూసిన జయదేవ్ మనస్సు ఆందోళనలతో నిండిపోయింది. వెంటనే రైలును ఆపకపోతే దాన్ని లూఠీ చేయడం కష్టమని బావించి తన గుర్రాన్ని వేగంగా ఇంజిన్ వైపుకి పరుగులు తీయిస్తాడు. అక్కడ ఉన్న్న సెంట్రీ ఇతడి రాకను గమనించి కాల్పులు జరపగా, జయ్ వాటినుండి చాకచక్యంగా తప్పించుకుని అతడిని హతమారుస్తాడు. ఇంజిన్లోకి ప్రవేశించి అందులో డ్రైవర్ ని చంపుతానని బెదిరించి, రైలు ఆపాల్సిందిగా కోరతాడు, ఆవ్యక్తి బ్రేక్ వేయడంతో ఒక్కసారిగా పెద్దశబ్దంతో రైలు ఆగిపోతుంది. రైలు ఆగిఆగడంతోనే జయ్ అతడిని గొంతుకోసి చంపుతాడు.

రైలు ఆగిపోవడంతో అప్పటిదాకా గుఱ్రాలపై వెంబడిస్తున్న సాయుదులు, ఒక్కసారిగా లోపలికి ప్రవేశించి మిగిలిన కొద్దిపాటి సైనికులను చంపుతారు. బోగీలకు ఉన్న తాళాలను పగులగొట్టి అందులో ఉన్న ఆయుధాలను చూసి సంతృప్తి చెందుతారు. తులసీరాం ఆదేశాలతో విప్లవకారులు, ఒక్కో బోగీ తెరచి అందులో ఉన్న ఆయుదాలు బయటకు తీసి గుఱ్రాలపై వారికి స్థావరానికి తరలిస్తుంటారు. చాలామంది చనిపోవడం వల్ల ఒక్కొక్కరు వీలయినన్ని ఆయుధాలు తరలించినప్పటికీ ఇంకా కొన్ని మిగిలేఉంటాయి ఫిరంగుల లాంటివి. వీలయినంత వరకు ఆయుదాలన్నిటినీ తరలించి రైలుని పేల్చివేసి అక్కడి నుండి వెళ్లిపోతారు.

*****

కాన్పూర్ కంటోన్మెంట్ వద్ద అధికారులు చాలా ఆందోళనగా ఉన్నారు. అప్పటివరకు అక్కడికి రావాల్సిన రైలు ఇంకా రాలేదు. సమయం గడిచిపోతున్న దాని జాడలేదు. క్షణక్షణానికి వారిలో ఆందోళన, అసహనం రెట్టింపు కాసాగింది. ఫతేపూర్ రైల్వే స్టేషన్ నుండి వారికీ వచ్చిన సమాచారం ప్రకారం రైలు చాలా సేపటి క్రితమే అక్కడి నుండి వెళ్ళిపోయింది. ఏదో జరగకూడని సంఘటన జరిగిందని వారికి అర్ధమై రైలుని వెతుక్కుంటూ ఫతేపూర్ వైపుగా సాగిపోతారు. అలా వెళ్ళిన వారికి అక్కడ ఒక దృశ్యం మొదడు మొద్దుబారిపోయేలా చేసింది. రైలు మొత్తం మంటల్లో తగలబడసాగింది.

సుధీర్ఘమైన విరామం అనంతరం తిరిగి కదనరంగం లోకి అడుగుపెట్టడం జయ్ కి కొత్త స్ఫూర్తి నిచ్చింది, ఏదేమైనా వారు అనుకున్న విధంగా ఆయుధాల రైలు ని విజయవంతంగా లూఠీ చేసారు, కానీ ఈప్రయత్నం లో చాలా మంది, తన సహచరులు వీరమరణం పొందటం చాలా భాధాకరం. కానీ తన మాతృభూమి

స్వేచ్ఛా వాయువులు పీల్చాలంటే  ఇలాంటి త్యాగాలు చేయవలసిందే దీనికి ఎవ్వరూ అతీతులు కాదు చివరికీ తను కూడా.  ఎప్పటిదాకా వారు చేసిన అన్ని దాడులలో దాదాపు అన్ని సఫలం అయ్యాయనే చెప్పాలి. కానీ ఈ పరిస్థితి ఇక ఎంతోకాలం కొనసాగాకపోవచ్చు. జీవించిఉన్నంత వరకు పోరాడటమే తన కర్తవ్యం , తాను దానికి బద్దున్ని అని మనసులో గట్టిగా నిర్ణయించుకున్న అనంతరం, అతడిని ఆవరించిన నిరాశ, నిర్లిప్తత, మెల్లగా అతడినుంది దూరం అయ్యింది.

తరువాత చెయ్యబోయే దాడి, అందుకు సంబందించిన ప్రణాళికలు, వ్యూహరచన, యుద్ధవిధ్యల శిక్షణ మొదలైన పనులతో ఏమాత్రం తీరిక లేకుండా ఉంటాడు. అతడి మనసులో యువరాణి తాలుకూ ఆలోచనలు చుట్టుముట్టినప్పటికీ వాటికీ అంత ప్రాదాన్యం ఇవ్వకుండా, తనని మరచిపోవాలని భావిస్తాడు. రోజులు గడిచేకొద్ది యువరాణి తాలూకు ఆలోచనల నుండి నెమ్మదిగా భయటపడతాడు.

స్థలం:   బ్రిటీష్ ఆర్మీ హెడ్ క్వార్టర్స్.
కాన్ఫరెన్స్ హాల్, కలకత్తా మహానగరం.
బ్రిటీష్ ఇండియా.

విప్లవకారుల వరసదాడులు, తిరుగుబాట్లతో ప్రభుత్వానికి చాలా నష్టం వాటిల్లింది. అనేక మంది సైనికులు చంపబడ్డారు. చందన్ ఘడ్, ఘజల్ పూర్, లాంటి ముఖ్యమైన ఆయుద స్థావరాలు, కాన్పూర్ కి పంపిన ఆయుధాల రైలు లూఠీ కి గురయ్యాయి. విచిత్రమైన విషయం ఏమిటంటే, తమకంటే అతితక్కువ ఆయుధబలం, వనరులు ఉన్న విప్లవకారుల కంటే, బ్రిటీష్ సైనికులే ఈదాడులలో

అధికంగా చనిపోయారు. ఈవిషయం వారికి పెద్ద అవమానం గా తోచింది. అందువల్ల ఈవిషయమై చర్చించడానికి ఒక అత్యవసర సమావేశం ఏర్పాటు చేయబడింది. సైన్యంలో ఉన్నత హోదాలో పనిచేసే చాలా మంది అధికారులు సమావేశంలో పాల్గొంటారు, వారిలో యువరాణీ తండ్రిగారయిన ఎడ్మండ్ కూడా ఉంటాడు. జరుగుతున్న దాడులు, తిరుగుబాట్లను ఎలా అణచాలి అనే విషయమై తీవ్రంగా చర్చించుకుంటారు. కొద్దిసేపటి అనంతరం ఇలాంటి సంఘటనలను సైనిక చర్య, వరుసదాడులతో మాత్రమే ఎదుర్కోగలమని అందరూ ఏకాభిప్రాయానికి వస్తారు.

జరిగిన అన్ని సంఘటనలలో నిఘా విభాగం వైఫల్యం ఉందని, విప్లవకారులు, ఊహించని విధంగా మెరుపు దాడులు చేయడం, దీని గురుంచి ఎటువంటి ముందస్తు సమాచారం లేకపోవడం ఒక ప్రదాన కారణం అని వారు గ్రహిస్తారు. అనుభవజ్ఞులైన గూడాచారుల కొరత ప్రభుత్వాన్ని తీవ్రంగా వేదిస్తుందని, అందువల్ల భారీ సంఖ్యలో గూడాచారులను నియమించాలనే అభిప్రాయానికి వస్తారు. అదేవిధంగా సైనిక దళాలు ఎక్కువగా కొన్ని వ్యూహాత్మక ప్రాంతాలలో మోహరించడం వల్ల, విప్లవ కారులు, అవి కాకుండా మిగిలిన ప్రాంతాలను లక్ష్యాలుగా చేసుకున్నారు. అనేక ముఖ్యమైన సైనిక స్థావరాలు, కంటోన్మెంట్, ల నుండి సైనికులకు దేశ నలువైపులా తరలించడం జరుగుతుంది. రెసిడెన్సీ లో ఉన్న 600 మంది సైనికులలో, 100 మినహా మిగిలిన వారందరూ ఇతర ప్రాంతాలకు తరలించబడ్డారు. సైనికులతో పాటు, రెసిడెన్సీ లో బద్రపరచిన, ఆయుధాలు, తూటాలు, ఫిరంగులు, మందుగుండు సామాగ్రి కూడా తరలించబడ్డాయి. అప్పటిదాకా సైనికులతో గంభీరంగా ఉన్న రెసిడెన్సీ ప్రాంతం ఒక్కసారిగా మూగబోతుంది.

*****

స్వతంత పోరాటానికి, యుద్ధవిద్యలు, వ్యూహాలతో ఊపిరి సలపనట్లుగా ఉన్న జయదేవ్ రాణీ గారి ఆలోచనల నుండి దాదాపు బయట పడతాడు. రెట్టించిన ఉత్సాహంతో సైనిక విద్యలను అభ్యాసం చేస్తుంటాడు. గత కొంతకాలంగా జడత్వంగా ఉన్న అతడి ప్రవర్తన తిరిగి చురుకుదనం సంతరించుకోవడంతో, అతడిలో వచ్చిన మార్పుకు సేనాధిపతి సంతోషించి, ఏదిఏమైనా సరే జయ్ మనస్సు లక్ష్యం వైపు నుండి గురి తప్పకుండా చేయాలని అనుకుంటాడు.

జయ్ ఆలోచనలతో రాణీగారిని ఒక రకమయిన శూన్యం ఆవరించింది. ఆమె మనసులో అతడి పట్ల ఉన్న స్నేహం పరిధులు దాటి అది ప్రేమగా మారింది రోజురోజుకి అది విస్తరించాసాగింది.అతడిని చూడాలని ఆమె ఎంతగానో ఆరాటపడసాగింది, అతడికి తన భావాలను అందమైన లేఖలుగా రాసి మంజరి ద్వారా పంపించసాగినది. ఎన్ని లేఖలు రాసిన జవాబు రాకపోవడం ఆమెను మరింత విషాదంలో ముంచింది. ఆమెలో ఉత్సాహం రోజురోజుకి క్షీణించసాగింది, పైకి మామూలుగా ఉన్న లోలోన విపరీతమైన అంతర్మదనం తనని వేదించసాగింది. అయినప్పటికీ ఆమె మసులో ఒక మూల ఎదో ఆశ తన భావాలను, స్వప్నాలను, సజీవంగా ఉంచడానికి కావలసిన ప్రేరణ అందిస్తుంది. ఈబాధలనుండి ఆమె చిత్రాలు, గీస్తూ, పియానో వాయిస్తూ స్వాంతన పొందసాగింది. రాణీగారు జయ్ కి రాసిన ఉత్తరాలు గతంలో లాగా అతడిని కలిసి స్వయంగా అందజేసే అవకాశం మంజరికి లేకుండా పోయింది. ఆ లేఖలన్నీ సేనాధిపతి జయ్ కి అందజేస్తానని తీసుకునేవాడు. కాని అతడు వాటి గురుంచి ఎంతమాత్రం జయ్ కి తెలియకుండా, వాటిని చదివి అగ్నికి ఆహుతి చేసేవాడు. అయినా కూడా తరచుగా మంజరి లేఖలతో రావడం అతడికి తీవ్రమయిన అసహనాన్ని కలిగించింది, అయినప్పటికీ అతడు, ఎప్పటిలాగే

మామూలుగా ప్రవర్తిస్తూ, ఆమె నుండి లేఖలు స్వీకరించేవాడు. రానూ రానూ అతడి వ్యవహారశైలిపై మంజరికి అనుమానం కలిగింది, అతడు లేఖలు నిజంగా జయదేవ్ కి అందించడంలేదని ఆమె బలంగా నమ్ముతుంది, ఒకవేళ అవి అతడికి చేరి ఉంటే కచ్చితంగా జవాబు వచ్చి ఉండేది. ఇదే విషయం రాణీ గారితో కూడా చెప్పింది, మంజరి మాటల్లో వాస్తవం ఉందని ఆమెకి కూడా అనిపించింది. ఏదిఏమైనా ఒక్కసారి జయ్ ని కలిస్తే అన్ని విషయాలు తెలియవచ్చు, అతడికి కలిసే క్షణం కోసం వారిద్దరూ ఆశగా నిరీక్షించసాగారు. రాణీగారికి రోజులు మరీ భారంగా గడుస్తున్నట్లు అనిపించసాగింది.

కొన్నిరోజులు గడుస్తాయి. . . . . . . . . . .

మంజరి జయ్ ని కలవడానికి పదేపదే ప్రయత్నించసాగింది. విప్లవ కార్యక్రమాలలో నిమగ్నమై ఉండటం వల్ల ఆమెకు అతడి దర్శనం లభించదు, అయినప్పటికీ నిరాశ చెందకుండా పదేపదే ప్రయత్నించసాగింది. ఆప్రయత్నాలు ఫలించి ఒక రోజు ఆమె జయ్ ని కలిసింది, ఆమెను చూసి జయ్ మనస్సులో తన జీవితానికి మాధుర్యం పంచిన వార్తాహరుడిని చూసిన భావన కలిగింది. మంజరి అన్ని విషయాలు అతడికి వివరించసాగింది, కలవడానికి తను చేసిన ప్రయత్నాలు, లేఖలు సేనాధిపతికి అందివ్వడం, యువరాణీ గారి పరిస్థితి అన్ని వివరంగా చెప్పుకుపోసాగింది. ఆమె మాటల ద్వారా యువరాణీ తనపై ఎంతో ప్రేమను పెంచుకున్నదని, తనని కలిసే క్షణం కోసం నిరీక్షిస్తుందని గ్రహిస్తాడు. అతడి మస్సు పొరలలో బందించబడిన అనురాగపు విహంగాలు ఒక్కసారిగా బంధనాలు తెంచుకుని స్వేచ్ఛగా ఎగిరిన భావన కలిగింది. అదేవిదంగా రాణీగారికి దూరంగా ఉండి, తనని బాదపెట్టాననే అపరాదభావం అతడిని

ధహించసాగింది. ఆమెను చూడకూడదు, ఆమె గురుంచి ఆలోచించకూడదని, తనకు, తాను విధించుకున్న స్వీయ బంధనాలు మెల్లగా కరిగిపోసాగాయి. అతడి మనస్సులో కూడా ఆమె పట్ల అంతులేని ప్రేమ ఉన్నదని గ్రహించాడు. ఒకరకమయిన భాధతో అతడి గుండె బరువెక్కింది.

అతడిని రాణీగారు రాసిన ఉత్తరాన్ని అందించి, మంజరి అక్కడి నుండి వేగంగా వెళ్ళిపోతుంది. చాలా సేపటివరకు ఉత్తరాన్ని అలా చూస్తూ ఆలోచిస్తూ ఉండిపోతాడు. చివరకి ఆఉత్తరాన్ని తెరచి పూర్తిగా చదువుతాడు. ఒక అమ్మాయి ఆవేదనకు అక్షరరూపంలా ఉంది. అందులో రాయబడిన కొన్ని పదాలు, మనం ప్రేమించే వ్యక్తులు, మన గురుంచి పట్టించుకోకపొతే కలిగే మానసిక వేదనకు అద్దంపట్టాయి. ఆఉత్తరం అతడిని ఎంతగానో కదిలించివేసింది. ఆఉత్తరం చదివి రెండురోజులు గడిచినా అతడి మనస్సులో ఆందోళన తగ్గలేదు, తన మనస్సు పోరాటం వైపు మరలింది, బుద్ది పోరాటం చేస్తూ, వీరుడిలా బ్రతకమని, అవసరమైతే వీరుడిలా మరణించమని చెబుతుంది, మనస్సు మాత్రం ఒక సారి వెళ్లి రాణీగారిని కలవమని చెబుతుంది. ఈసంఘర్షణకి ముగింపు పలకాలని భావించి, ఒక సాహసోపేతమైన నిర్ణయం తీసుకుంటాడు.

రెండురోజుల అనంతరం . . . . . . . . .

రెసిడెన్సీ ప్రాంతం, అర్ధరాత్రి సమయం.

రాణీగారిని కలవడానికి జయ్ రెసిడెన్సీ కి వెళతాడు. రెసిడెన్సీ వెనకవైపుకి వెళ్లి అక్కడ పరిస్థితి ఎలా ఉందో గమనించి చూడగా, గతంలో, మాదిరిగా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు, అంతగా లేవు. కనుచూపుమేరలో కొద్దిమంది

సైనికులు కాపలా కాస్తుంటారు. మెల్లగా రెసిడెన్సీ ప్రాంగణం లోకి ప్రవేశించి వెనకవైపుగా ఉన్న గదుల వైపుకి వెళతాడు. అలా ఆగదులలో నుండి ముందుకుసాగుతూ యువరాణీ గది వైపుకి వెళ్తుంటాడు. ఆగదిలో సైనికులు వాడే దుస్తులు, బూట్లు, టోపీలు కుప్పలుగా పడి ఉంటాయి. సాదారణంగా సైనికుల దుస్తులు, ఉతికిన అనంతరం అక్కడ ఉంచుతారు. తర్వాత ఎవరివి వారికి అందజేయడం జరుగుతుంది. అర్ధరాత్రి కావడం వల్ల గాడమైన నిశ్శబ్దం అలుముకుంది. జయ్ రాణీగారి గది తలుపు మెల్లిగా తడతాడు, కొద్దిసేపటి అనంతరం రాణీగారు తలుపుతెరచి చూసి ఆశ్చర్యపోయింది. ఆసమయంలో ఆమె ఎదురుగా ఒక సైనికుడు. అతడు అక్కడికి ఇందుకు వచ్చాడు అని చూస్తుండగా ఆసైనికుడి రెండుకళ్ళు తీక్షణంగా ఆమె వైపుకి చూస్తుండటం గమనించి ఒకింత కంగారుపడింది. టోపీ తలపై అడ్డుగా ఉండటం వల్ల ముఖం సరిగ్గా కనిపించడం లేదు. ఆమె ఇబ్బందిని గమనించిన ఆవ్యక్తి తన తలపై ఉన్న టోపీని తొలగించాడు. అతడు జయదేవ్.

రాణీగారు నోటమాట రాకుండా అలాగే నిలబడిపోయింది. కొద్ది క్షణాల అంతరం తేరుకుంది. ఆమె జయ్ అక్కడకి వస్తాడని అస్సలు ఊహించలేదు. కాలంతో పాటు జయ్ ని చూస్తాననే నమ్మకం కూడా కరిగిపోయింది. తన చేతిని నోటికి అడ్డంగా పెట్టుకుని తనలో ఉబికివస్తున్న సంతోషాన్ని బలవంతంగా అణచుకోసాగింది. అతడిని గట్టిగా కౌగిలించుకోవాలని ఉన్నా ఎందుకోగాని ఆపని చేయలేకపోయింది. జయ్ కూడా ఆమెను చూసి తీవ్రమైన ఉద్వేగానికి గురయ్యాడు. నిజానికి అతడికి ఆమె అంటే చాలా ఇష్టం ఉంది, కానీ అంతకంటే ఎన్నోరెట్లు ఎక్కువ ప్రేమ ఉందని ఆఉత్తరం చదివిన అనంతరం తెలుసుకున్నాడు. జయదేవ్ ని లోపలికి ఆహ్వానిస్తుంది, జయ్ లోపలికి వెళ్లి అక్కడ ఉన్న ఆసనం

మీద కూర్చున్నాడు. అతడి వేషదారణ బ్రిటీష్ సైనికుడిలా ఉంది, అతడి భారీకాయం, అందుకు తగినట్లుగా సరిపోయింది. రాణీగారు జయ్ కి ప్రక్కగా కూర్చుని ఉంది. ఆమె చెక్కిళ్ళు ఆమె ఆనందానికి ప్రతిబింబంలా మెరసిపోతున్నాయి. జయ్ వైపు సూటిగా చూడలేకపోతుంది. అతడు కొద్దిగా ఆమె వైపుకి జరగడంతో ఇద్దరూ మరింత సమీపంలోకి వచ్చారు. వారి శ్వాస ఉచ్వాసనిశ్వాసాలు గట్టిగా శబ్దం వినిపించసాగింది, వారిభుజాలు పరస్పరం రాసుకుని కొత్తకోరికలు చెలరేగాసాగాయి.

రాణీగారు నెమ్మదిగా అక్కడినుండి పరుగులాంటి నడకతో, పియానో వైపుకి పరుగుతీసింది. నెమ్మదిగా పియానో పై తన చేతివేళ్ళని కదిలించసాగింది. ఆమె చేతివేళ్లు వణకడం అతడు గమనించాడు, ఆమె ముఖంపై చిరుచెమటలు పట్టాయి. మంద్రమైన పియానో సంగీతం ఆగదిని మత్తులోముంచింది. అమెవైపుకి అలా చూస్తూ అతడు ఆమె సౌందర్యానికి ముగ్ధుడైపోయాడు. మెల్లిగా లేచి అప్రయత్నంగా ఆమె వైపుకు నడక సాగించాడు. అద్వితీయమైన ఆమె సౌందర్యాన్ని చూస్తూ నెమ్మదిగా తన చేతులతో యువరాణిని చుట్టేసి ఆమె మెడ వంపుపై ఒక ముద్దు పెట్టాడు. అంతే అప్పటిదాకా మ్రోగుతున్న పియానో ఆగిపోయింది. వర్షంలో చలిగాలికి ఊగుతున్న పూలతీగలా ఆమె నిలువెల్లా కంపించింది. ఆవెచ్చటి ముద్దుదాటికి చిగురాకులా నిలువెల్లా వణికిపోయింది. అతడు ఆమెను ఇంకా గట్టిగా హత్తుకోవడంతో వణుకు నెమ్మదిగా తగ్గి , తీయని కౌగిలింతలో కరిగిపోయి కాలాన్నే మరిచారు. చాలా సేపటివరకు అలాగే ఉండిపోయారు.

జయదేవ్ భారంగా యువరాణిని వదిలి వెళ్ళసాగాడు, అతడి మనస్సు విషాదంతో నిండింది, యువరాణి కళ్ళలో నుండి ఉబికివస్తున్న కన్నీళ్లను ఆపుకుంటూ, అతడి చేతికి ఒక ఉత్తరం అందిస్తుంది. అతడు దాన్ని స్వీకరించి తన కోటు జేబులో ఉంచి నెమ్మదిగా వెళుతూ, ద్వారం దగ్గర శిలలా నిలబడి ఉన్న యువరాణి వద్దకు వచ్చి ఆమె నుదిటిపై ఒక ముద్దు పెడతాడు. ఆఆత్మీయ స్పర్శ ఆమెను ఓదారుస్తుంది, ఇక తను జీవించేది అతడికోసమేనని, ఆముద్దు ఆమెకు బలమైన సంకేతంగా మారుతుంది. అతడు తన కంటిముందు నుండి కనుమరుగయ్యే వరకు అతడినే చూస్తూ నిలబడిపోయింది. జయ్ అక్కడినుండి వేగంగా నడుచుకుంటూ దుస్తులు బధ్రపరిచే గదికి వచ్చి, సైనిక దుస్తులు విప్పి, తన దుస్తులు ధరించి వడివడిగా నడుస్తూ, తనని ఎవరైనా గమనిస్తున్నారేమో అని అటుఇటు చూస్తూ ప్రహారీ గోడదాటి, గుర్రంపై వేగంగా రుద్రకోట్ వైపు సాగిపోతాడు. ఈక్రమంలో జయ్ యువరాణి ఇచ్చిన ఉత్తరాన్ని సైనికదుస్తులలోనే మరచిపోతాడు. ఈసంఘటన అనేక కొత్తమలుపులకి నాంది పలుకుతుంది.

యువరాణిని కలిసినప్పటి నుండి జయ్ లో చాలా మార్పు వచ్చింది, అప్పటిదాకా తన మనసుపొరల్లో నిక్షిప్తమై ఉన్న ప్రేమ రోజురోజుకి పెరగసాగింది. ఆమె గురుంచిన ఆలోచనలు, ఆమెను చూడాలనే తలపు అతడిని ఉక్కిరిబిక్కిరి చేయసాగింది. ఆమెను మళ్ళీకలిసే క్షణం కోసం అతడి హృదయం ఆశగా నిరీక్షించసాగింది. ఆమె ప్రేమ అతడిలో ఒక కొత్త నమ్మకాన్ని ధైర్యాన్ని నింపింది. ఆమెను మళ్ళీ ఒకసారి కలిస్తే బాగుండు అనిపిస్తుంది. క్రమంగా ఈప్రేమ అతడి మనస్సుని, ఆలోచనలని ఆక్రమిస్తుంది. చాలా రోజుల అనంతరం తులసీరాం నుండి వర్తమానం అందింది. దానిలో ఉన్న వివరాల ప్రకారం *"బ్రిటీష్ ప్రభుత్వం వారిపై వరుసగా జరుగుతున్న దాడుల పట్ల అప్రమత్తంగా ఉన్నదని, అందువల్ల*

*దేశంలో విప్లవకారులకు అత్యంత కీలకమైన వ్యూహాత్మక ప్రాంతాలలో భారీ ఎత్తున సైన్యాన్ని మోహరించిందని, వారి కార్యాకలాపాలపై గూడాచారుల ద్వారా పసిగట్టేందుకు చర్యలు తీసుకోబడ్డాయని, విప్లవకారుల కోసం తీవ్రంగా గాలింపు కొనసాగుతున్నదని, ఇటువంటి సమయంలో దాడులు చేయడం ప్రమాదకరం అని, అందువల్ల వ్యూహాత్మకంగా మౌనం పాటిద్దామని అంతవరకు జాగ్రత్తగా ఉండమని రాయబడి ఉంటుంది".* లేఖ చదివిన అనంతరం అతడు చెప్పినది సమంజసమే అనిపిస్తుంది. యువరాణికి పరిచారిక ద్వారా వర్తమానం, దానితో పాటు తను పెంచుకునే వాటిలో రెండు అందమైన తెలుపురంగు పావురాలు పంపుతాడు.

మంజరి జయ్ అందించిన లేఖ, దానితో పాటు పావురాల జంటని కూడా రాణీగారికి అందిస్తుంది. ఆపావురాలు ఆమెకు ఎంతగానో నచ్చాయి. వాటిని ప్రేమగా నిమురుతూ ఆత్రుతగా అతడు రాసిన లేఖ చదవడం ప్రారంభించింది.

*"ప్రియమైన రాణీగారికి, జయ్ రాయునది, మీరు క్షేమంగా ఉన్నారని భావిస్తాను. మీగురుంచి ఆలోచించనిదే ఇక్కడ నాకు రోజు గడవడం లేదు. మనం కలిసి తక్కువ కాలమే అయినా మళ్ళీ మిమల్ని చూడాలని నా హృదయం ఎంతగానో ఆరాటపడుతుంది. మిమ్మల్ని కలిసే మధుర క్షణం కోసం నిరీక్షిస్తూఉంటాను. మనమధ్య ఉన్న అనుబందానికి గుర్తుగా మీకు నేను ఎంతో ఇష్టంగా పెంచుకున్న పావురాల జంటని పంపుతున్నాను. అవి మీకు నచ్చాతాయని బావిస్తాను. పావురం గురుంచి మీకొక విషయం చెప్పాలి, పావురం స్వచ్చమైన ప్రేమకు చిహ్నం. ఒకపావురం ఇంకో పావురంతో జంట కడితే, చనిపోయేవరకు రెండు*

*కలిసే ఉంటాయి. మనమిద్దరం కూడా అలాగే ఎప్పటికి కలిసి ఉండాలి. ఈఉత్తరానికి మీ సమాధానం ఈ పావురంతో పంపగలరు.*

*మీ ప్రత్యుత్తరం కోసం నీరీకిస్తూ*

*ప్రేమతో*
*మీ జయ్.*

లేఖను చదవిన తర్వాత రాణీగారు, ఆ పావురాలను ప్రేమగా దగ్గరికి తీసుకుని నిమురుతూ ముద్దుపెడుతుంది. మిలమిల మెరసిపోయే తెలుపురంగు, అమాయకపు చూపులు, టపటపమని రెక్కల చప్పుడు, ఆమెను ఎంతగానో ఆకట్టుకుంది. వాటిని జాగ్రత్తగా చూసుకుంటూ ఎంతో ప్రేమగా పెంచసాగింది. మొదట్లో అవి కొంత బెరుకుగా ఉన్నా రానూరానూ అవి రాణీగారికి ఎంతో దగ్గరయ్యాయి. వాటితో ఆడుకోవడం, వాటికి మేతవేస్తూ గడపడం ఆమె దినచర్యలో భాగం అయ్యింది. మరోవైపు జయ్ రాణీగారి నుండి ఇంకా సమాధానం రాకపోవడంతో, దానికై ఎదురుచూస్తుంటాడు. సాయంత్రం పూట పావురం ఎగురుతూ వచ్చి జయ్ పై వాలింది. దాని కాలికి కట్టిన లేఖ తీసి విప్పి చదవసాగాడు. దాన్ని విప్పగానే సుగంధబరితమైన పరిమళం అతడి నాసికకు తాకింది.

*"నాప్రియమైన జయ్.*
*మీ ఉత్తరం నన్ను సంతోషంలో ముంచింది. ఇలా మీనుండి ఉత్తరం కోసం గతంలో ఎంతగానో ఎదురుచూసాను. ఊహించని విధంగా మీరు నాకోసం రెసిడెన్సీ కి రావడం, మిమ్మలి చాలా రోజుల అనంతరం అలా చూడటం నన్ను*

*ఎంతగా ఆనందపరిచిందో మాటల్లో చెప్పలేను. మీరు పంపిన పావురాల జంట నాకు చాలా నచ్చింది. రోజులో చాలా సమయం వాటితోనే గడుపుతున్నాను, వాటి ముద్దొచ్చే రూపం, ఆటలు, అల్లరి చూస్తే ఎంతో ఆహ్లాదకరంగా ఉంటుంది. మెల్లమెల్లగా అవి నాకు చాలా దగ్గరవుతున్నాయి. నాకు మిమ్మల్ని చూడాలని పదేపదే అనిపిస్తుంది, మీరు నా పక్కనుంటే ఎంతో సంతోషం, ధైర్యంగా ఉంటుంది, ఇంకెవ్వరూ గుర్తురారు. ఎప్పుడు కట్టుదిట్టమైన భద్రత, ఆంక్షలతో కూడిన ఒంటరితనంలో ఉండే నాకు మీపరిచయం వల్ల స్వేచ్ఛ, అందులో ఉండే ఆనందం అంటే ఏమిటో తెలిసింది. మానాన్నగారి తర్వాత నేను అంతగా ఇష్టపడే వ్యక్తి మీరు. మిమ్మల్ని కలిసే క్షణం కోసం నిరీక్షిస్తూ. . . . . . . . . . . .*

*ప్రేమతో*
*మీ యువరాణీ లారా*

ఈ విధంగా రాణీగారు మరియు జయ్ పరస్పరం ఉత్తరాల ద్వారా సంభాషించుకుంటారు. ఈ లేఖలు వారిని మానసికంగా ఎంతో దగ్గరకు చేర్చి వారి ప్రేమకు వారధిలా పనిచేస్తాయి. లేఖల ద్వారా ఒకరి భావాలు, అభిప్రాయాలు తెలుసుకోగలుగుతారు. పావురాల ద్వారా లేఖలు చేరవేయడం వల్ల ఈవిషయం ఎవ్వరికీ తెలియదు. జయ్ తనలో ప్రేమ భావాలు ఎంతగా వికసించినప్పటికీ , వాటిని బయటకి కన్పించనీయకుండా, సాధారణంగా ప్రవర్తిస్తాడు.

కొన్ని రోజులు గడుస్తాయి. . . . . . . . . .

ఎంతగా ఉత్తరాల ద్వారా మాట్లాడుకున్నప్పటికీ, ఒకరినొకరు చూడాలనే కోరిక ఇద్దరి హృదయాలను దహించసాగింది. జయ్ ఈ విరహవేదన నుండి ఉపశమనం కోసం గతంలో కంటే అధికంగా పోరాటవిద్యలను సాధన చేయసాగాడు. ఎన్ని ప్రయత్నాలు చేసినా ప్రేమ తీవ్రతముందు అవి ఏమాత్రం పనిచేయవు. ప్రేమించిన వ్యక్తిని కలుసుకోవడమే విరహానికి అసలైన మందు. యువరాణి తన విరహవేదనను అందమైన చిత్రాలలో గీసి ఆనందించసాగింది. తన తియ్యటి బాధను ప్రియుడికి అర్ధమయ్యేలా లేఖల ద్వారా వ్యక్తపరిచింది. జయ్ కూడా ఆలాంటి మానసిక స్థితిలోనే ఉన్నాడు. *విరహం ప్రేమికుల మధ్య పుట్టే తియ్యటి బాధ లాంటిది. ఆబాధను అనుభవిస్తూ ప్రేమించిన వ్యక్తి కోసం ఎదురుచూడటంలోనే జీవిత పరమార్ధం దాగిఉంది. అన్ని బాధలు , కష్టాలను కలిగించవు, కొన్ని తాత్కాలికంగా దూరం చేసిన, ఆదూరం శాశ్వతంగా దూరం చేసి రెండు మనస్సులను ఒక్కటి చేస్తాయి. విరహవేదనను అనుభవించని ప్రేమ అసంపూర్ణమే.*

ఈరెండు ప్రేమపక్షుల విరహం ఆవిరయ్యే క్షణం రానే వచ్చింది. వీరిద్దరూ జయ్ అప్పుడప్పుడు వెళ్ళే మధువన్ జలపాతం దగ్గర కలుసుకోవాలనుకుంటారు. పౌర్ణమి ఎప్పుడెప్పుడు వస్తుందా అని ఎదురుచూడసాగారు. పౌర్ణమి వచ్చేసింది, నిండు వెన్నెల మధువన్ పరిసరాలలో దట్టంగా పరచుకుని అందంగా ప్రకాశించసాగింది. ఎంతో ఎత్తునుండి వేగంగా క్రిందకి దూకే పాల నురుగు లాంటి స్వచ్ఛమైన జలపాతం హోరు, చల్లచల్లగా వీచే పిల్లగాలులు, పక్షుల అరుపులు, గాలికి ఊగుతూ లయబద్దంగా నాట్యం చేస్తున్నట్లుగా ఉండే చెట్లు, లతలు, ఆపరిసరాలను మరింత ఆహ్లాదకరంగా మార్చాయి.

జయ్ యువరాణి కోసం రెసిడెన్సీకి కొద్దిదూరంలో వేచి ఉన్నాడు. రాత్రి సమయం కావడం వల్ల ఆప్రాంతం నిర్మానుష్యంగా ఉంది. గతంలో ఉన్న సైనికుల హడావిడి ఇప్పుడు అంతగా లేదు. కొంతసమయం గడిచిన తర్వాత యువరాణి మంజరి సహాయంతో అక్కడికి వచ్చింది. యువరాణి గుర్రాని ఎక్కడానికి ఇబ్బంది పడుతూఉంటే, జయ్ ఆమె నడుముని పట్టుకుని ఎక్కడానికి సహాయపడతాడు. ఆమె లేత నడుముని అతడి రెండు చేతులు సుతారంగా చుట్టేసాయి. దాంతో ఆమెకు గిలిగింత లాంటి అనుభూతి కలిగింది. ఇద్దరూ గుర్రంపై వేగంగా మధువన్ వైపు ప్రయాణించసాగారు. ఆప్రయాణం ఇద్దరికీ ఉత్సాహభరితంగా ఉంది, వారి శరీరాలు, ఒకరికొకరు పరస్పరం తాకుతూ తెలియని కోరికలు మనసులో పురివిప్పాయి. ఆస్పర్శ దాటికి నరాల్లో రక్తప్రసరణ వేగం హెచ్చింది. గుండె వేగంగా కొట్టుకోసాగింది. రాణీగారి వెంట్రుకలు గాలికి ఊగుతూ జయ్ మొహాన్ని కప్పెయసాగాయి, ఆవెంట్రుకలలోనుండి వచ్చే సువాసన అతడిని తాకి మత్తులో ముంచింది. ఆమెకు ఇంకా దగ్గరగా వెళ్ళడంతో అతడి తల ఆమె, మెడనుతాకింది, అప్రయత్నంగా అతడి అదరాలు ఆమె మెడను సున్నితంగా చుంబిచాయి. అలా కొంతసేపు ప్రయాణించి మధువన్ చేరుకుంటారు.

గంభీరమైన జలపాతం, దాని నుండి వెలువడే నీటి తుంపర్లు, చూసి యువరాణికి అద్భుతమనిపిస్తుంది. ఆనందంతో ఆమె మనస్సు పరవళ్ళు తొక్కింది, వెన్నెల వెలుగులో, పాలసంద్రం లాంటి జలపాతం, పక్కన ప్రేమించిన వ్యక్తి, జీవితంలో ఇంతకంటే ఆనందకరమైన క్షణం ఇంకోటి ఉండదేమో అనిపిస్తుంది. కొన్ని నిమిషాల పాటు జయపాతం కేసి తదేకంగా చూస్తూ ఉండిపోతుంది. జయ్ ఆమె ప్రక్కగా వచ్చి నిల్చుంటాడు. అక్కడ ఉన్న పచ్చటి గడ్డిపై పడుకుని, నిర్మలమైన ఆకాశాన్ని చూస్తూ మాట్లాడుకుంటారు. తన మదిలో అతడి పట్ల దాచుకున్న

అంతులేని ప్రేమను వ్యక్తపరచడానికి ఇదే సరైన సమయంగా తోస్తుంది. కాని స్త్రీ సహజ గుణాలైన సిగ్గు, బిడియం, మొహమాటం అడ్డువచ్చి చెప్పలేకపోతుంది. జయ్ కూడా దాదాపు ఇదే స్థితిలో ఉన్నాడు. వారిద్దరూ ఒకరిపట్ల ఒకరు లోతైన ప్రేమలో మునిగిపోయారు కాని ఈ విషయం ఒకరికొకరు ఇంతదాకా చెప్పుకోలేదు. మెల్లిగా యువరాణి అల్లరి చేస్తూ, జయ్ ని ఆటపట్టించసాగింది. జయ్ ఆ అల్లరిని ఆస్వాదిస్తూ ఆమె వైపు సూటిగా చూసాడు. అతడి కళ్ళలో ప్రేమ, కోరిక కలిగిన ఒక వింతభావం కదలాడి, ఆచూపులు వాడిగా ఆమెను గుచ్చుకున్నాయి. ఆమె ఆ చూపుల దాటికి తట్టుకోలేక తన చేతితో అతడి తలను అటువైపుగా తిప్పుతుంది. కాని అతడు అలాగే ఆమెను చూడడంతో సిగ్గుతో తలదించుకుంటుంది. అతడు మెల్లిగా ఆమెకు దగ్గరగా వచ్చి, తన చేతిని ఆమె నడుముపై ఉంచి తన వైపుకి లాగుతాడు. ఆమె లేలేత పెదవులు, చిగురులా వణికిపోతూ అతడిని ఎంతగానో ఊరించసాగాయి. ఆమె మదిలో సన్నగా భయంతో కూడిన వణుకు ప్రారంభమై, శరీరం కంపించసాగింది. అతడు తన రెండు పెదాలను, ఆమె పెదాలతో కలపబోతుండగా, అతడిని విడిపించుకుని లేచి, వేగంగా జలపాతం వైపుకు చెంగుచెంగున పరిగెత్తింది, ఊహించని పరిణామంతో జయ్ మెదడు ఒక్క క్షణంపాటు స్తంభించింది, అయినా వెంటనే తేరుకుని ఆమెను వెంబడించాడు.

ఆమె జలపాతం నీటిలోకి వెళ్లి, సరదాగా ఆడుతూ ఆనీటిని అతడిపై కొంటెగా చూస్తూ విసురుతుంది. అతడు ఆ నీరు తనపై పడకుండా తన రెండుచేతులను అడ్డంగా పెట్టినప్పటికీ, ఆమె అదేపనిగా నీటిని చల్లడంతో, ఆనీరు అతడిపై పడి తడిసిపోతాడు. అతడిని చూసి ఆమె చిలిపిగా నవ్వసాగింది, నీటిలో తడిసిన పరువాల సంపదతో ఆమె ఒక కోశాగారంలా ఉంది. ఆమెను పట్టుకోవడానికి వెళ్ళగా, ఆమె అతడి నుండి విడిపించుకుని అతడిపై నీరు చల్లే ప్రయత్నంలో

పట్టుతప్పడంతో ఇద్దరూ నీటిలో పడిపోతారు. చల్లటినీటిలో మునకేసిన వారి శరీరాలు కొత్త అందాన్ని సంతరించుకుంటాయి. నీటిలో తడవడంతో ఆమె అందం ఉజ్వలంగా మారి అతడిని దహించసాగింది. ఆమె అతడి కంటికి గతంలో కంటే అనేక రెట్లు అందంగా కనిపించింది. తను ఇప్పటిదాకా ఎంతోమంది రాకుమార్తెలను, అందగత్తెలను చూసాడు కాని ఎవ్వరూ కూడా తనని ఇంతగా ఆకట్టుకోలేదు. ఇద్దరూ ఒకరినొకరు చూస్తూ మరింత దగ్గరగా వస్తారు. అలా వచ్చిరావడంతోనే అతడి రెండుచేతులు బలంగా ఆమె లేత నడుముని చుట్టేస్తాయి. అతడి బలమైన బాహువుల మధ్య ఆమె చిన్ని నడుం బందీ అయ్యింది. ఆమె అతడికి మరింత దగ్గరయింది, ఒకరి శ్వాస మరొకరికి వేగంగా తగులతుంది. ఆ చల్లటి నీటిలో వారి శరీరాలలో వేడిపుట్టింది. అతడు తన పెదాలతో, ఆమె చిగురుటాకు లాంటి నునులేత పెదాలపై గట్టిగా ముద్దుపెడతాడు.

భూమ్యాకాశాలు ఏకం అయినట్లుగా ఆ ముద్దు దాటికి, వారి మనస్సు శరీరాలు పులకించిపోతాయి. తీగలా మెలికలు తిరుగుతూ ఆమె ఇంకా గట్టిగా అతడ్ని హత్తుకుంటుంది. వారిరువురి మధ్య గాలి కూడా చేరలేనంతగా ఒకరినొకరు అల్లుకుపోతారు. ఆ తియ్యటి ముద్దు దాటికి ఆమె ఉక్కిరిబిక్కిరి అవుతుంది. యవ్వనం వేడెక్కి శరీరంలో రక్తం వేగంగా ప్రవాహించసాగింది. అలలు అలలుగా మధురభావనల పులకింత ఆమెను కమ్మేసింది. గతంలో ఎప్పుడు చూడని మధురానుభూతికి లోనయింది. ఆ ముద్దువల్ల యవ్వనపు పరువాల భారం కొంతమేర తగ్గినట్లుగా అనిపిస్తుంది. అలా ఒకరినొకరు పెనవేసుకుని చాలా సేపటివరకు నీటిలోనే ఉండిపోతారు.

రాత్రిసమయం, పైగా నీటిలో తడవడంతో చలికి ఇద్దరు వణికిపోతారు. నీటిలో నుండి బయటకి వచ్చి దుస్తులను విదిల్చి కూర్చుంటారు. యువరాణి చలిదాటికి బాగా వణికిపోతుండడంతో అతడు కొన్ని కట్టెలు ఒకచోట చేర్చి మంటవెలిగిస్తాడు. వారు దానికి దగ్గరగా కూర్చుని, ఆవెచ్చదన్నాన్ని చేతులతో తాకుతుంటారు. కొద్దిసేపటికి చలి తీవ్రత తగ్గినట్లుగా అనిపిస్తుంది. ఇంతలో ఆమె తన తలని అతడి భుజంపై వాల్చి ఏదో ఆలోచిస్తుంది. అప్పటిదాకా అల్లరిచేస్తూ , తుళ్ళుతూ సంతోషంగా గడిపిన తను ఒక్కసారిగా విషాదంలో మునిగింది. ఆమె కళ్ళలో నుండి నీరు దారలా కారసాగింది. ఆమెను అలా చూసి ఒక్కసారిగా అతడి కళ్ళలో నీళ్ళు తిరుగుతాయి. కొద్దిసేపటి అనంతరం తేరుకుని *“ అతడంటే ఆమెకు అమితమైన ఇష్టమని, అతడు లేకుండా బ్రతకలేనని చెబుతుంది. ”* ఈవిషయం చెప్పి గట్టిగా ఏడుస్తుండగా, అతడు ఆమెను దగ్గరకు తీసుకుని, గుండెలకు హత్తుకుని *“ నువ్వంటే నాకు చాలా ఇష్టం, నిన్ను అమితంగా ప్రేమిస్తున్నాను. నువ్వు లేకుండా నా జీవితం లేదు. ”*
అని చెబుతూ ఆమెను ప్రేమగా నిమురుతాడు. తాను ఇన్ని రోజులుగా ఏమాట కోసమైతే వేచి ఉందో, అది అతడి నోటినుండి వినేసరికి ఆమె మనసులో ఉన్న ఆనందం కరిగి కన్నీళ్లుగా మారి అతడి వెన్నుని తడిపింది. నిర్మలమైన ప్రేమలోని మాధుర్యాన్ని ఆస్వాదిస్తూ అలాగే ఉండిపోతారు. ఆమెను ఇంకెప్పుడు ఏడవవద్దని, ఆమె ఏడిస్తే తను తట్టుకోలేనని చెప్పి ఆమె కళ్ళలోకి చూస్తూ చెబుతాడు.

అక్కడినుండి బయలుదేరి రెసిడెన్సీ వైపుకు వెళ్లి, అక్కడ ఆమెను వదిలి తను రుద్రకోట్ వైపు వెళ్తుండగా అప్పుడు అతడికి అనిపిస్తుంది *“ఇక మీదట ఆమెకి దూరంగా ఉండి బ్రతకడం కష్టమని, అది అతడి వల్ల కాదని”* వెనుదిరిగి చూడగా

తన వైపే అమాయకంగా చూస్తున్న యువరాణి వద్దకి వెళ్లి, కౌగిలించుకుని, ఆమె తలపైకెత్తి విశాలమైన ఆమె నుదుటిపై ప్రేమతో ఒక ముద్దుపెట్టి ధైర్యంగా ఉండమని చెప్పి ముందుకుసాగుతాడు. అతడి స్పర్శ, మాటలు ఆమె ఆవేదనను దూరం చేస్తాయి. దాదాపు తెల్లవారే సమయానికి ముందు అతడు తన గదికి చేరుకుంటాడు. ఆమె గురుంచి ఆలోచిస్తూ నెమ్మదిగా నిద్రలోకి జారుకుంటాడు. రానూరానూ అతడి ప్రేమ గురుంచి అధికంగా ఆలోచిస్తుండడంతో, అనేక రకాల ప్రశ్నలు అతడి మస్సుని వేదిస్తాయి. *తను ఆమెను ప్రాణంగా ప్రేమిస్తున్నాడు, కాని వాళ్ళు జీవితాంతం కలిసి సంతోషంగా ఉండగలరా? తమ ప్రేమ ఫలిస్తుందా? తమ ప్రేమను సమాజం, ఆంగ్లేయ ప్రభుత్వం ఏమాత్రం అంగీకరించదు, తను విప్లవ కారుడినని తెలిస్తే ఆమె ఎలా స్పందిస్తుంది?? ఆమెతో కలిసి ఎక్కడికైనా అజ్ఞాతంలోకి వెళ్లి జీవిస్తే ఎలా ఉంటుంది?? తన ప్రేమను గూర్చి ఆలోచిస్తూ తన లక్ష్యాన్ని మరిచాడా?? తాను స్వార్ధపరుడిగా మారాడా?? దేశ ప్రజలు క్రూరమైన భానిసత్వంలో మగ్గుతుంటే నేను ఇలా ఆలోచించడం ఎంతవరకు సబబు??*

ఇలా అనేక ప్రశ్నలు చుట్టుముట్టడంతో తీవ్రమైన ఒత్తిడికి గురవుతాడు.

అతడి మనస్సు యువరాణీతో జీవితాంతం సుఖంగా జీవించాలని కోరుకుంటుండగా, అతడి మెదడు వ్యక్తిగత స్వార్ధాన్ని ప్రక్కన బెట్టి దేశస్వాత్రంత్రం కోసం పోరాడమని హితువు పలుకుతుంది. కొన్నిసార్లు తను కేవలం తన గురుంచి మాత్రమే ఆలోచిస్తున్నానేమో అనిపించి, ఏదిఏమైనా ప్రజలకోసం పోరాడటమే ఉత్తమం అని, స్వాత్రంత్ర పోరాటం కంటే ఏదీ ఎక్కువకాదని దీనితో పోల్చితే మిగిలిన విషయాలు అంతగా ప్రాధాన్యత కలిగినవి కావని అనిపిస్తుంది. ఏం చేయాలో, ఎటువైపు పోవాలో

నిర్ణయించుకోలేకపోతాడు.  తాను ఎదారిలో వెళ్ళినా, రెండవ వారికి అన్యాయం జరుగుతుంది.  ఒకవైపు ప్రేమ, మరోవైపు తను నమ్మిన పోరాటం, రెండిటి మధ్య ఎటూ తేల్చుకోలేక తీవ్రమైన మానసిక సంఘర్షణ చెందుతాడు.

# 10. తరలింపు

తేదీ : సెప్టెంబర్ 14, 1924 వ సంవత్సరం.

స్థలం: బ్రిటీష్ రెసిడెన్సీ బిల్డింగ్.

సమయం: దాదాపు రాత్రి 10 గంటలు.

బ్రిటీష్ రెసిడెన్సీ ప్రాంగణం చాలా కోలాహలంగా ఉంది. అనేక ప్రాంతాల నుండి,వచ్చిన సైనికులు వారి సైనిక వాహనాల శబ్దంతో ఆ పరిసరాలన్నీ సందడిగా మారాయి. చాలా కాలం తర్వాత భారీ ఎత్తున సైనిక బలగాలు అక్కడికి చేరుకున్నాయి. ఈ విషయం వెనకున్న ప్రధాన కారణం ఏమిటంటే *" ఆయుధాల తరలింపు పేరుతో, రెసిడెన్సీ అంతర్భాగంలో ఉన్న నిధులను ఇంగ్లాడ్ కి తరలించడం"* ఈ విషయం ఎడ్మండ్ రోనాల్డ్ ఒక్కడికి మాత్రమే తెలుసు మిగిలిన వాళ్లు ఇది కేవలం సాధారణ ఆయుధాల తరలింపుగానే భావిస్తారు. ఈమొత్తం ప్రక్రియ ఎటువంటి ఆటంకాలు లేకుండా జరిగేందుకు వీలుగా అనుభవజ్ఞులైన అధికారులను ప్రభుత్వం నియమించింది. విలియం ఈ తరలింపులో మేజర్ కి తన సహాయసహకారాలు అందిస్తాడు.

అతడు కొద్దిమంది నమ్మకస్తులైన అధికారులు, సైనికులతో కలిసి రెసిడెన్సీ అంతర్భాగం లోకి వెళతాడు. ఆ కొద్దిమందిలో విలియం కూడా ఉన్నాడు. ప్రధాన హాలునుండి లోపలి గదిలోకి వెళ్లి, దానిలో నుండి ముందుకు సాగుతారు. దాదాపు అన్ని గదులు ఒకే విధంగా ఉన్నాయి. మేజర్ ముందుండి వారికి మార్గనిర్దేశనం చేస్తున్నాడు. అతడి చెతిలో ఉన్న మ్యాప్ ఆధారంతో వెళ్ళవలసిన

వైపుకి వారిని తీసుకెళ్తున్నాడు. ఒక గదిలో నుండి ఇంకో గదిలోకి, అందులో నుండి మరొక గదిలోకి సాగిపోతూనే ఉన్నారు. అలా చాలా సేపు నడవడంతో వారు చాలా అలసటకు గురయ్యారు. వాడుకలో ఉన్న గదులు తప్ప కట్టడం లోపలికి వారు ఎప్పుడు రాలేదు, వారికి ఆ అవసరం కూడా లేదు. లోపల అంతా చీకటిగా ఉండడంతో వారి చేతిలో ఉన్న లాంతర్ల వెలుగులలో నెమ్మదిగా వెళ్తున్నారు. కొద్దిసేపటికి వారు చేరవలసిన గది దగ్గరికి చేరుకుంటారు. అగది రెండు ద్వారాలు దృడంగా, విశాలంగా ఉన్నాయి, వాటికి తాళం వేయబడి ఉంది. మేజర్ తన వద్ద ఉన్న తాళం చెవితో దాని తెరుస్తాడు. అందరూ లోపలికి అడుగుపెడతారు. అదొక విశాలమైన గది, సాదారణ గదుల కంటే ఎన్నో రెట్లు అధికంగా ఉంది. లోపల గోడలు కళాత్మకంగా ఉండి, వాటిపై అక్కడక్కడా తుపాకులు, కత్తులు వేలాడదీయబడి ఉన్నాయి. చతురస్రాకారపు పెట్టెలు కొన్ని వందలు, అక్కడ గుట్టలు, గుట్టలుగా పేర్చబడి ఉన్నాయి. విలియం వాటిని చూసి ఒక విధమైన ఆశ్చర్యానికి లోనవుతాడు. అతడికి రెసిడెన్సీ లో కొంతబాగం స్పష్టంగా తెలుసు. గతంలో చాలా తరలింపులలో పాల్గొన్నాడు కాని కట్టడం అంతర్బాగానికి మొదటిసారిగా వచ్చాడు. ఇంత లోపల ఆయుధాలు దాచడంలో రహస్యం ఏమిటో అతడికి అర్థం కాదు.

ఎడ్మండ్ అక్కడున్న పెట్టెలలో కొన్నింటిని గుర్తించి వాటిని వేరుచేయాల్సిందిగా కోరగా, వారు అదేవిధంగా చేసి వాటిని తీసుకుని బయటకు వచ్చారు. అతడు తిరిగి ఆ గదికి తాళం వేసి. ముందుండి వారికి దారి చూపసాగాడు. బరువైన పెట్టెలను మోస్తూ దాదాపు 30 మంది అతడిని అనుసరించసాగారు. విచిత్రమైన విషయం ఏమిటంటే వారు వచ్చేటప్పుడు ఎడమ వైపు నుండి లోపలికి రాగా, బయటికి కుడివైపు నుండి వెళ్తున్నారు. ఆనిర్మాణం లో వ్యూహాత్మకతకు వారికి

మాటిపోయినంత పనైంది. అంత బరువును భుజాలపై మోస్తూ వేగంగా నడవలేకపోతున్నారు. పంటిచివరన బాధను అదిమిపట్టి ముందుకు సాగిపోసాగారు. అలా అనేక గదులు మారుతూ చివరికి ప్రధాన హాలుకి చేరుకున్నారు. వారు విపరీతంగా అలసిపోయారు, వారి శరీరాలు చెమటతో తడిసిపోయాయి. అక్కడికి రాగానే అప్పటికే సిద్దంగా ఉన్న సైనికులు వాటిని తీసుకుని జాగ్రత్తగా బయట ఉన్న వ్యాన్ లలోకి చేరుస్తారు. అలా వారికి తెలియకుండానే విలువైన సంపదను బయటకి తీసుకొచ్చారు. నెమ్మదిగా వ్యాన్ అక్కడి నుండి బయలుదేరుతుంది. దానికి రక్షణగా కొన్ని సైనిక వాహనాలు దాన్ని అనుసరిస్తాయి. దాదాపు ఒక గంట పాటు ప్రయాణించాక ఆవాహనాలు శివగడ్ రైల్వే స్టేషన్ కి చేరుకుంటాయి. ఆయుధాల రూపంలో ఉన్న నిధిని తరలించడానికి అక్కడ ప్రత్యేక రైలు సిద్దంగా ఉంది. నెమ్మదిగా పెట్టెలను ఒక్కొక్కటిగా రైలు లోకి చేరుకుంటారు. గతంలో జరిగిన లూఠీలు, హింసాత్మక సంఘటనలను దృష్టిలో ఉంచుకుని కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయబడింది. రైలు బయలుదేరి వేగంగా పట్టాలపై పరిగెత్తసాగింది. రైలు వెళ్ళడంతో విలియంకొంతమంది సైనికులతో రెసిడెన్సీ వైపుకి వెళ్ళిపోతాడు.

ఎక్కడా ఎటువంటి ఆటంకాలు, విప్లవ కారుల దాడులలాంటివి లేకపోవడంతో రైలు పొగలు కక్కుతూ వేగంగా లక్ష్యం వైపు దూసుకెళుతుంది. మొఘల్ సరాయ్, ఝాన్సీ, కట్నీ, ఇటార్సీ, భోపాల్, నాగపూర్, సికింద్రాబాద్ ల మీదుగా ప్రయాణించి దాదాపు మూడురోజుల అనంతరం బొంబాయి నగరానికి చేరుకుంటుంది. అక్కడినుండి నిదులను ఎవ్వరికీ అనుమానం రాకుండా సరకుల మాధిరిగా ఓడలలో ఇంగ్లాడ్ కి తరలిస్తారు. ఈవిధంగా ఎవ్వరికీ అనుమానం రాకుండా దాదాపు 30% సంపద భారతావని నుండి విదేశానికి తరలింది.

వాటిలో విలువయిన బంగారం మరియు, వజ్రాలతో చేసిన ఆభరణాలు, వజ్రాలు పొదిగిన బంగారంతో చేసిన పిడి కలిగిన ఖడ్గాలు, దేవతామూర్తుల విగ్రహాలు, స్వర్ణసింహాసనాలు, బంగారు నాణేలు ఇలా అనేక రకములైన వస్తువులు ఉన్నాయి. ఏదిఏమైనప్పటికీ చివరికి విజయవంతంగా తరలింపు పక్రియ పూర్తికావడంతో ప్రభుత్వం ఊపిరిపీల్చుకుంటుంది. వీలయినంత తొందరలో మిగిలిన 70% సంపదను కూడా విడతలవారీగా తరలించడం మంచిదని భావిస్తుంది.

కొన్ని రోజుల అనంతరం. . . . . . . .

ఓడలో బయలుదేరిన సంపద ఇంగ్లాడ్ తీరానికి చేరింది. విజయవంతంగా తరలింపు పక్రియ చేపట్టినందుకు, బ్రిటీష్ గవర్నమెంట్ సంతోషించి, ఈ తరలింపులో కీలకపాత్ర పోషించిన ఎడ్మండ్ ని, అతడికి సహాయంగా ఉంటూ అన్ని విధాలుగా తోడ్పాటు అందించిన ఇతర సైనికఅధికారులను, విలియంను అభినందిస్తూ లేఖ రాయడం జరుగుతుంది. దానితో పాటు వారి కృషికి ఫలితంగా పెద్ద మొత్తంలో డబ్బుని రివార్డు గా పంపిస్తారు. అదేసమయంలో యువరాణి పుట్టినరోజు ఉండటం వల్ల రెండు సందర్భాలు ఒకేసారి రావడం మేజర్ సంతోషంతో పొంగిపోతాడు. ప్రభుత్వం నుండి ఇలా అభినందన లేఖ రావడం అతడు ఏమాత్రం ఊహించలేదు. అతడికి ప్రభుత్వంలో చాలా పరపతి ఉంది, ఈ తరలింపు వల్ల అది రెట్టింపు అయ్యింది. అతడు తన ఉద్యోగ జీవితంలో అనేక విజయాలు సాదించాడు, అవన్నీ అతడికి ఎంతో సంతృప్తిని కలిగించాయి. తను ఎంతో ప్రేమించే కూతురి పుట్టిన రోజు ఇదే సమయంలో రావడం అతడికి అమితమైన ఆనందాన్ని కలిగించింది. బహుశా అతడి

జీవితంలో అత్యంత సంతృప్తికరమయిన క్షణం ఇదేనేమో. ఈసంతోష సమయంలో యువరాణి లారా గౌరవార్ధం పెద్ద పార్టీ ఏర్పాటు చేయబడుతుంది.

సాయంత్రం అవుతుంది, పార్టీకి కావలసిన ఏర్పాట్లన్నీ చకచక పూర్తవుతాయి. మెల్లిగా చీకటి పడుతుంది. రెసిడెన్సీ మొత్తం రంగురంగుల విధ్యత్ దీపాలతో అలంకరించడం వల్ల ఆ దీపకాంతులతో ధగధగ మెరుస్తుంది. అతిథులకి కావలసిన రుచికరమైన ప్రత్యేక వంటకాలు సిద్ధం చేయబడతాయి. అందులో పాశ్చాత్య, భారతీయ శాఖాహార, మాంసాహార వంటకాలు ఉంటాయి. పార్టీలో త్రాగడానికి రుచికరమైన విదేశీమద్యం సిద్ధంగా ఉంది. వచ్చిన అతిథులలో ఉన్నత హోదాలో ఉన్న సైనిక అధికారులు, ఇంటలిజెన్స్ అధికారులు, సాధారణ సైనికులు, ప్రభుత్వానికి అత్యంత విధేయులైన సామంతరాజులు ఉంటారు. పార్టీ మొదలైంది. అందరూ రాణీగారి రాకకై ఎదురుచూస్తున్నారు. ఆమెను తన గదిలో పరిచారికలు అందంగా ముస్తాబు చేయడంలో నిమగ్నం అయ్యారు. అలంకరణ ముగియడంతో చివరికీ యువరాణి నెమ్మదిగా తన గదిలో నుండి పార్టీ జరుగుతున్న ప్రధాన హాలులోకి నడుస్తూ వస్తుంది. సుతారంగా ఆమె ఒక్కోమేట్టు దిగుతుంటే, పరిచారికలు ఆమె గౌన్ వెనకా ఉన్న పల్చటి తెర లాంటి వస్త్రాన్ని పట్టుకుని ఆమెను అనుసరిస్తున్నారు. శ్వేతవర్ణంలో మెరిసిపోతున్న తెలుపు రంగు గౌన్, చేతులను కప్పి ఉంచిన సాక్స్, తలపై బంగారు కిరీటం, మేడలో విలువయిన ఆభరణాలు, పాలనురుగు లాంటి మేని ఛాయ, పెదాలపై విరభూసిన చిరునవ్వు ఆమె అందాన్ని ఇనుమడింపజేసింది. ఆమెను అలా చూసి అక్కడున్న వాళ్ళు చూపు తిప్పుకోలేకపోయారు. ఆమె సహజంగానే చాలా అందంగా ఉంది, ఇలా ప్రత్యేకంగా ముస్తాబు కావడంతో ఆ అందం రెట్టింపై అక్కడున్న వారి గుండెల్లో గుబులు రేపసాగింది. అందరితో పాటు విలియం

కూడా ఆమెను అలాగే చూస్తూ ఉండిపోయాడు. అతడికి ఆమెపట్ల చాలా గౌరవం ఉంది, కాని ఎందుకో ఈరోజు ఆమె అతడి కంటికి కొత్తగా కనిపిస్తుంది. ఆమె పట్ల అతడి హృదయంలో ఎదో తెలియని ఆకర్షణ మొదలైంది.

అలా ఆమె నెమ్మదిగా మెట్లు దిగుతూ వచ్చి, తన తండ్రిని కౌగిలించుకుంటుంది. అతడు తన కూతుర్ని ప్రేమతో దగ్గరకుతీసుకుని ఆప్యాయంగా ఆమె నుదిటిపై ముద్దు పెడతాడు. ఆమెకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపి , ఒక డైమండ్ బ్రాస్ లెట్ ని బహుమతిగా అందిస్తాడు. అది పూర్తిగా బంగారంతో చేయబడి, అక్కడక్కడా చిన్న, చిన్న వజ్రాలు పొదిగి ఉన్నాయి. ఆమె దాన్ని సంతోషంతో స్వీకరించి తన చేతికి ధరిస్తుంది. మేజర్ అక్కడున్న అతిథులకి తన కూతురిని పరిచయం చేస్తాడు. అక్కడున్న వారు వరుసగా వచ్చి, వారు తెచ్చిన విలువయిన కానుకలను ఆమెకు ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతారు. తన వంతు రాగానే విలియం తాజా గులాబీ పూల బోకే అందించి శుభాకాంక్షలు తెలపగా, ఆమె సంతోషంగా స్వీకరించి, ధన్యవాదాలు తెలుపుతుంది. సంగీత బృందం వీనులవిందైన సంగీతాన్ని వాయిస్తుండగా, అతిథులు దాన్ని ఆస్వాదిస్తూ మద్యం తాగుతుంటారు. వచ్చిన వాళ్ళలో కొంతమంది జంటలు, సంగీతానికి తగినట్లుగా లయబద్ధంగా డ్యాన్స్ చేస్తుంటారు. అందరూ సంతోషంగా గడుపుతారు. యువరాణికి ఇవి అపురూప క్షణాలు ఇటువంటి సమయంలో తను ప్రేమించిన వ్యక్తి పక్కన లేకపోవడం ఆమెకు పెద్దలోటుగా తోచింది. జయ్ నుండి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఉత్తరం కూడా రాలేదు. ఆమె మనసులో నెమ్మదిగా విషాదం గూడుకట్టుకుంది. చాలా సేపటివరకు పార్టీ సాగి, చివరికి రుచికరమైన భోజనాలతో ముగుస్తుంది. అతిథులందరూ ఎక్కడి వాళ్ళు అక్కడికి వెళ్ళిపోతారు.

యువరాణి తన గదికి వెళ్లి జయ్ గురుంచి ఆలోచిస్తూ నెమ్మదిగా నిద్రలోకి జారుకుంటుంది.

కొన్ని గంటలు గడిచిన తర్వాత, ఆమె గదితలుపులు ఎవరో అదేపనిగా తడుతుండటంతో ఆ శబ్దానికి ఆమెకు మెలకువ వస్తుంది. ఈ సమయంలో ఎవరు వచ్చి ఉంటారు? జయ్ గానీ వచ్చాడ అని ఆలోచిస్తూ, అతడి తలపు రాగానే వేగంగా లేచి పరుగున వెళ్లి తలుపుతీసింది. ఎదురుగా తన జయ్ అంతే ఏమీఆలోచించకుండా అతడిని గట్టిగా అల్లుకుపోయింది. జయ్ కౌగిలిలోని వెచ్చదనం, అప్పటిదాకా ఆమె మనసులో గూడుకట్టుకున్న విషాదం ఆవిరిలా మారి ఎగిరిపోయింది. అతడు ఆమెను తన రెండుచేతులతో ఎత్తుకుని గదిలో ఉన్న మంచం దగ్గరికి తీసుకెళ్ళాడు. ఇద్దరూ దానిపై కూర్చుని కొద్దిసమయం కబుర్లు చెప్పుకున్నారు. ఆమె ఏదో మాట్లాడుతుంటే ఆసక్తిగా వింటూ ఆమెను తదేకంగా చూస్తూ, తనకోసం తెచ్చిన ఒక హారాన్ని ఆమె మేడలో అలంకరించాడు. ఆమె దాన్ని ప్రేమతో తడిమి చూడగా అది ఒక వజ్రాల హారం. చుట్టూ బంగారంతో చేయబడి మధ్యలో తెలుపురంగు వజ్రం ఉంది. తన ప్రియుడు ఇచ్చిన ఆ బహుమతిని అపురూపంగా చూస్తూ అలాగే ఉండిపోయింది. ఇద్దరూ నెమ్మదిగా ఒకరినొకరు హత్తుకుని మంచంపై ఒరిగారు. ఆమె శ్వాస అతడిని వెచ్చగా తాకుతుంది, అతడి గుండె చప్పుడు ఆమెకు స్పష్టంగా వినిపిస్తుంది. అప్పుడు ఆమెకు తెలిసింది అతడి గుండెలో దాగున్నది తనేనని.

*****

# 11. ఊహించని మలుపు

రెసిడెన్సీలో పార్టీ జరిగిన రెండురోజుల తర్వాత.

తెల్లవారుజామున, విలియం గది.

విలియం తన గదిలో గాడమైన నిద్రలో ఉన్నాడు. తెలతెలవారుతుండగా అతడికి నిద్రలో నుండి కొద్దిగా మెలకువ వస్తుంది. అయినప్పటికీ కళ్ళుతెరవకుండా మళ్ళీ నిద్రపోవడానికి ప్రయత్నిస్తుండగా, ఎక్కడినుండో మత్తెక్కించే సుగంధ ద్రవ్యాల పరిమళం అతడి నాసికకు తాకి మెదడుని చేరింది. కొద్ది సమయం అనంతరం నిద్రలేవగా గదిమొత్తం సువాసనలతో నిండి పోయింది. కళ్ళు నలుపుకుంటూ ఆ పరిమళం ఎక్కడనుండి వస్తుందో అని గది మొత్తం వెదుకుతుండగా, అతడికి ఏమి కన్పించదు. అలా వెదుకుతూనే ఉంటాడు. అతడికి బాగా గుర్తు ఆలాంటి సువాసన అతడు గతంలో యువరాణీ గారి వద్దనుండి రావడం గమనించాడు. ఇప్పుడు తన గదిలో నిండి ఉన్నది కూడా అచ్చం అలాంటిదే. ఒకవేళ యువరాణీ గారు ఏమైనా తన గదికి వచ్చారా? అని మనసు పరిపరి విధాల ఆలోచిస్తుంది. కానీ అలా జరగడానికి ఎంతమాత్రం అవకాశం లేదు. గదిలో అతడు కాకుండా వేరే ఎవ్వరూ లేరు. ఆ పరిమళం తన గదిలో ఉన్న చెక్క బీరువా నుండి వస్తున్నదని గ్రహించి ఆ బీరువా తెరచి వెదుకుతాడు. అందులో అతడు ధరించే దుస్తులు ఉంటాయి. వాటిని క్షుణ్ణంగా వెదికితే ఒక కోటు జేబులో నుండి వస్తుంది, దానిలో చేతిపెట్టి వెదకగా ఒక కాగితం లాంటిది తగులుతుంది. దాన్ని బయటకు తీసి చూడగా అది ఒక ఉత్తరం, దానిపై సుగంద ద్రవ్యాలు చల్లడం వల్ల,

దాని మత్తెక్కించే పరిమళం ఆ పరిసరాలలో వ్యాప్తి చెందింది. దాన్ని నెమ్మదిగా విప్పాడు.

*" నా ప్రియ స్నేహితుడా, నేను చాలా రోజులనుండి నీకు ఒక విషయం చెప్పాలని ఎంతగానో ఎదురుచూస్తున్నాను. మీ పరిచయం, మీ హుందాతో కూడిన ప్రవర్తన నన్ను ఎంతగానో ఆకట్టుకున్నాయి. నేను చెప్పబోయే విషయం మనిద్దరి జీవితాలకి సంబందించింది. నాకంటే ముందు మీరే ఈవిషయం చెబుతారని ఎంతగానో ఎదురుచూసాను. మీ నుండి ఎటువంటి స్పందన రాకపోవడం నన్ను చాలా భాదించింది. ఇక ఏమైనా సరే మీకు చెప్పాలనే తలపుతో మీకు ఈ లేఖ రాస్తున్నాను. నాకు మీరంటే ఎంతో ఇష్టం, నేను మిమ్మల్ని ప్రేమిస్తున్నాను. మీరు కూడా నన్ను ఇష్టపడుతున్నారని నా హృదయం చెబుతుంది. మనిద్దరి ప్రేమ ఎంతో ఉన్నతమయినది, మన హోదాలు, జీవన విధానాలు వేరైనప్పటికీ మన ప్రేమ వీటన్నిటికి అతీతమైనది.*

*మీ ప్రేమకై ఆశగా నిరీక్షిస్తూ.*

*మీ యువరాణి లారా."*

ఉత్తరం చదివిన అనంతరం అతడి గుండె వేగంగా కొట్టుకోసాగింది. ఆనందం అతడి మనస్సులో తెరలుతెరలుగా మొదలై ఉక్కిరిబిక్కిరి చేస్తుంది. యువరాణీ గారంటే అతడికి ఒక ప్రత్యేకమైన గౌరవం, కాని మొన్న జరిగిన పార్టీలో ఆమె పట్ల ఒక విధమైన ఆకర్షణకి లోనయాడు. కాని ఆమె తనని ఇంతగా ప్రేమిస్తున్నదని, తన కోసం ఇలా లేఖ రాస్తుందని అతడు కనీసం ఊహించనుకూడాలేదు. తన మనసులో ఎదో ఒక మూలాన కదలాడుతున్న ఆకర్షణ, ప్రేమగా మారి అతడి ముందు నిలిచిందని అతడు భావించాడు. పదేపదే

ఆఉత్తరాన్ని చదువుతూ ఉండగా అతడి ప్రేమతో నిండిన చిరునవ్వు కదలాడింది. ఆ ఉత్తరాన్ని మడిచి అపురూపమైన వస్తువులాగా భద్రపరుస్తాడు.

ఆ క్షణం నుండి, యువరాణిపై అతడికి ఉన్న ఆకర్షణ ప్రేమగా మారి, క్రమంగా ఆరాధనగా మారుతుంది. ఆమెపట్ల మునుపటి కంటే ఎంతో శ్రద్ధ కనబరుస్తాడు. అతడి పనితీరు, విదేయతను ఆమె ప్రశంసిస్తుంది. దానికి అతడు పొంగిపోతాడు. నిజాయితీగా ఆమెను ప్రేమించడం ప్రారంబించి ఆమె దృష్టిని ఆకర్షించేందుకు అనేక విధాలుగా ప్రయత్నిస్తుంటాడు. ఆమె మనస్సులో అతడి పట్ల, గౌరవం, స్నేహభావం మాత్రమే ఉంది. యువరాణి రక్షణ బాధ్యతలు స్వీకరిస్తాడు, ఆమె కదలికలన్నీ ఆమెకు తెలియకుండా పసిగడుతుంటాడు. సరైన సమయం చూసి తన మనస్సులో ఉన్న ప్రేమను ఆమెకు తెలపాలని ఎదురుచూస్తుంటాడు. తన ప్రేమ విషయం ఎవరికైనా తెలిస్తే వారు, ఈ సంగతి ఆమె తండ్రికి చెప్పవచ్చు. ఆలాంటిదేదైనా జరిగితే మొదటికే మోసం వస్తుంది. అతడు తనని విధులనుండి తొలగించడమే కాకుండా, తనపై అభియోగాలు మోపి శిక్ష కూడా విధించవచ్చు. అందువల్ల ఈసంగతి అన్యులకి తెలియకుండా అత్యంత రహస్యంగా ఉంచుతాడు. దూరం నుండి ఆమెను చూస్తూ ప్రేమలోకంలో మునిగిపోతాడు. ఆమె తనకి ఎదురుపడిన ప్రతిసారి ఆమె వంక ప్రేమగా, ఆరాధనగా చూస్తూ పలకరిస్తాడు, ఆమె ప్రతిస్పందనగా చిరునవ్వులు నవ్వుతూ సమాదానమిస్తుంది. ఆమె నవ్వు అతడి హృదయంతరాలను ఊపేస్తుంది. పూర్తిగా ప్రేమ మైకంలో మునిగిన అతడికి ఆమె తన పట్ల చేసే, ప్రవర్తించే ప్రతి చర్య ప్రేమగానే అనిపిస్తుంది. ప్రేమలో ఉన్నవారికి ఇది చాలా సహజంగా కలిగే భావన.

పనివాళ్ళతో చెప్పి ఆమె గదిని అందంగా అలంకరిపజేస్తాడు, ఆమె నచ్చే సువాసనలు వెదజల్లే తాజాపూలు ఆమె గదిలో ప్రతిరోజూ పెట్టె ఏర్పాట్లు చేస్తాడు.

ఆమె వాటిని చూసి మురిసిపోతుంది. తన ప్రేమ విషయం చెప్పాలని ఎంతగా ప్రయత్నించినా కూడా, ఎప్పుడు ఆమె ప్రక్కన ఎవ్వరో ఒకరు ఉండటం, తను పనివత్తిడిలో ఉండటం వల్ల అది ఎప్పటికప్పుడు వాయిదా పడుతుంది. తన కోసం అతడు చూపించే శ్రద్ధ చూసి ఆమె, విదినిర్వహణ పట్ల అతడి అంకిత భావాన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తుంది. అప్పుడప్పుడు సాయంత్రాలు యువరాణి తన తండ్రితో టీ తాగుతూ గడిపే సమయంలో అతడు కూడా వచ్చి చేరుతాడు. వారిద్దరి మధ్య ఒక చిన్నపాటి స్నేహం చిగురించింది.

*****

ప్రేమలో ఎప్పుడు రెండురకాల భయాలు ఉంటాయి. ప్రేమించేటప్పుడు తనని అవతలివ్యక్తి ప్రేమిస్తారా లేదా అనే భయం. ప్రేమించాక తను ప్రేమించిన వ్యక్తి ఎక్కడ దూరమౌతుందో అన్న భయం. ప్రేమించిన ప్రతివారికి ఈ మానసిక సంఘర్షణ తప్పదేమో. జయ్, మరియు యువరాణి రెండవ భయాన్ని అనుభవిస్తున్నారు. ఈ రెండు ప్రేమ పక్షులు తమ ప్రేమ సఫలత కోసం ఆశగా ఎదురుచూస్తున్నాయి. వీరి ప్రేమ ఫలించేనా? కాలం వీరి ప్రేమను కరుణించేనా?

వీరిద్దరూ తమ ప్రేమను బ్రతికించుకుని, జీవితాంతం వరకు కలిసి జీవించాలని బలంగా కోరుకుంటున్నారు.

చాలా కాలం తర్వాత తులసీరాం నుండి అతిముఖ్యమైన వర్తమానం అందింది. జయ్ ఆ వర్తమానం చదవసాగాడు.

*“విప్లవవీరుడు జయదేవ్ గారికి. . . . . . .*

గతకొన్నిరోజుల నుండి దేశవ్యాప్తంగా చలరేగిన, స్వాతంత్ర సంగ్రామ పోరాటాలు, విప్లవకారుల నిర్బంధం గురుంచి మీకు తెలిసే ఉంటుంది. కాన్పూర్ ట్రైన్ లూఠీ, కంటోన్మెంట్ లపై దాడుల అనంతరం ప్రభుత్వం విప్లవకారుల చర్యలపై పటిష్టమైన నిఘా ఉంచింది. ఎంతోమందిని ఉరితీసి చంపి, ఇంకొంతమందిని దేశంలో ఉన్న వివిధ జైళ్ళకి తరలించారు. వరుస సైనిక చర్యల ద్వారా ప్రభుత్వం విప్లవాన్ని క్రూరంగా అణిచివేసింది. క్రూరమయిన ఆంగ్లేయ వలసపాలనలో దేశం నలిగిపోతున్నది. మన సహచరులు ఎంతోమంది పోరాడుతూ అమరులైనారు. ఇటువంటి సమయంలో మనం ఇంకా ఇలాగే మౌనంగా ఉంటే, వారి త్యాగాలకు అర్ధం లేకుండా పోతుంది. ఇక మనం ప్రాణాలకు తెగించి పోరాడవలసిన సమయం ఆసన్నమైంది. మన తదుపరి లక్ష్యం పూనా బ్రిటీష్ రెజిమెంట్ ఆయుధాగారం. ఇది ప్రభుత్వానికి ఉన్న అతిముఖ్యమైన ఆయుధాల నిల్వ కేంద్రం.

మనకి అందిన విశ్వసనీయ సమాచారం ప్రకారం తుపాకులు ఇతర ఆయుధాలు, ఫిరంగులు, పెద్దమొత్తంలో మందుగుండు సామాగ్రి ఇందులో నిల్వచేయబడ్డాయి. ఈ రెజిమెంట్ కి కట్టుదిట్టమైన భద్రత కలిగి ఉంది. మనం దీనిపై దాడిచేసి అన్ని చేసి వీలయినంత ఎక్కువమంది సైనికులను చంపి, ఆయుధాలను నాశనం చేయాలి. ఇది గతంలో మనం చేసిన దాడుల కంటే చాలా కష్టమైనది. బహుశా ఇదే మనకు ఆఖరిపోరాటం కావచ్చు. మన చివరి శ్వాస వరకు పోరాడుతూనే ఉండాలి. ఈ దాడికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడం జరిగింది. మీరు వీలయినంత మంది ఎక్కువ సైనికులతో వచ్చే పౌర్ణమి నాటికి మన స్థావరానికి రాగలరు. మనం అక్కడినుండి పూనా రెజిమెంట్ కి బయలుదేరి వెళ్దాం.

ఇట్లు

మీ సహచరుడు.

*తులసీరాం.*

*భారత్ మాతా కీ జై.*

ఉత్తరం చదవడం పూర్తిచేసి అతడు గట్టిగా శ్వాస పీలుస్తాడు. తన జీవితంలో చేయబోయే చివరి పోరాటానికి సమయం ఆసన్నమైంది. ఈ పోరాటంలో తను మృత్యువు ఒడిలోకి చేరుకోవచ్చు. తన సేనాదిపతిని పిలిచి మాట్లాడి దాడికి అవసరమైన ఆయుదాలు , సైనికులని సమకూర్చవలసిందిగా చెబుతాడు. అతడు వెళ్ళిపోగానే ఒక్కసారిగా అక్కడ ఉన్న ఆసనంలో కూలబడిపోయాడు. ఒకప్పుడు పోరాటమే జీవిత ఆశయంగా బ్రతికిన తనకు, ప్రేమలో ఉండే మాధుర్యాన్ని సున్నితత్వాన్ని తెలిపిన ప్రేమ మూర్తి ఆమె. ఆమెతో జీవిత పయనం చివరిదాకా కొనసాగించాలని మనస్సు ఎన్నో రంగురంగుల కలల్లో మునిగితేలింది. ఇక అవన్నీ చెరిగిపోనున్నాయి.ఈ పోరాటంలో మరణించవచ్చు, బందీగా చిక్కినా మరణశిక్ష విదిస్తారు. యువరాణితో గడిపిన ఆనందకరమైన క్షణాలు, మధుర జ్ఞాపకాలు పదేపదే గుర్తుకువచ్చి తీవ్రమైన అలజడి రేపుతాయి. ఈ చివరి పోరాటానికి వెళ్ళేముందు, చివరిసారి ఆమెను కలిసి తన గురుంచిన అన్ని నిజాలు ఆమెకు చెప్పాలి. తను ఒక విప్లవకారుడినని తెలిస్తే తను ఎలా స్పందిస్తుంది? నేను తనకి శాశ్వతంగా దూరం కాబోతున్నానని తెలిస్తే తను తట్టుకోగలదా? ఎదిఎమైనా తనకి అన్ని విషయాలు చెప్పి తనతో చివరిసారిగా గడపాలి.

మరోవైపు రాణిగారి పరిస్థితి కూడా అయోమయంగా ఉంది. జయ్ నుండి వచ్చే ఉత్తరాల సంఖ్యా రానురాను తగ్గిపోతుంది. తను ఎన్ని లేఖలు రాసినా వాటికి ముక్తసరి సమాధానం తప్ప గతంలోలా అందమైన కబుర్లు లేవు. కొన్ని రోజులుగా

అతడి వైపు నుండి ఎటువంటి సమాచారం లేదు. దాంతో ఆమె దుఃఖం కన్నీరై ప్రవాహించసాగింది. ఆమెలో ఇతర విషయాల పట్ల ఆసక్తి నెమ్మదిగా తగ్గిపోసాగింది. రోజులో ఎక్కువ సమయం భయటకు రాకుండా గదిలోనే ఉంటూ అతడి చిత్రపటాలు, ఇచ్చిన బహుమతులు చూస్తూ భాదపడసాగింది. రాణిగారిలో వచ్చిన ఈ మార్పు మంజరి గమనించి, ధైర్యంగా ఉండమని త్వరలో అన్ని సర్దుకుంటాయని దగ్గరకు తీసుకుని ఓదార్చింది. ఆమె మాటలు విని భాద కొద్దిగా తగ్గి ఉపశమనం అనిపిస్తుంది. తన దగ్గర ఉన్న పావురాలను చూస్తూ వాటితో గడుపుతూ, రోజులు భారంగా వెళ్ళదీయసాగింది.

ప్రేమ కలిగిన క్షణం నుండి అది ప్రేమించిన వ్యక్తికి చెప్పేంతవరకు మనసుని కుదురుగా ఉండనీయదు. ఎప్పుడు ఆమె ఆలోచనలు మనసులో నిండిపోయి ఎ పనిలో ఏకాగ్రత ఉండదు. విలియం ప్రస్తుతం ఇటువంటి సందిగ్ధ పరిస్థితిలో ఉన్నాడు. అతడి మనసంతా యువరాణీపై అంతులేని ప్రేమతో నిండిపోయింది. తన ప్రేమను ఎప్పుడు వ్యక్తం చేయాలన్నా వీలు కాకపోవడంతో రాత్రివేళ తను గదిలో ఒంటరిగా ఉన్నపుడు కలిసి తన మనసులో మాట చెప్పడం అన్నివిధాల ఉత్తమం అని భావిస్తాడు. తనని కలిసేటపుడు తన కోసంఏదైనా అందమైన బహుమతి తీసుకెళ్తే ఆమె సంతోషిస్తుందని అనుకుంటూ ఆమె తలపుల జడివానలో తడిసిపోతాడు.

*****

# 12. చివరి కలయిక

జయ్ తన తదుపరి దాడికి అవసరమైన యుద్ధసన్నాహాల్లో నిమగ్నమై ఉండగా. . . . . . .

ఒక సాయంత్రం తన ప్రియనేస్తమైన పావురం యువరాణి వద్దనుండి ఒక లేఖని తీసుకొచ్చింది. దాన్ని ప్రేమగా నిమురుతూ ఉత్తరాన్ని చేతిలోకి తీసుకుని తెరచాడు.

*"ప్రియమైన జయ్. . . . .*

*మీరు క్షేమంగా ఉన్నారని బావిస్తాను. ఇక్కడ నేను ఏమాత్రం సంతోషంగా లేను, అందుకు కారణం ఇటీవల మీలో వచ్చిన మార్పే. గతంలోలా నా ఉత్తరాలకి స్పందించట్లేదు. ఈమధ్య కనీసం సమాధానం కూడా పంపట్లేదు. ఇవి నాకు ఎంతో భాదని కలిగించాయి. మీనుండి దూరంగా ఉండి ఇక నేను బ్రతకలేను, మిమ్మల్ని తలుచుకుంటూ ఎన్ని నిద్రలేని రాత్రులు గడిపానో, ఎంతగా రోధించానో చెప్పలేను. ఇక వీటన్నిటినీ భరించే శక్తి నాకు ఏమాత్రం లేదు.నేనంటే మీకు చాలా ఇష్టమని నాకు తెలుసు, కారణాలేమైనా మీరు నానుండి దూరంగా వెళ్ళిపోవాలనుకుంటున్నారు. మీరు లేని నా జీవితం నిరుపయోగం. ఈ ఉత్తరం అందిన అనంతరం వీలయినంత త్వరలో నన్ను కలవకపోతే ఇదే నేను మీకు రాసే చివరి ఉత్తరం అవుతుంది. ఇకపై మీరు నాపై నిర్లక్ష్యం చూపితే నేను ప్రాణాలతో ఉండను.*

*మీ రాకకై ఎదురుచూస్తూ.*

*అశ్రునయనాలతో.*

*మీ యువరాణి."*

ఉత్తరం చదువుతుంటే అతడి కళ్ళలో కన్నీరు సుడులు తిరిగింది. తను ప్రాణంగా ప్రేమించే ప్రేయసి తన వల్ల అమితంగా బాధపడుతుంది. కాని అతడు నిస్సహాయుడు, అతని లక్ష్యం పోరాట మార్గం, కాని విధి మధ్యలో అతన్ని ప్రేమ వైపు లాగింది. ఎంతగా వద్దనుకున్నా అతడు ఆమెను మర్చిపోలేడు. తనని త్వరలో కలుస్తానని సమాధానం పంపుతాడు.

వారిద్దరూ కలిసే అపురూప క్షణం రానే వచ్చింది.

వారి కలయికకి మధువన్ జలపాతం వేదికయింది.

చాలారోజుల అనంతరం తన ప్రియుడిని కలవబోతున్నాననే ఆలోచనతో ఆమెలో ఉత్సాహం ఉరకలు వేసింది. ఆమెలో ఉన్న చింత, విషాదచాయలు క్రమంగా దూరం అవుతున్నాయి. తన గదిలో అద్దం ముందు నిలబడి అందంగా అలంకరించుకుంటూ, అతడు ఇచ్చిన వజ్రాల హారం, ధరించి దాని వైపు చూసి అతడినే ప్రత్యక్షంగా చూసిన అనుభూతి చెందింది. అతడి కళ్ళకి చాలా అందంగా కనిపించాలనే తాపత్రయంతో మరింత అందంగా ముస్తాబయింది. ఆమె సహజంగానే అందగత్తె, పైగా అలా ముస్తాబు కావడంతో ఆమె అందం వర్ణనను అందకుండా ఉంది. తన గదిలో నుండి బయటకి వచ్చి, తనను ఎవ్వరూ గుర్తించకుండా నలుపురంగు వస్త్రాన్ని ధరించి, కట్టడం వెనకబాగంలో తన కోసం సిద్దంగా ఉంచిన గుర్రంపై మధువన్ వైపు సాగిపోయింది.

ఇదే సమయంలో కథ ఊహించని మలుపు తిరిగింది.

చాలా రోజులుగా యువరాణికి తన ప్రేమ విషయం తెలపాలని వేచిఉన్న విలియం సరిగ్గా అదే సమయంలో ఆమె గది వద్దకి వచ్చి తలుపు తడతాడు. అతడిని ఎవరైనా గమనిస్తారేమో అన్న ఆందోళనతో అటూఇటు చూసాడు. ఎవ్వరూ లేరు నెమ్మదిగా తడితే లోపల నిద్రిస్తున్న రాణి గారికి వినిపించదేమో అని కొద్దిగా గట్టిగా తడుతుండగా ఆ తీవ్రతకి తలుపులు ఒక్కసారిగా తెరచుకుంటాయి. ఊహించని ఈ పరిణామానికి అతడు నివ్వెరపోయి గది లోపలికి వెళతాడు. లోపల మంచంపై ఆమె జాడ లేదు, గది మొత్తం వెదికినా ఆమె కనిపించలేదు. అతడి మనస్సులో ఎదో భయం మొదలవుతుంది. ఈ సమయంలో తను ఎక్కడికి వెళ్లిఉంటుంది అని ఆలోచిస్తూ అక్కడి నుండి బయటకి వచ్చి, ఆ పరిసరాలలో తిరుగుతుండగా, ఒక శబ్దం అత్యంత తక్కువ స్థాయిలో అతడి చెవులను తాకడం గమనించాడు. అది గుర్రపు సకిలింపు, ఆ శబ్దం వచ్చేవైపుకి వెళ్ళగా అది వెనకబాగం నుండి వచ్చింది, కనుచూపు మేరలో దూరంగా ఎవ్వరో గుర్రంపై వేగంగా వెళ్తున్నారు. రాత్రి సమయం , చీకటిగా ఉండటం వల్ల ఎవరు వెళ్తున్నది అతడికి స్పష్టంగా కనిపించలేదు. వేగంగా గుర్రపుశాల వైపు వెళ్లి, అక్కడ ఉన్న ఒక గుర్రంపై మొదట వెళ్ళిన వ్యక్తి వెళ్ళిన దిశగా , ఆ వ్యక్తిని వెదుకుతూ వెళ్తాడు.

జయ్ అప్పటికే మధువన్ కి చేరుకొని, తన ప్రేయసి రాకకై ఆత్రుతగా ఎదురుచూస్తున్నాడు. తను ఆమెకు దూరంగా ఉండటం వల్ల ఆమె మనస్సు ఎంతగానో గాయపడింది. ముందుగా తనని ఈ విషయమై క్షమించమని అడగాలి. ఆమె మోహంలో తిరిగి చిరునవ్వు చూసేదాకా అతడి మనసు తృప్తి చెందదు. ఆమెను చూడాలనే ఆరాటం నిమిషనిమిషానికి అధికం అవుతుంది. అతడి మనస్సు తీవ్రమైన ఉద్వేగంతో నిండి ఉంది. నిశబ్దాన్ని చీలుస్తూ దూరంగా

గుర్రపు డెక్కల చప్పుడు వినిపించి, క్రమంగా అది దగ్గరకు వచ్చింది. గుర్రంపై యువరాణి నలుపురంగు ముసుగు ధరించి ఉంది. ఆమె అతడిని కన్నార్పకుండా చూస్తూ గుర్రం దిగి, పరుగులాంటి నడకతో అతడి వైపు సాగింది. అతడు కూడా ఆమె వైపుకు పరిగెత్తుకొచ్చాడు. సుదీర్ఘమైన విరహవేదన అనంతరం రెండు ప్రేమపక్షులు ఎదురెదురుగా నిలిచాయి. మాటలకందని మధురభావాలెన్నో వారి చూపులలో జాలువారాయి.ఒకరినొకరు చూస్తూ నోటమాట రాక అలాగే ఉండిపోయారు. జయ్ చొరవ తీసుకుని ఆమెకు దగ్గరగా వెళ్ళి ఆమెను గుండెలకు హత్తుకుంటాడు. ఆమె అతడి కౌగిలిలో ఒదిగిపోయింది. అప్పటిదాకా ఆమె మనసులో అతడిపట్ల ఉన్న ప్రేమ, విరహం, భాద అన్ని కలిసి ఆమె కన్నుల నుండి నీరై ప్రవహించాసాగింది. అప్పటిదాకా జీవితాన్ని భారంగా నెట్టుకొస్తున్న ఆమె, ఇక ఆక్షణం తన బాధలన్ని తనని ఒక్కసారిగా విడిచి వెళ్ళినట్లు, కొత్తగా అనిపిస్తుంది. ఆమె ముఖం సరిగ్గా అతడి హృదయానికి తాకి ఉంది. ఆమె తలభాగం అతడి చుబుకం కింద ఉంది. ప్రేమానురాగాలతో కూడిన ఆత్మీయ స్పర్శకు వారి తనువు, మనసు పులకించిపోయాయి.

అలాగే ఒకరినొకరు పట్టుకుని చాలా సేపు ఉండిపోతారు. ఉన్నట్లుండి ఆమె అతడి కౌగిలినుండి విడిపించుకుని దూరంగా వెళ్తుంది. ఆమె మోహంలో అతడి పట్ల ఆగ్రహం అతడు మొదటిసారి చూసాడు. కోపంతో ఆమె నునులేత ముఖం ఎరుపురంగులోకి మారింది. అతడు ఆమెకు దగ్గరగా వెళ్లి తన ముద్దుముద్దు మాటలతో ఓదార్చి, తరిగి మామూలుగా చేయడానికి అనేక విధాలుగా ప్రయత్నిస్తాడు. అతడి మృదువైన మాటలకి ఆమె హృదయం నెమ్మదిగా కరిగిపోతుంది. ఆమెను మరింత దగ్గరగా హత్తుకుని ఆమె అధరాలపై , తన అధరాలతో తీయటి ముద్దుపెడతాడు.

*****

తనకు గుర్రంపై వెళ్తూ కనిపించిన వ్యక్తిని వెదుకుతూ, గుర్రపు అడుగుల ఆధారంగా విలియం వారు ఉన్న ప్రాంతానికి వచ్చాడు. అక్కడ కనిపించిన దృశ్యం చూసి ఒక్కసారిగా గుండె ఆగిపోయినట్లు అవుతుంది. తను ఎవరినయితే ప్రాణంగా ప్రేమిస్తూ, ప్రేమలోకంలో, రంగురంగుల కలల్లో మునిగిపోయాడో ఆమె మరొకరి కౌగిలిలో ఒదిగిపోయి అతడి ముద్దుని ఆస్వాదిస్తూ. . . . ఇక అది చూసి తట్టుకోవడం అతడి వల్ల కాలేదు, అతడి హృదయం పగిలి, అగ్నిపర్వతమై రగిలింది, ఆవేశం కట్టలు తెంచుకుంది, విపరీతమైన ఆవేశం అతడిలో ఉన్న వివేకాన్ని, విచక్షణని చంపేసింది. అతడిలో ఉన్మాదం తారాస్థాయికి చేరింది. తనను ప్రేమిస్తున్నానని లేఖరాసి, తనలో ఆశలు పెంచి, ఎందుకు ఇంత దారుణంగా మోసం చేసిందో అతడికి అర్ధం కాదు. జయ్ ని చూసి అతడి మనస్సు విపరీతమైన అసూయతో రగిలిపోతుంది. ఒక భారతీయుడు, ఆంగ్లేయ యువరాణిని ప్రేమించడమా? తమ ఆదిపత్యానికి తలవంచి, బానిసలుగా బ్రతికే వీరికి ఇంత ధైర్యమా? తను ప్రాణంగా ప్రేమించిన ప్రేయసిని, అతడు ప్రేమించడం జీర్ణించుకోలేక, అతడి మనసు ఈర్ష్యతో నిండిపోయి, విచక్షణ మరచి జంతువులా మారతాడు.

తన తుపాకీ జయ్ వైపు ఎక్కుపెట్టి గురిచూసి కాల్చుతాడు. భగభగ మండే అగ్నిగోళంలా తుపాకీ నుండి వెలువడిన తూటా రివ్వున దూసుకెళ్ళి అతడి భుజంలో దిగింది. అతడు తన భుజంలోపలికి తూటా దిగగానే భాదతో అరుస్తూ, ఆమెను వదిలి కొద్దిదూరంలో క్రిందపడిపోతాడు, గాయం నుండి రక్తం కారుతుంది. ఈ ఊహించని సంఘటనకి వారు నివ్వెరపోయారు. విలియం కన్నులు జయ్ పట్ల ఆగ్రహంతో ఎరుపెక్కుతాయి, అతడి తీక్షణమైన చూపులలో అంతులేని ప్రతీకారం దాగి ఉంది. క్రిందపడిన జయ్ పైకి లేవడానికి

ప్రయత్నిస్తుండగా, అతడిని అలా చూసి ఆమె భాదతో విలవిలలాడిపోయింది. అతడికి దగ్గరగా వెళ్లి అతడు లేవడానికి సహాయం చేస్తుండగా, మెల్లిగా లేచినిలబడ్డాడు, శరీరం రక్తసిక్తమైంది. అతడ్ని చూసి ఆమె రోదించసాగింది. ఇది చూసి విలియం ఆవేశంతో జయ్ పైన దాడి చేయసాగాడు, తన దృడమయిన, కండలు తిరిగిన వజ్రదేహంతో అతడిపై విరుచుకుపడ్డాడు. భుజంపై గాయం తీవ్రంగా బాదిస్తూ రక్తస్రావం అవుతుండడంతో అతడిని సమర్ధవంతంగా ఎదుర్కోవడం జయ్ వల్ల కావట్లేదు, అతడి పిడుగులాంటి దెబ్బలకు అతడి శరీరంతీవ్రభాధకు లోనయింది. మెల్లిగా బాధనుండి తేరుకుని, విలియం దెబ్బలకు అందకుండా, ఎదురుదాడి చేయసాగాడు. వ్యూహాత్మకంగా జయ్ కొట్టే దెబ్బలు విలియంని భాగానే గాయపరుస్తాయి. తీవ్రగాయాలపాలయిన విలియమ్ జయ్ తాకిడికి తట్టుకోలేక అతడి భుజభాగంలో ఉన్న గాయంపై అదేపనిగా దాడి చేస్తాడు.

భరించలేని నొప్పితో అతడు విలవిలలాడుతుంటే, ఏమాత్రం జాలిలేకుండా కొడుతుండగా, యువరాణి కన్నీరు కారుస్తూ, జయ్ ని కొట్టవద్దని పదేపదే ప్రాదేయపడుతుంది. ఆమె మాటలను అతడు పట్టించుకోలేదు, ఆమె అతడిని ఆపడానికి పదేపదే ప్రయత్నిస్తుండడంతో, తీవ్రమైన కోపంతో ఊగిపోతూ , ఆమెను విరుసుగా పక్కకి తోస్తాడు, ఆతాకిడిని ఆమె దూరంగా వెళ్లి కిందపడుతుంది, అక్కడ నేలపై ఉన్న బండరాళ్ళు ఆమె తలకు బలంగా తగిలి రక్తం ధారగా స్రవించింది. భాదతో మూలుగుతూ ఆమె గట్టిగా, సుదీర్ఘంగా శ్వాసించసాగింది. ఆమె ప్రాణాపాయ స్థితికి, ఒక రకంగా చెప్పాలంటే మృత్యువుకి చేరువయింది. ఆమె తెలుపురంగు దుస్తులు రక్తంతో తడిసి ఎర్రగా మారాయి. తన ప్రేయసిని అలా ప్రాణాపాయ స్థితిలో చూసి బాధతో మనసు

విలవిలలాడి, అందుకు కారణమైన విలియంపై కసితో, తన దృఢమైన చేతులతో, పిడికిలి బిగించి అతడి మొహంపై కొడతాడు, అది అతడి దవడ బాగంపై చాలా తీవ్రంగా తాకింది. ఆదెబ్బ ఎంత బలంగా ఉందంటే, కండలుతిరిగిన అతడు, ఒక్కసారిగా స్పృహ కోల్పోయి కుప్పకూలిపోయాడు. వేగంగా యువరాణి వద్దకి పరిగెడతాడు, ఆమె చాలా క్లిషపరిస్థితిలో ఉంది, బలంగా శ్వాసిస్తుండడంతో, నోట్లో నుండి మాటరాక, అతడి వైపు నిస్సహాయంగా చూస్తూ, ఆమె చేతిని అందించగా అతడు దాన్ని ప్రేమగా తన చేతుల్లోకి తీసుకున్నాడు. ఆమె రక్తం మొహంపై అక్కడక్కడ చిమ్మింది, ఆమె బాధను చూసి గుండెకరిగి కన్నీరైంది. *"నువ్వంటే నాకు చాలా ఇష్టం, నిన్ను ఇలా వదిలివెళ్తున్నందుకు బాధగా ఉంది జయ్"* అని చెబుతుంది, *"నీకేమీ కాదు, మనం ఎప్పటికి కలిసే ఉంటాం",* అని ఆమెకు ధైర్యం చెబుతాడు. గాయాల తీవ్రత అతడ్ని చాలా నీరసింపజేసింది, రానురాను అతడి పరిస్థితి కూడా నెమ్మదిగా విషమించసాగింది. కనురెప్పలు భారంగా మారి నెమ్మదిగా మూతపడుతున్నాయి. ఆమెను అతికష్టం మీద దగ్గరకు తీసుకుని, ఆమె కళ్ళలోకి చూస్తాడు, అతడి ముఖాన్ని చివరిసారిగా చూస్తూ సంతృప్తిగా నవ్వుతూ తుదిశ్వాస విడిచింది. ఆమెను అలాగే హత్తుకుని ఆ పరిసరాలన్నీ ప్రతిధ్వనించేలా, హ్రుదయం ద్రవించేలా రోదిస్తాడు, అతడి జీవన దీపం, ఆరిపోయింది. తన ప్రేమదేవత తిరిగిరాని లోకాలకు వెళ్ళిపోయింది. ఆమెను అలాగే పట్టుకుని రోదిస్తూ, రోదిస్తూ అతడు కూడా ప్రాణాలు విడుస్తాడు. ప్రేమపక్షులు రెండు అమరులైనాయి.

*****

తెల్లవారుతుంది. . . . . . .

యువరాణి మరియు జయ్ ల శవాలు పక్కపక్కన పడి ఉన్నాయి. వారికి కొద్ది దూరంలో విలియం పడి ఉన్నాడు.

స్థలం : రెసిడెన్సీ ప్రాంతం,
సమయం: ఉదయం 7.00 గంటలు.

ప్రతిరోజూ రాణీగారిని నిద్రలేపి, కాఫీ అందించే పరిచారిక గది తలుపులు తెరచి ఉండటంతో, అయోమయంగా లోపలికి అడుగుపెట్టింది. లోపల ఎవ్వరూ లేరు, అంతా వెదికిచూసిన కూడా ఆమె జాడలేదు. యువరాణి ని వెదుకుతూ బయటకు వచ్చి హడావిడిగా తిరుగుతూ, అక్కడున్న కొందరు అధికారులకి విషయం చెప్పగా, వారు విస్మయం చెంది, ఆమెను వెదుకుతూ తలోవైపుగా వెళతారు. కొంతమంది సైనికులు ఈవిషయం చెప్పాలని విలియం గదికి వెళ్ళగా అతడు కూడా అక్కడలేదు. ఈవిషయం ఆనోటా,ఈనోటా పాకి ఆమె తండ్రికి తెలుస్తుంది. తన కూతురు కనిపించట్లేదని తెలిసి, ఎడ్మండ్ కుప్పకూలిపోతాడు, తన చిన్నారి పట్ల నిర్లక్ష్యం వహించినందుకు వారిని తీవ్రంగా దూషిస్తూ, తను ఎక్కడికి వెళ్లిందో తెలుసుకోవల్సిందిగా ఆదేశిస్తాడు. యురాణి జాడకోసం రెసిడెన్సీ అణువణువూ వెదుకుతారు,  కొంతమంది ఆచుట్టు పక్కల పరిసరాలు వెదకడానికి వెళ్తారు. యువరాణి రక్షణ భాధ్యతలు నిర్వహించే సేనాధిపతి విలియం ని పిలవాల్సిందిగా కోరడంతో, అతడు కూడా కనిపించట్లేదని తెలిసి  ఆశ్చర్యపోతాడు. రాణీ గారు అప్పుడప్పుడు, రెసిడెన్సీ చుట్టుప్రక్కల ఉన్న అడవికి సరదాగా వ్యాహాలికి వెళతారు. ఒకవేళ అలా వెలితే, ఆమెతో పాటు విలియం కూడా వెళ్లి ఉండవచ్చు.

వారిద్దరూ వెళితే కనీసం ఒక్కరికైనాకనిపించాలి కదా?? కాని ఎవ్వరూ యువరాణిని చూడలేదని చెబుతున్నారు. ఒకవేళ ఎవరైనా విప్లవకారులు, రెసిడెన్సీ లోకి ప్రవేశించి తనను అపహరించారా? శత్రుదుర్భేధ్యమైన కట్టడం లోపలికి వచ్చే సాహసం ఎవ్వరూ చెయ్యలేరు. మరి తను ఏమైనట్లు, ఎక్కడికి వెళ్ళినట్లు? ఆలోచనలతో అతడి మస్తిష్కం వేడెక్కింది.

తనకున్న ఏకైన బంధం తన ప్రియమైన కూతురు కనిపించకపోవడం అతడిని అమితమైన భాదని కలిగించింది. మనసులో ఎంతగా సర్దిచెప్పుకున్నా, ఒక్కడో తెలియని భయం అతడిని వెంటాడుతుంది. రెసిడెన్సీలో క్రమంగా గందరగోళ వాతావరణం చోటుచేసుకుంది. అందరూ ఈ విషయమే మాట్లాడుకోసాగారు. కొంతమంది అధికారులు మేజర్ చుట్టూ చేరి, రాణిగారికి ఏమీ కాదని, వచ్చేస్తారని ధైర్యం చెబుతారు. కాని వారి మాటలు అతడి ఆందోళనను ఏమాత్రం తగ్గించలేదు.

యువరాణి ని వెదుకుతూ వెళ్ళిన సైనికుల బృందం, మధువన్ కి చేరువగా వచ్చి, అక్కడ గుర్రాల అలికిడి వినిపించడంతో అటువైపుగా కొద్దిదూరం వెళ్లిచూడగా అక్కడ ఉన్న దృశ్యం చూసి ఒక్కసారిగా నిర్ఘాంతపోతారు. భూమి ఒక్కసారిగా కంపించినట్లు అనిపిస్తుంది. ఇంకా దగ్గరగా వెళ్లి చూస్తారు. యువరాణి, జయదేవ్ పక్కపక్కన విగతజీవులుగా పడి ఉన్నారు. రక్తం ధారగా ప్రహించి, ఆరిపోయిన గుర్తులు, రక్తసిక్తమైన ఇద్దరి శరీరాలు చూసి వారిని పరీక్షించి చూడగా అప్పటికే వారు మరణించి కోన్ని గంటలు దాటింది. వారిద్దరి శరీరాల్ని పరీక్షించి చూడగా, రాణిగారి తలపై బలమైన గాయం అయి రక్తం కారి నుదురుభాగంలో గడ్డకట్టింది, అక్కడికి సమీపంలో ఉన్న బండరాళ్లకు రక్తం మరకలు, జయ్ భజంపై తూటా తాలూకు గాయం, మొహం, చేతులపై గాయాలు వారి దృష్టిని దాటిపోలేదు. ఇది

ప్రమాదం కాదని ఎవరో వీరిని హింసించి చంపారని అర్ధమవుతుంది. అక్కడున్న వాళ్ళలో ఈ విషయం తెలియజేయడానికి రెసిడెన్సీ కి వెళతాడు. మిగిలిన వారు అక్కడ ఇంకేమైనా ఆధారాలు దొరుకుతాయేమోనని వెదుకుతుండగా ఒక తుపాకీ, దాని ప్రక్కగా విలియం స్పృహ లేకుండా పడిఉన్నాడు. అతడి దగ్గరకి వెళ్లి చూడగా, అతడు ఇంకా శ్వాస తీసుకుంటున్నాడు, అక్కడక్కడా కొన్ని తేలికపాటి గాయాలు మినహా భాగానే ఉన్నాడు. అతడిపై సైనికులకు మొదటిసారిగా అనుమానం వస్తుంది. అక్కడ దొరికిన తుపాకీ కూడా అతడిదే. దాని చూసి అందులో నుండి ఫైర్ చేసిన ఆనవాళ్ళు కనుగొంటారు.

అతడిని లేపడానికి ప్రయత్నిస్తారు. కొన్ని నిమిషాల అనంతరం అతడు లేచాడు. అక్కడ ఉన్న సైనికులను చూసి అతడికి ఒక్క క్షణం ఏమీ అర్ధం కాదు. వారిని నేట్టుకుంటూ పరుగులాంటి నడకతో రాణీగారి శవం వైపు వెళ్ళగా అతడిని సైనికులు వెంబడిస్తారు. ఆమె శవాన్ని చూసి, బాధ భరించలేక మోకాళ్ళపై కూలబడి, తన రెండు చేతులతో ముఖాన్ని దాచుకుని బిగ్గరగా రోదిస్తున్నాడు. ఇంతలో జరిగిన విషయం తెల్సి, మేజర్ , అధికారుకు, సైనికులు అక్కడికి చేరుకుంటారు. ఎడ్మండ్ అక్కడికి నెమ్మదిగా నడుచుకుంటూ వచ్చి,  తన కూతురిని శవంలా చూసి,  అలాగే కొయ్యబారిపోయాడు. అతడి కనులనుండి నీరు జలజలా రాలసాగింది. దవళ వర్ణంలో మెరిసిపోతూ కాంతులు చిమ్మే ఆమె ముఖం, రక్తపు మరకలు, గాయాలతో ఎరుపెక్కింది. తను అత్యంత  గారాబంగా పెంచుకున్న చిట్టితల్లి తనని వదిలి శాశ్వతంగా దూరమైంది. జీవితంలో తనకంటూ ఉన్న ఒకేఒక్క బంధం తనను ఒంటరిని చేసి వీడిపోయింది. అతడి కిందపడి ఆమెను దగ్గరగా తీసుకుని , తన గుండెలకు హత్తుకుని, ఏడుస్తున్నాడు. ఆ హృదయవిదారకమైన దృశ్యం, కూతురి కోసం ఒక తండ్రి పడే ఆవేదన

అక్కడున్న వారందరినీ కంటతడి పెట్టించింది. ఎంతమంది అతడిని సముదాయించాలని ప్రయత్నించినా అతడిని ఆపడం ఎవ్వరివల్లా కాలేదు. యువరాణి పక్కన జయ్ ఎందుకున్నాడో వారికి తెలియలేదు. కొందరు సైనికులు చెప్పిన వివరాల ప్రకారం అతడు రుద్రకోట్ పాలకుడని తెలుస్తుంది. ఇద్దరూ మరణించి విలియం ఒక్కడే ప్రాణాలతో ఉండడం, సంఘటన స్థలం లో లభించిన అతడి తుపాకీ మొదలైన వాటివల్ల అందరికీ సహజంగా అతడిపైనే అనుమానం కలుగుతుంది.

విలియం భుజంపై చేయివేసి దురుసుగా అతడిని అధికారుల వద్దకి సైనికులు ఈడ్చుకెళ్ళారు. అతడు వారికి ఏమాత్రం ఆడ్డుచెప్పకుండా శిలలాగా ఉన్నాడు. అతడిని అధికారులు చుట్టుముట్టి రాణీగారు ఎలా చనిపోయారు? ఆమెతో పాటు ఆ యువకుడు ఎందుకు ఉన్నాడు? వారిని నువ్వే చంపావా? ఎందుకు చంపావ్?? ఇలా అనేక ప్రశ్నలు అడుగుతారు. అతడు కనీసం వారి వైపుకి కూడా చూడకుండా శూన్యంలోకి చూస్తూ మౌనంగా ఉండిపోయాడు. ఎంతగా అడిగినా నోరువిప్పకపోవడంతో అతడిపై అనుమానం బలపడి రెసిడెన్సీ కి ఈడ్చుకెళతారు. రాణీగారి శవాన్ని జాగ్రత్తగా అక్కడినుండి తరలిస్తారు. జయ్ మృతదేహాన్ని రుద్రకోట్ కి పంపుతారు. ఆమె మృతి విషయం తెల్సి అక్కడ విషాద చాయలు అలుముకున్నాయి.ఆమె మృతదేహం రావడంతో ఒక్కసారిగా రోదనలు మిన్నంటుతాయి. అక్కడ పనిచేసేవారు, పరిచారికలు, సాధారణ సైనికులు అందరూ తమతో ఎంతో ఆప్యాయంగా మాట్లాడుతూ, చిరునవ్వు నవ్వుతూ సందడి చేసే యువరాణి ఇక ప్రాణాలతో లేదనే కఠినమైన నిజాన్ని జీర్ణించుకోలేకపోతారు. మంజరి వేదన వర్ణనాతీతం. యువరాణి పక్కన నిలబడి ఎంతగానో రోదిస్తుంది. మరోవైపు మేజర్ విపరీతమైన భాదతో మనసులో

కుమిలిపోయాడు. ఏడుపులు రోదనలతో అక్కడ విషాదవాతావరణం నెలకొంది. అక్కడున్న వారందరూ యువరాణి గారిని విలియం చంపాడని బలంగా నమ్ముతారు.

రెసిడెన్స్ ఎదురుగా ఉన్న స్థలంలో అతడిని గొలుసులతో కట్టేసి ఉంచారు. అతడి చుట్టూ మూగి అనేక ప్రశ్నలు అడిగారు. యువరాణిని అతడే చంపాడని, అతడికి అడ్డుపడిన జయ్ కూడా చంపాడని బావిస్తారు. సంఘటన స్థలంలో దొరికిన ఫైర్ చేయబడిన తుపాకీ , జయ్ ఒంటిపై తూటా గాయం విలియం పట్ల వారి అనుమానం మరింత బలపడింది. ఇన్నిసార్లు అడిగినా సమాదానం చెప్పకుండా శూన్యం లోకి చూస్తూ శిలలా ఉండడంతో వారి సహనం నశించి, అతడిని శిక్షించడం ప్రారంబిస్తారు. విలియం ఒంటిపై ఉన్న సైనిక దుస్తులు తీసివేసి కొరడాలతో కొడతారు. కొరడాల చివర ఉన్న సూదుల లాంటి ముళ్ళు అతడి వీపుపై బలంగా గుచ్చుకుని అందినంత మేరా చర్మాన్ని లాగివేసాయి. చూస్తుండగానే అతడి వీపు గాయాలతో నిండిపోయింది. తెలుపురంగులో ఉన్న అతడి శరీరం రక్తంతో ఎర్రబడింది. నరకయాతన లాంటి ఆ నొప్పిని అతికష్టం మీద పంటిబిగువన మౌనంగా భరిస్తున్నాడు కాని ఎటువంటి అరుపులు ఆర్తనాదాలు చేయడం లేదు. అతడి ఒంటిపై పడే దెబ్బలు రానూరానూ తీవ్రంగా అయ్యాయి అతడిలో చలనం లేదు. అతడి మనసుకు తగిలిన గాయం ముందు, ఒంటిపై తగులుతున్న గాయాలు అంతగా బాధించడం లేదు. అతడికి యువరాణి తన మనస్సుతో ఎందుకు ఆటలాడిందో అర్ధం కాదు, ప్రేమిస్తున్నానంటూ లేఖ రాసి, తన మనసులో కొత్త ఆశలకు రెక్కలు తొడిగి, కలల ప్రపంచంలోకి తీసుకెళ్ళి, అంతలోనే అగాధం లోకి ఎందుకు తొసిందో, ఒక వేళ తను చేసింది తప్పే కావచ్చు కాని అందుకు శిక్ష మరణమా, అదీ తన చేతిలో, ఏదేమైనా తను

ప్రేమించిన అమ్మాయి మరణానికి తనే కారణం అయ్యాడు. ఒక ప్రేమికుడికి ఇంతకు మించిన మనోవేదన ఇంకోటి ఉండదేమో.

అతడిని కొడుతున్న వాళ్ళు, కొట్టికొట్టి విసిగిపోయారు. ఎంతగా హింసించినా నోరు విప్పకపోవడంతో ఈ విషయం ఎడ్మండ్ కి తెలుపుతారు. ఎంతగా హింసించైనా అతడి నుండి నిజం చెప్పించాల్సిందిగా ఆదేశిస్తాడు. సైనికులు అతడి చుట్టూ చేరి కొడుతున్నారు. ఒక అధికారి విలియం కాళ్ళపై తుపాకీ వెనకభాగం తో బలంగా కొడతాడు, ఆదెబ్బ మోకాళ్ళకు బలంగా తగిలి బరించ లేని నొప్పితో విలవిలలాడిపోయాడు. అతడి కాలి ఎముకలు చిద్రం అయ్యాయి. బాధలో అరుస్తూ సరిగ్గా నిలబడలేకపోతాడు. అతడి కాళ్ళపై తుపాకీతో అదేపనిగా కొడుతుండడంతో అతడి ఆర్తనాదాలు బిగ్గరగా ప్రతిధ్వనించాయి. కిందకి కూలిపోయిన అతడి జుట్టుపట్టుకుని లేపి ముఖంపై పిడిగుద్దులు గుద్దుతారు. ఆదెబ్బల దాటికి ముఖం పగిలి ముక్కులో నుండి రక్తం కారింది, కంటి దగ్గర గాయమై కళ్ళు మసకగా కనిపించసాగాయి. అతడి పరిస్థితి చూసి అక్కడున్న కొంతమంది సైనికులకు భాదగా అనిపిస్తుంది.అతడు యువరాణిని చంపి ఉండకపోవచ్చు అని అనిపిస్తుంది, కానీ వారు నిస్సహాయులు అతడిని రక్షించలేరు. ఇంతలో మేజర్ వచ్చి *తన కూతురిని చంపిన దుర్మార్గుడా అంటూ కోపంతో ఊగిపోతూ నిందించాడు. " విలియం యువరాణి అందం చూసి ఆమెను మోహించి అడవికి తీసుకెళ్ళి తన కోరిక తీర్చమని కోరడం, అందుకు ఆమె తిరస్కరించడంతో దారుణంగా చంపాడని, అందుకు అడ్డుపడిన రుద్రకోట్ పాలకుడు జయదేవ్ ని కూడా చంపాడని, తన కూతురిని చంపిన మోసగాడిగా, కామాందుడిగా , నయవంచకుడిగా పరుషమైన పదాలతో తీవ్రంగా దూషిస్తాడు."*

అప్పటివరకు ఎన్నో చిత్రహింసలను మౌనంగా బరిస్తున్న అతడిలో ఆవేశం సాగరంలా ఉప్పొంగుతుంది. ఎంతో నిజాయితీగా యువరాణిని ప్రేమించిన తన ప్రేమను అవమానించి, తనను కామందుడిగా ముద్రవేయడం భరించలేకపోతాడు. విపరీతమైన కోపంతో ఊగిపోతూ తన చేతులకు ఉన్న గొలుసులు తెంచుకుని నేను యువరాణిని చంపలేదు అని బిగ్గరగా అరుస్తాడు. అతడిని మేజర్ అలాగే దుర్భాషలాడుతుండడంతో ఆవేశంలో అతడిపై దూకి తన రెండు చేతులతో గొంతు గట్టిగా పట్టుకుని "*నేను యువరాణి ని చంపలేదు, ఆమెను ప్రేమించాను, ప్రేమించాను"* గట్టిగా అరుస్తున్నాడు. అతడి చేతిలో చిక్కుకుని ఎడ్మండ్ ఊపిరాడక ఆవస్తపడతాడు. విలియం చేతులనుండి అతడిని విడిపించడానికి అక్కడున్న సైనికులు ఎంతగానో ప్రయత్నించారు. అతడి చేతులపై తుపాకులతో కొడతారు. ఆ భాదను భరించలేక ఒక్కసారిగా గింజుకుంటున్న ఎడ్మండ్ ని విసురుగా నెట్టివేసాడు. దాంతో అతడు కిందపడి గాయాలపాలవుతాడు. విలియం ని చంపమని అరవడంతో సైనికులు తుపాకులతో అతడిపై వరుసగా కాల్పులు జరిపారు, ఆకాల్పుల బారి నుండి అతికష్టం మీద వారి మీద ప్రతిదాడి చేస్తాడు. తనకి ఎదురొచ్చిన సైనికులను చంపసాగాడు. ఒకసైనికుడిని చంపి అతడి తుపాకీ మొదట ఉన్న కత్తి చేతిలోకి తీసుకుని సైనికులని ఊచకోతకోయసాగాడు. అతడి ఉన్మాదాన్ని చూసి సైనికులు భయపడిపోయారు. కొంతమంది చనిపోగా మరికొందరూ భయంభయంగా చూస్తున్నారు. ఎడ్మండ్ రివాల్వర్ తో జరిపిన కాల్పుల నుండి త్రుటిలో తప్పించుకుని అతడిని చంపడానికి ముందుకు ఉరుకుతాడు. సైనికులు ఒక్కసారిగా పట్టుకుని విపరీతంగా కొడుతుండడంతో అప్పటికే గాయాలతో ఉన్న అతడి శరీరం ఆ దెబ్బలకు తట్టుకోలేకపోయింది. అంతమంది హింసపెడుతుండడంతో అతడిలో విచక్షణ నశించింది. వారి నుండి విడిపించుకుని ఆకలిగొన్న మృగంలాగా వారిపై విరుచుకుపడ్డాడు. తన చేతిలో

ఉన్న కత్తిని  చక్రంలా గిరగిరాతిప్పుతూ అక్కడున్నవారిని గొంతుకోసి చంపాడు. తుపాకీని గుండ్రంగా తిప్పుతూ సైనికులను ఎదుర్కొన్నాడు. అతడి చేతిలో అప్పటికే చాలా మంది చనిపోయారు. చనిపోయిన వారి మృతశరీరాలతో, తెగిపడిన అవయవాలతో రణభూమిలా ఉంది.

ఇంతలో ఒక తూటా దూసుకొచ్చి విలియం చాతిలో దిగింది. ఇంతలో వీపులో ఒక్కసారిగా బలమైన కత్తి దిగింది. వెనక్కితిరిగి పొడిచిన వాడ్ని తోసి అతికష్టం మీద, కత్తిని బయటకి లాగి బాధతో కిందపడ్డాడు. మెల్లిగా లేచి కత్తి చేతిలోకి తీసుకుని దానితో మేజర్ గొంతులో పొడిచిపొడిచి చంపాడు. వెనకనుండి సైనికులు కాల్చిన తూటాలు వేగంగా దూసుకొచ్చి అతడి శరీరాన్ని ఛిద్రం చేశాయి. చివరగా ఆ కాల్పుల తాకిడికి విలియం మరణించాడు. ఈ ధారుణ మారణకాండలో మేజర్, విలియం, ఇంకా 30 మందికి పైగా సైనికులు మరణించారు.

విలియం ని ఒక రాజద్రోహిగా, కుట్రదారుడిగా ముద్రవేసి అతడి శవానికి ఎటువంటి అంతిమ సంస్కారాలు నిర్వహించకుండా లోతైన లోయలోకి విసిరేశారు. యువరాణికి, మేజర్, మరణించిన ఇతర సైనికులందరికి అధికారిక లాంచనాలతో అంత్యక్రియలు జరిపారు. యువరాణిని మేజర్ ని ఒకే చోట, వారికి కొద్దిదూరంలో సైనికులను సమాధి చేశారు. యువరాణీ,ఎడ్మండ్ రోనాల్డ్ కి ఒకే సమాధి నిర్మించారు. అది మామూలు సమాధి కంటే కొంచెం పెద్దగా, సరిగ్గా ప్రధాన ద్వారానికి ఎదురుగా ఉంది.

# 13. బహుదూరపు బాటసారి.

గోరఖ్ పూర్  ఆర్మీ హెడ్ క్వార్టర్స్.

బ్రిటీష్ ఇండియా,

సమయం: మధ్యాహ్నం 12.00 గంటలు.

బ్రిటీష్ సైనిక ఉన్నతాదికారుల అత్యవసర సమావేశం. . . . . . . . . . . .

జరిగిన భయంకరమైన మారణహోమం  ప్రభుత్వాన్ని కుదిపేసింది. ఈవిషయమై నిజానిజాలు చర్చించడానికి ముఖ్య అధికారులు సమావేశమయ్యారు. జరిగిన సంఘటన వారిని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ప్రభుత్వానికి ఎంతో విధేయంగా ఉన్న సమర్ధుడైన సైనికుడుగా విలువయిన సేవలు అందించిన విలియం ఉన్నట్లుండి ఒక ఉన్మాదిలా మారి ఎందుకు ఇంతమంది మరణానికి కారణం ఆయ్యాడో అంతుబట్టట్లేదు. అతడితో పనిచేసిన అధికారులు, సహచరులు ఎంతో క్రమశిక్షణ కలిగిన విలియం ఇలా బీబత్సం సృష్టించాడంటే నమ్మలేకపోతారు. పైగా అతడు ఇటీవల జరిగిన నిధుల తరలింపులో పాల్గొని పూర్తిస్థాయిలో తన సహాయ సహకారాలను అందించాడు. ఏం ఆశించి యువరాణి లారా  ని చంపాడో, ఎందుకు అంతమందికి క్రూరంగా ఊచకోత కోసాడో తెలియడం లేదు. యువరాణి పక్కన జయదేవ్ శవం ఎందుకు ఉంది? రాణీగారికి అతడికి ఏమిటి సంబంధం? ఇలా సమాధానం తెలియని ఎన్నో ప్రశ్నలు వారి మధ్య చర్చకు వచ్చాయి. ఈసంఘటన ను ఇలాగే వదిలివేయడం అంత మంచిది కాదు, దీని వెనుక ఎవ్వరికీ తెలియని మర్మం ఏదో ఉందని వారికి తోస్తుంది. ఇటువంటి

తిరుగుబాట్లు అంతర్గత పోరాటాల వల్ల ఎప్పటికైనా ప్రమాదమే. జరిగిన సంఘటనలపై పూర్తిస్థాయి దర్యాప్తు కోసం మరణించిన ఎడ్మండ్ స్థానంలో “జాన్ సన్ కేరీ” అనే అధికారిని ఇంచార్జిగా నియమించారు. సమావేశం ముగిసింది.

రెండు రోజుల అనంతరం. . . . . . . . . .

జాన్సన్ కేరీ అతడితో పాటు దర్యాప్తు నిమిత్తం వచ్చిన అధికారులు రెసిడెన్సీ కి చేరుకున్నారు. యువరాణి లారా, మరియు ఎడ్మండ్  సమాధిపై పుష్పగుచ్ఛం ఉంచి కొన్ని నిమిషాలు మౌనం పాటించారు. ఇంచార్జిగా బాధ్యతలు స్వీకరించి రెసిడెన్సీ లో ఉన్న అధికారులు, సైనికులను పరిచయం చేసుకుంటాడు. తమ దర్యాప్తు కు అందరూ సహకరించాల్సిందిగా,  జరిగిన మారణకాండ అన్ని విషయాలు పూర్తిగా తెలపాలని, ఏవైనా విషయాలు దాచినా, ఏ రకంగానైన మోసం చేయాలని చూసినా పరిణామాలు చాలా కఠినంగా ఉంటాయని అందరినీ హెచ్చరించాడు. దర్యాప్తు పూర్తి అయ్యేవరకు అధికారులు, పనివాళ్ళు, సైనికులు ఈపరిసరాలను వదిలి వెళ్ళరాదని, ఎవరైనా వెళ్లి ఉంటే వారిని కూడా తిరిగి తీసుకువచ్చి విచారిస్తామని తెలిపాడు.

విచారణ ప్రారంభం అయ్యింది. . . . . . . .
అధికారులు, సైనికులు ఒక్కొక్కరుగా వెళ్లి విచారణ బృందం సభ్యులతో కూర్చుని వారు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇస్తున్నారు. ఆర్కిటెక్చర్ తనను తాను జాన్సన్ కు పరిచయం చేసుకుని రెసిడెన్సీ కి, తనకు తెలిసిన ఇతర విషయాలు తెలియజేస్తాడు. రోజులు గడిచే కొద్ది విచారణ వేగవంతం అవుతుంది. వారి దర్యాప్తులో దాదాపుగా అందరూ యువరాణి చాలా మంచి వ్యక్తి అని కలుపుగోలు

మనస్తత్వం అని ఎవరితోనూ ఎటువంటి విభేదాలు లేవని తేలింది. విలియం అతడు దేశభక్తి, సమర్థత కలిగిన అధికారాని ఆవిధంగా ఎందుకు మారాడో తెలియదని, అతడు చేసిన దారుణ మారణకాండ చూసి అతడిలో క్రూరత్వం తారాస్థాయిలో ఉందని బయపడుతూ చెప్పారు. విలియం చనిపోయిన తర్వాత కూడా అతడి గురుంచి చెబుతూ బయపడుతుంటే అతడు  ఎంతలా క్రూర జంతువుగా మారాడో వారు ఒక అంచనాకి వచ్చారు. దర్యాప్తును ప్రభావితం చేసి మలుపు తిప్పే అంశాలేవి తెలియలేదు. బహుశా జయదేవ్ తరపునుండి రుద్రకోట్ వెళ్లి విచారిస్తే ఏమైనా తెలిసే అవకాశం ఉందని భావిస్తారు. అధికారులను, సైనికులను విచారించడం పూర్తి కావడంతో, పనివాళ్ళను, రాణీగారి అవసరాలు చూసే చెలికత్తెలను విచారిస్తారు. ఈసమయంలో ఆర్కేటేక్చార్,  జాన్సన్ పక్కనే ఉన్నాడు. అదేవిధంగా మంజరిని కూడా ప్రశ్నిస్తారు. తనకు తెలిసిన కొద్దిపాటి విషయాలు చెబుతుంది, జయదేవ్ గురుంచి అడగగా తనకి అతడి గురుంచి పెద్దగా తెలియదని చెప్పింది. విచారణ బృందం ఆమెను ఇంక ఎక్కువగా ఏమీ అడగకుండా అక్కడనుండి నిష్క్రమించారు. ఈమొత్తం వ్యవహారాన్ని చూస్తున్న జార్జ్ కి మంజరి మీద ఎదో అనుమానం మొదలైంది. ఆమెకు చాలా విషయాలు తెలుసనీ, కానీ కావాలని దాస్తూ పైకి మాత్రం సాధారణంగా ఉంది. అతడి సునిశిత పరిశీలననుండి మంజరి ప్రవర్తన దాటిపోలేదు.

మరోవైపు జార్జ్ తనను గమనిస్తున్న విషయం, మంజరికి తెలియదు. ఆమె మనసులో విపరీతమైన భయం ఆందోళన నెలకొని ఉంది, జయ్ మరియు రాణిగారి ప్రేమకు తను సహాయం చేసానని, వారి మధ్య లేఖలు పంచుతూ రాయబారం నడిపానని తెలిస్తే కథ కొత్త మలుపు తిరుగుతుంది. ఈవిషయంలో తన పాత్ర బయటపడితే తనపై అనేక ఆరోపణలు, అనుమానాలు

వెల్లువెత్తుతాయి. ప్రభుత్వం తనను ఎంత మాత్రం విడిచిపెట్టదు, వారు విధించే శిక్షలు అతి భయంకరమైనవి. దర్యాప్తు బృందం రుద్రకోట్ సంస్థానానికి వెళ్లి విచారిస్తే తన పాత్ర గురుంచి అనేక విషయాలు వెలుగులోకి వస్తాయి. ఒక రకంగా నా జీవితం పతనావస్థకి చేరింది. అర్ధరాత్రి దాటినా కూడా ఈ ఆలోచనలు ఆమెను నిద్రపోనివ్వడం లేదు.

జార్జ్ మంజరిని కలిసి మాట్లాడడానికి రాత్రిపూట మాత్రమే సరైన సమయంగా భావించి ఆమెను కలవడానికి గుర్రంపై రుద్రకోట్ వైపు సాగాడు. అసలేం జరిగిందో తెలుసుకోవాలనే ఆత్రుత అతడిని కుదురుగా ఉండనివ్వడం లేదు. కొన్ని నిమిషాల ప్రయాణం అనంతరం అతడు రుద్రకోట్ కి చేరుకున్నాడు. బాగా చీకటిపడింది. రహదార్లపై ఎక్కడ కూడా మనుష్య సంచారం లేదు అంతా నిర్మానుష్యంగా ఉంది. కోటని దాటి దానికి అవతల దూరంలో ఉన్న గ్రామం వైపు గురాన్ని దౌడు తీయించాడు. చివరికి మంజరి ఇంటి దగ్గరకు చేరుకొని తలుపుతట్టాడు. నిద్రపోకుండా ఆలోచనల తాకిడికి ఉక్కిరిబిక్కిరి అవుతున్న మంజరి ఈ సమయంలో ఎవరు వచ్చి ఉంటారు?? అనుకుంటూ లేచి లాంతరు వత్తి పైకి లేపి దాన్ని చేతిలోకి తీసుకుని నెమ్మదిగా వచ్చి తలుపు తీసింది. ఎదురుగా ఆంగ్లేయ అధికారి, అతడిని రెసిడెన్సీ లో తరచుగా చూస్తుంది కాని ఎప్పుడూ మాట్లాడలేదు, పెద్దగా పరిచయం కూడా లేదు. ఇతడు ఎందుకు వేళకానివేళ తనని కలవడానికి వచ్చాడో అర్ధం కాలేదు. మనసులో ఏవేవో భయాలు, అనుమానాలు చెలరేగినా కూడా వాటి ప్రభావం ముఖంలో అణుమాత్రమైనా కనిపించకుండా జాగ్రత్త పడింది. మీరు ఈ సమయంలో నన్ను కలవడానికి ఎందుకు వచ్చారో తెలుసుకోవచ్చా? అంటూ అతడితో సంభాషణ మొదలుపెట్టింది. యువరాణి మరణం గురించిన వివరాలకోసం వచ్చాను అని

అతడు బదులిచ్చాడు. తనకు తెలిసిన అన్ని విషయాలు దర్యాప్తు అధికారులకు చెప్పానని, అంతకు మించి చెప్పడానికి తన వద్ద ఏమీలేదని చెప్పి లోపలికి విసురుగా వెళుతుండగా అతడు ఆమెను పట్టుకుని ఆపాడు. ఆమె కళ్ళు కోపంతో అతడి వైపు తీక్షణంగా చూస్తున్నాయి. ఆకోపం వెనక దాగున్న అంతులేని ఆవేదన భయం అతడు గమనించాడు. దయచేసి నిజం చెప్పమని అడుగుతాడు, ఆమె ఏమీ తెలియదని పదేపదే ఒక్కటే సమాధానం చెప్పింది, ఆమె తీరుకు అతడు విసిగిపోయాడు. రాణీగారి మరణం వెనకున్న నిజాలు తెలియాలంటే తనకు అన్ని వివరాలు చెప్పాల్సిందిగా, తన ప్రాణాలకు ప్రభుత్వం నుండి ఎటువంటి ముప్పు రాకుండా చేస్తానని ప్రాదేయపడ్డాడు.

తన ప్రియమైన నేస్తం యువరాణీ లారా  గుర్తుకువచ్చి ఆమె కళ్ళు వర్షించాయి. అతడిని చూస్తే ఎందుకో నమ్మదగిన వ్యక్తిలా అనిపిస్తునాడు. తన మనసులోని ఆవేదన ఇతడికి చెబితే కొంతవరకు తగ్గుతుందేమో అని కళ్ళు తుడుచుకుని వెల్లువెత్తిన దుఖాన్ని ఆపుకుంటూ అతడికి జరిగిన విషయాలు చెప్పడం ప్రారంభించింది. చెప్పడానికి ముందు ఈ విషయాలు ఇంకెవ్వరికీ చెప్పకూడదు అని అతడితో ప్రమాణం తీసుకుంటుంది, అతడు కూడా ఈవిషయాలు ఎవ్వరికీ చెప్పనని , రహస్యంగా ఉంచుతానని ఆమెకు ఎటువంటి హానీ కలగనీయనని ప్రమాణం చేస్తాడు. రాణీగారిని పులి బారినుండి జయ్ కాపాడటం, జయదేవ్ తో ఆమె పరిచయం, అది ప్రేమగా మారడం, వారిద్దరూ తరుచూ లేఖల ద్వారా సంభాషించుకోవడం, తను వారిద్దరి మధ్యా వార్తాహరుడిలా పనిచేయడం, వారిద్దరూ అప్పుడప్పుడు మధువన్ జలపాతం దగ్గర కలుసుకోవడం ఇలా జరిగిన అన్ని సంఘటనలు వివరంగా చెప్పింది. అతడు ఆమె చెప్పే విషయాలు శ్రద్ధగా విని కృతజ్ఞతలు తెలిపి అక్కడినుండి తిరిగి రెసిడెన్సీ కి వచ్చాడు. మంజరి చెప్పిన

విషయాలను బట్టి, జయ్ మరియు రాణిగారు ఇద్దరూ ఎంతో ఉన్నతమైన వ్యక్తిత్వం కలవారని తెలుస్తుంది. విలియం గురుంచి ఆమెకు పెద్దగా తెలిసినట్టు లేదు, వీరిద్దరి ప్రేమలోకి మధ్యలో విలియం ఎలా వచ్చాడు? ఎంతో క్రమశిక్షణ, విధేయత కలిగిన అతడు ఒక క్రూరమృగంలా ఎందుకు మారాడు ఎలాగైనా తెలుసుకోవాలి అని జార్జ్ గట్టిగా నిర్ణయించుకున్నాడు.

రాణీగారి గదికి వెళ్లి చూస్తే ఏమైనా ఆధారాలు లభించవచ్చేమో అనుకుంటూ తనగది నుండి బయటకు వచ్చి నెమ్మదిగా రాణీగారి గది వైపు అడుగులో అడుగేసుకుంటూ నడుస్తున్నాడు. అందరూ గాడమయిన నిద్రలో ఉన్నారు అతడిని ఎవ్వరూ గమనించలేదు. రాణీగారి మరణానంతరం ఆగదిని ఎవ్వరూ వాడటం లేదు, కనీసం అటువైపుగా కూడా కన్నెత్తి చూడటం లేదు. గది తలుపులు కొద్దిగా బిగుసుకుపోయాయి, కొద్దిపాటి శ్రమతో వాటిని తెరచి లోపలకి అడుగుపెట్టాడు. గదిలోకి అడుగుపెట్టగానే తలుపులు మూసాడు. గది చాలా కళాత్మకంగా ఉంది, ఒకవైపు గోడకు రాణీగారి వర్ణచిత్రం ఉంది. గది మధ్యలో మంచం, దానిని నాలుగువైపులా కప్పి ఉన్న పల్చని తెర, ఒక మూలాన పియానో అనేక శిల్పాలు ఉన్నాయి. ఒక్కో వస్తువను జాగ్రత్తగా పరిశీలిస్తూ ఏమైనా ఆధారం దొరకకపోదా అనుకుంటూ ముందుకు సాగాడు. గదిలో ఉన్న కలపతో చేయబడిన బీరువాలను వరుసగా తెరచి అందులో ఉన్నవాటిని ఆసక్తిగా చూస్తున్నాడు. రాణీగారు ధరించే దుస్తులు, ఆభరణాలు, బంగారంతో చేయబడిన ఆభరణాలు, వజ్రాల హారాలు, సౌందర్య సాధానాలు, ఉపకరణాలు, వారి చిన్నప్పటి పొటోలు, బైనాక్యులర్, ఎన్నో బయటపడ్డాయి. చివరి బీరువా తెరచి చూడగా అందులో ఆమె చిత్రించిన చిత్రపటాలు ఉన్నాయి. ఎంతో ఆసక్తిగా వాటిని దగ్గరకు తీసుకుని ఒక్కోటి చూస్తున్నాడు. మొదటగా రాణీగారి తల్లి చిత్రం, ఆతర్వాత తన తండ్రి మేజర్

గారిది,  సుందరమైన పకృతి దృశ్యాలు, పక్షులు, జంతువులూ ఎన్నో, వాటిని వేగంగా చూస్తూండగా ఒక చిత్రం ఆసక్తిని రేపింది. ఒక ముసుగు ధరించిన వ్యక్తి గుర్రంపై స్వారీ చేస్తున్నట్లుగా ఉంది. ఆతర్వాత చిత్రంలో ముసుగులేకుండా స్వారీ చేస్తున్నట్లు ఉంది. అతడి పోలికలను బట్టి అవి జయదేవ్ చిత్రం అని గ్రహించాడు. వరుసగా  ఆ చిత్రాలను చూస్తుండగా అందులో జయదేవ్ వి అనేక రకాల భంగిమలలో చిత్రించబడినవి. ఒక చిత్రంలో జయ్  పులితో పోరాడుతున్నట్లుగా మరొకదానిలో రాణీగారు అతడు ఒకే గుర్రంపై ప్రయాణిస్తున్నట్లుగా, ఇంకోదానిలో ఒకరి కౌగిలిలో మరొకరు కరిగిపోయినవి ఇలా అనేక చిత్రాలు అతడి కంటబడతాయి.

ఆచిత్రాల ద్వారా రాణిగారికి, జయ్ కి మధ్య జరిగిన సంఘటనలు కొంతమేర గ్రహించగలుగుతాడు. వారిద్దరూ గాడమైన ప్రేమలో మునిగారని తెలుస్తుంది. ఇంకా ఏమైనా ఆధారాలు దొరుకుతాయేమోనని గది మొత్తం వెదుకుతున్నాడు. జరిగిన భయంకరమైన చావులకు అసలైన కారణం ఏమిటో తెలుసుకోవాలనే ఆత్రుత అతడికి కుదురుగా ఉండనీయడం లేదు. అలా వెదుకుతుండగా రాణీగారి మంచం పక్కన ఉన్న చిన్న అల్మరాను తడిమి చూడగా కొన్ని లేఖలు దొరికాయి. ఆ లేఖలపై అక్కడక్కడా సగంధదవ్యాల ఆనవాళ్ళు ఉండడంతో అవి మత్తైన సువాసనను వెదజల్లుతుంది. ఆ వాసన చాలా ఘాటుగా ఉండి అతడి నాసిక లోకి వ్యాపించింది. ఆ లేఖలలో తనకు ఉపయోగపడే సమాచారం ఉండవచ్చని అతడి మనసు ఉద్వేగం చెందింది. ఆ ఉత్తరాలను అపురూపంగా చూస్తూ, మునివేళ్ళతో వాటిని ప్రేమగా నిమురుతూ తెరచి చదవడం ప్రారంభించాడు. అందులో ఉన్న వివరాల ప్రకారం అవి రాణీగారికి జయ్ రాసినవని తెలుస్తుంది. అదేవిధంగా రాణీగారు రాసిన ఉత్తరాలు జయ్ వద్ద కూడా ఉండి ఉండవచ్చు. వీరిరువురి మధ్య

ఉత్తరాల ద్వారా తరుచుగా సంభాషణ జరిగేదని అతడు గ్రహిస్తాడు. ఉత్తరాలు ఎంతో పొందికగా చక్కగా అమర్చబడి ఉన్నాయి. ఆ విధానాన్ని బట్టి రాణీగారు వాటిని ఎంతో  జాగ్రత్తగా చూసుకునేవారని అవి కేవలం సాధారణ ప్రేమలేఖలు కావని ఆమె జీవితంలోకి వరదలా వల్లువెత్తిన  సంతోషం తాలూకు సజీవ జ్ఞాపకాలు అని అతడికి అర్ధం అయ్యింది.

అల్మారాపై ఉన్న విద్యుత్ దీపాన్ని వెలిగించి ఆ కాంతిలో ఉత్తరాలను ఒక్కొక్కటిగా చదవసాగాడు. అలా చదువుతుండగా అందులో రాయబడ్డ సంఘటనలు అతడి కళ్ళముందు కదలాడుతాయి.

"రాణీగారికి పులి భారి నుండి, కాపాడటం,

అందుకు కృతజ్ఞతలు తెలుపుతూ రాణీగారు లేఖ రాయడం,

వారిద్దరూ మధువన్ దగ్గర మొదటిసారిగా కలుసుకోవడం,

జయ్ ని తన స్వహస్తాలతో గీసిన చిత్రపటాన్ని బహుమతిగా ఇవ్వడం,

వారిద్దరి మధ్య ఆకర్షణ మొదలై అది తీవ్రమై ప్రేమగా మారడం,

జయ్, రాణీగారికి మధ్య మంజరి వార్తాహరుడిగా పనిచేయడం,

ఓకరినొకరు గాడంగా ప్రేమించుకుని దగ్గర కావడం,

అప్పుడప్పుడూ కలవడం"

ఇలా అన్ని విషయాలు వాటి ద్వారా తెలుసుకుంటాడు. వారిద్దరి ప్రేమ, అనురాగం అతడికి ముచ్చటగొలుపుతుంది. అలా అర్ధరాత్రి నుండి తెల్లవారుజాము వరకు వాటిని చదువుతూ అక్కడే ఉండిపోయాడు.

మరుసటిరోజు ఉదయం అక్కడినుండి తన గదికి వచ్చాడు. ఆసమయంలో తనని ఎవ్వరూ గమనించకుండా జాగ్రత్త పడతాడు. అప్పటిదాకా వారిద్దరి మధ్య జరిగిన

మధుర ప్రణయగాధలను చదివిన మనస్సు, వారి భయంకరమైన మరణం గుర్తొచ్చి ఒక్కసారిగా బరువెక్కింది. వారికి మనస్సులోనే నివాళులు అర్పించి లోపలి వెళతాడు. మంజరి చెప్పిన విషయాలు చాలా వరకు సరిపోయాయి. ఇక ఒక్క రహస్యం మాత్రమే చేధించవలసి ఉంది, అదే విలియం. ప్రశాంతమైన ఈ ప్రేమకథలో తుఫానులా అతడు ఎందుకు మారాడు? ఎలాగైనా తెలుసుకోవాలి అని దృడంగా నిర్ణయించుకున్నాడు. విలియం గురుంచి పూర్తిగా తెలుసుకుంటే మరిన్ని వివరాలు బయటపడే అవకాశం ఉంది. ఏదేమైనా ఈవిషయం ఒక కొలిక్కివచ్చే వరకు జాన్సన్ కేరీకి ఇతరులకు చెప్పకపోవడం మంచింది. అన్ని విషయాలు పూర్తిగా తెలుసుకున్న తర్వాత వెల్లడించడం ఉత్తమం. అదే సమయంలో ఈ విషయాలు ఎవ్వరికీ చెప్పనని మంజరికి చేసిన వాగ్దానం జ్ఞాపకం వచ్చింది.

జాన్సన్ దర్యాప్తు విషయమై అసంతృప్తిగా ఉన్నాడు. సాధారణ సమాచారం మినహా కేసును మలుపుతిప్పే ఇటువంటి కీలక సమాచారం లభించడం లేదు. రోజులు గడుస్తున్నాయి. విలియం గది తెరచి చూస్తే ఏమైనా లభించవచ్చు. అతడి గదిలోకి వెళ్లి వెదికితే ఏమైనా ఆధరాలు లభించవచ్చు అనుకుంటారు.

ఆ తర్వాతి రోజు.

అర్ధరాత్రి సమయం.

అందరూ నిద్రలో ఉండటం వల్ల రెసిడెన్సీ లో స్మశాన నిశబ్దం రాజ్యమేలుతుంది. ఆకాశంలో నలుపురంగు మేఘాలు దట్టంగా కమ్ముకున్నాయి. బలమైన ఈదురుగాలులు వీస్తుండడం చేత చెట్లు, పొదలు ఆగాలి తాకిడికి బలంగా

కంపించిపోతూ ఊగుతూ ఒకవైపుకి ఒరుగుతున్నాయి. కట్టడం లోని కిటికీ తలుపులు గాలికి రెపరెపలాడుతున్నాయి. ప్రాంగణంలో ఓవైపుగా ఉన్న గుర్రాల శాలలో ఉన్న గుర్రాలు గట్టిగా సకిలిస్తూ రెండుకాళ్ళు ముందుకు లేపి అక్కడినుండి బయటకి వెళ్ళడానికి తమ కట్లు తెంపుకోవడానికి విశ్వప్రయత్నం చేస్తున్నాయి. వాతావరణం చాలా గందరగోళంగా ఉంది. అందరూ నిద్రలో ఉండటం వల్ల ఎవ్వరూ ఈ సంఘటనలను గమనించలేదు. అదే సమయంలో ఒక గుర్తు తెలియని ఆకారం బయటినుండి రెసిడెన్సీ లోపలికి ప్రవేశించింది.

దర్యాప్తు బృందంలో ఉండే ఒక సభ్యుడికి ఈ శబ్దాలు నిద్రాభంగం కలిగించాయి. గుర్తుతెలియని ఆకారం నెమ్మదిగా ఒక్కోగదిని దాటుకుంటూ ముందుకు వెళ్తుంది. అతడు ఆ ఆకారం వెళ్తున్న దారికి పక్కగా ఉన్న గదిలోనే నిద్రించాడు. అతడికి బయటనుండి ఏవో కొన్ని శబ్దాలు అస్పష్టంగా చెవులను తాకాయి. అతడి శరీరం భయంతో చిగురుటాకులా వణికింది. తన తలను అడ్డంగా అటుఇటు కదిలిస్తూ ఆ శబ్దాలను వినడానికి ప్రయత్నిస్తాడు. అవి ఏమిటో తెలియడం లేదు గాని విపరీతమైన ఆందోళనను కలిగిస్తున్నాయి. ఎంతగా ప్రయత్నించినా కళ్ళు తెరవలేకపోతున్నాడు. నేలపై బూట్లతో నడిస్తే వచ్చే టపటపమనే చప్పుడు వినిపించి అది క్షణక్షణానికి ఇంకా దగ్గరగా వస్తుంది. అదేవిధంగా ఎవరివో ఆర్తనాదాలు, ఆక్రందనలు కూడా సన్నగా అతడి చెవులను తాకాయి. ఆ ఆకారం గది పక్కనుండి వెళుతుండగా తెరచి ఉన్న కిటికీనుండి దాని నీడ ఆ నిద్రిస్తున్న వ్యక్తి ముఖంపై పడుతుంది. ఆనీడ ముఖంపై నుండి చేరిగిపోతూ అతడి కనుపాప చివరకి వచ్చేసరికి మెలుకువ వచ్చింది. అంతే అప్పటిదాకా వినిపించిన శబ్దాలు ఆగిపోతాయి, ఎటువంటి అలికిడి లేదు. లేచి గదినుండి బయటకు వచ్చి చూడగా కనుచూపుమేరలో ఏదో తెలియని ఆకారం చీకట్లో కదులుతూ ముందుకు

వెళ్తుంది. అతడి కళ్ళు నెమ్మదిగా బరువెక్కాయి. ఆ ఆకారాన్ని అనుసరిస్తూ ముందుకు వెళతాడు. అతడి మెదడుకి క్రమంగా తెరలు కమ్మింది. క్షణక్షణానికి విచక్షణ క్షీణించసాగింది. వశీకరణం చేయబడిన వాడిలా ఆ ఆకారాన్ని అనుసరిస్తున్నాడు. అతడి చూపు మందగించింది, కనురెప్పల్లో కదలిక లేదు, మెదడు దాదాపుగా పనిచేయడం మానేసింది. ఆ ఆకారం చివరికి ఒక గదిలోకి వెళ్ళింది, అతడు కూడా అనుసరిస్తూ లోపలి వెళ్ళాడు. లోపలికికి వెళ్ళడంతోనే అతడిలాగే ఆ ఆకారాన్ని అనుసరిస్తూ వచ్చిన మరి కొందరిని చూసాడు. అంతే పెద్దశబ్దంతో తలుపులు ఒక్కసారిగా మూసుకున్నాయి.

*****

మరుసటిరోజు రోజు ఉదయం.

ఇంకా పూర్తిగా తెల్లవారలేదు. . . . .

ఉన్నట్లుండి ఒక్కసారిగా కలకలం రేగింది. అరుపులు కేకలతో ఆప్రాంతం మారుమోగిపోయింది. ఆశబ్దాలు విని జార్జ్ నిద్రలోనుండి మేల్కొన్నాడు. ఎం జరిగిందో అని ఆ శబ్దాలు వచ్చే వైపుగా వెళ్ళాడు. అక్కడ చాలామంది గుమిగూడారు. వారు భయంతో నిలువెల్లా వణికిపోతున్నారు. అక్కడ తెరచి ఉన్న గదిలోకి చూశాడు అంతే, ఒక్కసారిగా గుండె జారిపోయింది. కొన్నివేల వోల్టుల కరంటు వెన్నుముక నుండి ప్రవహించి మెదడును చిద్రం చేసిన అనుభూతీ. భయం శరీరంలో పాములా బుసకొట్టి రక్తనాళాలను తెంపినట్లుగా, విపరీతమైన భయంతో కూడిన ఒక క్రూరమైన అనుభవం.దాదాపు చావుకి అతిసమీపంలోకి వెళ్ళిన అనుభూతి. అతడి నోటిలో నుండి మాట రావడం లేదు. కొయ్యలా బిగుసుకుపోయాడు. కొన్ని నిమిషాలపాటు కదలిక లేకుండా చోస్తూ ఉండగా,

గది లోపల  ఉన్న శిల్పంపై ఉన్న సైనికులు ధరించే టోపీ ఊగసాగింది. లోపలి నుండి ఒక కాగితం ఎగురుతూ వచ్చి అతడి చెంపపై అతుక్కుంది.  అక్కడి నుండి వడివడిగా నడుచుకుంటూ బయటకి వచ్చాడు. ప్రాణం ఉన్న శవంలా ఉంది అతడి పరిస్థితి. గుండె విపరీతమైన వేగంతో కొట్టుకోసాగింది. ఆ భయంకర దృశ్యాలను చూసిన అనంతరం అతడిని చావుభయం వెంటాడసాగింది. ఎలాగైనా సరే ఇక్కడి నుండి బయటపడి ప్రాణాలు దక్కించుకోవాలి లేదంటే తనకి కూడా చావు తప్పదు. ఈ ఆలోచనలు అతడి మెదడులో సుడులు తిరుగుతున్నాయి. రాత్రి వరకు ఎలాగోలా ఓపిక పట్టి, రాత్రి కాగానే ఎవ్వరికీ చెప్పకుండా తన కొద్దిపాటి లగేజీతో రెసిడెన్సీ నుండి బయటపడతాడు. అక్కది వెళుతూ చివరి సారిగా ఒక్కసారి వెనక్కి తిరిగి దానిపైవు చూస్తాడు. అంతే ఒక్కసారిగా అతడి వెన్ను జలదరించింది.

అంతే అక్కడ ఆగకుండా పరుగుపరుగున ముందుకి సాగిపోయాడు. ప్రాణభయం ప్రపంచంలో అన్నిటికంటే తీవ్రమైనది. దీని ముందు మిగతా విషయాలేవి పెద్దగా లెక్కలోకి రావు. ప్రాణభయంతో భాదింపబడే వ్యక్తికి తను ముందు ప్రాణాలతో ఉండటమే అసలైన సమస్య.  జార్జ్ కి ఈ సమయంలో తను గతంలో ప్రభుత్వం తో చేసుకున్న ఒప్పందం గుర్తుకు రాలేదు. బ్రిటీష్ గవర్నమెంట్ కి ఎటువంటి సమాచారం ఇవ్వకుండా, ఎవ్వరికీ తెలియకుండా అత్యంత రహస్యంగా ఇంగ్లాడ్ వెళ్తాడు. ఒక వర్తకుడిలా నటిస్తూ సరుకు రవాణా ఓడలో దాదాపు నెలరోజుల పాటు ప్రయాణించాడు. నెలరోజుల అనంతరం ఓడ ఇంగ్లాడ్ తీరానికి చేరింది. లండన్ నగరానికి దూరంగా శివార్లలో ఉన్న తన ఇంటికి చేరుకున్నాడు. స్వస్థలానికి చేరుకోవడంతో అప్పటిదాకా వెంటాడుతున్న భయం, ఆలోచనల తాలూకు తీవ్రత చాలా వరకు తగ్గుతుంది. ఆ భయంకర మరణాలు అతడికి

అప్పుడప్పుడు గుర్తుకు వచ్చి ఉలిక్కిపడతాడు. తనకు ఆ రోజు గదిలో దొరికిన కాగితం చూస్తే ఇంకేమైనా వివరాలు తెలుస్తాయని భావించి దాన్ని జాగ్రత్తగా చదువుతాడు.  ఉత్తరంలో ఉన్న చేతిరాతను బట్టి అది ఒక అమ్మయిదని తేలుసుంది, అంటేఖచ్చితంగా అది యువరాణి గారే అని అతడికి అర్ధమైంది. లేఖ ప్రారంభంలో ఎవరికీ రాసిందో వారి పేరు లేదు నా ప్రియ స్నేహితుడా అనే సంభోదన మాత్రమే ఉంది. దాన్ని ఎంతో ఉత్కంటతో చదివాడు. గతకొద్ది రోజులుగా అతడి మనస్సును తొలిచిన అనేక సమస్యలకు సమాధానం దొరికింది.

*ఆ లేఖ జయదేవ్ ని ఉద్దేశించి యువరాణి గారు రాసినది. కొన్ని కారణాల వల్ల అది అనుకోకుండా విలియం కు చేరింది. అది చదివి అతడు ఆ లేఖ తనకే రాణీగారు రాసారని బ్రమించాడు, అప్పటిదాకా ఆమె పై ఉన్న గౌరవం బలమైన ప్రేమగా మారింది. ఎంతో నిజాయితీగా ఆమెను ప్రేమించడం మొదలెట్టాడు. చివరికి రాణీగారిని , జయదేవ్ సన్నిహితంగా చూసి తట్టుకోలేకపోయాడు. తనని మోసం చేసిందని పిచ్చి ఆవేశంతో ఊగిపోయి జయ్ ని చంపబోతూ ఆ ప్రయత్నంలో అనుకోకుండా ఆమె మరణానికి కారణం అయ్యాడు.  బ్రిటీష్ గవర్నమెంట్ దృష్టిలో హంతకుడిగా, కుట్రదారుడిగా ముద్రవేయబడి దారుణంగా చంపబడ్డాడు.  విలియం తన పట్ల ప్రేమను పెంచుకున్నాడని రాణీగారికి గాని, జయ్ ని గాని తెలియదు.* ఈ లేఖ అతడి మెదడులో ఉన్న మబ్బు తెరలను తొలగించింది. అనేకమందిని పొట్టనబెట్టుకున్న దారుణ మారణకాండకు కారణం తెలిసింది.

మెల్లిగా అతడికి వాస్తవ పరిస్థితులు తెలుస్తాయి. గతంలో ప్రభుత్వంతో చేసిన ఒప్పందాన్ని ఉల్లంఘించి అక్కడినుండి పారిపోయి వచ్చాడు. బహుశా తన

గురుంచి ప్రభుత్వం తీవ్రంగా వెదుకుతుండవచ్చు, ఎదో ఒక రోజు వాళ్ళు తనని వెదుక్కుంటూ ఇక్కడికి కూడా రావచ్చు. వెంటనే ఇక్కడి నుండి దూరంగా వెళ్లిపోవాలి, తన ఆనవాళ్ళు కూడా ఎవ్వరికీ దొరకకూడదు అనుకుని తనకు చెందిన కొన్ని ముఖ్యమైన వస్తువులు మాత్రం తీసుకుని హడావిడిగా అక్కడినుండి వేరొక పట్టణంలో ఉన్న తన కొడుకు, కోడలి దగ్గరకు వెళతాడు. అలా వెళ్ళే హడావిడిలో తను రాసిన రెసిడెన్సీ చరిత్ర పుస్తకం తీసుకెళతాడు, దాని తాలూకు మ్యాప్ అక్కడే ఉండిపోతుంది. తన ఉనికి గురుంచి ఎవ్వరికీ తెలియనివ్వకుండా కొడుకు, కోడలుతో ప్రశాంతమైన జీవనం గడుపుతుంటాడు. ఎంతగా మరచిపోదామన్నా రెసిడెన్సీ లో జరిగిన సంఘటనలు అప్పుడప్పుడు గుర్తుకొచ్చి బాదపెడుతుంటాయి. తను రెసిడెన్సీ లాంటి ఒక కట్టడానికి నాంది పలకకపొతే ఇంతమంది అందులో చనిపోయేవారే కాదు. ఒక రకంగా ఇంతమంది చావుకి పరోక్షంగా తనే కారణం అయ్యాడనే అపరాధ భావం అతడి మనస్సుని కుంగదీస్తుంది. రెసిడెన్సీ ప్లానింగ్ మ్యాప్ పోయిందని గ్రహించి అలాంటిదే మళ్లీ గీసి చరిత్ర పుస్తకంలో ఉంచుతాడు.

కొన్ని సంవత్సరాలు గడిచాయి. . . . . . . . . . .

ఒక అనుకోని దుర్ఘటన అతడి జీవితాన్ని మరింత ఇబ్బందుల్లోకి నెట్టింది. ఒక ప్రమాదంలో అతడి కొడుకు, కోడలు చనిపోయారు, మనవడు కోనఊపిరి తో చావు నుండి బయటపడ్డాడు. అప్పటికే ఎంతో మానసిక సంఘర్షణ చెందుతున్న అతడు ఈ భరించలేని భాదను అనుభవిస్తూ చిన్నవాడైన మనవడి సంరక్షణ బాధ్యతలు చేపడుతాడు. పిల్లాడి ముద్దుముద్దు మాటలు, అల్లరిలో తన భాధలన్నీ మరచిపోతాడు. తాతా , మనవళ్ళ మధ్య చక్కటి సాన్నిహిత్యం ఏర్పడుతుంది.

ఎంతో ప్రేమతో పిల్లాడిని పెంచుతాడు. రోజూ పడుకునే ముందు చక్కటి కథలు చెప్పి నిద్రపుచ్చుతాడు. వాటిలో తను యుద్దంలో పాల్గొన్నప్పటి అనుభవాలు, తను చేసిన ప్రయాణాలు ఎలా ఎన్నో అంశాలు చోటుచేసుకుంటాయి.మనవడు కొద్దిగా పెద్దవాడై యుక్తవయస్సుకు వచ్చే సరికి జార్జ్ అనారోగ్యంతో కన్నుమూసాడు. ఇలా బహుదూరపు బాటసారి తన ప్రయాణాన్ని ముగించాడు.

*****

మరోవైపు బ్రిటీష్ రెసిడెన్సీలో అనుకోని సంఘటనలు జరిగాయి.

జాన్సన్ కేరీ అతడి సహచరుల దారుణ హత్యలను చూసి జార్జ్ అక్కడినుండి పారిపోయిన అనంతరం, తీవ్రమైన కలకలం రేగింది. అక్కడున్న వాళ్ళు నిలువెల్లా వణికిపోయారు. విలియం ఆత్మే ఈ హత్యలన్నీ చేసిందని, అది ఇక ఎవ్వరినీ అక్కడ ప్రశాంతంగా ఉండనివ్వదని అనేక పుకార్లు వ్యాపించాయి. కొంతమంది సైనికులు, అధికారులు ప్రాణభయంతో అక్కడి నుండి తలోవైపుగా పారిపోయారు. అనేక పుకార్లు ప్రచారంలో ఉండటం వల్ల ఇంచార్జి బాధ్యతలు స్వీకరించేందుకు అధికారులెవ్వరూ ముందుకు రాలేదు. రానూ రానూ ఇది మరింత జటిలం కాసాగింది. మిగిలిన నిధులు వీలయినంత త్వరగా అక్కడినుండి ఇంగ్లాడ్ కి తరలించి ఊపిరి పీల్చుకుందాంఅనుకున్న ప్రభుత్వానికి ఇది జీవన్మరణ సమస్యగా మారింది. అక్కడున్న వాళ్ళందరూ ఒక్కొక్కరుగా వెళ్లిపోవడంతో రెసిడెన్సీ తన క్రమంగా తన ప్రాభవాన్ని కోల్పోయి నిర్మానుష్యం గా మారింది. ఎంతో డబ్బు ఖర్చుచేసి, నైపుణ్యంతో వ్యూహాత్మకంగా నిర్మించిన భారీ కట్టడం శిథిల కోటలా మారింది, అందులో ఉన్న నిధులను వదులుకోవడానికి ప్రభుత్వం ఎంతమాత్రం సిద్దంగా లేదు.

ఎవ్వరికీ తెలియకుండా కొంతమంది సైనికులను అత్యంత రహస్యంగా లోపల ఉన్న నిదులను వెలికితీసే ఆపరేషన్ చేపట్టింది. లోపలున్న నిధులన్నీ ఒకేసారి ఏకమొత్తంగా  అక్కడినుండి తరలించాలనుకున్నారు. నిధిని అన్వేషిస్తూ లోపలివెళ్ళిన వారెవరు భయటకి రాలేదు. రోజులు గడిచినా వారి గురుంచి ఎటువంటి జాడలేదు. ఎంతగా వెదికినా, ప్రయత్నించినా వారి గురుంచి చిన్న ఆధారం కూడా దొరకలేదు.

కొన్ని రోజుల అనంతరం. . . . . . . . . . .

నిధి కోసం లోపలి వెళ్ళిన సైనికుల శరీర అవశేషాలు అత్యంత దారుణ స్థితిలో కట్టడం బయట అగుపించాయి.
ఎం చేయాలో, చేయకూడదో, దేన్నీ నమ్మాలో, నమ్మకూడదో తెలియని సందిగ్ధావస్తలో ఉన్న ప్రభుత్వం రెసిడెన్సీ ని ఒక నిషేధిత ప్రాంతంగా ప్రకటించి అక్కడ అన్ని రకాల రాకపోకలు, పౌర సంచారం నిషేదించింది. అయినా కూడా నిధులపై ఆశచావక కొన్ని  రోజుల అనంతరం తిరిగి ప్రయత్నించాలనుకుంటుంది.  కాని అప్పటి పరిస్థితులు చాలా అల్లకల్లోలంగా ఉన్నాయి, స్వాతంత్ర్యపోరాటాలు, తిరుగుబాట్లు,  విప్లవ కార్యక్రమాలతో వాతావరణం చాలా వేడిగా ఉంది. అటువంటి క్లిష్ట సమయంలో నిధులను తరలించలేకపోతారు. ఆతర్వాత వారికి అవకాశం దూరమై, ఆ సంపద కట్టడంలోనే శాశ్వతంగా ఉండిపోయింది.

*****

జార్జ్ మరణానంతరం అతడి మనుమడు రిచర్డ్స్ హ్యారీ ప్రభుత్వం అందించే ఫెలోషిప్ సహకారంతో పెరిగి పెద్దవాడై కళాశాల నుండి పట్టభద్రుడవుతాడు. కాలేజీ రోజుల్లో క్రీడలపై ఇతడికి అమితమైన ఆసక్తి ఉంటుంది. ఫుట్ బాల్ లో మంచి ప్రావీణ్యం సంపాదించి చాంపియన్ గా మారుతాడు. శారీరకంగా, మానసికంగా చాలా దృడవంతుడు, సాహసి. ఫోటోగ్రఫీ, క్రీడలు ఇతడి అభిరుచులు.

రిచర్డ్స్ ఒక రోజు రాత్రి తన గదిలో నిద్రిస్తుండగా. . . . . . . . . . . .
అతడికి ఒక కల వస్తుంది, అది ఎంతో భయంకరంగా ఉండడంతో వెంటనే నిద్రలేస్తాడు. *"ఆ కలలో తన తాత బిగ్గరగా ఏడుస్తున్నాడు, ఆ ఏడుపు ఎంతో బాధ, ఆవేదన కలిసి హృదయవిదారకంగా ఉంది. కొన్ని ఆత్మలు అతడిని చుట్టుముట్టి బాధపెడుతుండగా అతడు ఆ బాధను తట్టుకోలేక తీవ్ర వేదనతో, తను నిర్మించిన రెసిడెన్సీ వల్ల గతంలో ఎంతోమంది అకారణంగా చనిపోయారని, మళ్ళీ ఎప్పుడు ఇన్ని సంవత్సరాల తర్వాత మరణ మృదంగం తిరిగి మ్రోగుతున్నదని, వీటన్నిటికి ఒకవిధంగా తనే కారణం అని, అకారణంగా చనిపోయిన వారి ఆత్మలు, ప్రేతాత్మలుగా మారి తనను బాధిస్తున్నాయని, ఎలాగయినా ఆ రెసిడెన్సీ లో సంభవిస్తున్న మరణాలను ఆపవలసిందిగా చెబుతూ రోదిస్తుంటాడు".*

రిచర్డ్ గుండె విపరీతమైన వేగంతో కొట్టుకోసాగింది, ఇటువంటి ఒక పీడకల అతడిని భయానికి గురిచేసింది. నెమ్మదిగా స్థిమితపడి మంచినీరు తాగుతూ గోడకు వేలాడుతున్న తాత ఫోటో వైపుకి చూస్తాడు. అతడి ఒళ్ళు గగుర్పొడుస్తుంది. ఆ భయంకర దృశ్యం జరిగిన, మరియు ముందు జరగబోయే

దారుణాలకు సంకేతంలా ఉంది. తన తాతగారి ఫోటోలో ఉన్న అతడి కనుల నుండి రక్తం కారుతుంది. అంటే తనకు స్వప్నంలో తాతగారు కనిపించి చెప్పినదంతా నిజమేనని అర్ధమవుతుంది. ఏదేమైనా తన తను ఎంతో ప్రేమించే దైవసమానమైన తాత కి ఇటువంటి భయంకర పరిస్థితిలో చూసి భరించలేకపోతాడు. ఎలాగైనా ఆ రెసిడెన్సీ కి వెళ్లి అక్కడ ఇంకెవరూ చనిపోకుండా చూడాలని నిర్ణయించుకుంటాడు.

బాగా ఆలోచించగా తన చిన్నతనంలో తాతగారు ఒకటి రెండు సార్లు, రెసిడెన్సీ లాంటి కట్టడం గురుంచి చూచాయగా చెప్పినట్లు గుర్తుకు వస్తుంది, అంతకు మించి దాని గురుంచి వివరాలేవీ తెలియవు. తాతగారి గదిలో వెదికితే ఏమైనా తెలియవచ్చని గదికి వెళ్లి అక్కడ అల్మారాలు, పుస్తకాలు, తాతగారు రాసిన డైరీలు, ఉత్తరాలు అన్ని జాగ్రత్తగా వెదుకుతాడు. అలా చాల సేపు వెదకగా అక్కడ ఉన్న పుస్తకాల అరలో రెసిడెన్సీ చరిత్రను తెలిపే పుస్తకం దొరికింది. దానిలో ఉన్న రాతను బట్టి అది తన తాతగారు స్వయంగా రాసినదని తెలుస్తుంది. ఎంతో ఆత్రుతగా పుస్తకం తెరచి చదవడం మొదలెట్టాడు.  మెదటి పేజీలో కట్టడం తాలూకు నిర్మాణం చాలా పొందికగా నలుపురంగు సిరాతో గీయబడి ఉంది. దాన్ని చూస్తూ పేజీ పక్కకి తిప్పుతాడు. అలా చదువుతూ, చదువుతూ ప్రపంచాన్ని మరచిపోయి అందులోనే నిమగ్నం అవుతాడు. గంటలు నిమిషాల్లా దొర్లిపోయాయి.

కొన్నిగంటల పాటు ఏకదాటిగా చదువుతూ పుస్తకాన్ని పూర్తిగా చదివాడు.

పుస్తకాన్ని చదివి ఏమైనా, ఎన్ని ఇబ్బందులు, కష్టాలు ఎదురైనా ఇండియాకి వెళ్ళి, ఆ కట్టడంలో ఇకపై ఎటువంటి చావులు సంభవించకుండా చూడాలని దృడమైన సంకల్పంతో ఇండియాకి బయలుదేరాడు. వచ్చే ముందు రెసిడెన్సీ మ్యాప్ ని తన శరీరంపై టాటూ గా వేయించుకునాడు, అందులో రేడియం కలపబడి ఉండటం వల్ల చీకట్లో మెరుస్తుంది. ఈ విధంగా రెసిడెన్సీ నిర్మాణం , దానికి గల కారణాలు, అందులో జరిగిన భయంకర మరణాలు, అన్ని పూర్తిగా తెలుసుకున్నాడు.

# 14. పునర్నిర్మాణం

అప్పటిదాకా జరుగుతున్న అసాధారణ, భయానక సంఘటనలతో తీవ్రమైన ఒత్తిడితో ఉన్న ఆదిత్య, రిచర్డ్ అందించిన పుస్తకాన్ని చదివి, గతచరిత్ర, అందులో మౌనంగా మిగిలిపోయిన దారుణమైన నిజాలను తెలుసుకున్నాడు. అందులో రాయబడ్డ విషయాలు మొదట నమ్మలేనివిగా అనిపించినప్పటికీ, తనకి ఎదురైన అనుభవాలు, చూసిన దృశ్యాలు నమ్మేవిధంగా చేస్తాయి. ఇది అని ఖచ్చితంగా అతడు చెప్పలేకపోయినా, ఏదో మానవాతీత శక్తి ప్రమేయం ఉండవచ్చని తెలుస్తుంది. ఎప్పుడు నాస్తికుడిగా హేతువాదిలా ఉండే అతడు, మొదటిసారిగా తన నమ్మకానికి విరుద్దంగా ఉండే విషయాల పట్ల నమ్మకం పెంచుకున్నాడు. అనుకోని విధంగా రిచర్డ్స్ రావడం అతడికి చాలా సహాయపడుతుంది. పైకిగంభీరంగా కనిపించే ఈ కట్టడంలో ఇన్ని అసాధారణ సంఘటనలు జరిగాయా? అని విస్మయం చెందుతాడు. రెసిడెన్సీ వైపుకు తదేకంగా చూస్తూ ఉండిపోతాడు, రిచర్డ్స్ అతడి భుజంపై చేయివేసి కదపడంతో తిరిగి మామూలు మనిషవుతాడు.  ఆదిత్య ప్రాజెక్ట్ ప్రారంభం నుండి జరిగిన విషయాలన్నీ స్పష్టంగా చెప్పాడు. అవి విని రిచర్డ్స్ ఒక రకమయిన ఉద్వేగానికి గురయ్యాడు.

ఇప్పుడు వారి ముందర రెండు దారులున్నాయి, ఒకటి ప్రాజెక్ట్ పనిని మధ్యలో వదిలేసి ఎవ్వరి దారిన వారు వెళ్ళడం, రెండు ప్రాణాలకు తెగించైనా సరే ఎలాగైనా ప్రాజెక్ట్ పూర్తిచేయడం. ఈవిషయమై చాలా సేపు మాట్లాడుకుని ఒక నిర్ణయానికి వచ్చారు. రిచర్డ్స్ కి తన ప్రాణాలపై ఏమాత్రం ఆశలేదు,  తన ధ్యేయం తన తాత ఆత్మకి శాంతి కలిగించడమే. ఇందుకోసమే అతడు ఇంగ్లాడ్ నుండి వచ్చాడు. ఈప్రాజెక్ట్ పూర్తయ్యేంత వరకు తన అక్కడే ఉండి అవసరమైన సహాయం చేస్తానని

మాటిచ్చాడు. ఆదిత్య కి ఈమాటలు సంతోషాన్ని కలిగించినా, లోపల ఎదో తెలియని భయం, బెరుకు మొదలైంది. ఇప్పటిదాకా పలువురు ఎక్కడ పనిచేస్తూ ప్రాణాలు కోల్పోయారు, అవేవి కాకతాళీయంగా జరిగినవి కాదు. ఇకముందు ఇలాగే పని కొనసాగితే ఎంతమంది మరణిస్తారో? వాటిని తను ఆపగలడా? ఒకవేళ తను ఈ ప్రాజెక్ట్ నుండి వైదొలిగితే వృత్తిపరంగా ఓటమి చెందినట్లే, శుక్లా గారు ఈ ప్రాజెక్ట్ పై ఉన్న శ్రద్ధ దృష్ట్యా వారు దీన్ని వేరొకరికి అప్పగించి పూర్తిచేయిస్తారు. ఎందుకంటే వారికి ఈ ప్రాజెక్ట్ అంత్యంత ప్రతిష్టాత్మకమైనది. తను కాకుండా వేరెవరైనా ప్రాజెక్ట్ చేపడితే పరిస్తితి మళ్ళీ మొదటకి వస్తుంది. వరుస మరణాలతో రెసిడెన్సీ లో మరణ మృదంగం మోగుతుంది. అనేక మంది అమాయకులు ప్రాణాలు కోల్పోతారు. ఇప్పటికే ఎంతోమంది మరణించారు. ఈ సమస్యని వదిలి దూరంగా పారిపోవడం కంటే, ప్రాణాలకు తెగించి పరిష్కరించడమే ఉత్తమమని భావించి ఇన్ని కష్టాలు ఎదురైనా సరే ప్రాజెక్ట్ పూర్తిచేస్తాను అని గట్టిగా నిర్ణయించుకున్నాడు.

ఇద్దరు సాహసికులు భయానక రహదారులు ఉన్న మార్గాల ద్వారా ప్రయాణించి గమ్యం చేరుకోవడానికి ప్రయాణం మొదలుపెట్టారు. రిచర్డ్ వద్ద తను ఎప్పుడు అమితంగా ఆరాధించే జీసస్ క్రైస్ట్ క్రాస్ సింబల్ శిలువ ఉంది. ఈప్రయాణం అంత సులభమైనది కాదు, అత్యంత భయంకరమైనది, వారి ప్రాణాలను కూడా ఇది హరించవచ్చు. ఎలాగోలా ప్రాజెక్ట్ పూర్తి చేసి, అక్కడ చనిపోయిన వారి ఆత్మలకు శాంతి కలుగజేస్తే ఎటువంటి సమస్యలు ఉండవని అనుకుంటారు. రెసిడెన్సీ పునర్నిర్మాణ పనులు తిరిగి మొదలయ్యాయి. ఈసారి కూడా ఎప్పటిలాగే కొన్ని ఆటంకాలు ఎదుర్కోక తప్పలేదు. వరుస మరణాలు సంభవించడం వల్ల, పనివాళ్ళు చాలామంది ఆప్రాంతం విడిచి పారిపోయారు. మిగిలిన వాళ్ళలో ఉత్సాహం తగ్గింది. తీవ్రమైన నిరాశా నిస్పృహలు వారిని ఆవరించాయి. ఆదిత్య,

రిచర్డ్స్ వారిని తిరిగి ఉత్తేజితం చేస్తారు. నెమ్మదిగా పనులు మొదలయ్యాయి. కాని పనివాళ్ళ సంఖ్య తక్కువ కావడంతో పనివేగం చాలా మందగించింది. ఇది ఇలాగే కొనసాగితే ప్రాజెక్ట్ సకాలంలో పూర్తవదు. చాలా ఆలస్యం అవుతుంది. దీన్ని అధిగమించడానికి గతంలో పనిచేసిన వాళ్ళను ఫోన్ ద్వారా సంప్రదించగా వారు ఏమాత్రం ఆసక్తి కనబరచరు. గతంలో చూసిన సంఘటనలు, అనుభవాలు వారి మనస్సులలో ఇంకా సజీవంగా ఉన్నాయి. ఈప్రయత్నం విఫలమయింది. చివరగా ఆజాద్ నగర్ పట్టణంలో ఉండే  కొంతమంది పనివాళ్ళను సంప్రదించగా వారు ఒప్పుకున్నారు. అప్పటివరకు రెసిడెన్సీ గురుంచి కొద్దిపాటి పుకార్లు అక్కడ కూడా వ్యాపించినప్పటికీ అవి అంత తీవ్రమయినవి కావు, పైగా అక్కడ పనిచేసిన వాళ్లకు తప్ప బయటివారికి దాని గురుంచి పెద్దగా తెలియదు. ఆదిత్య ఊపిరిపీల్చుకుని వారు అడిగిన మొత్తం ప్రతిఫలంగా ఇవ్వడానికి ఒప్పుకున్నాడు. ప్రతీపనిలో రిచర్డ్స్, ఆదిత్యకి ఎంతో సహాయకారిగా ఉన్నాడు. ఇద్దరిమధ్య చక్కటి సాన్నిహిత్యం ఏర్పడి మంచి స్నేహితులయ్యారు.

అడ్డంకులన్నీ తొలగిపోవడంతో రెట్టించిన ఉత్సాహం తో పనులు వేగం పుంజుకున్నాయి. రిచర్డ్స్, ఆదిత్య ఎంతో శ్రమిస్తూ దగ్గరుండి పనులు సమీక్షిస్తుంటారు. వారి వద్ద ఉన్న మ్యాప్ ఆధారంగా ఒక్కొక్క గదిని తెరచి శుభ్రపరుస్తూ ముందుకు సాగుతున్నారు. ఆ గదులలో ఉన్న ఫర్నిచర్, శిల్పాలు, పురాతన వస్తువులు జాగ్రత్తగా శుభ్రపరచి తిరిగి అక్కడే అలంకరిస్తారు. అలా ఒక్కోగదిని దాటుకుంటూ యువరాణి నివసించిన గదికి వచ్చారు. చాలా సంవత్సరాలుగా మూసి ఉండటం వల్ల విపరీతమైన దుమ్ము పేరుకుపోయి అసహ్యంగా మారింది. గదిని క్లీన్ చేసే క్రమంలో అనేక వస్తువులు వెలుగుచూసాయి. వాటిలో అప్పట్లో రాణిగారు ఉపయోగించే బంగారు కిరీటం, వజ్రాల హారాలు,  బ్రాస్ లెట్లు,  ఆమెకు బహుమతిగా లభించిన అనేక వస్తువులు

ఉన్నాయి. ఆదిత్య వాటిని జాగ్రత్తగా తీసి దాస్తాడు. ఇకపై గదులు శుభ్రం చేసినపుడు దగ్గరుండడం ఉత్తమం అని లేనట్లయితే, పనివాళ్ళు ఎవరైనా విలువయిన వస్తువులు దొంగిలించే అవకాశం ఉంది.

రోజులు గడుస్తున్నాయి. పని అత్యంత చురుకుగా కొనసాగుతుంది.

వారు ఎదురుచూసిన రోజు రానే వచ్చింది. అర్కేటేక్చర్  పుస్తకంలో రాసిన గుర్తులు, ఆనవాళ్ళ ఆధారంగా నిధిని దాచిఉంచిన గదికి సమీపిస్తారు. వారిలో తీవ్రమయిన ఆత్రుత పరుగులు తీయసాగింది. ఎవ్వరికీ తెలియకుండా రహస్యంగా మ్యాప్ చేతబట్టుకుని లోపలి వెళ్లి నిధి ఉన్న గది వద్దకి వచ్చారు. ఆ గదికి కొన్ని ప్రత్యేకమైన రక్షణ ఏర్పాట్లు చేయబడి, మిగతా వాటి నుండి దాన్ని వేరుచేసాయి. రిచర్డ్స్, ఆదిత్య ఇద్దరూ కలిసి ఆ ద్వారానికి ఉన్న తాళాలను, గొలుసులను తొలగించారు. ఇది ఎంతో శ్రమతో కూడినది. ద్వారం లోహంతో చేయబడినది కావడం వల్ల దాన్ని తెరవడానికి చాలా కష్టపడతారు. వారి శారీరక బలం మొత్తం ఉపయోగించి అతికష్టం మీద తలుపులు తెరచారు. తెరచి,తెరవడంతో ఒక రకమయిన వాసన వారి ముక్కుపుటాలను బలంగా తాకింది. టార్చ్ లైట్ల వెలుతురులో గదిలోకి అడుగుపెట్టారు. అది చాల విశాలమైన గది, లోపల చతురస్రాకారపు పెట్టెలు వరుసగా పేర్చబడి , అవి గది మొత్తం నిండి ఉన్నాయి. అక్కడక్కడా తుపాకులు, మందుగుండు సామాగ్రి కూడా ఉంది. అది ఒక గోడౌన్ లా ఉంది. రిచర్డ్ టార్చ్ పట్టుకునిఉండగా, ఆదిత్య ఆ వెలుతురులో ఒక్కో పెట్టెను తెరచి చూడసాగాడు. మొదట చాలా పెట్టెలలో ఆయుధాలు కనిపించాయి,  ఆ తర్వాత ఒక్కోదానిలో  బంగారు ఆభరణాలు, వజ్రాలు, స్వర్ణకచిత ఖడ్గాలు, సువర్ణ దేవతా విగ్రహాలు, బంగారు నాణేలు. కిరీటాలు,  అనేకం బయటపడ్డాయి.  ఆవన్నీ మేలిమి బంగారం నవరత్నాలతో

చేయడం వల్ల టార్చిలైట్ల వెలుతురులో అత్యంత ప్రకాశవంతంగా మెరుస్తున్నాయి. బంగారు రంగు కాంతి గదినిండా పరచుకుంది. వాటిని చూసి నోటమాటరాక అలాగే ఒక్కోపెట్టెను తెరుస్తూ పోయారు, వాటిలో అంతులేని సంపద. ఒక రకమయిన ఉద్వేగం వారిద్దరిని ఆవహించింది. అటువంటి గొప్ప సంపదను, కుప్పలు తెప్పలుగా ఉన్న  ధనరాశులను వారు జీవితంలో ఎన్నడు చూసిఉండలేదు. ఆ సంపద విలువ ఎంతుంటుందో వారి ఊహకు కూడా అందడం లేదు, దాని విలువ కొన్ని లక్షల కోట్లు ఉండవచ్చు, లేదా అంతకంటే ఎక్కువే కావచ్చు.  ఇదంతా బ్రిటీష్ వారు తరలించగా మిగిలినది. వారు మనదేశానికి రాక ముందు ఇంకెన్ని విలువయిన సంపదలతో తులతూగేదో భారతావని, అందుకే కాబోలు ఆంగ్లేయులు, భారతదేశాన్ని రత్నగర్భ అని పిలిచారు. అలా చాలాసేపు ఆగదిలో ఉండి నెమ్మదిగా బయటకు వచ్చారు. వారి మనసులలో అమితమైన సంతోషం నెలకొంది, ఎన్నో సంవత్సరాలుగా ఎవ్వరికీ తెలియకుండా అజ్ఞాతంలో ఉన్న వారసత్వ సంపద తమ మూలంగా వెలుగుచూసింది. నెమ్మదిగా తీవ్రమైన ఆనందం నుండి సాధారణ స్థితికి చేరుకుంటారు.  ఆ గది నుండి నెమ్మదిగా బయటకు వచ్చారు.   ఈ నిధి విషయం ఎంచేయాలా అని ఇద్దరూ మాట్లాడుకుంటారు,  ప్రాజెక్ట్ నిర్మాణం దాదాపు మూడొంతులు పూర్తయింది, ఇంకా చేయవలసిన పనులు చాలానే ఉన్నాయి. ఈ పరిస్థితులలో నిధి గురుంచి బయటపెడితే, నిర్మాణ పనులు ఆగిపోవచ్చు, పనివాళ్ళు దురాశతో నిధిని దొంగిలించే ప్రయత్నం చేయవచ్చు, ఒకవేళ ప్రభుత్వం నిధిని స్వాధీనం చేసుకున్నా కూడా , కొన్ని కారణాల వల్ల నిర్మాణ పనులు ఆగిపోవచ్చు. అందరి దృష్టి నిదిపై పడి, దాన్ని కాపాడటం చాల కష్టమౌతుంది. మొత్తం మీద ఎలా ఆలోచించినా కూడా ప్రాజెక్ట్ పని పూర్తిఅయ్యేంతవరకు ఈ విషయం రహస్యంగా ఉంచడం మంచిదని బావిస్తారు.

రిచర్డ్స్ కూడా ఆదిత్య అభిప్రాయం తో ఏకీభవిస్తాడు. రెసిడెన్సీ ని ఎంపీగారికి హ్యాండోవర్ చేసేటపుడు, నిధి గురుంచి తెలిపితే, ఆయనే వాటిని ప్రభుత్వానికి అప్పగిస్తాడు, అప్పటిదాకా ప్రాజెక్ట్ పనులకు నిధి రక్షణకు ఎటువంటి డోకా ఉండదు.

ప్రాజెక్ట్ పనులు భాగా వేగం పుంజుకుంటాయి. ఆదిత్య, రిచర్డ్స్ దగ్గరుండి అన్ని విషయాలు చూసుకుంటారు. నిధి ఉన్న గది మినహా మిగిలిన గదులన్నీ ఒక్కొక్కటిగా శుభ్రం చేయబడతాయి. నిర్మాణం శిథిలమై, కూలిపోయిన చోట్లలో తిరిగి అదేవిధంగా పునర్నిర్మిస్తారు. గదులలో బయటపడిన శిల్పాలు, ఆయుదాలు, చిత్రపటాలు జాగ్రత్తగా శుద్ధి చేసి భద్రపరుస్తారు. ఒకవైపు ఈపనులు సాగుతుండగా, మరోవైపు గతంలో శుభ్రం చేసిన గదులకు పెయింటింగ్ వేసే పని మొదలయ్యింది. ఎంపీగారి అభిరుచికి అనుగుణంగా వారికి నచ్చిన రంగులతో పెయింటింగ్ చేస్తుంటారు, దవళ వర్ణంలో మెరసిపోయే రాజస్తాన్, మార్బుల్స్ తో గదుల అంతర్భాగాలను అలంకరిస్తారు. పెయింటింగ్, రెయిలింగ్, గార్డెనింగ్, ఎలక్ట్రిఫికేషన్ ఇలా అన్ని పనులు చకచక సాగుతున్నాయి. ఆదిత్య, రిచర్డ్ ఈ పనులతో ఊపిరి సలపనంత బిజీగా ఉన్నారు. రెసిడెన్సీ ముందర ఉన్న మైదానం లాంటి ఖాళీ ప్రదేశంలో చక్కటి లాన్ ని ఏర్పరిచారు.దాంతో ఆ ప్రాంతమంతా పచ్చదనం పరచుకుని అత్యంత ఆహ్లాదకరంగా మారింది. అనేక రకాలయిన గులాభీ, తులిప్స్, ఇతర అనేక రకాల పువ్వులు పెంచడం వల్ల ఆ ప్రాంతం ఒక పూలవనాన్ని తలపిస్తోంది. నీటిని వెదజల్లుతూ ఉన్న అత్యంత ఆహ్లాదకరమైన ఏర్పాటు చేయబడింది. లాన్ ముందుభాగంలో హైమాస్ట్ లైట్లు బిగించడం వల్ల, రాత్రిపూట ఆ ప్రదేశమంతా రంగురంగుల కాంతితో మెరసిపోసాగింది. అప్పటిదాకా గొంగళిపురుగులా శిధిలావస్థలో ఉన్న రెసిడెన్సీ

ఆధునికత అనే రంగులు కప్పుకుని  సీతాకోకచిలుక మాదిరిగా హెరిటేజ్ హోటల్ గా మారడానికి తన ఉనికిని వేగంగా మార్చుకుంటున్నది.

రెసిడెన్సీ ముందుభాగం నుండి కొండక్రింద గల గేట్ వరకు తారు రోడ్డు వేసి, రోడ్డుకు ఇరువైపులా విద్యుత్ దీప స్తంభాలు బిగించారు, వాటితో పాటు పూల మొక్కలు పెంచుతారు.రెసిడెన్సీ పరిసరాలు రోజురోజుకి కొత్త అందాలు సంతరించుకుంటున్నాయి. గతంలో శిధిలావస్థలో లో ఉన్న కట్టడానికి, ప్రస్తుతం ఉన్న దానికి ఏమాత్రం పోలిక లేదు.  కట్టడం లోపల విద్యుద్దీకరణ శరవేగంగా పూర్తి కావచ్చింది.  కట్టడం లోపలి గదులలో  ఏసీలు, ఫ్యాన్ లు, స్విచ్ బోర్డ్స్, పవర్ బ్యాకప్ జెనరేటర్స్  బిగించబడ్డాయి.  హోటల్ ఏర్పాటుకు అవసరమైన ఫర్నిచర్ సరఫరా చేయబడింది, అనుభవజ్ఞులైన ఇంటీరియర్ డిజైనర్ ఆధ్వర్యంలో ఫర్నిచర్, మరియు ఇతర ఇంటీరియర్స్ ఏర్పాటు చేసారు.  అందమైన మెత్తని కుషన్ లు గల మంచాలు, కుర్చీలు, సోఫాలు డైనింగ్ టేబుళ్లు, బీన్ బ్యాగ్స్, టీ పాయ్స్,  సోఫాలు,  అన్ని ఎంతో పొందికగా క్రమబద్దంగా అమర్చబడ్డాయి. హోటల్ ని నిర్వహించేందుకు అవసరమైన, మేనేజర్లు, వెయిటర్స్, కుకింగ్ స్టాఫ్, హౌస్ కీపింగ్ స్టాఫ్, సెక్యూరిటీ, పార్కింగ్ , ఫెసిలిటీ మేనేజ్మెంట్, ఇలా అవసరమైన వాళ్ళందరిని రప్పించారు,  రెసిడెన్సీ పూర్తిస్థాయి హెరిటేజ్ హోటల్ గా మారింది.

రెసిడెన్సీ ప్రధాన హాల్ లో ఒక వైపుగా రిసెప్షన్, మరోవైపు మ్యూజిక్ సిస్టం తో కూడిన కాఫీ బార్ ఏర్పాటు చేసారు.  అన్ని గదులు వాటిని చేరుకునే మార్గాలు, ప్లానింగ్ ఆధారంగా  గదులకు నెంబర్లు కేటాయించి , వాటికి ఎలా వెళ్ళాలో ఎలా బయటకు రావాలో తెలిసే విధంగా సైన్ బోర్డులు ప్రతి గదిలో అనేకం ఏర్పాటు

చేయబడ్డాయి. పూర్తిగా అంతర్భాగంలో ఉన్న గదులకు చేరుకోవడం కొద్దిగా కష్టం అవతుండడంతో వాటిని ప్రస్తుతానికి ఖాళీగానే ఉంచారు. మరికొన్ని గదులు గిడ్డంగులుగా, స్టోర్ రూమ్ లుగా మారాయి. హోటల్ వచ్చిన అతిథులెవరు గదులకు దారి తెలియక కంగారు పడకుండా సిబ్బందికి కట్టడం గురుంచి పూర్తి అవగాహన కల్పించారు. గదుల దగ్గరా, అక్కడక్కడా కట్టడం మ్యాప్ ని పెద్దపెద్ద హోర్డింగ్ లు ఉంచారు. అక్కడక్కడా చిన్నాచితక పనులు మినహా రెసిడెన్సీ పునర్నిర్మాణ ప్రాజెక్ట్ విజయవంతంగా పూర్తయ్యింది. అప్పటి దాకా పనుల వత్తిడితో ఊపిరిసలపకుండా ఉన్న ఆదిత్య, రిచర్డ్స్ ఒక్కసారిగా ఊపిరి పీల్చుకున్నారు. ఎన్నో అవాంతరాలు, అడ్డంకులు, ఎన్నో సమస్యల సుదిగుడంలో చిక్కుకున్న ప్రాజెక్ట్ మొత్తానికి పూర్తయింది, అది ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండానే, అంతే కాకుండా దేశం మొత్తం గర్వించదగ్గ ఘనమైన వారసత్వ సంపద కూడా బయటపడింది. ఈ రెండు సంఘటనలు వారి ఆనందానికి ముఖ్య కారణాలు. ఎన్నో మరణాలతో మరుభూమిని తలపించిన గంభీరమైన కట్టడం, ఆహ్లాదకరమైన ఉద్యానవనం లా మారింది. గతం తాలూకు జ్ఞాపకాల గాయాలను నెమ్మదిగా వదుల్చుకుని కొత్త ప్రయాణానికి సిద్దమైంది.

రాత్రి సమయంలో విధ్యత్ దీపాల వెలుగులలో ఎంతో శోభాయమానంగా వెలిగిపోతూ నక్షత్రాల మధ్య చందమామ లా ఉంది. ఈ మనోహర దృశ్యాన్ని చూసి ఇద్దరి మనసు సంతృప్తితో నిండింది. ఒక గొప్ప లక్ష్యాన్ని చేరుకున్నామనే గర్వం, ఆత్మవిశ్వాసం వారిని ఎంతో ఉత్తేజపరిచింది. ఈ ప్రాజెక్ట్ లో పనిచేసిన నిర్మాణ పనివాళ్ళు కూడా, తమ శ్రమ పరిపూర్ణమై దాని తాలూకు ఫలితం కనులముందు కదలాడుతుండడంతో ఆనందిస్తారు. వీనస్ ఇన్ఫ్రా యాజమాన్యం ప్రాజెక్ట్ విజయవంతంగా పూర్తయిన విషయం ఎంపీగారికి తెలియపరిచారు. ఇది

అతడికి ఎంతో సంతోషకరమైన వార్త.  తను ఎన్నో నాళ్ళుగా కలగన్న స్వప్నం చివరికి సాకారమైంది. తన మనస్సు పొరలలో సజీవంగా ఉండి, ఎన్నాళ్ళుగానో బాధిస్తున్న అసంతృప్తి ఇక తొలగిపోయింది.

అధికారిక పనుల నుండి తీరిక దొరకడంతో రెసిడెన్సీ ని చూడడానికి వెళ్ళాడు. కారులో ప్రయాణిస్తుండగా దూరం నుండి కొండపై ఉన్న రెసిడెన్సీ , దాని పరిసరాలు కనిపిస్తున్నాయి.  ప్రధాన రోడ్డు నుండి రెసిడెన్సీ వరకు అందమైన రోడ్డు, దానికి ఇరువైపులా పచ్చని పూల మొక్కలు, విద్యుత్ దీప స్తంభాలు, వాటర్ ఫౌంటెన్ , లోపల విశాలమైన గదులు, వాటి అలంకరణ, రంగులు, ఫర్నిచర్, శిల్పాలు,  భారీ షాన్డియర్స్,  హోటల్ సిబ్బంది నిర్వహణ ఇలా ప్రతి ఒక్క అంశం అతడిని ఎంతో ఆశ్చర్యాన్ని, ఆనందాన్ని కలిగించింది.  తను ఊహించిన దానికంటే అనేక రెట్లు అందంగా మారింది.  మొత్తం మీద కట్టడం ప్రాచీన మరియు ఆధునికతల సమ్మేళనంలా ఉంది. ఆదిత్య, రిచర్డ్స్ అతడి వెంటే ఉండి , ఒక్కోగదిలోకి తీసుకెళ్తూ మొత్తం అంతా చూపుతున్నారు.  ఆదిత్య రిచర్డ్స్ ని తన స్నేహితుడిగా పరిచయం చేసి,  ఈ ప్రాజెక్ట్ పూర్తి కావడానికి అనేక విధాలుగా సహాయ, సహకారాలు అందించాడని వివరించాడు.  ప్రాజెక్ట్ ని పూర్తిచేసినందుకు ఆదిత్యకి, రిచర్డ్స్ కి, బ్లూగ్రేప్ సిబ్బందికి ధన్యవాదాలు తెలుపుతాడు.

ఒప్పందం ప్రకారం వీనస్  కంపనీకి డబ్బు చెల్లించారు,  ప్రాజెక్ట్ పూర్తి కావడంతో పనివాళ్ళు, వీనస్  సిబ్బంది అందరూ అక్కడి నుండి వెళ్ళిపోయారు. ఆదిత్య, రిచర్డ్స్ , హోటల్ స్టాఫ్ మాత్రమే ఉన్నారు.  ఇక వారు కూడా ఈ ప్రాంతం విడిచి వెళ్ళవలసిన సమయం దగ్గరపడింది. ఎన్నో నెలలుగా అక్కడే పనిచేయడం తో ఆప్రాంతం తో వారికి ఒక రకమయిన అనుభందం ఏర్పడింది, అలా ఒక్కసారిగా విడిచివెళ్ళడం ఎందుకో భాదగా ఉంది. రెండురోజుల అనంతరం ఎంపీగారు పెద్ద

పార్టీ ఇవ్వబోతున్నారని అప్పటిదాకా అక్కడే ఉండమని కంపనీ నుండి ఫోన్ రావడంతో వారి ప్రయాణం వాయిదా పడింది. అనేక రోజులుగా ఏకదాటిగా పనిచేస్తున్న వారికి, ఒక్కసారిగా విశ్రాంతి దొరికింది. కబుర్లు చెప్పుకుంటూ ఉల్లాసంగా గడుపుతారు. ఇద్దరు మిత్రులు అనేక విషయాలు మనసు విప్పి మాట్లాడుకుంటారు. ఈ ప్రాజెక్ట్ మొదలైన దగ్గరి నుండి ఒక్కసారి కూడా ఇంటికి వెళ్ళలేదు, అందువల్ల కొంతకాలం పాటు, పనికి దూరంగా కుటుంబ సభ్యులతో గడుపుతానని ఆదిత్య చెప్పాడు. తన తాత ఆత్మకి శాంతి చేకూర్చానని, ఇక ఇంగ్లాడ్ కి వెళ్లి, ఆనందంగా జీవిస్తానని చెబుతాడు. భారతదేశానికి రావడం, రెసిడెన్సీ ప్రాజెక్ట్ లో పాలుపంచుకోవడం, ఆదిత్య పరిచయం, స్నేహం మరచిపోలేని మధుర జ్ఞాపకాలని, టచ్ లో ఉందామని వీలున్నప్పుడు లండన్ కి రమ్మని కోరాడు.

# 15. మరణ మృదంగం

సమయం : ఉదయం 11.00 గంటలు

స్థలం: శుక్లా  నివాసం,

కరోల్ భాగ్, న్యూడిల్లీ.

శుక్లా నివాసం సందడిగా ఉంది,  హెరిటేజ్ హోటల్ ప్రారంభం సందర్భంగా ఏర్పాటు చేస్తున్న భారీ పార్టీకి అనుపమ్ ఆహ్వాన పత్రాలు సిద్ధం చేసి పంపాడు, అందుబాటులో లేనివారికి.. ముఖ్యమైన అతిథులకు ఫోన్ చేసి రావాల్సిందిగా ఆహ్వానించాడు.  ఎంపీగారి సహచర ఎంపీలు, స్నేహితులు, పార్టీ అధ్యక్షుడు, ఇతర ముఖ్యనాయకులు,  విదేశీ స్నేహితులు,  వీనస్ అధికారులు, ప్రముఖ వ్యాపారవేత్తలు, పారిశ్రామికవేత్తలు,  అందరూ నవంబర్ 13 వ తేదీన జరగే విందుకి ఆహ్వానించడం జరుగుతుంది. రెసిడెన్సీ లో ఉన్న హోటల్ సిబ్బంది అతిథులకు కావలసిన సకల సౌకర్యాలు, ఏర్పాట్లు చేయడంతో బిజీగా ఉంటారు.

నవంబర్ 11 వ తేదీ.

సమయం: మధ్యాహ్నం 3.00 గంటలు,

రెసిడెన్సీ ప్రాంతం.

అనుపమ్ చురుకుగా కదులుతూ హోటల్ సిబ్బందికి, ఇతర పనివాళ్ళకు సూచనలు ఇస్తున్నాడు.  పార్టీకి వచ్చే అతిథుల కోసం అనేక రకాలయిన, దేశీ,

విదేశీ, శాఖాహార, మాంసాహార వంటకాలు, అన్ని రకాల వైరైటీలు సిద్ధం అవుతున్నాయి.  అత్యంత ఖరీదయిన విదేశీ మద్యం ఏర్పాటు చేయబడింది.

సమయం: సాయంత్రం 5.00 గంటలు.

పార్టీకి కావలసిన అన్ని ఏర్పాట్లు దాదాపుగా పూర్తి అయ్యాయి.  రెసిడెన్సీ ముందర ఉన్న పౌంటేన్ అందంగా నీటిని విరజిమ్మసాగింది. సూర్యాస్తమయం వేళ కిరణాలు రెసిడెన్సీ పై పడి బంగారు రంగు కాంతితో ప్రతిఫలించసాగింది.

సమయం: సాయంత్రం 6.00 గంటలు.

ఆదిత్య, రిచర్డ్స్ రెసిడెన్సీ లో జరిగే కోలాహాలాన్ని చూస్తూ, అక్కడక్కడా తిరుగుతున్నారు. రిచర్డ్స్ తన కెమెరాలో అందమైన దృశ్యాలను బందిస్తున్నాడు. ఇవీగాక ఇద్దరు లోపల ఒక్కో గదిలోకి వెళ్లి, నచ్చిన చోట ఆగి సేల్ఫీలు తీసుకుంటున్నారు.

సమయం: సాయంత్రం 7.30 నిమిషాలు .

అతిథులు ఒక్కొక్కరుగా పార్టీకి చేరుకుంటున్నారు. విశాలమైన రెసిడెన్సీ ప్రాంగణం నెమ్మదిగా కార్లతో నిండిపోసాగింది. వచ్చే అతిథులను శుక్లా ప్రతినిధిగా అనుపమ్ సగౌరవంగా ఆహ్వానిస్తున్నాడు. వచ్చే అతిథులందరూ అబేధ్యమైన రాజప్రాసాదం లాంటి కట్టడాన్ని చూసి ఆశ్చర్యపోయి, శుక్లాగారి కళాతృష్ణని మెచ్చుకున్నారు. క్రమంగా అతిథుల సంఖ్య పెరుగుతుండడంతో ఆ ప్రాంతం పెళ్ళివారి ఇల్లులాగ సందడి, సందడిగా మారింది. కొంతమంది అక్కడ ఉన్న శిల్పాలను, చిత్రపటాలను ఆసక్తిగా గమనిస్తుండగా, కొందరు, మంద్రంగా వినిపించి, వినిపించనట్లుగా ఉన్న సంగీతాన్ని వింటూ సేదదీరుతున్నారు.

మరోవైపు శుక్లా డిల్లీలోని తన నివాసం నుండి పార్టీకి బయలుదేరారు. అతడు మార్గమధ్యంలో ఉన్నాడు.

సమయం: సాయంత్రం 8.40 నిమిషాలు .

పార్టీ ప్రారంభమైంది, నెమ్మదిగా సందడి మొదలై రానూ, రానూ అతిథులలో క్రమంగా ఉత్సాహం ఉరకలేస్తుంది. వారిలో కొందరు ముచ్చట్లలో మునిగిపోగా కొందరు వినసొంపైన సంగీతాన్ని వింటూ మద్యాన్ని రుచి చూస్తున్నారు, చాలా మంది స్నేహితులు, ఆత్మీయులు పార్టీలో కలుసుకోవడం వల్ల వారి జీవితంలో అప్పటివరకు జరిగిన మంచి చెడులను అవతలి వారితో పంచుకుంటున్నారు. ఖరీదయిన విదేశీ మద్యం అతిధులకు అందిస్తూ, సర్వర్ లు హడావిడిగా తిరుగుతున్నారు. ప్రధాన హాల్ రంగురంగుల విధ్యత్ దీపాలతో వెలిగిపోతూ ఇంద్రభవనాన్ని తలపిస్తున్నది. మ్యూజిక్ మోతాదు మరింత పెరిగి లౌడ్ గా మారింది. అక్కడున్న అమ్మాయిలూ, అబ్బాయిలు దానికీ తగినట్లుగా లయబద్ధంగా డ్యాన్స్ చేస్తున్నారు. మద్యం ఏరులై ప్రవహించసాగింది, మద్యం తాలూకు మత్తు నెమ్మదిగా అక్కడున్న వారిని ముంచేసింది.

సమయం: రాత్రి 9.10 నిమిషాలు.

ఆదిత్య, రిచర్డ్స్ ఇద్దరూ ఆ అతిథుల గుంపు నుండి దూరంగా వచ్చి, ఒక టేబుల్ వద్ద కూర్చున్నారు. కబుర్లు చెప్పుకుంటూ సరదాగా గడుపుతూ షివాస్ రీగల్ విస్కీ తాగుతున్నారు. బహుశా ఇదే వారు కలిసి ఉండే చివరి రాత్రి కావచ్చు, ఆ తర్వాత వారికి తరుచుగా కలిసే వీలుండకపోవచ్చు. దూరంనుండి వినిపిస్తున్న మ్యూజుక్ తాలూకు తీవ్రత వారి చెవులని తాకింది.

సమయం: రాత్రి 9.30 నిమిషాలు.

ఎంపీగారు రెసిడెన్సీ కి చేరుకున్నారు. అందరూ ఒక్కసారిగా ఆయన చుట్టూ మూగారు. పార్టీలో కలకలం రేగింది. అతడు నవ్వుతూ తన చుట్టూ ఉన్న వాళ్ళందరినీ ఆప్యాయంగా పలకరిస్తున్నాడు. తెలుపురంగు ఖద్దరు దుస్తులు, దానిపై బంగారు రంగు వేయిస్ట్ కోట్ ధరించి చిరునవ్వులు చిందిస్తున్నాడు, ఆ నవ్వులో అంతులేని ఆత్మవిశ్వాసం కదలాడుతున్నది. అతిథులు వారు తీసుకొచ్చిన పూల బొకేలు, గిఫ్ట్ ప్యాక్ లుఅందిస్తున్నారు. అతడు వాటిని సంతోషంగా స్వీకరిస్తూ ముందుకు సాగుతున్నాడు. ఎంపీగారు రావడం ఆదిత్య చూసాడు, అతడి దగ్గరికి వెళ్లి రెసిడెన్సీ అంతర్భాగంలో దాచి ఉంచిన నిధి విషయం చెప్పాలనుకుంటాడు. కానీ అది సరైన సమయం కాదేమో అనిపిస్తుంది, ఆయన చుట్టూ అనేక మంది అతిథులు ఉన్నారు. వీలు చూసుకుని మళ్ళీ మాట్లాడవచ్చని అనుకుంటాడు. మరోవైపు రెసిడెన్సీ బయట భాగం చిన్నచిన్న ఎలక్ట్రిక్ బల్బులతో అలకరించడం వల్ల, అవి క్షణానికోసారి రంగులు మారుతూ వెలుగులు విరజిమ్ముతున్నాయి. ముందుభాగం లో అమర్చిన వాటర్ ఫౌంటేన్ తుంపరలుగా నీటిని చిమ్ముతున్నది, ఫౌంటేన్ అడుగు భాగంలో ఎరుపు, నీలి, ఆకుపచ్చ రంగు లైట్లు అమర్చడం వల్ల నీరు ఆయారంగులలో పైకి ఉవ్వెత్తున ఎగసిపడుతూ పరిసరాలను మరింత ఆహ్లాదకరంగా మార్చివేసింది. కాని ఈ ఆహ్లాదకరమైన వాతావరణం ఒక అపాయకరమైన చేదు జ్ఞాపకంగా మారనున్నదని ఎవ్వరూ ఊహించి ఉండరు. అప్పటికే పార్టీ మొదలై చాలా సమయం కావడం వల్ల అందరూ ఎంపీగారు మాట్లాడే సమయం కోసం ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. కొంతమంది అతిథులు మోతాదుకు మించి మద్యం తాగడం వల్ల, తూలుతున్నారు, మరికొందరు అక్కడున్న అందమైన అమ్మాయిల అందాలను కన్నార్పకుండా చూస్తూ ఆస్వాదిస్తున్నారు.

సమయం: రాత్రి 10.45 నిమిషాలు.

రెసిడెన్సీ ప్రధాన హాలు.

అందరూ ఎదురుచూసిన సమయం రానే వచ్చింది. శుక్లా అక్కడకికి వచ్చి అతిథులను చూస్తూ నెమ్మదిగా ప్రసంగం ప్రారంభించారు. ఒక్క సారిగా నిశబ్ధం అలుముకుంది, అప్పటిదాకా లౌడ్ గా ఉన్న మ్యూజిక్, ఇతర ధ్వనులు ఆగిపోయాయి. అతడి ముఖంలో ఎదో ఒక తెలియని సంతోషం, ఎదో అసాధ్యమైన కార్యాన్ని సాధించాననే ఆనందం స్పష్టంగా కనిపిస్తున్నది. అనేక సంవత్సరాలుగా తన కలలుగన్న సప్నం చివరికి వాస్తవ రూపం దాల్చి కనుల ముందు సాక్షాత్కరించింది. మనసు పొరల్లో ఉన్న అసంతృప్తి తొలగిపోయింది. ఈ స్వాప్నికుడు చివరకు తన జీవిత గమ్యాన్ని చేరుకోగలిగాడు అది కూడా ఎన్నో అపజయాలు, అడ్డంకులు దాటుకుని. అతడు మాట్లాడటం మొదలెట్టాడు.

*" నా హెరిటేజ్ హోటల్ ప్రారంభానికి విచ్చేసిన ఆత్మీయ మిత్రులందరికీ ధన్యవాదాలు. ఈ సాయంత్రం వేళ మిమ్మల్ని ఇలా కలుసుకోవడం చాలా ఆనందంగా ఉంది. నేను నా జీవితంలో అడుగుపెట్టిన ప్రతీరంగంలో వృత్తి, వ్యాపారం, రాజకీయాలు ఇలా అన్నింటిలో అనేక విజయాలు సాధించాను. కాని ఇవేవీ నాకు పూర్తిగా సంతృప్తిని కలిగించలేదు. ఒక కోరిక, ఒక ఆలోచనగా మారి, క్రమంగా అది ఒక వ్యసనంగా రూపాంతరం చెంది నా హృదయాన్ని మండిస్తూ, మొదడును తొలచివేసేది. మీఅందరికీ తెలుసు మనది ప్రపంచంలోనే అతి ప్రాచీనమైన సంస్కృతి, ఘనమైన వారసత్వం మనకు మాత్రమే సొంతం. మనదేశంలో అనేక చారిత్రిక కట్టడాలు, అద్భుతమైన నిర్మాణాలు ఎన్నో ఉన్నాయి. వాటిలో చాలా వరకు ఎటువంటి ఆదరణకు నోచుకోకుండా*

*శిథిలమైపోయి కాలగర్భంలో కలసిపోయాయి. రాజస్తాన్ లాంటి కొన్ని రాష్ట్రాలలో కొన్ని భవనాలు హెరిటేజ్ హోటళ్ళుగా మారాయి.*

*మన సంస్కృతిని వారసత్వాన్ని ప్రతిబింబించేలా, ఒక పురాతన కట్టడాన్ని రీమోడలింగ్ చేసి అద్భుతమైన ప్రపంచం మొత్తం ఆశ్చర్యపోయే విధంగా హెరిటేజ్ హోటల్ గా మార్చాలనేది నా చిరకాల స్వప్నం. ఇటువంటి ఒక విశిష్టమైన నిర్మాణాన్ని రీమోడలింగ్ చేసి, నా స్వప్నాన్ని నిజం చేసిన ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు. ఈ ప్రాజెక్ట్ మొదలైనప్పటి నుండి అడుగడుగునా అనేక అడ్డంకులు, అవాంతరాలు, ఎదురయ్యాయి, ఈక్రమంలో కొందరు ప్రాణాలు కోల్పోయారు వారందరికీ నా ప్రగాడ సానుభూతి. ఒకానొక దశలో ఈ ప్రాజెక్ట్ దాదాపు ఆగిపోతున్న సమయంలో ఎంతో ధైర్యంగా, పట్టుదలతో, శ్రద్ధతో ఆత్మవిశ్వాసంతో ఎంతగానో శ్రమించి ప్రాజెక్ట్ ని పూర్తిచేసిన ప్రాజెక్ట్ చీఫ్ ఆదిత్య శ్రీవాస్తవ్ అతడి బృందం, అతడికి అన్ని విధాలుగా సహాయంగా ఉండి, సహాయ సహకారాలు అందించిన రిచర్డ్స్ ని ప్రత్యేకంగా అభినందిస్తున్నాను. వీరిద్దరూ జీవితంలో ఎన్నో విజయాలను సాధించాలని, మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆశిస్తున్నాను. ఈ ప్రాజెక్ట్ ని టేకప్ చేసిన వీనస్ ఇన్ఫ్రా కంపనీకి, వారి సిబ్బంది, ఇంజనీర్లు, కన్స్ట్రక్షన్స్ టీం, ఇతరపనివాళ్ళు, అందరికీ నా కృతజ్ఞతలు. మీరందరూ కలిసి నా అసంపూర్ణ స్వప్నాన్ని నిజం చేసారు. ఈ రోజు నా జీవితంలో మరపురాని రోజు, ఈ సంతోష సమయంలో మీరు కూడా నాతో పాటు ఆనందంగా గడపండి, పార్టీని ఎంజాయ్ చేయండి, ఇక మీ ఆనందానికి ఎటువంటి హద్దులు లేవు.*

అంటూ తన చేతిలో విస్కీతో నిండిన గ్లాస్ ని చూపుతూ అభివాదం చేసాడు. దాంతో ఒక్కసారిగా కేరింతలు, చప్పట్లు, అరుపులతో మారుమోగిపోయింది.

అప్పటిదాకా నిశబ్దంగా ఉన్న పార్టీ హాల్ తిరిగి సందడిగా మారింది. డ్యాన్స్ లు, మద్యం, ముచ్చట్లతో సందడిగా ఉంది. ఎంపీగారు అక్కడకి వచ్చిన వీఐపీ లను కలిసి వారితో కలిసి మద్యం తాగుతూ ముచ్చటిస్తున్నాడు. కొంతమంది అతడి చుట్టూ చేరి పొగడ్తలతో ముంచెత్తుతున్నారు. మీకు ఇటువంటి ఆలోచన రావడం చాలా గొప్ప విషయం అని , మీరు ఏరంగంలో అయినా సరే తప్పకుండా విజయం సాదిస్తారని అభినందిస్తున్నారు. అతడు వారి మాటలు వింటూ, వారితో మాట్లాడుతూ ఊపిరిసలపనంత బిజీగా ఉన్నాడు.

ఆదిత్య, రిచర్డ్స్ అతడితో మాట్లాడే అవకాశం ఎప్పుడొస్తుందా అని ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. రిచర్డ్స్ తన డీ.యస్ఎల్.ఆర్ కేమరాతో పొటోలు తీయడంలో మునిగిపోయాడు. అలా పొటోలు తీస్తూ ఒకసారి పార్టీ జరుగుతున్న ప్రధాన హాల్ ని చూసాడు. బంగారు రంగు షాన్డియర్ పైకప్పుకు గంబీరంగా వేలాడుతూ వెలుగులు జిమ్ముతున్నది. డైనింగ్ టేబుల్స్, వాటి చుట్టూ గుండ్రంగా అమర్చిన కుర్చీలు, అందులో కూర్చున్న అతిథులు, హాల్ లో ఒక ప్రక్కగా ఉన్నసంగీత వాద్యాలు, ఒకరికళ్ళలోకి ఒకరు రొమాంటిక్ చూస్తూ డ్యాన్స్ చేస్తున్న జంటలు, ఇలా ఈదృశ్యాలన్నీ చూసి బాగా నచ్చడంతో తన కెమేరాతో క్లిక్ మనిపిస్తాడు. అలా కొద్దిసేపు పొటోలు తీసుకుంటూ తిరిగిన తర్వాత నెమ్మదిగా వచ్చి ఆదిత్య పక్కన కూర్చున్నాడు. శుక్లాతో మాట్లాడాలని ఎంతో సేపటినుండి ఎదురుచూస్తున్న కూడా అవకాశం రాకపోవడంతో ఆదిత్య అసహనంగా ఉన్నాడు. రిచర్డ్స్ రావడంతో ఇద్దరూ మాటల్లో పడి, తిరిగి విస్కీ తాగుతున్నారు. వెచ్చటి విస్కీ నెమ్మదిగా వారి గొంతులోకి ప్రవహించసాగింది, అలా వారు తాగుతూనే ఉన్నారు. విస్కీ తాలూకు మత్తు నెమ్మది నెమ్మదిగా శరీరాన్ని కమ్మేయసాగింది. చట్టుపక్కల పరిసరాలను మర్చిపోయి మాటల్లో మునిగిపోయారు. వారి మాటల మధ్యలో నిది ప్రస్తావన వస్తుంది. తన

జీవితంలో అటువంటి ఒక అద్భుతమైన సంపదను చూడడం ఆనందంగా ఉందని, ఆ మొత్తం సంపద విలువని మార్కెట్ ధరలో సగం లెక్కించినా కూడా అది ఒక దేశ ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేసేలా ఉంటుందని, ఈసంపద మొత్తం భారతీయులదని, ఇది భారత ప్రభుత్వానికే చెందాలని చెబుతాడు. ఆదిత్య అతడి మాటలు శ్రద్ధగా విన్నాడు. అతడి మాటలు అక్షర సత్యాలు, కోట్లాది రూపాయల విలువ చేసే నిధి దొరికినా కూడా దాని నుండి ఏమీ ఆశించకుండా సాధారంగా ఉన్న తన స్నేహితుడిని చూసి గర్వంగా ఉంది. తనే లేనట్లయితే నేను ఒక్కడినే ఈప్రాజెక్ట్ పూర్తిచేసేవాడినే కాదు అని మనసులో అనుకుంటాడు.ఆదిత్య మాట్లాడుతూ ఎంపీ గారికి నిధి విషయం చెప్పి దానిని ప్రభుత్వానికి అప్పగించవలసిందిగా కోరతానన్నాడు , ఆయన చాల నిజాయితీపరుడు తప్పకుండా నిధిని దుర్వినియోగం చేయకుండా ప్రభుత్వానికి అప్పగిస్తారు, ఒకవేళ అలా జరగనట్లయితే తామిద్దరం ఆ పని చేద్దాం అని అనుకుంటారు. అప్పటికే చాలా సమయం గడిచిపోవడం వల్ల ఇక ఎలాగైనా అతడికి కలవాలని వారిద్దరూ లేచి ముందుకు వెళ్తుండగా, దూరంగా డైనింగ్ టేబుల్ వద్ద అతడు కొంతమందితో కలిసి భోజనం చేస్తున్నాడు. ఇటువంటి సమయంలో డిస్టర్బ్ చేస్తే బాగుండదు కనుక, భోజనం పూర్తీ అయ్యేంతవరకు వేచిచూడాలనుకుంటారు. అప్పటికే అసహనంతో ఉన్న ఆదిత్యకి ఈ సంఘటన మరింత చిరాకు తెప్పించింది. రిచర్డ్స్ దగ్గరున్న కెమెరా తీసుకుని అందులో ఉన్న పోటోలను చూస్తూ సోఫాలో కూర్చుండిపోయాడు, పొటోలు చాలా అందంగా వచ్చాయి, రిచర్డ్స్ పోటోగ్రఫీ నైపుణ్యానికి అవి అద్దం పడుతున్నాయి. ఒక్క మాటలో చెప్పాలంటే ఆ పోటోలలో జీవం ఉట్టిపడుతున్నది. ఇకపై ఈ రెసిడెన్సీ లో ఒక పాణం కూడా పోదు అనే ఆలోచన వారికి ఎంతో రిలీఫ్ ఇచ్చింది. అలా పొటోలు ఒక్కోటి చూస్తుండగా, పార్టీ హాల్ పోటోలో ఎదో ఒక తెలియని అస్పష్టమైన

ఆకారం కనిపించింది, మళ్ళీ తిరిగి చూస్తే అది లేదు. ఈ సంఘటన ఆదిత్య మదిలో కలవరం కలిగించింది. మళ్ళీ ఏదైనా జరగకూడనిది జరగబోతుందా అనే సందేహం వస్తుంది. రిచర్డ్స్ ఎదో చెబుతుండడంతో ఆలోచనల నుండి బయటకి వచ్చాడు.

*****

సమయం: రాత్రి 11.45 నిమిషాలు.

రెసిడెన్సీ బయట ప్రాంతం.

రెసిడెన్సీ బయట వాతావరణం చాలా ప్రశాంతంగా ఉంది. విశాలమైన పచ్చిక మైదానం, అందులో ఉన్న పూలమొక్కలు, వేగంగా జుమ్మని వీచే పిల్లగాలులు మొత్తంమీద చాలా ఆహ్లాదకరంగా ఉంది. లాన్ కి ఒకవైపుగా అతిథుల కార్లు వరుసగా పార్క్ చేయబడ్డాయి, వాటిలో చాలా వరకు డీలక్స్, ప్రీమియం వెర్షన్లు, లగ్జరీ కార్లు. అక్కడక్కడా దూరంగా ఒకరిద్దరు పనివాళ్ళు ఉన్నారు. ఆ ప్రాంతంలో రెసిడెన్సీ మినహా ఒక్క నివాస భవనం కూడా లేదు. నవంబర్ మాసం కావడం వల్ల చలిగాలుల తీవ్రత అధికంగా ఉంది, అర్ధరాత్రి కావడంతో చీకట్లు దట్టంగా ముసురుకున్నాయి. అంత చీకటిలో రెసిడెన్సీ మాత్రమే వెలుగులతో నిండి ఉంది. అతిథులలో అందరూ లోపల పార్టీ ఎంజాయ్ చేస్తున్నారు. కొంతమంది బయట ఉన్నారు. వారిలో కొందరు అమ్మాయిలున్నారు. వారు సరదాగా తమ స్నేహితులతో కలిసి రెసిడెన్సీ పొటోలు తీసుకుంటూ, దిగుతూ, సేల్ఫీలలో బిజీగా ఉన్నారు.

రిచర్డ్స్ గ్లాస్ ని విస్కీతో నింపి ఆదిత్యకి అందించాడు. అతడు దానిని తీసుకుని త్రాగాడు. వెచ్చటి విస్కీ అతడి గొంతులోకి నెమ్మదిగా జారుతుంది. అలా ఇద్దరూ

చాలా సేపు పెగ్ పై పెగ్ తాగుతూనే ఉన్నారు. వాళ్ళ శరీరంలో చేరిన విస్కీ నరాల్లో వేడి పుట్టించి, నెమ్మది నెమ్మదిగా మైకం ఆవహించసాగింది. తన నెమ్మదిగా బరువెక్కుతున్నది. అధిక మోతాదులో తాగడం వల్ల ఇద్దరూ తూలుతున్నారు. ఆదిత్య అతికష్టం మీద లేచి నిలబడ్డాడు. సరిగ్గా కుదురుగా నిలబడలేక అటూఇటూ తూలుతున్నాడు. అతడి కనురెప్పలునెమ్మదిగా బరువెక్కాయి, తన కళ్ళముందు ఉన్న దృశ్యాలు అస్పష్టంగా మసక మసకగా కనిపిస్తున్నాయి. కళ్ళు నలుపుకుంటూ పదేపదే మూసి తెరుస్తాడు. అక్కడినుండి సరాసరి రెస్ట్ రూమ్ కి వెళ్ళాడు. ట్యాప్ ఆన్ చేసాడు, చేసి చేయడంతోనే చల్లటి నీరు సన్నని దారలా ప్రవహిస్తుంది. వాటిని దోసిళ్ళలో తీసుకుని ముఖంపై బలంగా కొట్టుకుంటాడు, నీరు అతడి ముఖాన్ని తాకి, పక్కల కూడా చుక్కలు చుక్కలుగా వెదజల్లబడుతుంది. అలా కొద్దిసేపు చేసిన తర్వాత మత్తు కొంచె దిగి సాధారణ స్థితి కి వచ్చాడు. తన ముఖాన్ని అద్దంలో చూసుకుంటూ ఒక్క సారిగా గట్టిగా అరిచి కిందపడతాడు. ఆ అరుపు చాలా గట్టిగా ఉన్నప్పటికీ బయట ఉన్నలౌడ్ మ్యూజిక్ కారణంగా ఆ గది దాటి బయటేవ్వరికీ వినిపించలేదు. అతడికి కలిగిన భయం వెన్నుముక నుండి మెదడుకి పాకింది. అతడి శరీరం నిలువెల్లా వణికింది. ముఖంపై నుండి రక్తం సన్నని దారాలుగా కారసాగింది. రెస్ట్ రూమ్ నేలపై చుక్కలు చుక్కలుగా రక్తం పరచుకుంది. నెమ్మదిగా ట్యాప్ వైపు చూడగానే ఒక్కసారిగా గుండె ఆగినంత పనవుతుంది. ఆ ట్యాప్ లో నుండి నీటికి బదులుగా చిక్కటి రక్తం ప్రవహిస్తుంది, అంటే తానూ ఆ రక్తం తో ముఖం కడిగాడు. అంతే ఒక్క ఉదుటున లేచి నిలబడి బయటకి వెళ్ళడానికి డోర్ దగ్గరకి వెళ్లి తెరిచేలోగా, ఎవరో బయట నుండి లోపలకి రావడానికి డోర్ తోయ్యడంతో ఆ తాకిడికి క్రిందపడబోతాడు. అంతలో ఆ అపరిచిత వ్యక్తి వేగంగా లోపలకి ప్రవేశించాడు. అతడు మరెవరో కాదు రిచర్డ్స్, అతడు వేగంగా స్పందించి

కిందపడబోతున్న అదిత్యని గట్టిగా  పట్టుకున్నాడు. అతడి శరీరం భయంతో వణికిపోవడం చూసి ఏమయింది అని అడుగుతాడు. ఆదిత్య అతికష్టం మీద రక్తం, రక్తం అంటూ తన చూపుడు వేలును ట్యాప్ వైపు చూపాడు.  అక్కడ వేగంగా జివ్వుమనే శబ్దం చేసుకుంటూ నీరు కిందకి దూకుతుంది.

ఎవరో తనని గట్టిగా పిలవడంతో ఒక్కసారిగా అప్రమత్తం అయ్యాడు.  తను రెస్ట్ రూమ్ లో నిలబడిఉన్నాడు, ట్యాప్ లో నుండి నీరు ప్రవహిస్తుంది, ఫ్లోర్ అంతా నార్మల్ గానే ఉంది ఎక్కడా రక్తం జాడలు లేవు. తన పక్కన రిచర్డ్స్ నిలబడి అద్దంలో చూస్తూ తన చేతితో వెంట్రుకలను దువ్వుతున్నాడు. వెళ్దామా అని అతడు అనడంతో సరే అని యాంత్రికంగా అక్కడి నుండి ముందుకు కదిలాడు. అలా వెళ్తూ ఒక్కసారితన ముఖాన్ని అద్దంలో చూసాడు, తన ప్రతిబింబం సాధారణంగా ఉంది. అక్కడ అనుమానించాల్సినట్లుగా ఏమీ లేదు. ఇద్దరూ అక్కడి నుండి బయటకి వచ్చారు. బయటకి వచ్చీ రావడంతోనే పెద్ద శబ్దం, అరుపులు, రీమిక్స్ బాలీవుడ్ గీతాలు వారి చెవులను తాకాయి. టేబుల్ వద్దకి వెళ్లి కూర్చున్నారు. ఆదిత్యలో ఏదో తెలియని మార్పు రావడం, అతడు దేని గురుంచో కంగారు పడటం రిచర్డ్స్ గమనించాడు.

*****

సమయం: అర్ధరాత్రి 12.50 నిమిషాలు.

పార్టీ దాదాపు ముగింపు దశకు వచ్చింది.  అందరూ తాగుతూ, పూనకం వచ్చినట్లు విపరీతంగా ఊగుతున్నారు. మత్తులో జోగుతూ ప్రపంచాన్ని మరచిపోయారు. అద్భుతమైన చారిత్రిక కట్టడంలో సాగిన ఆధునిక పార్టీ అతిథులని ఎంతో  సంతోష పరిచింది. ప్రతి ఒక్కరు ఉత్సాహంగా పార్టీలో

పాల్గొని ఎంజాయ్ చేసారు. అరుదుగా దొరికే రుచికరమైన విదేశీ మద్యం రుచిచూసారు. ఎంపీగారి స్నేహితుడు ప్రముఖ పారిశ్రామిక వేత్త అశుతోష్ గుప్తా అక్కడికి వచ్చాడు. పని వత్తిడి వల్ల పార్టీ కి సకాలంలో రాలేకపోయానని చెప్పి, రెసిడెన్సీ ని పరిశీలనగా చోస్తూ తనతో పాటు తెచ్చిన పూలబోకే అందించాడు. అతడు దాన్ని అందుకుని, డ్రింక్ అతడి చేతికి ఇచ్చి తాగమని చిరునవ్వుతో చెబుతూ మాట్లాడుతున్నాడు.

పార్టీ అత్యంత ఉచ్చ దశకి చేరుకుంది ఇలాంటి సమయంలోనే అనుకోని సంఘటన జరిగింది. పార్టీకి వచ్చిన అతిథులలో ముఖేష్ ఆచార్య ఒకరు, అతడు మద్యం తాగుతూ పక్కనున్న వారితో కబుర్లలో మునిగిపోయాడు. అలా మాటల్లో పడి గ్లాస్ ఖాళీ చేసాడు.

నెమ్మదిగా నడుచుకుంటూ బార్ లాంజ్ వద్దకి వెళ్లి అక్కడి నుండి ఒక విస్కీ బాటిల్ తీసుకుని అక్కడి నుండి దూరంగా వెళ్లి నిలబడ్డాడు. అక్కడ ఎవ్వరూ లేరు బాటిల్ ఓపెన్ చేసి మద్యం గ్లాస్ లో పోసి, ఆత్రుతగా దాన్ని ఒక్కసారిగా తాగుతాడు, తాగీ తాగడంతో గొంతులో విపరీతమైన మంట పుట్టింది. విస్కీ రుచి కూడా అసహ్యంగా మారింది. అతడు ఆ మంటని తట్టుకోలేకా నోటిలో ఉన్న విస్కీని బయటకు ఉమ్మాడు. అది నేలపై పడింది అది చూసి కొయ్యబారిపోయాడు, అది ఎరుపురంగు లో ఉంది. అతడి నాలుక తడారిపోయి గొంతు ఎండిపోయింది. ఒక్కసారిగా క్రిందపడిపోయాడు, అతడి కాలు తగిలి నేలపై ఉన్న బాటిల్ ముక్కలు ముక్కలైంది. అతడిని కనుచూపు మేరలో ఎంతోమంది ఉన్నా ఎవ్వరూ అతడ్ని గమనించలేదు . భాదతో మెలికలు తిరుగుతూ గట్టిగా అరుస్తున్నాడు, కాని విచిత్రంగా అతడి నోటిలో నుండి వచ్చే మాట అతడికే వినపించడం లేదు. తన బలమంతా కూడదీసుకుని

అరుస్తున్నప్పటికీ ఆ అరుపులు ఎవ్వరికీ వినిపించడం లేదు. లోపల నరాలు ఎవరో లాగి తెంపుతున్నట్లుగా  భరించలేని భాద.

*****

అశుతోష్ గుప్తా చాలా సమయం డ్రింక్స్ తాగుతూ గడిపాడు, ముఖ్యమైన పోన్ కాల్ రావడం వల్ల అక్కడి నుండి వెళ్ళాలి, వె;వెళ్లేముందు ఎంపీగారికి చెప్పి వెళితే బాగుంటుంది, కాని అక్కడేక్కడా ఆయన జాడ లేదు. బహుశా ఎవరితోనో మాట్లాడుతూ బిజీగా ఉండుంటాడు,  ఒక వేళ చెప్పకుండా వెళితే ఎలా ఉంటుంది? పైగా ఎంపీగారి మొబైల్ కూడా కలవట్లేదు. ఆయనను వెదుకుతూ అక్కడ నుండి బయటకు వచ్చాడు, మరోసారి ఫోన్ రింగవడంతో, మాట్లాడుకుంటూ నెమ్మదిగా ముందుకు సాగాడు. బయటకి వచ్చీరాగానే చాల్లటి గాలి తాకింది,  అలా మాట్లాడుకుంటూ చుట్టుపక్కల గమనించకుండా కొద్దిదూరం వెళ్లి ఒక ఎలక్ట్రిక్ పోల్ దగ్గర నిలబడ్డాడు.  గాలి వీచే తీవ్రత పెరిగి మరింత హోరుగా వీచసాగింది. ఆకాశం నల్లటి మేఘాలు దట్టంగా కమ్ముకున్నాయి. ఆ స్తంభానికి బిగించిన తెలుపురంగు లైటు వెలుగుతూ ఆరిపోయింది, అతడు దాన్ని గమనించి వెనక్కి తిరిగాడు,  ఒకసారి చూసి తిరిగి ఫోన్ లో మాట్లాడుతుండగా అక్కడ పదుల సంఖ్యలో ఉన్న లైట్లన్నీ ఒక్కసారిగా ఆగిపోయి మళ్ళీ వెలుగుతున్నాయి. అతడి మనసు ఎదో కీడు శంకించింది. పోన్ చేతిలో నుండి జారిపోయింది, అతడు కంగారుగా ముందుకు ఉరికాడు,  అంతే అక్కడున్నా లైట్లన్నీ ఒక్కసారిగా ఆగిపోయాయి ఎదో తెలియని ఆకారం అతడి ఎదుట నిలిచింది.

*****

రీటా మెహతా ఒక ముంబై కి చెందిన ప్రముఖ డిజైనర్, బాలీవుడ్ సినిమాలకి, ఫ్యాషన్ ఈవెంట్స్, పెళ్లిళ్లకు డ్రస్ లు డిజైన్ చేస్తుంది. పార్టీలో తాగుతూ చిన్నగా డ్యాన్స్ చేస్తున్న ఆమెను అక్కడున్న వాళ్ళంతా కన్నార్పకుండా చూస్తున్నారు. గోధుమ రంగు మేని ఛాయా, ఎరుపు రంగు చీర, స్లీవ్ లెస్ బౌజ్ ఆమె అందాలను పూర్తిగా కప్పలేకపోతున్నాయి. చీరచాటు నుండి తన లేత నడుం కనిపించీ కనిపించకుండా ఊరిస్తున్నది. ఆమె పెదవులు ఎరుపురంగు లిప్ స్టిక్ లో మునిగి, ద్రాక్షపళ్ళ లాగా ఉన్నాయి. అప్పటికే మద్యం బాగా తాగడం వల్ల తూలీ ఆమె చేతిలోకి ద్రవం ఒంటిపై పడింది. చీరంతా తడిగా మారింది, తడిగా ఉన్న ఆమె అందాలు మరింతగా కవ్విస్తున్నాయి. ఈ పరిణామం ఆమెకు ఎంతో చిరాకుని కలిగించింది.తనని అలా చూసి పక్కనున్న ఫ్రెండ్స్ పగలబడి నవ్వడం ఇంకా చిరాకును, కోపాన్ని తెప్పించింది. రెస్ట్ రూమ్ కి వెళ్లి క్లీన్ చేసుకుందామని వెళ్ళింది. అది చాలా పెద్దగా , ఇటాలియన్ స్టైల్ లో అందంగా అలంకరించబడి ఉంది, ఆగదిలో ఏదో ఆహ్లాదకరమైన పరిమళం ఆమె ను చట్టుముట్టింది. ఆమె చిరాకు ఒక్కసారిగా దూరం అయ్యింది.డోర్ మూసి, తనకి నచ్చిన పాటను నెమ్మదిగా హమ్ చేస్తూ పైట తీసి విస్కీపడిన ప్రదేశాలలో నీటితో శుభ్రం చేస్తున్నది. ఆ తర్వాత నీటితో ముఖం కడిగి తుడుచుకుని, జుట్టు ముడివిప్పదీసి హ్యాండ్ బాగ్ లో నుండి దువ్వెన తీసి పొందికగా దువ్వి, తన లేత పెదాలకు లిప్ స్టిక్ రాసింది. రెండు చేతులు నడుముపై పెట్టుకుని, అద్దంలో అటుఇటు తిరుగుతూ తన అందాన్ని చూసుకుంటూ మురిసిపోయింది. ఇంతలో ఆమె వెనక ఎవరో కదులుతున్న అనుభూతి కలగడంతో వెనక్కి తిరిగింది.

*****

రిచర్డ్స్ పదేపదే అడగడంతో తనకు ఎదురైనా సంఘటన గురుంచి వివరించి చెప్పాడు, ఆ మాటలు విన్న తర్వాత ఎదో జరగకూడనిధి జరుగబోతుందని అనిపిస్తుంది. ఏది ఏమైనా, ఎటువంటి పరిస్థితులు ఎదురైనా ఇద్దరూ కలిసి ఉండాలని, ప్రతి క్షణం అప్రమత్తంగా ఉండాలనుకుంటారు. అలా మాట్లాడుకోవడంతో ఇద్దరిలో కొత్త ధైర్యం వస్తుంది. Let's Finish This Large అంటూ చీర్స్ చెప్పుకుని, విస్కీ లార్జ్ పెగ్ పూర్తిచేసారు. రిచర్డ్స్ తన లెదర్ బ్యాగ్ నుండి క్రాస్ సింబల్ తీసి, ప్యాంట్ జేబులో పెట్టుకున్నాడు, అది అతడికి ఎంతో ఇష్టమైనది, దాన్ని ఎంతో పవిత్రంగా చూసుకుంటాడు, తనని అన్ని కష్టాల నుండి కాపాడుతుందని అతడి నమ్మకం. మారోవైపు ఎంపీగారికి చాలా సేపటి తర్వాత తీరిక దొరికింది, అతడు చాలా అలసిపోయాడు, అతడి నుదుటిపై ఉన్న చెమట బిందువులు అతడి , అలసటను తెలుపుతున్నాయి. తన మొబైల్ చేతిలోకి తీసుకుని చూడగా చాలా మిస్డ్ కాల్స్ వచ్చాయి, తను వాటిని గమనించలేదు. వాటితోపాటు ఒక మెసేజ్ కూడా ఉంది, అది అతడి దృష్టిని ఆకర్షించింది. "Dear Guru, Please come soon, I have an important work, need to move" అని ఉంది. తను ఆ మెసేజ్ చూసి అశుతోష్ ఎక్కడా, మాటల్లో పడి అతడి గురుంచే మర్చిపోయాను అంటూ వేగంగా అతడిని వెదకడానికి ముందుకు వెళ్ళగా సరిగ్గా అప్పుడే అతడికి, ఆదిత్య, మరియు రిచర్డ్స్ ఎదురయ్యారు. ఎంపీగారు అశుతోష్ మొబైల్ కి కాల్ చేసాడు, ఫోన్ రింగయింది, రింగయింది, అవుతూనే ఉంది కానీ ఎవ్వరూ లిఫ్ట్ చేయడం లేదు. ఎందుకిలా జరిగింది, ఒక వేళ అతడు తనకి చెప్పకుండా వెళ్ళే వాడే అయితే వెళ్తున్నాను అని మెసేజ్ పెట్టేవాడు కదా? ఏమీ అర్ధం కావడం లేదు.

శుక్లా ఒంటరిగా ఉండటం పక్కన ఎవ్వరూ లేకపోవడం వల్ల, నిధి గురుంచి మాట్లాడడానికి ఇదే సరైన సమయం. ఆదిత్య సర్ మీతో ఒక ముఖ్యమైన విషయం

చెప్పాలి అంటాడు, దాంతో అతడు వారిని కూర్చోవలసిందిగా చెబుతాడు. ఫోన్ పక్కన పెట్టి వారి వైపు చూస్తాడు. సర్ మీకొక ముఖ్యమైన విషయం చెప్పాలి, ఈ విషయం చాలా ముందుగా చెప్పాలి కాని కొన్ని కారణాల వల్ల చెప్పలేకపోయాను అంటాడు, అతడు దేని గురుంచి చెప్పబోతున్నాడో తెలియట్లేదు కాని అతడు చెప్పే విధానం ఎంతో ఆసక్తిని కలిగిస్తుంది. రీమోడలింగ్ ప్రాజెక్ట్ పూర్తయింది, దానికి సంబందించిన అన్ని లావాదేవీలు కూడా ముగిసాయి. ఇంకా ముఖ్యమైన విషయం ఏమిటో అతడికి అంతుబట్టట్లేదు. రెసిడెన్సీ బయట అల్లకల్లోలం మొదలయింది. రెసిడెన్సీ బయటివైపు అలంకరించిన చిన్న,చిన్న, వరుసలు గల బల్బులు ఒక్కోటి వరసగా అరిపోతున్నాయి. లాన్ లో ఉన్నవాటర్ ఫౌంటేన్ అంతర్భాగంలో ఉన్న రంగురంగుల బల్బుల వెలుగులు ఆగిపోయాయి. రోడ్డుకి ఇరువైపులా ఉన్నా లైట్లు కూడా ఆగిపోయాయి. కొద్దిసేపటి క్రితం వరకు, చందమామ లా వెలుగులు విరజిమ్మిన రెసిడెన్సీ బాహ్య పరిసరాల చుట్టూ దారుణమైన చీకట్లు కమ్ముకున్నాయి.

*****

వారిద్దరూ అతడితో తో కూర్చుని మాట్లాడుతుండగా , ఉన్నట్లుంది విపరీతమైన వేగంతో హోరున గాలి వీచి భీబత్సం సృష్టించింది. దాని తీవ్రత ఎంతగా ఉందంటే, ఎదో తుఫాను లాగా అది ప్రధాన హాలును చుట్టేసింది. ఆ గాలి తాకిడికి తట్టుకోలేక అందరూ తూలుతున్నారు, సరిగ్గా నిలబడడానికి కూడా వీలవడం లేదు. కొంతమంది పట్టుతప్పి కిందపడిపోయారు. పార్టీ హాలులో ఉన్న విద్యుత్ బల్బులు వేగంగా కదులుతూ విపరీతమైన శబ్దం చేయసాగాయి. అప్పటిదాకా చెవులు చిల్లులు పడేలా వినిపించిన పార్టీ మ్యూజిక్ ఆగిపోయింది. అలా ఆ సుడిగాలి ప్రచండంగా వీచి రెండు నిమిషాల అనంతరం ఆగిపోయింది.

అస్సలు అక్కడ ఎం జరుగుతుందో ఎవ్వరికీ అర్ధంకాదు, అందరూ ఒక రకమయిన షాక్ లో ఉన్నారు, అంతా నిశ్చేష్టులై చూస్తుండగా రెసిడెన్సీ ప్రధాన ద్వారం విపరీతమైన శబ్దం చేస్తూ ఒక్కసారిగా మూసుకుపోయింది. హాల్ పైకప్పుకు వేలాడదీసిన బెల్జియం షాండ్లియర్ నెమ్మదిగా అటూ, ఇటూ ఊగుతూ, టర్ ర్ ర్ ర్ ర్ ర్ ర్, క్రీక్ క్ క్ క్ క్ క్ క్ క్ క్ క్ మని శబ్దం చేస్తున్నది. ఇక్కడి నుంచో అందమైన పియానో వాయిద్యం, వారి చెవులను తాకింది, నెమ్మదిగా మొదలైన ఆ మధుర సంగీత ప్రవాహం క్షణక్షణానికి తీవ్రమై వీనులవిందు చేస్తున్నది. రానూరానూ ఆ సంగీత స్వర ప్రవాహం అమృత జలపాతం లా చెవులకు ఇంకా గట్టిగా వినిపించింది.

పెనుగాలి తాకిడికి క్రిందపడిన వాళ్ళందరూ నెమ్మదిగా లేచి నిలబడ్డారు. ఈ సమయంలో పియానో ఎవరు వాయిస్తున్నారో అర్ధం కాక అటువైపు చూసారు, ఆశ్చర్యంగా మ్యూజిక్ ఇన్స్ట్రుమెంట్స్ అన్ని అలాగే ఉన్నాయి, అక్కడ ఎవ్వరూ లేరు. అక్కడ ఒక పియానో కూడా ఉంది కాని దాన్ని, ఎవ్వరూ వాయించడం లేదు. ఆ శబ్దం రెసిడెన్సీ అంతర్భాగంలో వస్తున్నది. దాన్ని గమనించి అందరూ భయంతో కొయ్యలా బిగుసుకుపోయారు, ఎవ్వరూ అణువంత కూడా కదలడం లేదు, వారి శరీరాలు భయంతో విపరీతంగా వణుకుతున్నాయి. వెన్నుముకలో వణుకు పుట్టి వెన్ను ఒక్కసారిగా జలదరించింది. చెమటతో కొందరి శరీరాలు తడిచిపోయాయి, శ్వాస తీసుకునే చప్పుడు, గుండె కొట్టుకొనే చప్పుడు స్పష్టంగా వినిపించసాగింది. అక్కడ నిశబ్దం క్రమంగా భయంకరంగా అనిపించసాగింది. ఏక్షణం ఏమవుతుందో అని అందరూ ఉత్కంటతో ఉన్నారు, మరోసారి ప్రళయ మారుతం లాగ, మహాప్రచండ వేగంతో బలమైన సుడిగాలి, ఆ పరిసరాలను చుట్టేసింది, అందరూ ఒక్కసారిగా కంపించిపోయారు అక్కడున్న , వస్తువులు, ఫర్నిచర్ ఆ గాలితో పాటు లేచి, వారికి బలంగా తగిలాయి. పార్టీకోసం ఏర్పాటు

చేసిన గాజు గ్లాసులు, బల్లుల తాలూకు గాజు ముక్కలు, అద్దాలు, చిన్నచిన్న ముక్కలుగా పగిలి వేగంగా వెళ్లి వాళ్ళని గుచ్చుకున్నాయి. రెప్పపాటులో జరిగిన ఈ సంఘటన, ఎం జరిగిందో తెలుసుకునే లోపే గాజుముక్కల వేగంగా వచ్చి గుచ్చుకున్నాయి. అవి వారి నుదురు, చాతి, వీపు , చెవి, భుజాలు, మెడ లోకి బలంగా దిగబడ్డాయి. భాదాకరమైన విషయం ఏమిటంటే ఆ గాజుముక్కలు కొంతమంది కళ్ళలోకి కి నేరుగా వెళ్లి గుచ్చుకున్నాయి. ఆ గాయాలు వారికి తీవ్రమైన, భరించలేని నొప్పిని బాధని కలిగిస్తున్నాయి, ఒళ్ళంతా రక్తం కారుతూ, ఏడ్పులు, ఆర్తనాదాలతో అక్కడ వాతావరణం నరకప్రాయంగా ఉంది. అయినా ఆ సుడిగాలి తీవ్రగా తగ్గకుండా అలా సుడులు తిరుగుతూనేఉంది. అది ఉన్నట్లుండి ఆగి ఒక్క కుదుపు కుదపడంతో వారు చెల్లాచెదురయి దూరంగా నెట్టబడ్డారు ఆ త్రీవ్రతకు వారు హాల్ గోడలకు బలంగా గుద్దుకున్నారు. అందరికీ నడుం, తలభాగంలో గాయాలై రక్తస్రావం అవుతున్నది. ఇలా గాయపడిన వాళ్ళలో గురుచరణ్, ఆదిత్య, రిచర్డ్స్ కూడా ఉన్నారు.

దట్టమైన పొగ ఆ ప్రాంతమంతా వ్యాపించింది. గాయాలతో మూలుగుతున్న వారు నెమ్మదిగా కదులుతున్నారు, ఆ పొగ వేగంగా రూపాంతరం చెంది ఒక అతిపెద్ద మనిషి ముఖం ఆకారంలోకి మారింది. ఆ ఆకారం ఆఆఆఆఆఆఆఆఆఆ అంటూ వికృతంగా అరిచింది. ఆముఖం కోపంతో రగిలిపోతున్నది, ఆ అరుపుదాటికి చెవులు పగిలేలా ఉన్నాయి. అందరూ గజగజ వణుకుతూ తమ చేతులతో గట్టిగా చెవులు మూసుకున్నారు. అతికష్టం మీద ఆదిత్య తన కంటిని తెరచి ఆ ఆకారాన్ని చూసాడు మొదట అస్పష్టంగా ఉన్న ఆకారం, కొద్దికొద్దిగా స్పష్టంగా కనిపించింది, ఆ ముఖాన్ని తానూ గతంలో ఎక్కడో చూసాడు, అవును అది తానూ గతంలో చూసిన ఒక పెయింటింగ్ ముఖం, రూపురేఖల వల్ల అది విలియం ముఖం అని, తన ఎదుట నిలిచినది విలియం ప్రేతాత్మ అని

గ్రహించాడు. ఆ భయంకర ఆకారాని చూసి, అందరి ప్రాణాలు పోయినట్లుగా ఉంది, ఇంతలో  పొగ భయంకర ఆకారం నుండి, సైనిక అధికారి ధరించే క్యాప్ లా మారింది. ఇంతలో అటువంటి ఆకారాలు మరికొన్ని వచ్చి చేరాయి. ఆ ఆకారాలు చూడడానికి చాలా వికృతంగా ఉండి, కోపంతో ఊగిపోతున్నాయి. వాటి కళ్ళు నారిజరంగులో మెరుస్తున్న అగ్నిపర్వతాల మాదిరిగా ఉన్నాయి.  ఆ భయంకర ప్రేతాత్మలు సైనిక వేషదారణలో ఉన్నాయి,  ఇవన్నీ గతంలో చనిపోయిన సైనికుల ఆత్మలు.  అవి పెద్దగా నోరు తెరచి అరుస్తున్నాయి. ఆ శబ్దం కర్ణకఠోరంగా ఉండి హాలంతా ప్రతిధ్వనిస్తున్నది. అక్కడున్న వారి గుండెలు జారిపోయాయి,  విపరీతమైన భయంతో తలోదిక్కుకు  పిచ్చిగా పరుగులు తీస్తున్నారు.  ఆట,ఆత్మలు వారిని ఏమాత్రం వదలకుండా వెంటపడి, దాడి చేస్తున్నాయి. పరిగెత్తి పరిగెత్తి ఇక ముందుకు సాగే ఓపిక లేక, చాలా మంది ఆత్మలకు బలయ్యారు. ఒక్కొక్కరుగా ఆత్మల చేత దారుణంగా చంపబడుతున్నారు, ఆ చావు ఎంత భయంకరంగా ఉందంటే అది చూసి మిలిగిన వాళ్ళు ప్రాణం ఉన్న శవాలుగా అయ్యారు. అరుపులు, ఆర్తనాదాలు, చావుకేకలు, బిగ్గరగా వినిపిస్తున్నాయి.  అప్పటిదాకా ఉద్యానవనం లా ఉన్న రెసిడెన్సీ తిరిగి మరుభూమిగా మారుతున్నది. ఆత్మల చేత భయంకరంగా హింసించి చంపబడుతున్న వారందరూ, తిరిగి ప్రేతాత్మలుగా మారుతున్నారు.వారి శరీరాలు, ముదురు నీలిరంగు లోకి మారాయి,  అలా క్షణక్షణానికి ఆత్మల సంఖ్య పెరుగుతూపోతుంటే, అవి విధ్వంసం సృష్టిస్తున్నవి. కొందరు ప్రాణభయంతో అక్కడి నుండి, భయటపడడానికి ప్రధాన ద్వారం దగ్గరికి వెళ్ళారు, ఆ ద్వారం కొన్ని నిమిషాల క్రితమే మూసుకుపోయింది ఎంతగా ప్రయత్నించినా తిరిగి తెరచుకోవడం లేదు.

రెసిడెన్సీ బయట వైపు ఏర్పాటు చేసిన రంగురంగుల విద్యుత్ అలంకరణ బల్బులు, ఆరిపోయి, మెల్లగా ఊగుతూ పగిలిపోయాయి. కొన్ని క్షణాల వ్యవధిలో మొత్తం లైట్లన్నీ ఆరిపోయి, గాడమైన అంధకారం ఆవహించింది. ఏమి అర్ధంకాక నిల్చుని ఉన్న అతిథులను, ప్రేతాత్మలు మెరుపు దాడి చేసి చంపుతుంటాయి. అక్కడ లాన్ మధ్యబాగంలో ఉన్న వాటర్ ఫౌంటేన్ లో నీరు కాకుండా, రక్తం విరజిమ్ముతున్నది. ఆ విధంగా బయట ఉన్న వాళ్ళందరూ చంపబడ్డారు.

*****

ఈ మారణకాండ జరిగే సమయంలో శుక్లా, ఆదిత్య, రిచర్డ్స్ హాల్ లో చివరి వైపుగా ఉన్నారు. జరుగుతున్న సంఘటనలను చూసి ఎలా స్పందించాలో అర్ధం కాని సంకట స్థితిలో ఉన్నారు. రిచర్డ్స్ ఇలాంటిదేదైనా జరగవచ్చు అనుకున్నాడు కాని ఇంతటి మారణకాండ ని అతడు ఊహించలేదు, ఈ పరిణామం అతడి ఊహకు అందనిది. తన జేబులో ఉన్న క్రాస్ సింబల్ ని ఒకసారి తడిమి చూసుకున్నాడు. గురుచరణ్ శుక్లా తీవ్ర విషాదంలో మునిచింది. తన స్వప్నం సాకారమైందని సంతోషించే లోపు, ఆ ఆనందం కాస్తా అంతులేని విషాదంగా మారింది. ఎంతోమంది అతిథులు తన కళ్ళముందు దారుణంగా చంపబడడం చూసి, అతడి హృదయం క్షోబిస్తున్నది. ఎంతో ఆనందంగా సమయం గడపడానికి వచ్చిన అతిథులు, కొద్ది నిమిషాలలో శవాలుగా మారారు. పార్టీహాల్ మొత్తం రక్తసిక్తమయ్యింది, ప్రాణభయంతో మిగిలిన అతిథులు రెసిడెన్సీ అంతర్భాగంలో ఉన్న గదులలోకి పరుగుతీసారు, వారిని ఆత్మలు వెంబడిస్తున్నాయి. ఆగదులలో ఆత్మలు వేచి ఉండటం వల్ల, వీరు లోపలికి అడుగుపెట్టగానే అవి చంపుతున్నాయి. కొన్ని ఆత్మలు గుంపులు, గుంపులుగా ఆదిత్య, గురుచరణ్, రిచర్డ్స్ వైపు వేగంగా

దూసుకొస్తున్నాయి. వాటిని అలా చూడగానే వారిలో ధైర్యం సన్నగిల్లింది, ముగ్గురూ లోపలివైపుకి వేగంగా పరిగెత్తుతున్నారు, రిచర్డ్స్, ఆదిత్య బాగా వేగంగా పరిగెత్తుతున్నారు, కాని ఎంపీగారు వీరి వేగాన్ని అందుకోలేక వెనకబడిపోయారు, ఆయాసంతో చాలా నెమ్మదిగా పరిగెత్తుతున్నాడు, రానూరానూ శ్వాస తీసుకోవడం కష్టమై దాదాపు ఆగిపోయాడు. తన స్వప్నం అనేక మంది పాలిత మృత్యు శాసనమైంది, ఎంతోమంది ప్రాణాలను బలిగొన్నది, చివరికి తన ప్రాణాలను కూడా.

అతడు ఇక పరుగెత్తలేక ఆగిపోయాడు, ఆత్మల గుంపు ఒక్కసారిగా అతడ్ని చుట్టేసింది. ఆ ఆత్మలు అతడ్ని గట్టిగా పట్టుకున్నాయి. ఆ అత్మలలో ఒకటి అతడికి ఎదురుగా వచ్చి ముఖానికి ఎదురుగా నిల్చున్నది, దాన్ని చూడగానే అతడి ముఖంలో చావుకళ వచ్చేసింది. అతడు కనురెప్పవేయకుండా దాని వైపే చూస్తున్నాడు, ఇంతలో ఆముఖం తన రూపం మార్చుకుని, విలియం మొహంలా మారి, తిరిగి ఆత్మలా మారి పెద్దగా గర్జించింది. చాలా దూరం పరిగెత్తిన తర్వాత ఎంపీగారి అలికిడి లేకపోవడంతో ఇద్దరూ వెనక్కి తిరిగి చూసారు. దూరంగా కనుచూపు మేరలో గురుచరణ్ ఆత్మల చేత బందిపబడ్డాడు ఆ రాకసి ఆత్మలు అతడిని చుట్టుముట్టి బలమైన దవడలతో అతడి శరీరంపై కొరుకుతూ గాయాలు చేస్తున్నాయి, ఆ భాదను భరించలేక అతడు గట్టిగా అరుస్తున్నాడు, అతడి ఆర్తనాదాలతో ఆ ప్రాంతం దద్దరిల్లింది. ఆ శబ్దాలు ఆదిత్య, రిచర్డ్స్ చెవులను తాకి తాకనట్లుగా తాకాయి. అతడిని కాపాడడానికి ముందుకు వెళుతుండగా పదుల సంఖ్యలో ఆత్మలు దారికి అడ్డంగా గుమిగూడాయి. వాటిని చూస్తే ఎవరైనాసరే భయంతో గుండెఆగి మరణిస్తారు. ఆ ఆత్మలను చూసి వారు నిస్సహాయులయ్యారు. ఆత్మలు అతడిశరీరంపై గాయాలు చేస్తుంటే , అతడు దీనంగా వీరివైపు చూస్తున్నాడు. అలా కొన్ని క్షణాలలోనే అతడు ఆత్మల

రక్తదాహానికి బలయ్యాడు. రక్తసిక్తమైన అతడి నిర్జీవ శరీరం నేలపై పడి చూస్తుండగానే నీలిరంగులోకి మారింది. హెరిటేజ్ హోటల్ గురుంచి కలలు గన్న స్వాప్నికుడి స్వప్నం మృత్యుశకటంలా మారి చివరికి అతడి ప్రాణాలనే బలికొన్నది. రక్తదాహంతో అలమటిస్తున్న రాకాసి ఆత్మల సైన్యం చేతిలో దుర్మరణం పాలయ్యాడు. అతడి దారుణమైన మరణం ఆదిత్య మరియు రిచర్డ్స్ మెదళ్లను చితక్కోట్టింది. ఎంతో ఉన్నతమైన వ్యక్తిత్వం, నిజాయితీ, ఎవ్వరికీ ఏ హానిచేయని వ్యక్తికి ఇటువంటి భయంకరమైన మరణం సంభవించడం వారిని అంతులేని విషాదంలో ముంచింది. ఆత్మల సైన్యం  కవాతు చేస్తూ దారిలో ఉన్నవ్యక్తులను, క్రిందపడి కోనప్రాణాలతో కొట్టుకుంటున్న,  వారిని ముక్కలు ముక్కలుగా చేసి వారివైపు శరవేగంగా దూసుకొస్తున్నాయి. అదే సమయంలో ప్రచండ వేగంగా గాలులు వీస్తూ రక్తం నలువైపులా ఎగసి పడుతున్నది. రెసిడెన్సీ గోడలపై చిమ్మి అవి ఎరుపురంగులోకి మారి ఆమారణహోమానికి సజీవ సాక్షాలయ్యాయి. అలా ఎగసిన రక్తం  అక్కడ ఉన్న దారిని చూపే సైన్ బోర్డ్ లపై పడి వాటికి గట్టిగా అంటుకుంది. ఇలా ప్రధాన హాలులో ఉన్న అతిథులు స్త్రీలు, పురుషులు అనే తేడా లేకుండా ఆత్మలకు బలయ్యారు. మరణం రెక్కలు విప్పుకుని రెసిడెన్సీ లో ప్రళయ కరాళ నృత్యం చేయసాగింది.

పిశాచి సైన్యం దాటికి అందరూ చనిపోయారు. ఎవ్వరూ కూడా ప్రాణాలతో మిగలలేదు, వీరిద్దరూ తప్ప. మరణ భయం వీరిని నెమ్మదిగా ఆవహించింది. చావు గురించిన ఆలోచనలు శరీరాన్ని నిర్వీర్యం చేస్తున్నాయి. ఆకలిగొన్న మృగాలలా  నోరు తెరచి పెద్దగా శబ్దం చేస్తూ వారివైపు దూసుకురాసాగింది. ఇద్దరూ తేరుకుని ఒక్క ఉదుటున అక్కడినుండి పరిగెత్తుతున్నారు. తమ వెంట పడుతున్న మృత్యువు బారినుండి తప్పించుకునే మార్గమే లేకుండా పోయింది. పరిగెత్తి, పరిగెత్తి,  కాలికి ఏదో తగలడంతో క్రిందపడ్డారు. అది సరిగ్గా ప్రధాన

హాలు మధ్యభాగంలో ఉంది, ఇద్దరూ చెరోవైపుకి విసిరేయబడ్డారు. వారికి బలమైన గాయాలయ్యాయి. ఆ గాయాలకు ప్రతిస్పందించే స్థితిలో వారి శరీరం ఎంతమాత్రం లేదు. ఇంతలో కిర్ర్ కిరర్ కిర్ర్ అంటూ శబ్దం వారి చెవులను తాకింది. భవనం పై కప్పుపై వేలాడిన బెల్జియం షాన్డియర్ నేలపై పడి ముక్కలు ముక్కలైంది. దాని తాలూకు గాజుపెంకులు హాలంతా పరచుకున్నాయి. ముక్కలైన శ్లాన్డియర్ ముక్కలు ఒక్కోటి దగ్గరగా వచ్చి అద్దంలా మారాయి. వీరు బాధతో మూలుగుతూ నెమ్మదిగా తలెత్తి చూస్తుండగా ఒక ప్రతిరూపం ఆ అద్దంలో కొన్ని క్షణాలపాటు చాలా స్పష్టంగా కనిపించింది. ఆ తర్వాత వేగంగా గాజుముక్కలూ చెల్లాచెదురయ్యాయి.

ఇద్దరూ అక్కడ నిస్సహాయంగా పడి ఉన్నారు. పిశాచి సైన్యం ప్రళయ ప్రచండంగా చుట్టుముట్టి కొన్ని క్షణాలలో వారిని చంపబోతున్నది. ఇక తాము చావబోతున్నామని తెలిసి అందుకు మానసికంగా సిద్దమయారు. మరణం ముందు వారి తెగింపు, దైర్య సాహసాలు తలవంచిన క్షణం అది. చుట్టుముట్టిన ఆత్మలు చంపబోతు ఒక్కసారిగా ఆగిపోయాయి. అప్పటిదాకా వినిపించిన శబ్దాలు ఆగిపోయాయి. విలియం ఆత్మ అక్కడ ప్రత్యక్షమైంది. మిగిలిన సైనిక ఆత్మలు తలవంచి గౌరవంగా సెల్యూట్ చేసాయి. కవాతు చేసుకుంటూ పక్కకు తప్పుకుని గదిలో ఒక పక్కగా నిలబడ్డాయి. వారిద్దరిని విలియం ఆత్మ తీక్షణంగా చూస్తున్నది. అది ఇద్దరినీ కొట్టడం ప్రారంబించింది. ఆ దెబ్బలకు దూరంగా పడి, గోడలకు గుద్దుకుని నేలపై పడ్డారు. అలా దూరంగా విసిరేయబడ్డ రిచర్డ్స్ జేబులో నుండి క్రాస్ సింబల్ జారి పక్కన పడిపోయింది. దాన్ని నుండి ప్రసరించే వెలుగు కిరణాలను చూసి తట్టుకోలేక బీకరంగా అరుస్తున్నది. అతడి శరీరంలోకి ప్రవేశించాలని ఆత్మ ముందుకు వస్తుండగా, మెరుపు వేగంతో అతడు, క్రాస్ సింబల్ దాని వైపు చూపగా అది వెనక్కి జరిగి అక్కడికి కొద్దిదూరంలో ఉన్న

ఆదిత్య శరీరంలోకి ప్రవేశించింది. అది రిచర్డ్స్ గమనించలేదు, అతికష్టం మీద లేచి ఆదిత్య దగ్గరకి వెళ్లి అతడ్ని తట్టిలేపడానికి ప్రయత్నిస్తుండగా ఎదో కీచుకీచుమని గబ్బిలాల రోద వినిపించింది. ఆదిత్య ఒక్కసారిగా లేచి నిలుచున్నాడు, అతడి శరీరం రాటుదేలింది. దవడలు బిగుసుకున్నాయి. రిచర్డ్స్ ని విసురుగా తోయగా అతడు ఎగిరి కిందపడ్డాడు. సడన్ గా అతడు ఎందుకిలా అయ్యాడో తెలీట్లేదు. అతడు నెమ్మదిగా నడుచుకుంటూ వచ్చి కొడుతున్నాడు, అవి మామూలు దెబ్బలు కావు, కండరాలను దాటి, నరాలను మెలితిప్పి, ఎముకలకు తాకుతున్నాయి, వాటి వల్ల ఏర్పడే బాధను అతడి శరీరం ఏమాత్రం తట్టుకోలేకపోతున్నది. ఆ భాద కంటే చావే నయంగా ఉంటుందేమో. అతడు నడిచేటప్పుడు విలియం ఆత్మ అతడిపాత సైనిక రూపంలోకి మారి తిరిగి సాధారణంగా మారింది. ఆదిత్యను విలియం ఆత్మ ఆవహించిందని గ్రహించి దాని బారినుండి అతడ్ని ఎలా కాపాడాలో అర్ధంగాక కంగారుగా అటుఇటు చూడగా దూరంగా క్రాస్ సింబల్ కనిపించింది. దాన్ని చూడగానే ప్రాణం లేచి వచ్చిన అనుభూతి, దాన్ని అందుకోవడానికి వేగంగా ముందుకు కదలగా, అంతలోపు ఆదిత్య వచ్చి కొట్టి బలంగా విసిరాడు, రిచర్డ్స్ కూడా ప్రతిదాడికి ప్రయత్నిస్తున్నాడు, తను శారీరకంగా ఎంతో బలవంతుడు, తన బలం మొత్తం ఉపయోగించినా ఆ ఆత్మను ఎదుర్కోలేకపోతున్నాడు. అతడి ప్రయత్నాలు చూసి విలియంలో ఆగ్రహం కట్టలు తెంచుకుంది. గొంతు పట్టుకుని పైకి లేపి కిందపడేసింది. రిచర్డ్స్ ఎడమకాలు పట్టుకుని గట్టిగా వత్తుతున్నది, ఆ వత్తిడి ఎంత తీవ్రంగా ఉందంటే అక్కడ రక్తప్రసరణ ఆగిపోయి, ఎముకలు చితికిపోయి, నరాలు ఉబ్బిఅవి ఏ క్షణంలోనైనా చర్మంలోంచి బయటకు వచ్చేలా ఉన్నాయి. రిచర్డ్ బాధతో మెలికలు తిరుగుతున్నాడు, అతడి కాలునిఎవరో బలవంతంగా ఊడబెరుకుతున్న నొప్పి అతడి కళ్ళలో నండి నీరు కారింది. ఆ ఆత్మ అతడ్ని

ముందుకు లాగి పెద్దగా నోరు తెరిచింది. అతడ్ని కరిచేందుకు మరింత ముందుకు వంగింది.

గాలి విపరీతమైన వేగంతో వీస్తున్నది, అక్కడున్న వస్తువులు కంపించిపోతున్నాయి. కొన్ని క్షణాల్లో అంతా తిరిగి ప్రశాంతంగా మారింది. దూరంగా ఎక్కడినుండో గుర్రపు డెక్కల చప్పుడు, అది సన్నగా మొదలై క్షణక్షణానికి మరింత దగ్గరగావస్తున్నది. ఎదో ఆకారం గుర్రంపై వచ్చి అతడి ఎదురుగా నిల్చింది. వచ్చీ రావడం తోనే అది రిచర్డ్స్ శరీరంలోకి ప్రవేశించింది. అతడి శరీరం భారతీయ రాజులా, పోరాట యోదుడిగా మారింది. తలపాగా, ఖడ్గం, ఆభరణాలు అన్ని ఏర్పడ్డాయి. ఆదిత్యని ఆవహించిన విలియం ఆత్మ తన పాత సైనిక అధికారి గా మారింది. సైన్యాదికారి ధరించే కోటు, క్యాప్, నడుముకు బెల్ట్ దానికి వేలాడుతున్న తుపాకీ అన్ని అమరాయి. రెండు ఆత్మలు వాటి నిజరూపంలోకి మారి ఎదురెదురుగా నిల్చున్నాయి.ఒక వ్యక్తిని ప్రాణంగా ప్రేమించి, ఆరాధించి, ఆ ప్రేమ దక్కక దుర్మరణం పాలయిన ఆత్మలు అవి. అందుకు అవతలి వ్యక్తే కారణం అని బలంగా నమ్మి, ఒకరి పట్ల ఒకరు ద్వేషం, పగప్రతీకారాలతో రగిలిపోతున్నారు. వారి మనస్సు ప్రతీకార జ్వాలలతో దహించుకుపోతున్నది. వారు ఇన్ని సంవత్సరాల అనంతరం ఎదురుపడటంతో వారు చనిపోయిన రోజు జరిగిన సంఘటనలు వారి కళ్ళముందు కదలాడాయి. ఆ భయానక జ్ఞాపకాలు కళ్ళముందు మరోసారి కదలాడాయి.

జయ్ లో కోపం కట్టలు తెంచుకుంది, ఈ దుర్మార్గుడే తన ప్రేయసిని కొట్టి, గాయపరిచి, చివరికి ఆమె చావుకి కారణం అయ్యాడు. వీడ్ని ఆ జన్మలో చంపలేకపోయాను, ఇప్పుడు చంపి ప్రతీకారం తీర్చుకుంటాను.విలియం ఆలోచనలు కూడా అదేవిధంగా ఉన్నాయి. ఒక భారతీయుడు, తమ ఆదిపత్యానికి

తలవంచిన సామంతుడు, తను ప్రేమించిన రాణిగారిని ప్రేమపేరుతో దగ్గరై, తనకి చెందాల్సిన తనను, చివరికి తన చేతులతోనే చంపుకునేదుకు వీడే కారణం అని బావించి, తీవ్రమైన ఆగ్రహంతో ఊగిపోయాడు. అలా వారిద్దరి మధ్య యుద్ధం మొదలైంది. యోధుల మధ్య బీకరమమైన సంగ్రామం కొనసాగుతున్నది, శరీరాలలై గాయాలవుతున్నాయి, రక్తం చిందుతుంది. అయినప్పటికీ వారు పోరాడుతూనే ఉన్నారు. వారు కొట్టుకునేటప్పుడు, వచ్చే శబ్దానికి పరిసరాలు, ప్రతిధ్వనిస్తున్నాయి. మొత్తం ఆ ప్రాంతమంతా భూకపం వచ్చినట్లుగా కపించిపోయింది. వారిద్దరూ యోధాను యోధులు, యుద్ధవిధ్యలు, పోరాటాలు, వ్యూహాలలో అపార నైపుణ్యం కలిగిన కలవారు. ఈ అంతిమ పోరాటంలో ఇవ్వరూ ఎక్కువ, తక్కువ కాకుండా సమఉజ్జీలుగా పోరాడుతున్నారు. వారి దేబ్బలలో ప్రతీకారం తో నిండిన ప్రేమ తోడవడం వల్ల అవి చాలా తీవ్రమై అవతలివారిని ఎంతో బాదిస్తున్నాయి, ఆ గాయాల బాధను వారు లెక్కచేయడం లేదు. అలా వారు పోరాడుతుండగా ఊహించని ఒక సంఘటన జరిగింది. వారు కొట్టుకుంటూ ప్రధాన హాల్ లోని యువరాణి చిత్రపటం దగ్గరికి వచ్చారు. అక్కడికి రాగానే వారు ఒక్కసారిగా ఆగిపోయారు. ప్రళయ భీకరమైన వాతావరణం ప్రశాంతంగా మారింది. రాణీగారి చిత్రం వైపు చూస్తూ ఉండిపోయారు. నెమ్మదిగా ఆ చిత్రంలో ఉన్న యువరాణి కదులుతున్న బావన కలిగింది. రాణీగారు సజీవంగా మారి వారి ఎదుట నిల్చున్నది. అదే అందం, అపురూపమైన లావణ్యం, ముగ్దమనోహర రూపంతో నిల్చున్నది. వారిద్దరూ ఆమె వైపు దీనంగా చూస్తున్నారు. ఆ చూపులలో విఫలమైన వారి ప్రేమ తాలూకు నరకయాతన ఉంది. ఎవ్వరూ ఏమీ మాట్లాడలేకపోయారు. ఆమె కంటినుండి సన్నగా కన్నీరు కారడం మొదలైంది. అది చూసి వారు తట్టుకోలేకపోతున్నారు. రాణీగారి రూపం, సన్నగా తెరలు తెరలుగా పొగమంచులా మారి

అదృశ్యమవుతుంది. ఆవేదన నిండిన అమెకళ్ళు వారి హృదయాలను అమితంగా గాయపర్చాయి.

రాణీగారి రాక పగ ప్రతీకారాలతో దహించుకుపోతున్న రెండు ఆత్మల మధ్య ద్వేషాన్ని అనేక రెట్లు పెంచింది. ప్రతీకార జ్వాలలతో పరితపించిపోతాయి. పోరాటం తిరిగి మొదలయింది. గతంలో కంటే అనేక రెట్లు వాడిగా, తీవ్రంగా పోరాడుతున్నారు. ఇద్దరూ దాదాపు సమంగా పోరాడుతుండటం వల్ల ఎవ్వరూ కూడా పైచేయి సాదించలేకపోతున్నారు. అలా పోరాడుతూ, పోరాడుతూ ఒకరినొకరు గట్టిగా తన్నుకుని దూరంగా ఎగిరిపడ్డారు. రిచర్డ్స్ శరీరం పడ్డ ప్రదేశంలో క్రాస్ సింబల్ ఉంది, అతడు నేలపై పడి బాధతో మూలుగుతూ నెమ్మదిగా కదిలేసరికి ఆ క్రాస్ సింబల్ అతడి చేతికి తగిలి అతడిని ఆవహించిన జయదేవ్ ఆత్మ బయటకి వెళ్లిపోయింది. అతడు బాధతో కుప్పకూలిపోయాడు. నెమ్మదిగా తలెత్తి చూడగా విలియం ఆత్మ ఆవేశంగా తుపాకీతో కాల్చుతుంది. తుపాకీలోనుండి జివ్వుమంటూ వేగంగా తూటాలుబయటకి దూసుకొచ్చాయి. రిచర్డ్స్ వేగంగా స్పందించి బుల్లెట్ల బారినుండి తప్పించుకున్నప్పటికీ ఒక బుల్లెట్ రివ్వున దూసుకొచ్చి అతడి భుజంలోకి దిగింది. భరించలేని బాదతో అరుస్తున్నాడు. అతడి శరీరంలో శక్తి సన్నగిల్లింది, అలాగే బ్రతుకు మీద ఆశ కూడా. మృత్యుదేవతలా తన వైపు వస్తున్న విలియం ని చూసి ఇక తనకు మరణం తప్పదని బావిస్తాడు.

విలియం ఆత్మ దగ్గరగా వచ్చి కళ్ళు పెద్దవి చేసింది. అవి కణ కణ మండే నిప్పుకణికలలా ఉన్నాయి. ఆ ఆత్మ అతడి శరీరాన్ని గాలిలోకి లేపుతుండగా అతడు అప్పటికే తన చేతిలో పట్టుకున్న క్రాస్ సింబల్ ని అత్యంత చాకచక్యంగా విలియం నుదుటికి తాకిస్తాడు. అది బంగారు రంగులో వింతకాంతి కొల్పుతుంది.

అది ఆత్మ నుదుటిని తాకగానే భీకరమైన ఆర్తనాదం చేస్తూ విలియం ఆత్మ ఆదిత్య శరీరాన్ని వదిలి వెళ్లిపోయింది. ఆదిత్య శరీరం నేలరాలుతుండగా రిచర్డ్స్ వెళ్లి కిందపడకుండా పట్టుకుంటాడు. అతడికి అప్పటిదాకా జరిగింది గుర్తులేదు. రిచర్డ్స్ ముఖంలో ఉన్న ఆందోళనను బట్టి ఎదో ఒక మహా విధ్వంసం జరిగిందని ఊహించాడు. సైనికుల ఆత్మలు, గుంపులు గుంపులుగా వచ్చి హాలు మధ్యబాగంలో చేరాయి. ఆ దయ్యాల సైన్యం తమని చంపడానికి వేగంగా వస్తుండగా, వారు లేచి పరిగెడుతున్నారు. ప్రధాన ద్వారం మూసుకున్నందున మరొ దారిలేక అంతర్భాగంలో ఉన్న గదులలోకి పరుగులు తీసారు. అలా ఒక్కోగదిని దాటుకుంటూ ముందుకు వెళ్తున్నారు. ఆ గదులలో అతిథుల శవాలు నిర్జీవంగా పడి ఉన్నాయి. అక్కడక్కడా నక్కిన ఆత్మలు కూడా చంపడానికి వెంబడిస్తున్నాయి. మరణం వారి వెన్నుముక ను ఆనుకున్నట్లుగా అనిపించింది. ఇన్ని ఆత్మలు వెంబడించినా లెక్కచేయకుండా పరిగెత్తుతూనే ఉన్నారు. మరణ భయం మనిషికి ఎక్కడలేని తెగింపుని శక్తిని ఇస్తుంది, వీరి విషయంలో కూడా అదే జరిగింది. కొంతదూరం పరిగెత్తిన తర్వాత ఇద్దరూ ఒక్కసారిగా ఆగిపోయారు. వారి శరీరాలు ఉచ్చ్వాస, నిశ్వాసాలతో క్రిందకి పైకి ఊగుతున్నాయి. వారి ఊపిరి గాడమైన శబ్దంతో అక్కడున్న నిశబ్దాన్ని చీల్చసాగింది. వారు అక్కడి నుండి బయటపడే మార్గం కోసం వెదుకుతున్నారు. దారిని చూపే సూచిక బోర్డ్ లు, మ్యాపులపై రక్తం దట్టంగా పేరుకుని, ఎంతగాతుడిచినా ఆ మరకలు పోవడం లేదు. దూరంగా పిశాచాల అరుపులు మళ్ళీ వినిపిస్తున్నాయి. అవి వారి పాలిట మృత్యువు ఆగమనాన్ని సూచించే మరణమృదంగాలు.

మళ్ళీ పరుగు మొదలైంది. ఎక్కవ దూరం పరిగెత్తలేకపోతారు. విపరీతమైన అలసట, నొప్పులు బాదిస్తున్నాయి. ఊపిరి తీసుకోవడం కష్టంగా మారి ,

శ్వాసించేటపుడు చాతి వేగంగా కదులుతున్నది. ఒళ్ళంతా గాయాలు, చెమటతో అత్యంత బాధాకరంగా ఉంది. అప్పుడే రిచర్డ్స్ ఒక్కసారిగా ఆగిపోయాడు. అతడిని చూసి ఆదిత్య కూడా ఆగాడు.  అప్పటిదాకా తమ వెంటపడుతున్న ఆత్మల జాడలేదు. ఇద్దరూ మాట్లాడడానికి ప్రయత్నిస్తున్నారు, కానీ మాట్లాడలేకపోతారు. రెండు నిమిషాల అనంతరం పరిస్థితి కొంత మెరుగవుతుంది. దూరంగా మళ్ళీ అలికిడి, ఆత్మలు పరిగెత్తుకొస్తున్నాయి. ఆ శబ్దం విని వారు ఒక్కసారిగా అలర్ట్ అవుతారు. రిచర్డ్స్ తన ఒంటిపై ఉన్న చొక్కాని చించి పారేసాడు. అతడి చాతీ పొట్ట బాగంలో వేయించుకున్న ప్లానింగ్ మ్యాప్ మెరుస్తూకనిపిస్తున్నది. అదిచూసి వారిద్దరికీ ఒక్కక్షణం పాటు, ఎంతో సంతోషం కలిగింది. మరణానికి చేరువవుతున్న్న సమయంలో  వారికి జీవించడానికి మరో అవకాశం దొరికినట్లైంది. ఆ ప్లాన్ ని ఉపయోగించి ఎలాగైనా సరే అక్కడినుండి బయటపడాలి. కొంతదూరం పరిగెత్తి ఒక పక్కగా వెళ్లి ఆగారు, ఆదిత్య కొన్ని నిమిషాల పాటు రిచర్డ్స్ శరీరంపై ఉన్న మ్యాప్ ని జాగ్రత్తగా పరిశీలిస్తాడు. అక్కడక్కడా రక్తం దారలుగా ప్రవహిస్తున్నది, ఆ రక్తాన్ని తుడిచి మ్యాప్ ని క్లియర్ గా అర్ధం చేసుకున్నాడు.  అక్కడి నుండి ఏవిధంగా బయటపడాలో అతడికి చాలా స్పష్టంగా అర్దమయ్యింది. వారు ప్రాణాలతో బయటపడాలంటే  ప్రధానహాలుకు చేరుకొని అక్కడి నుండి బయటపడాలి. మరోదారి లో వెళితే రెసిడెన్సీ వెనకభాగం కి చేరుకోవచ్చు, కాని ఆ దారి గజిబిజిగా ఉండి, అర్ధం కావట్లేదు, ఈ దారిలో వెళితే మధ్యలో ఎక్కడైనా ఇరుక్కుపోవచ్చు.

ఇక్కడ వారికి ఒక సమస్య తలెత్తింది. వారికి తాము ఏ ప్రాంతలో ఉన్నామో స్పష్టంగా తెలియట్లేదు. వారు ఎక్కడ ఉన్నారో తెలిస్తే అక్కడి నుండి బయటపడే దారి తెలుస్తుంది. మ్యాప్ లోని రూటింగ్ ని జాగ్రత్తగా పరిశీలించి చూడగా, కట్టడం మధ్యబాగంలో ఒక ఆయుధాగారం ఉంది, అక్కడి నుండి దక్షిణ దిశగా

వచ్చినట్లయితే ప్రధాన హాలును చేరుకోవచ్చు. ఆ ఆయుధాగారాన్ని  వెదుకుతూ వారి ప్రయాణం మొదలైంది. కొద్దిసేపటికి ఆయుధాగారం వద్దకు చేరుకున్నారు. ఆ గది మరేదో కాదు అనేక సంవత్సరాలుగా అంతులేని సంపదను నిక్షిప్తం చేసుకున్న గది. వారు ఆ గది వద్దకి చేరుకునేసరికి అది తెరచుకుని ఉంది, లోపల ఉన్న చతురస్రాకారపు పెట్టలు తెరచుకుని , వాటిలో నుండి వచ్చే ప్రకాశవంతమైన కాంతి ఆ పరిసరాలను ముంచెత్తింది. ఆ కాంతిని చూసి బరించలేక తమ మొహానికి చేతులను అడ్డంగా పెట్టుకున్నారు. అలాగే కొన్ని నిమిషాలు నిలబడిన అనంతరం అక్కడి నుండి వేగంగా దక్షిణ దిశకి పరిగెత్తుతున్నారు. తమకు ప్రతీ గదిలో వెంటపడుతున్న ఆత్మల నుండి తప్పించుకుని మృత్యు ముఖానికి ఎదురుగా వచ్చి నిల్చున్నారు.

ప్రధాన హాల్ లో ఉన్న దృశ్యం, చూసి వారి ఒళ్ళు గగుర్పొడుస్తుంది. నరాలలో రక్తం విపరీతమైన వేగంతో పరుగులు తీస్తున్నది. భయంతో వెన్నముక ఒక్కసారిగా జలదరించింది. దాదాపు గుండె ఒక్కసారిగా ఆగినంత పనయ్యింది. ఆ దృశ్యం అనేక సంవత్సరాలుగా జరిగిన దారుణ మారణకాండకి సజీవ సాక్ష్యం. వందల సంఖ్యలో ప్రేతాత్మలు ప్రధాన హాల్ ని చుట్టుముట్టాయి. వారిలో బ్రిటీష్ సైనికులు, అధికారులు, అందులో పనిచేసిన పనివాళ్ళు,  దర్యాప్తు బృందం అధికారులు,  రీమోడలింగ్ ప్రాజెక్ట్ లో పనిచేసి మరణించిన ఉద్యోగులు,  పార్టీకి వచ్చిన అతిథులు, ఎంపీగారు ఇలా ఒక్కరేమిటి ఎవరైతే రెసిడెన్సీ కారణంగా చంపబడ్డారో వారందరు భయంకరమైన ప్రేతాత్మలుగా మారి వారి ఎదుట నిల్చున్నారు. వాటిని చూస్తూ నిర్ఘాంతపోయి నిల్చున్నారు. అప్పటిదాకా వారితో కలిసి ఉన్న వ్యక్తులను ఆత్మలుగా చూసి తట్టుకోలేకపోతారు. మరీ ముఖ్యంగా ఎంపీగారిని ప్రేతాత్మగా చూసి చలించిపోతారు.

కాని ఆత్మలకు ఎటువంటి బంధాలు, బాధలు ఉండవు, అవి వీరిద్దరి వైపు తీవ్రంగా చూస్తున్నాయి. వాటి కళ్ళు ఎర్రగా మండుతూ కణకణలాడుతున్నాయి. మొహంపై అక్కడక్కడా, నోటిపై రక్తంతో తడిచిపోయింది. చేతి వేళ్ళ గ్రోళ్ళు మామూలు పరిమాణం కంటే పెద్దగా పెరిగి, కత్తుల్లా పదునుగా మారాయి. శరీరాలు ముదురు నీలిరంగులోకి మారాయి. వారికి భయంతో గుండె ఆగిపోయేలా ఉంది. ఆ ఆత్మలు గదిమొత్తం వ్యాపించి ఉన్నాయి. కనుచూపుమేరలో దూరంగా కనిపిస్తున్న ప్రధాన ద్వారం మూసుకుపోయింది. ఈ రాకాసి ఆత్మలను తప్పించుకుని ద్వారం వద్దకు చేరుకోవడం కష్టం మాత్రమే కాదు, అసాధ్యం కూడా. నాలుగు వైపుల నుండి ఆత్మలు వీరిని చుట్టేస్తూ ముందుకు వస్తున్నాయి. ఈ రాకాసి ఆత్మలను ఎదుర్కునే ఆత్మవిశ్వాసం, ధైర్యం క్షణక్షణానికి సన్నగిల్లుతున్నది. వాటి రెండుచేతులు ముందుకు చాపి, వాడి గోళ్ళు చూపుతూ గొంతు పట్టుకోవడానికి వేగంగా ఒక ఆత్మ వేగంగా ముందుకు దూకింది. ఆ ఆత్మ భారినుండి ఆదిత్యను కాపాడబోతూ అతడిని క్రిందకు లాగి, రిచర్డ్స్ పట్టుతప్పి కిందపడబోయాడు, దాదాపు నేలపై పడే సమయంలో అతికష్టం మీద నిలదొక్కుకుని, తన చేతిలో ఉన్న క్రాస్ సింబల్ ని తీసి ఆ ఆత్మకి తాకించాడు. ఆ సింబల్ నుండి వచ్చే వెలుగుల కిరణాలు, ఆత్మపై ప్రసరించగా అది తట్టుకోలేక బిగ్గరగా అరుస్తూ అక్కడి నుండి దూరంగా పారిపోయింది.

అది చూసి మిగతా ఆత్మలు కోపంతో రగిలిపోయాయి. రిచర్డ్స్ తన చేతిలో ఉన్న క్రాస్ సింబల్ ని ఇంకా గట్టిగా బిగించి పట్టుకుని ఆత్మల వైపు చూసాడు. ఆ చూపు మరణాన్ని జయించిన ఒక యోధుడి వలె ఉంది. ఆత్మలు ఏమాత్రం ఆలస్యం చేయకుండా దాడి చేయడం మొదలెట్టాయి. రిచర్డ్స్ క్రాస్ సింబల్ సహాయంతో భీకరంగా పోరాడుతున్నాడు. పదునైన పళ్ళు, నోటిని పెద్దగా తెరచి, కత్తుల్లాంటి చేతులతో అవి దాడికి దిగాయి. రిచర్డ్స్ ఎంతో చాకచక్యంగా వాటినుండి

తప్పించుకుని ముందుకు సాగుతున్నాడు. ఈ క్రమంలో ఆదిత్య, రిచర్డ్స్ చెరోవైపుకి చెదిరిపోయారు. ఆదిత్య కి దూరంగా రిచర్డ్స్ పోరాడుతూ కనిపించాడు. ఎంత గట్టిగా పిలిచినప్పటికీ ఆ శబ్దాలు రిచర్డ్స్ ని చేరడం లేదు. అతడిని వెంటాడే ఆత్మల నుండి తప్పించుకోవడం ఆదిత్యని చాలా కష్టంగా మారింది. సమయం గడిచేకొద్దీ అతడిలో బలం క్షీణించసాగింది. శరీరం అదుపుతప్పుతున్నది. తూలి కిందపడిపోయాడు, నీలిరంగులో, ఎర్రటి కళ్ళతో, ఆత్మలు మృత్యువుకి ప్రతిరూపంగా ఉన్నాయి. అవి అతడిని చంపబోయాయి. అతడికి ఇక తానూ చావబోతున్నానని అర్ధమైంది. ఆ వికృత ఆత్మలను చూడలేక గట్టిగా పట్టు కళ్ళు మూసుకున్నాడు.

కొన్ని క్షణాలు గడిచాయి. . . . . . . . . . . . .

బీకరమైన ఆర్తనాదాలు అతడి చెవులను తాకాయి. నెమ్మదిగా కళ్ళు తెరిచాడు. అతడిని చోట్టుముట్టిన ఆత్మలు చెదిరిపోయాయి. రిచర్డ్స్ వాటితో పోరాడుతున్నాడు. క్రాస్ సింబల్ ని చేతిలో పట్టుకుని, దానిని ఆత్మలకు తాకిస్తున్నాడు, అది తగిలీ తగలగానే అవి అరుస్తూ దూరంగా పారిపోసాగాయి. రిచర్డ్స్ ఆదిత్య ని చెయ్యి అందించి పైకి లేపాడు, అతడు నెమ్మదిగా ఆ చేతిని ఊతంగా పట్టుకుని లేచాడు. ఇద్దరూ దగ్గరగా నిల్చున్నారు.వారికి కొద్దిదూరం లో ఆత్మల గుంపు, దానికి వెనక అస్పష్టంగా ప్రధాన ద్వారం కనిపిస్తున్నది. ఎలాగైనా సరే ఆ ద్వారాన్ని దాటి అవతలికి వెళ్ళాలి. ఇద్దరూ ఒకరి ముఖం మరొకరు చూసుకున్నారు. వారిద్దరి మనసులలో ఒకే ఆలోచన ఉండటం వల్ల, అది వారికి స్పష్టంగా అర్ధమైంది. ఇక వారు ఆలస్యం చేయలేదు. ఒకరి చేతులు ఒకరు గట్టిగా పట్టుకుని, వేగంగా ప్రధాన ద్వారం వైపు పరిగెత్తుతున్నారు. ఆత్మల గుంపు వారిని తేనెటీగల లాగ చుట్టుముట్టి వెంటాడుతున్నది. ఒక చేతిలో క్రాస్ సింబల్,

మరోచేతిలో ఆదిత్యని గట్టిగా పట్టుకున్నాడు. ఆత్మలు వారికి మరింత చేరువగా ఉన్నాయి, అవి దాదాపు వారిని పట్టుకోవడానికి వచ్చాయి.

అతడు క్రాస్ సింబల్ తో వాటిని చెదరగొట్టాడు, ఎన్ని ఆత్మలు చెదిరినప్పటికీ అంతకు రెట్టింపు సంఖ్యలో ఆత్మలు వచ్చి చేరుతున్నాయి. అలా పరిగెత్తి, పరిగెత్తి, చివరికి ప్రధాన ద్వారం దగ్గరికి చేరుకున్నారు. ఇద్దరూ కలిసి ఆ ద్వారాన్ని తెరవడానికి శతవిధాలుగా ప్రయత్నిస్తున్నారు. ఆ ద్వారం బిగుసుకుపోయింది. ఇద్దరూ తమ శారీరక బలం మొత్తం ఉపయోగించి దాన్ని తెరవడానికి ప్రయత్నిస్తున్నారు. చేతులతో బలంగా నెడుతూ తెరచే ప్రయత్నం చేసారు. రిచర్డ్స్ ఒక చేతిలో క్రాస్ సింబల్ ని పట్టుకుని మరో చేతితో నెట్టుతున్నాడు. ఆదిత్య తన ఉక్కు కండరాల బలమంతా ఉపయోగించినా అది తెరచుకోవడం లేదు. వెంటాడుతున్న ఆత్మలు చంపడానికి వస్తున్నాయి. వేగంగా దూసుకొస్తున్న ఆ గుంపు వారిని మృత్యు ఒడికి చేర్చి, భయంకర ప్రేతాత్మలుగా మారుస్తుంది. కాని అలా జరగకూడదు, ఎలాగైనా సరే వాటినుండి తప్పించుకోవాలి. ఇద్దరూ వారి బలాన్ని రెట్టింపు చేసి,  కసిగా, పట్టుదలతో తెరవడానికి శతవిధాలుగా ప్రయత్నిస్తున్నారు, ఇదే సమయంలో రిచర్డ్స్ కుడిచేతిలో ఉన్న క్రాస్ సింబల్ ఆ డోర్ ని తాకింది. తాకి తాకగానే ఆ ద్వారం అంతా భయంకరమైన జ్వాలలు వ్యాపించి భగభగ మండుతూ టక్ టక్ టక్ టక్ టక్ టక్ టక్  అని శబ్దం చేస్తూ తెరచుకున్నది. గతంలో ఆ డోర్ వల్ల చనిపోయిన   వ్యక్తి  ఆత్మ మంటల్లో దహించుకుపోయి అరుస్తున్నది. అదే అదనుగా బావించి ఇద్దరూ ఒక్కసారిగా బయటకి వచ్చారు. ఆత్మలు వీరిని పట్టుకోలేక పోయాయి. వెనక్కి తిరిగి చూడగా ఆ ఆత్మలు కూడా మంటలలో మండుతున్నాయి. అవి చేతులు బయటకి పెట్టి పట్టుకోవాలని ప్రయత్నించి , పట్టుకోలేకపోయాయి. ఇంతలో దబ్ మని పెద్ద శబ్దం చేస్తూ ద్వారం ఒక్కసారిగా మూసుకుపోయింది. రెసిడెన్సీ బయట ఉన్న

ఆత్మలు వీరిని పట్టుకోవడానికి వెంట పడ్డాయి, ఇది వారు ఊహించని పరిణామం.  వాటి నుండి తప్పించుకోవడానికి పరిగెత్తుతున్నారు, అప్పటికే గాయాలపాలయిన శరీరం తీవ్రంగా బాధిస్తున్నది. అలా వారు పరిగెత్తేటపుడు వాటర్ ఫౌంటేన్  ప్రక్కగా వెళ్ళేటపుడు అందులో నుండి వేగంగా విరజిమ్ముతున్న రక్తం వారి దేహాలను తడిపివేసింది. అయినా ఆత్మలు వదలకుండా వెంట పడుతుండడంతో పరిగెత్తసాగారు. అలా వారు క్రిందపడుతూ లేస్తూ పరిగెత్తుతున్నారు. ఆ హడావిడిలో రిచర్డ్స్ చేతిలో ఉన్న క్రాస్ సింబల్ దూరంగా పడిపోయింది. ఇక వారివద్ద ఆత్మల నుండి తప్పించుకోవడానికి ఎటువంటి రక్షణ ఏర్పాట్లు లేవు. ఇక వాటి నుండి తప్పించుకోవాలంటే ఇక వాటికి దూరంగా పరిగెత్తడమే  శరణ్యం అని ప్రాణభయంతో వేగంగా పరిగెడుతున్నారు. ఆవేగం అసాధారణమైంది , మామూలు మనుషులు ఎవ్వరూ అంత వేగంగా పరిగెత్తలేరు. తమ ప్రాణాలను కాపాడుకోవాలనే ఆరాటం వారికి తెలియని శక్తిని అందించింది. అలా వారు పరిగెత్తుతూనే ఉన్నారు.

కొంతసేపటికి ఆ ఆత్మలు వారిని వెంబడించడం ఆపాయి. వీరు ఆ విషయం గమనించలేదు పరిగెడుతూనే ఉన్నారు. అలా వారు రెసిడెన్సీ నుండి కిందకు వచ్చి ఆజాద్ నగర్ కలిపే దారి వైపు సాగిపోయారు. అలా వారు పరిసరాలను చూసుకోకుండా దాదాపు 3 కిలోమీటర్ల దూరం ప్రయాణించారు. విపరీతమైన ఆయాసంతో ఒక చిన్న కూడలి లాంటి ప్రాంతం వద్ద ఆగారు. అప్పుడు సమయం తెల్లవారుజాము 3.20 నిమిషాలు. ఆ కూడలి వద్ద మూడు రోడ్లున్నాయి. అందులో ఒకటి ఆజాద్ నగర్ వైపు మరొకటి రెసిడెన్సీ వైపు  దారితీస్తాయి. ఎక్కడా ఆగకుండా పరిగెట్టడం వల్ల ఆయాసంతో రొప్పుతున్నారు. వారి శరీరాలు రక్తంతో తడిసి ఎరుపురంగులోకి మారాయి. చుట్టూ ఉన్న పరిసరాలను చూసారు, కనుచూపుమేరలో ఎక్కడా మనుష్య సంచారం లేదు. రిచ్చర్డ్స్  తన మోకాళ్ళపై

రెండుచేతులు ఆన్చి కష్టంగా ఊపిరి తీసుకుంటున్నాడు. ఆదిత్య నడుమును చేతులతో పట్టుకుని, ఆకాశం వైపు చూస్తూ శ్వాస తీసుకుంటున్నాడు. వీరు తప్ప అక్కడ ఇంకెవరు లేరు. భయంకరమైన నిశబ్దం ఆ పరిసరాలను ఆవహించింది.

******

5 నిమిషాల తర్వాత. . . . . . . .

భయంకరమైన నిశబ్దాన్ని చీలుస్తూ దూరంగా ఎదో వాహనం వస్తున్న చప్పుడు వినిపించింది. క్షణక్షణానికి ఆ శబ్దం చాలా స్పష్టంగా వినిపించసాగింది. దూరంగా ఒక లారీ వారి వైపు రావడం వారు గమనించారు. ఆ చీకటిలో లారీ లైట్ల వెలుతురూ మసకమసకగా కనిపించింది. ఇద్దరూ పిచ్చిగా దానివైపు ఉరికారు. రిచర్డ్స్ వేగంగా లారీ ముందుకు ఉరికి తన రెండుచేతులతో పెద్దగా చాచి లారీని ఆపాడు. అతడి శరీరంపై చొక్కాలేదు, గాయాలు రక్తంతో తడిసిన ఉంది. ఒక్కసారిగా లారీ ఆగడంతో ఇద్దరు ఒక్క ఉదుటున లారీలోకి ఎక్కారు. మట్టిరోడ్డుపై దుమ్ములేపుకుంటూ వేగంగా లారీ అక్కడనుండి వెళ్ళిపోయింది. డ్రైవర్ వీరిని చూసాడు, అతడు ఒక్క మాట కూడా మాట్లాడలేదు. వీరు కూడా ఏమాత్రం మాట్లాడే పరిస్థితిలో లేరు. పాములా మెలికలు తిరుగిన దారి గుండా ఆజాద్ నగర్ పట్టణ పొలిమేరలను చేరింది. దారికి ప్రక్కగా ఉన్న ఒక పెట్రోల్ బంక్ వద్ద ఆపి కిందకు దిగాడు. ఇద్దరూ ఏమీ మాట్లాడకుండా శూన్యంలోకి చూస్తూ కూర్చుండిపోయారు. చాలా సమయం గడిచింది.

45 నిమిషాల తర్వాత.

డ్రైవర్ ఇంకా రాకపోవడంతో ఇద్దరు క్రిందకి దిగి అతడి కోసం అటుఇటు చూసాడు. ఆ చుట్టుప్రక్కల ఎక్కడా అతడి జాడ లేదు. అక్కడున్న వారిని అడగగా

ఎవ్వరూ చూడలేదని సమాధానమిచ్చారు. ఇతడు ఎటు వెళ్ళాడో అర్థంకాక ఇద్దరూ అయోమయానికి గురై నెమ్మదిగా లారీ వద్దకు వచ్చారు. అక్కడ ఉన్న దృశ్యాన్ని చూసి ఒక్కసారిగా వణికిపోయారు. గుండె విపరీతమైన వేగంతో కొట్టుకుంది. కాళ్లు, చేతులు వణకడం ప్రారంభించాయి, డ్రైవర్ సీటులో అతడు ధరించిన దుస్తులు ఉన్నాయి, వాటిపై రెసిడెన్సీ చిత్రం ముద్రించబడి ఉంది.

ముఖ్యమైన విషయం ఏమిటంటే వారిని కాపాడి లారీలో అంత దూరం తీసుకొచ్చిన లారీడ్రైవర్ మనిషి కాదు. అతడు ఒక ఆత్మ. కొన్ని వందల ప్రేతాత్మలు వెంబడించినా చంపాలని ప్రయత్నించినా కూడా ఒక మంచి ఆత్మ అలా వారి ప్రాణాలను కాపాడింది.

సమాప్తం

# ది బ్రిటీష్ రెసిడెన్సీ

సువర్ణ భారతం.

భారతదేశం రత్నగర్భ అనేక సంవత్సరాలుగా మనం వింటూ చదువుకుంటూ వస్తున్నాం. ఒకనాడు ప్రపంచంలో కెల్లా అత్యద్భుతమైన సిరిసంపదలలో తులతూగిన వైభవోపేతమయిన దేశం కాల ప్రవాహంలో ఎటువంటి మార్పులు చెందింది. బ్రిటీష్ సామ్రాజ్యవాద శక్తులు ఈ దేశాన్ని ఏ విధంగా దోచుకున్నాయి. అనంతమైన ఈ దేశ సంపదను విడతలవారీగా ఇంగ్లాడ్ కి తరలించడమే కాకుండా, మిగిలిన మొత్తం ఖజానాను ఒకేసారి తరలించాలనుకున్న వారి వ్యూహం ఫలించిందా?? ప్రేమ కాలగతిని తట్టుకుని నిలబడగలదా?? ప్రేమ , స్వాతంత్ర పోరాట కాంక్ష పరస్పరం సంఘర్షణ జరిపితే విజయం ఎవరికీ దక్కుతుంది. ప్రేమ కోసం జరిగిన పోరాటంలో గెలుపు ఎవరిదీ, ఓటమి ఎవరిదీ. చిరకాల స్వాప్నికుడి స్వప్నం ఫలిస్తుందా?? అంతులేని సంపద చివరికి అందుకునేదెవ్వరు.

ఇలా అనేక ప్రశ్నలకు సమాధానాలు ఈ పుస్తకంలో దొరుకుతాయి. మిమల్ని జ్ఞాపకాల దొంతరలో గతకాలపు స్వర్ణయుగానికి తీసుకువెళతాయి. పదండి చరిత్ర అంచులకు వెళదాం.

మనం మరచిపోయిన గత వైభవాన్ని తిరిగి గుర్తుచేసుకుందాం.



INR 280/-

ISBN 978-93-88427-68-5

9 789388 427685

BlueRose Publishers

www.bluerosepublishers.com